
# తాళ్లపాక అన్నమయ్య సాహిత్యంలో

# తెలుగునాడు



—: రచన :—


**డాక్టర్ దాశెట్టి శివప్ప**

ఎం. ఏ; ఎం. ఫిల్; పి హెచ్. డి.

పి. జి. డి. యల్. రాష్ట్ర భాషా ప్రవీణ.

# తాళ్లపాక అన్నమయ్య సాహిత్యంలో

# తెలుగునాడు

## Tallapaka Annamayya Sahityam Lo
## Telugunadu

డాక్టరేట్ డిగ్రీ కోసం
శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయానికి
సమర్పించిన సిద్ధాంత వ్యాసం.


**డాక్టర్ దాశెట్టి శివప్ప**
ఎం. ఏ; ఎం. ఫిల్; పి. హెచ్. డి.
పి. జి. డి. యల్. రాష్ట్ర భాషా ప్రవీణ



**జ్యోత్స్నా స్రవంతి పబ్లికేషన్స్**
రామకులపల్లె
1990

తాళ్లపాక అన్నమయ్య
సాహిత్యంలో తెలుగునాడు


ప్రథమ ముద్రణ :
సెప్టెంబరు 1990
ప్రతులు : 1000

వెల : **75** రూపాయలు

ప్రకాశకులు :
డాక్టర్ డి. శివప్ప
జ్యోత్స్న స్రవంతి పబ్లికేషన్స్
రామాకులపల్లె
గూడుపల్లె పోష్టు
ములకలచెరువు మండలం
చిత్తూరు జిల్లా 517 390

ముద్రణ :
దుర్గా ప్రింటర్స్
సి. టి. యం. రోడ్
మదనపల్లె – 517 325.

SRI VENKATESWARA
CENTRAL LIBRARY &
RESEARCH CENTRE.
55385
Date
TIRUPATI.



This book is Published with the
Financial assistance of
Tirumala Tirupati Devasthanams
Under their Scheme :
"AID TO PUBLISH RELIGIOUS BOOKS"

# అంకితం



నారాయణుని కీర్తించు పవిత్ర జిహ్వతో
నరుని నుతించ నేరక ప్రభువులనే తిరస్కరించిన
పరమపావన చరితుడు తాళ్ళపాక అన్నమయ్య
తిరుమలేశునికే తన కృతులనంకిత మిచ్చిన రీతిగా
ఎవరు ఆదరించినా నిరాదరించినా నిరాకరించక
నిరంతరమూ నిజభక్తులను సంరక్షించి కాపాడే
కరుణాసముద్రా! శ్రితజనమందారా!
నేనంకితమిచ్చు ఈ పుస్తక సుమమును
చేకొనుమా సంప్రీతితో శ్రీరామచంద్రా!

# కృతజ్ఞతలు

"తాళ్ళపాక అన్నమయ్య సాహిత్యంలో తెలుగునాడు" అనే అంశంపై పిహెచ్. డి. పరిశోధన చేయడానికి అనుమతించిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ తెలుగు అధ్యయనశాఖ డాక్టొరల్ రీసర్చ్ కమిటి ఆధ్యాపకులకు ........

యం. ఫిల్. కే కాకుండ పిహెచ్. డి. సిద్ధాంత వ్యాసానికి కూడ గురుతరమైన పర్యవేక్షణా బాధ్యత వహించి, తమ దగ్గరున్న అలభ్యమైన పుస్తకాలనిచ్చి, పరిశోధనా కార్యక్రమంలో సముచితమైన సలహాలనిస్తూ ప్రోత్సహించిన పూజ్యులు, గురువర్యులు అప్పటి తెలుగు అధ్యయన శాఖాధ్యక్షులు అయిన ప్రొఫెసర్ కె. సర్వోత్తమరావుగారికి............

తాళ్ళపాక అన్నమయ్య సాహిత్యంపై విరివిగా పరిశోధన సాగాలని ఆకాంక్షిస్తు నా పరిశోధనాంశాన్ని వినగానే ఆనందం ప్రకటించి ప్రోత్సహించిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ మాజీ వైస్ చాన్సిలర్ కీ॥ శే॥ ఆచార్య జి. యన్ రెడ్డిగారికి............

అన్నమయ్య సాహిత్యానికి సంబంధించిన ముఖాముఖి చర్చల్లో తమ అమూల్యమైన అభిప్రాయాల్ని వెల్లడించి ప్రోత్సహించిన ప్రొఫెసర్ జి. నాగయ్య ప్రొఫెసర్ మద్దూరి సుబ్బారెడ్డి, డాక్టర్ మేడసాని మోహన్(అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టరు), ప్రొఫెసర్ ఎస్. బి. రఘునాథాచార్యులు, డాక్టర్ మల్లెల గురవయ్య, గౌరిపెద్ది రామసుబ్బశర్మ గార్లకు............

శాసనాలకు సంబంధించిన విశేషాలను సమీకరించడంలో సహకరించిన డాక్టర్ చిట్రాజు గోవిందరాజు (కర్నూలు), కన్నడంలోని కొన్ని గ్రంథాలను చదివి అందులోని విశేషాలను తెలియజేసిన మిత్రులు శ్రీ కొంగే సుధాకరరావు(న్యూ ఢిల్లీ) ఆలయాలకు సంబంధించిన విషయ సేకరణ విషయంలో ఎంతో ఓపికగా వివరాలు తెలియజేసిన ఆయా ఆలయాల అర్చకులకు, పరిశోధనకు అవసరమైన పుస్తకాలను పరిశీలించడానికి అనుమతించిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ గ్రంథాలయ అధికారులకు ..........

సిద్ధాంత వ్యాసానికి ప్రధాన న్యాయ నిర్ణేతలుగా వుండి పిహెచ్. డి. పట్టం రావడానికి కారకులై పుస్తక ప్రచురణ విషయంలో చేయవలసిన మార్పులనుగూర్చి సలహాలనిచ్చిన ప్రొఫెసర్ వేటూరి ఆనందమూర్తి (హైదరాబాదు) ప్రొఫెసర్ కులశేఖరరావు (హైదరాబాదు) ప్రొఫెసర్ రామచంద్ర (మద్రాసు) గార్లకు........

ఈ పుస్తక ప్రచురణకు ఆర్థిక సహాయం అందజేసిన తిరుమల – తిరుపతి దేవస్థాన అధికారులకు, పరిశోధన ముగింపు కాలంలో సంపూర్ణమైన సహకారం అందించిన మిత్రబృందం డాక్టర్ కె. దామోదర నాయుడు, డాక్టర్ జి. రాధాకృష్ణ, డాక్టర్ ఎన్. రామచంద్ర, డాక్టర్ కె జనార్ధనం, డాక్టర్ సి. హెచ్. హరిశ్చంద్రారెడ్డి, డాక్టర్ జి. ఉమాదేవి, కుమారి డి. విమలగార్లకు ...............

నాపట్ల, నా పరిశోధనపట్ల ఆదరాభిమానాలను చూపుతు సహకరించిన మా తండ్రి శ్రీ డి. వెంకటసుబ్బయ్య, డి. రామచంద్రప్ప మరియు తంబళ్ళపల్లె నియోజక వర్గ శాసన సభ్యులు మాన్యశ్రీ కడప ప్రభాకరరెడ్డిగారు, ములకలచెరువు ఇండియన్ బ్యాంక్ మేనేజరు శ్రీ శ్రీరామకృష్ణగారికి, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయ చరిత్రోపన్యాసకులు శ్రీ కె. రెడ్డెప్పగారికి ...............

నా ప్రయత్నంలో సహకరించిన స్నిగ్ధ మిత్రులు శ్రీ బి. లక్ష్మీనారాయణ, పి. వెంకటరమణ (అడ్వోకేట్) శ్రీ కె. మధుసూధనరావు, శ్రీ మోడెం మల్లేష్, శ్రీ డి ఆదిమూర్తి, శ్రీ యం. రఘునాథరెడ్డి, శ్రీ జి. దేవనాథ, గౌరీశంకర్, చిరంజీవి పుల్లారెడ్డి, రామమూర్తి గార్లకు...............

ఈ పుస్తకాన్ని అందంగా ముద్రించి యిచ్చిన
దుర్గా ప్రింటర్స్ అధినేతలు
శ్రీ గుమ్మిశెట్టి శ్రీరాములు శ్రీ ఆర్. శంకరయ్య గార్లకు............

అందరికీ నా అభినందన కృతజ్ఞతలు.

—డాక్టర్ డి. శివప్ప

రామాకులపల్లె
ప్రమోద విజయదశమి
29 — 9 — 1990.

# విషయ సూచిక


| | | పేజీ |
|---|---|---|
| 1. | ప్రస్తావన : | 1-3 |
| 2. | అన్నమయ్య కాలంనాటి కర్ణాటాంధ్ర ప్రాంత రాజకీయ వ్యవస్థ : | 3-10 |
| 2.1 | కర్ణాటాంధ్ర ప్రాంత పాలకులు : | 3 |
| 2 1.1 | సంగమ వంశీయులు : | 3 |
| 2.1.2 | సాళువ వంశీయులు : | 4 |
| 2 2 | విజయనగరాన్ని ముట్టడించిన విరోధులు : | 5 |
| 2.2.1 | గజపతుల దండయాత్రలు : | 5 |
| 2.2.2 | తురుష్కుల విజయాలు : | 6 |
| 2.3 | విజయనగర సామ్రాజ్యములోని అప్రసిద్ధ మండలాధీశులు : | 7 |
| 2.3 1 | బోయదొరలు : | 8 |
| 2.3.2 | రెడ్డి పాళెగాళ్లు : | 9 |
| 2 3.3 | ఇతరులు : | 10 |
| 2.4 | విజయనగర ప్రజల దృష్టిలో 'పాలనా వ్యవస్థ | 10-12 |
| 2.4.1 | రాజు-రాజ్యం | 10 |
| 2,4.1.1. | రాజులు-భటులు : | 11 |
| 3 | అన్నమయ్య కాలంనాటి కర్ణాటాంధ్ర ప్రాంత మత వ్యవస్థ : | 12-24 |
| 3.1 | ప్రసిద్ధ గ్రంథాలలో 'మత' నిర్వచనాలు : | 12 |
| 3.2 | అన్నమయ్య సంకీర్తనల్లో మతం : | 13 |
| 3.3 | అన్నమయ్య కాలంనాటి మత సంప్రదాయాలు : | 14 |
| 3.3.1 | వీర శైవ సంప్రదాయం : | 14 |
| 3.3.1.1 | అన్నమయ్య సంకీర్తనల్లో వీర శైవ విశేషాలు : | 14 |
| 3.3,2 | అద్వైత సంప్రదాయం : | 15 |

పేజీ


3.3.2.1 అన్నమయ్య సంకీర్తనలలో అద్వైతం : 15
3.3.2.1.1. దేవతాస్తుతి : 16
3.3.2.1.2. అద్వైత సిద్ధాంతాలు : 16
3.3.2.1.3. అద్వైత పరిభాష : 18
3.4 అన్నమయ్య కాలంనాటి అర్చా మూర్తులు : 19-25
3.4.1 విఠలారాధన : 19
3.4.1.1. అన్నమయ్య సంకీర్తనల రాశిలో విఠలుడు : 19
3.4.2 రాధా మాధవ ఆరాధన : 21
3.4.2.1 అన్నమయ్య సంకీర్తనల్లో రాధామాధవులు : 21
3.4.3. జగన్నాథారాధన : 22
3.4.3.1. అన్నమయ్య సంకీర్తనల్లో జగన్నాథుడు : 23
3.4.4. హనుమదారాధన : 24
3.4.4.1 అన్నమయ్య సంకీర్తనలలో హనుమంతుడు : 24
4. అన్నమయ్య దర్శించిన వైష్ణవ క్షేత్రాలు : 25-118
4.1 రాయలసీమ : 26-97
4.1.1 అనంతపురం జిల్లా : 26-32
4.1.1.1 కదిరి-నృసింహుడు : 26-30
4.1.1.2 గుత్తి-రఘురాముడు : 30-32
4.1.2 కడప జిల్లా : 32-67
4.1.2.1 ఒంటిమిట్ట కోదండరాముడు : 33-35
4.1.2.2 కోన చెన్నకేశవుడు : 35-36
4.1.2.3 గండికోట చెన్నకేశవుడు/రామచంద్రుడు : 36-38
4.1.2.4 గాలివీడు వెంకటేశ్వరుడు : 38-39
4.1.2.5 చింతకుంట చెన్నకేశవుడు : 39-40
4.1.2.6 జల్లావారిపల్లె నృసింహుడు : 40-42
4.1.2.7 దేవునికడప ప్రసన్న వేంకటేశ్వరుడు : 42-45
4.1.2.8 నల్లబల్లి చెన్నకేశవుడు : 45-47

| | | పేజీ |
|---|---|---|
| 4.1.2.9 | నందలూరు సౌమ్యనాథుడు : | 47-49 |
| 4.1.2.10 | పాలగిరి చెన్నకేశవుడు : | 49-51 |
| 4.1.2.11 | పులివెందల రంగనాయకులు : | 51-52 |
| 4.1.2.12 | పెద్దచెప్పలి చెన్నకేశవుడు : | 53-54 |
| 4.1.2.13 | పెద్దముడియం నృసింహుడు : | 54-55 |
| 4.1.2.14 | ప్రొద్దుటూరు చెన్నకేశవుడు : | 56-58 |
| 4.1.2.15 | పోట్లదుర్తి చెన్నకేశవుడు : | 58-59 |
| 4.1.2.16 | మాచనూరు చెన్నకేశవుడు : | 59-60 |
| 4.1.2.17 | మాడుపూరు చెన్నకేశవుడు : | 60-61 |
| 4.1.2.18 | వత్తలూరు చెన్నకేశవుడు : | 61-63 |
| 4.1.2.19 | వేయినూతులకోన నృసింహుడు : | 63-64 |
| 4.1.2.20 | సంబటూరు చెన్నకేశవుడు : | 64-67 |
| 4.1.3 | కర్నూలు జిల్లా : | 67-79 |
| 4.1.3.1 | అహోబలం నృసింహుడు : | 67-77 |
| 4.1.3.2 | చాగలమర్రి చెన్నకేశవుడు : | 77-78 |
| 4.1.3.3 | వెలిగోడు చెన్నకేశవుడు : | 78-79 |
| 4.1.4 | చిత్తూరు జిల్లా : | 79-97 |
| 4.1.4.1 | తిరుపతి గోవిందరాజులు : | 79-88 |
| 4.1.4.2 | తిరుపతి హనుమంతుడు : | 88-89 |
| 4.1.4.3 | తిరుమల శ్రీ వేంకటేశ్వరుడు : | 89-94 |
| 4.1.4.4 | మంగాపురం హనుమంతుడు : | 94-95 |
| 4.1.4.5 | వాయల్పాడు శ్రీరామచంద్రుడు : | 95-97 |
| 4.2 | సాగరసీమ | 97-100 |
| 4.2.1 | నెల్లూరు జిల్లా : | 97-100 |
| 4.2.1.1 | ఉదయగిరి శ్రీకృష్ణుడు : | 98-99 |
| 4.2.1.2 | గండవరం గోపాలకృష్ణుడు : | 99-100 |
| 4.3 | ప్రాచీన కర్ణాటాంధ్ర ప్రాంతాలు : | 100-106 |
| 4.3.1 | కలశాపురం హనుమంతుడు : | 100 |
| 4.3.2 | మతంగాద్రి పెద్దహనుమంతుడు : | 101 |
| 4.3.3 | మతంగాద్రి వేంకటేశ్వరుడు : | 101 |

| | | పేజీ |
|---|---|---|
| 4.3.4 | విజయనగరం వైష్ణవాలయాలు : | 101-102 |
| 4.3.5 | విజయనగరం విఠలేశ్వరుడు : | 102-104 |
| 4.3.6 | విజయనగరం శ్రీరామచంద్రుడు : | 104-105 |
| 4 3.7 | విజయనగరం శ్రీకృష్ణుడు : | 105 |
| 4.3.8 | విజయనగరం నృసింహుడు : | 105-106 |
| 4.4 | అనిశ్చిత ప్రదేశాలు - ఆలయాలు : | 106-114 |
| 4 4.1 | కనకగిరి నారసింహుడు : | 106 |
| 4.4.2 | చింతనూరు శ్రీ వేంకటేశ్వరుడు : | 107 |
| 4.4.3 | బండాతుకూరు జనార్ధనుడు : | 107 |
| 4.4.4 | తిరుపట్ల మదనగోపాలుడు : | 107-108 |
| 4.4.5 | దాసరిపల్లె రఘురాముడు : | 108 |
| 4.4.6 | దేవుల్చెరువు శ్రీ వేంకటేశ్వరుడు : | 109 |
| 4,4.7 | బొమ్మిరెడ్డిచెర్ల నారసింహుడు : | 109-11 |
| 4.4.8 | భూపతి చెరువు : | 110 |
| 4.4.9 | నెల్లూరు వేంకటేశ్వరుడు : | 110 |
| 4 5 | అన్నమయ్య సంకీర్తనలలో మరికొన్ని భౌగోళిక ప్రదేశాలు : | 110-11 |
| 5, | అన్నమయ్య కాలంనాటి వర్ణ, వృత్తి వ్యవస్థ : | 118-15 |
| 5.1 | వర్ణ వ్యవస్థ : | 118-13 |
| 5.1.1 | కులానికి సంబంధించి అన్నమయ్య అభిప్రాయాలు : | 119-12 |
| 5,1 2 | జాతికి సంబంధించి అన్నమయ్య అభిప్రాయాలు : | 120-12 |
| 5.1.3 | సంకీర్తనలలో చాతుర్వర్ణ్య వ్యవస్థ : | 121 |
| 5.1,4 | సంకీర్తనలలో జాతి, కుల వాచక గేయాలు : | 122 |
| 5.1 4.1 | బ్రాహ్మణ : | 122-12 |
| 5,1 4.2 | వైశ్య / కోమటి : | 124-12 |
| 5.1.4.3 | శూద్ర : | 125-12 |
| 5.1 4.3.1 | ఎరుకల : | 126-12 |
| 5.1 4.3.3 | బోయడు / నాయడు : | 128-1 |
| 5 1.4,3.4 | యాదవ / గొల్ల | 130-1 |
| 5.1 4,3.5 | రెడ్డి / కాపు | 131-1 |

| | | పేజీ |
|---|---|---|
| 5.1.4.4 | పంచములు : | 132-133 |
| 5.2 | వృత్తి వ్యవస్థ : | 133-152 |
| 5,2 1 | అన్నమయ్య సంకీర్తనలలో వృత్తి : | 133-134 |
| 5.2.1.1 | ప్రధాన వృత్తులు : | 134-140 |
| 5,2.1.1 | నేత : | 134-135 |
| 5.2 1.1.2 | వైద్యం : | 135-137 |
| 5.2.1.1.3 | సేద్యం : | 137-140 |
| 5.2 1.2 | అప్రధాన వృత్తులు : | 140-151 |
| 5.2.1,2.1 | అడపం : | 140 |
| 5.2.1.2.2 | ఉప్పర / ఉప్పమ్మేవాడు : | 140-141 |
| 5.2.1,2.3 | ఊడిగం / వెట్టి / సాకిరి : | 141-142 |
| 5.2 1,2.4 | కమ్మరి / కంసాలి : | 142 |
| 5,2,1.2 5 | కుమ్మరం : | 142-143 |
| 5.2.1,2.6 | చల్లలమ్మడం : | 143-144 |
| 5 2.1.2.7 | వాకలి : | 144 |
| 5.2.1.2.8 | తలారులు : | 144-145 |
| 5.2.1.2 9 | దొమ్మరులు / దిమ్మరులు : | 145 |
| 5.2.1.2.10 | దొంగతనం : | 145-147 |
| 5,2.1.2.11 | పూత / పూస / బొమ్మలపని : | 147-148 |
| 5.2.1 2.12 | బొమ్మలాట : | 148-149 |
| 5.2.1.2.13 | మంగలి : | 149 |
| 5.2.1 2,14 | మేదర : | 149-150 |
| 5.2 1.2 15 | విప్రవినోది : | 150 |
| 5.2.1 2.16 | వేశ్య : | 150-151 |
| 6. | సాంస్కృతిక వ్యవస్థ : | 52-227 |
| 6.1 | జీవన సంస్కృతి : | 152-196 |
| 6.1.1. | గృహోపకరణాలు : | 152-158 |
| 6.1.2 | వివాహ వ్యవస్థ : | 158-167 |
| 6.1.3 | కుటుంబ వ్యవస్థ : | 167-178 |
| 6 1.4 | వంటకాలు : | 179-184 |

ఈ పరిశోధనలో ఎన్నుకొన్న మార్గం అన్నమయ్య తెలుగునాట ఏఏ ఆలయాలు దర్శించాడో ఆయా ఆలయాలకు వెళ్ళి అక్కడి ఆలయాల నిర్మాణాల్ని, ఆయా దేవతామూర్తుల భంగిముల్ని పరిశీలించడం, స్థానికుల్ని కలుసుకొని అక్కడి ఉత్సవాల వివరాల్ని క్షుణ్ణంగా తెలుసుకొని అన్నమయ్య సంకీర్తనలలోని భావాలతో సరిచూడడం 'తాళ్ళపాక అన్నమయ్య సాహిత్యంలో తెలుగునాడు' అనే సిద్ధాంత గ్రంథంలో ఆరు ప్రకరణాలున్నాయి. మొదటి ప్రకరణం ప్రస్తావన. రెండో ప్రకరణం అన్నమయ్య కాలంనాటి కర్ణాటాంధ్ర ప్రాంత రాజకీయ వ్యవస్థ ఈ ప్రకరణంలో విజయనగరాన్ని పాలించిన రాజులు, ఆ నగరాన్ని ముట్టడించిన విరోధులు, ఆనాటి సామ్రాజ్యంలోని అప్రసిద్ధ మండలాధీశుల ప్రస్తావన సంకీర్తనల బట్టి నిర్ధారించడం. ఇందులో భాగంగానే సామాన్య ప్రజల దృష్టిలో ఆనాటి పరిపాలనా వ్యవస్థను గురించి చర్చించడం జరిగింది.

మూడో ప్రకరణంలో అన్నమయ్య కాలంనాటి కర్ణాటాంధ్ర ప్రాంత మత వ్యవస్థ. ఇందులో మత నిర్వచనం అన్నమయ్య కాలంనాటి మత సంప్రదాయాలు పరిశీలించడం జరిగింది అన్నమయ్య కాల నాటికి ఆంధ్ర ప్రాంతంలో అడుగు పెడుతున్న విఠలారాధన, రాధామాధవ ఆరాధన జగన్నాథారాధన, హనుమదారాధనల్ని పరిశీలించి చెప్పడం జరిగింది నాలుగో ప్రకరణంలో అన్నమయ్య దర్శించిన వైష్ణవ క్షేత్రాల్ని విపులంగా పరిశీలించి చెప్పడం ఈ వైష్ణవ క్షేత్రాల్ని రాయలసీమ, సాగరసీమ, ప్రాచీన కర్ణాటాంధ్ర ప్రాంతాలు, అనిశ్చిత ప్రదేశాలు, ఆలయాలు, అని నాలుగు భాగాలుగా విభజించడం జరిగింది వీటిని జిల్లాలుగా, మండలాలుగా, గ్రామాలుగా వింగడించి అన్నమయ్య దర్శించిన ప్రదేశాన్ని, కీర్తించిన మూర్తిని దేవాలయ శాసనాధారాలతో పరిశీలించడం జరిగింది. ఈ ప్రకరణాంతంలో అన్నమయ్య దర్శించిన ఆలయాల మూర్తుల చిత్రపటాలు పొందుపరచడం జరిగింది.

అయిదో ప్రకరణం అన్నమయ్య కాలంనాటి వర్ణవృత్తి వ్యవస్థ. ఇందులో అన్నమయ్య ప్రస్తావించిన చాతుర్వర్ణ్యాలను వివరించడం. ఇక వృత్తుల్ని ప్రధాన వృత్తులు, అప్రధాన వృత్తులు అని విభజించడం జరిగింది. ప్రధాన వృత్తులుగా నేత, వైద్యం, సేద్యం పరిగణించి మిగిలిన వానిని ఆ ప్రధాన వృత్తుల క్రింద చేర్చడం. ఆరో ప్రకరణం సాంస్కృతిక వ్యవస్థ ఇందులో జీవన సంస్కృతి, కళాసంస్కృతి అని రెండు భాగాలున్నాయి. జీవన సంస్కృతిలో ఆనాటి గృహోపకరణాలు, వివాహం, కుటుంబం, వంటకాలు, పండుగలు-పబ్బాలు, ఆచారాలు విశ్వాసాలు

చెప్పబడినాయి, కళాసంస్కృతిలో ఆనాటి ఆభరణాలు, అలంకారాలు. సంగీతం వాయిద్యాలు. నృత్యనాటకాలనుగూర్చి వివరించడం జరిగింది. పరిశిష్టంలో ఆటలు ఆయుధాలు, ధనమానం కాలమానం, సంతలు వివరాలున్నాయి. అనుబంధంలో అన్నమయ్య దర్శించిన ఆలయాల వివరాలను అందించినవారి పట్టిక ఇవ్వడం జరిగింది.

సంఖ్యా సూచిక

1 తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలలో ఉత్సవ విశేషాలు అనే సిద్ధాంత గ్రంథానికి డా॥ కె. సర్వోత్తమరావుగారి భూమిక.

2 అన్నమయ్య కాలంనాటి కర్ణాటాంధ్ర ప్రాంత రాజకీయ వ్యవస్థ.

రాజులు, రాజ్యానికి సంబంధించినవి యావత్తు రాజకీయం అవుతుంది. అనువంశికంగా సింహాసనమెక్కిన రాజులు, రాజ్యం నిలబెట్టుకోవడం కోసం వారు పడే తాపత్రయాలు, ఇటు దాయాదులు పక్కలో బల్లెంలా ఉండి అనుక్షణం కల్పిస్తున్న ఆటంకాలు, అటు విరోధుల దండయాత్రలు వీటివల్ల ప్రజలు ఎదుర్కొనే సమస్యలు, ఆ సమస్యలపట్ల వారి స్పందనలు మొదలయినవన్నీ రాజకీయ వ్యవస్థలోని భాగం.

2 1 కర్ణాటాంధ్ర ప్రాంత పాలకులు అన్నమయ్య జీవిత కాలంలో దక్షిణ భారతదేశాన్ని, ప్రత్యేకించి కర్ణాటాంధ్ర భూభాగాన్ని పరిపాలించిన రాజులలో విజయనగర పాలకులు చెప్పుకోదగ్గవారు. ఈ నగర పాలకులలో సంగమ వంశీయులు ప్రథములు. సాళువ వంశీయులు రెండవవారు.

2 - 1 - 1 సంగమ వంశీయులు[1]: సంగమ వంశములో హరిహరరాయలు (క్రీ. శ. 1336 - 1357) మొదటివాడు. అతని అనంతరం రెండవ హరిహర రాయల (క్రీ. శ. 1377-1404) పెద్ద కుమారుడు ఒకటవ విరూపాక్షరాయలు (క్రీ. శ. 1404 - 1405) పరిపాలించాడు. కాని అతని తమ్ముడైన రెండవ బుక్కరాయలు (క్రీ. శ. 1405-1406) తన అన్నను రాజ్యభ్రష్టునిచేసి సింహాసనం కైవసం చేసుకొన్నాడు. అయినప్పటికి అతని తమ్ముడైన మొదటి దేవరాయలు తన అన్నను వెంటనే సింహాసనభ్రష్టునిచేసి క్రీ. శ. 1406-1422 వరకు రాజ్యపాలన చేశాడు. మొదటి దేవరాయల అనంతరం మొదటి విజయరాయలు(క్రీ. శ. 1422-1426) సింహాసనం ఎక్కాడు. తదనంతరం రెండవ దేవరాయలుగా ప్రసిద్ధికెక్కిన ప్రౌఢదేవరాయలు క్రీ. శ. 1426 నుండి 1466 వరకు రాజ్యపాలన చేశాడు.

ఈ దేవరాయల్ని ప్రతాపదేవరాయలు విందుకు పిలిపించి చంపడానికి ప్రయత్నం చేశాడు. దేవరాయల అనంతరం మల్లికార్జునరాయలు (1447 – 1465). ఆ తరువాత రాజశేఖరరాయలు పరిపాలించాడు. అప్పుడే రెండవ విరూపాక్షరాయలు (1465–1485)మల్లికార్జునరాయల కుమారున్ని చంపించి తాను రాజైనాడు. ఆ విరూపాక్షరాయల్ని రాజశేఖరాయలు చంపేశాడు చివరకు పశ్చాత్తాపపడి మిగిలిన భూభాగాన్ని ప్రౌఢరాయలకు ధారాదత్తం చేశాడు సంగమ వంశీయుల చరిత్రలోని కొన్ని విశేషాలు అన్నమయ్య కీర్తనలో పరోక్షంగా తెలుస్తున్నాయి. వాటిలో—

వెఱతు వెఱతు నిండు వేడుక వడినిట్టి
కుఱచ బుద్ధుల నెట్టు గూడుదునయ్య
దేహమిచ్చినవాని దివిరి చంపెడువాడు
ద్రోహిగాక నేడు దొరయట [1-235]

అనే కీర్తనలో రాజశేఖరరాయలు విరూపాక్షరాయల్ని చంపిన వృత్తాంతం స్పష్టమవుతుంది. అలాగే విజయనగర పాలకులలో సోదరుల మధ్య జరిగిన పరస్పర మారణ హెూమాన్ని—

తోడ బుట్టిన వాని తొడరి చంపెడు వాడు
చూడ దుష్టుడు గాక సుకృతియట [1-235]

అనే పాదాలలో అన్నమయ్య స్పష్టం చేశాడు.

2 - 1 - 2 సాళువ వంశీయులు[2]: సంగమ వంశీయుల తరువాత సాళువ వంశీయులు విజయనగర సింహాసనమెక్కారు. వారిలో సాళువ నరసింహరాయలు ప్రసిద్ధుడు. అతడు 1486–1491 వరకు రాజ్యపాలన చేశాడు నరసింహరాయలు చనిపోగానే నరసనాయకుడు తిమ్మరాజును రాజుగా చేసి రాజ్యపాలన చేశాడు. అయితే అచూకీ తెలియనివారు తిమ్మరాజును హత్య చేశారు. కనుక నరసనాయకుడు ఇమ్మడి నరసింహనాయకుని రాజు చేశాడు. నరసనాయకుడు 1503లో చనిపోయాడు. సాళువ వంశరాజుల ప్రస్తావన అన్నమయ్య సంకీర్తనల్లో ప్రత్యక్షంగ ఎక్కడా కనిపించదు. కాని సాళువ నరసింహరాయలు అన్నమయ్యను ఆదరించినట్లు తనమీద పాటపాడనని కారణంవల్ల సంకెళ్లు వేయించినట్లు, స్వామి మహత్మ్యంత ఆ సంకెళ్ళు వూడిపడినట్లు, ఆపై రాజాశ్రయాన్ని అన్నమయ్య వదలుకొనట్లు తాళ్ళపాక చిన్నన్న 'అన్నమాచార్య చరిత్ర'లో వర్ణించాడు. ఇదేగాక అన్నమయ

రాజసేవలనుకూడా దృష్టిలో పెట్టుకొని పరోక్షంగా నిందిచాడనడానికి ఆధారాలున్నాయి.

గరిమల నెరగ గరుగాక మానవులు
సిరుల దియ్యని నోర జేదు మేనేదా
హరినారాయణ యనియెడి నోరను
దర నితరుల వేళ్ళు దడపు బెట్టు
సరవితో వేదములు చదివేటి నోరను
పరుల మీది పదాలు పాడేదా [9–16]

సభలోని పెద్దలు నచ్చజెప్ప బోయారు.

తలగరో లోకులు తడవకురో మమ్ము
కలిగినదిది మా కాపురము
నరహరి కీర్తన నావిన జిహ్వ
పరుల నుతింపగ నోపద జిహ్వ
మురహరు పదముల మొక్కిన శిరము
పరుల వందనకు బరగదు శిరము [2–144]

అని వారిని వారించినాడు. పరులనాశ్రయించిన తన అవివేకానికి నొచ్చుకున్నాడు.

ఎక్కడ చూచిన నీవే యేలికవై వుండగాను
యిక్కడా దొత్తుల బదిట్ల నేలితి నేను [5–252]
అకటి వేళల నలపైన వేళల
దేకువ హరి నామమే దిక్కు మఱిలేదు [3–100]

2 2 విజయనగరాన్ని ముట్టడించిన విరోధులు: మహాతపస్వి, విశాల హృదయులు అయిన విద్యారణ్యులవారి ఆశీస్సులతో స్థాపించబడిన విజయనగర సామ్రాజ్యం అతి స్వల్ప కాలంలో అఖండైశ్వర్యాలతో తులతూగింది. విల్లరమల్లర రాజుల్ని అణచి తమ ఏకచ్ఛత్రాధిపత్యాన్ని విజయనగర పాలకులు రుజువు చేసుకొన్నారు. ఈ విజయానికి కన్ను కుట్టిన కొందరు సామ్రాజ్యంపై దండెత్తారు. వారిలో గజపతులు, తురుష్కులు ముఖ్యులు.

2 2 1 గజపతుల దండయాత్రలు [3]: క్రి. శ. 1408 — 1503 రాజ్య కాలంలో కళింగ రాజ్యాన్ని నాల్గవ భానుదేవుడు [1414–1432] కపిలేశ్వరుడు [1432–1468] పురుషోత్తముడు [1468 – 1497] పరిపాలించారు. వీరిలో

కపిలేశ్వరుడు విజయనగర సామ్రాజ్యంపై దండెత్తి నెల్లూరు వరకు కోస్తా ఆంధ్ర ప్రాంతాన్ని కర్నూలు, వరంగల్లు జిల్లాల్ని ఆక్రమించుకొన్నాడు. గజపతుల కాలంలో రాజకీయంగా, సాంఘికంగా ఎన్నో మార్పులు వచ్చాయి. వాటిలో ఓఢ్ర భాష రాజ్యమంతట అమలు కావడం ఒకటి. ఆ కాలంలో అన్నమయ్య ఒడ్డె భాష నేర్చుకొనవలసివచ్చింది. ఆ విషయాన్ని అన్నమయ్య—

దిగి నొడ్డె భాష లాడి నొడ్డెవాడ నైతిని<br>
తెగి తెలుంగాడ నేర్చి తెలుగు నాడ నైతి<br>
అగడై శ్రీ వేంకటేశ అన్నియు విడిచి నేను<br>
తగు నీ దాసుండ నై దాసరి నైతి [9-90]

అనే పాదాలలో వాచ్యం చేశాడు.

2 - 2 - 2 తురుష్కుల విజయాలు:[4]: విజయనగర సామ్రాజ్యంపై దండెత్తిన తురుష్కులు ఫిరోజ్‌షా బహమని[1397-1422], మొదటి అహమ్మదు [1422-1435], రెండవ అహమ్మదు[1436 - 1458] హుమయూన్[1458-1461] మూడవ అహమ్మద్‌షా [1461 - 1463] ప్రసిద్ధులు. ఫిరోజ్‌షా బహమని క్రి. శ. 1397-1422 కాలంనాటివాడు. ఇతని కాలంలో బహమనీ విజయనగర రాజుల మధ్య మూడు మార్లు యుద్ధాలు జరిగాయి. మొదటి యుద్ధం హరిహర రాయల కాలంలో జరిగింది. షా దక్షిణ గోండ్వాను ధ్వంసంచేశాడు. అక్కడినుండి విజయనగర సేనల్ని తరిమాడు. రెండో యుద్ధం క్రి. శ. 1406తో మొదటి దేవరాయల కాలంలో జరిగింది. విజయనగర కోట స్వాధీనం కాలేదు. ఆ కోపంతో చుట్టుప్రక్కల ఊళ్ళను ధ్వంసం చేశాడు. మూడోసారి ఆ కోపంతో క్రి. శ. 1417 లో నల్గొండ జిల్లాలోని పానగల్ కోటను ముట్టడించాడు. ఈ ముట్టడిలో విజయ నగర సేనలు అతన్ని త్రిప్పికొట్టాయి. సుల్తాను యుద్ధరంగం వదలి పారిపోయాడు.

మొదటి మహమ్మదు[1422-1435] కాలంలో విజయనగర రాజు మొదటి విజయరాయలు. మహమ్మదు విజయనగర సామ్రాజ్యంలో రక్షణలేని గ్రామాలపై పడ్డాడు. బాలవృద్ధ స్త్రీపురుష భేదం లేకుండా ప్రజల్ని చంపాడు. తుంగభద్ర నదీ తీరంలో ఇరువురికి యుద్ధం జరిగింది. విజయరాయలు ఓడిపోయాడు. అపార ధనం యిచ్చి సంధి చేసుకొన్నాడు.

రెండవ అహమ్మదు[1436-1458]: ఇతడు మొదటి మహమ్మదు కొడుకు. ఈ కాలంలో విజయనగరాన్ని ప్రౌఢదేవరాయలు పరిపాలించేవాడు. కప్పం

బికాయిల కోసం మహమ్మదు విజయనగరంపై దండెత్తాడు. విధ్వంస కాండలు హత్యలు జరిగాక సుల్తానుకు ధనం ఇచ్చి సంధి చేసుకొన్నాడు.

హుమయూన్[1458-1461]: ఇతడు రెండవ అహమ్మదుషా కొడుకు. మహా క్రూర స్వభావం కలవాడు. అప్పుడు విజయనగరాన్ని మల్లికార్జునరాయలు పరిపాలించేవాడు. అహమ్మదు తనమీద తిరుగుబాటుచేసిన తమ్ముని అణచడానికి చేసిన దారుణాలకు అంతులేదు. రెండు వేల మంది నగర రక్షకుల్ని చిత్రవధ చేశాడు. ప్రజల్ని నానా హింసలు పెట్టాడు స్త్రీల మానభంగాలు, తిరుగుబాటులో ఏ మాత్రం సంబంధంలేని స్త్రీలను సేవకుల్ని కూలీలను, కత్తులతో గొడ్డళ్ళతో నరికి చంపాడు.

మూడవ అహమ్మదుషా[1461-1463] ఇతని కాలంలో విజయనగర రాజు మల్లికార్జునరాయలు. బహుమనీ సేనలు విజయనగరంపై దండెత్తాయి. అప్పుడే షా విజయనగర సామ్రాజ్యంలోని గోవా రేవును స్వాధీనం చేసుకొన్నాడు. ఈ తురుష్కుల దండయాత్రల్ని స్వయంగా దర్శించిన అన్నమయ్య ఆనాటి బ్రాహ్మణుల అగచాట్లు పిల్లల దైన్యం. స్త్రీల మానభంగాలు· దేవాలయాల స్థితిని

తటుములై భూసురుల తుండెములు తుండెములు
యిటువలె భూతములు యెట్టుమోనో
అటు బాలల రొదలు ఆకాశమెట్టోరిచెనో
అంగలాచేకామినుల యంగ భంగపు దోపు
లింగితానమింట సూర్యుడెట్టు చూచెనో
హింగు నానా జాతి చేత భువనమెట్లానెనో
అరుదు గోహత్యలు సేయగ దూడలంగలావ
సరిధర్మ దేవతెట్టు సమ్మతించెనో
దేవాలయాలు నానా దేశములెల్ల జొచ్చి
దేవగానెట్టుండిరో దేవతలు [11-1-133]

అనే కీర్తనలో వర్ణించాడు.

2 3 విజయనగర సామ్రాజ్యంలోని అప్రసిద్ధ మండలాధీశులు ; ప్రధాన సామ్రాజ్యాన్ని సంగమ, సాళువ వంశీయులు పరిపాలిస్తున్న రోజులలో వారికి అండదండలుగా ఉన్నవారు, చీటికి మాటికి ఎదురు తిరిగిన మండలాధీశులు కొందరున్నారు. వారిలో బోయదొరలు. రెడ్డిరాజులు పేర్కొనదగ్గవారు.

**2-3-1** బోయదొరలు : అన్నమాచార్యుల సంకీర్తనల్లో బోయనాయక ప్రస్తావన చాలా చోట్ల కనబడుతుంది. భగవంతుని తిమ్మినాయడు. బో నాయడుగా అన్నమయ్య వర్ణించాడు.

పొడవైన శేషగిరి బోయనాయడు
విడువ కిందరిగాచు వెడబోయనాయడు ॥పల్లవి॥

పొలసి మీసాల పెద్దబోయనాయడు
మలిగి వీపునగట్టి మంకుబోయినాయడు
పొలము రాజై తిరిగే బోయనాయడు
వెలయ మోటున నుండే వేట బోయనాయడు ॥పొ

పొట్టి పొట్టి యడుగుల బోయనాయడు యెందు
బట్టుపగ సాధించె బోయనాయడు
చొట్టుల మెకముననే బోయనాయడు
పట్టపు నెమలి చుంగులు బలుబోయనాయడు ॥

పొంచి శిగ్గెగ్గెరగని బోయనాయడు
మించి రాలమీద దాటి మెండు బోయనాయడు
అంచెల శ్రీ వెంకటేశుడు బోయనాయడు
పంచగాల వేలముల బలు బోయనాయడు ॥పొడ॥[1-

అనే కీర్తనలో దశావతార వర్ణన ప్రధానమయినా, బోయదొరలలోని రక వృత్తులవారిని అనగా పెద్ద బోయనాయాళ్ళు, మంకుబోయళ్ళు, పనిపాట లే తిరిగే బోయనాయళ్ళు వేట వ్యసనంగా వుండే బోయవాళ్ళు మొదలగు అన్నమయ్య కీర్తించాడు. అన్నమయ్య కాలంనాడు ఈలాంటి ప్ర కలవారు ఎక్కువగా ఉండేవారేమో! అన్నమయ్య కాలంనాటికి బోయనా సామ్రాజ్య క్షేమంకంటే స్వార్థానికి అగ్రతాంబూలం ఇచ్చినట్లు కనిపిస్తుంది. అ అన్నమయ్య వారి ఆగడాలను కుండ బద్దలు కొట్టినట్లు చెప్పాడు.

కటకటా మీరితిని కలికాలమా పుణ్య
పుణ్య ఘటన గరవైపోయె గలికాలమా ॥పల్లవి॥

భూసురుల కామినులు బోయల నామియ? కుల
జేసుకొని యాండ్లయి చిచ్చురికిరి
యీసునను నీవలన నెక్కువ కులములెల్ల

కాసుసేయక పోయె గలికాలమా ॥కట॥

అన్నలును జెల్లెండ్లు నాండ్లు మగలును వైరి
వన్ని సెడియతులు ధనవంతులైరి
ఇన్నియును జేసితివి యింకవైన నీకు
కన్నీరు రాదుగా కలికాలమా ॥కట॥

అరుధగు బతివ్రతలు అభిమానవతులు పలు
దొరలకమ్ముడువోయి తొత్తులైరి
విరకాల సుకృ............త్తమున గొంతైన
కరుణ మాల్పితివిగా కలికాలమా ॥కట॥

కోవిదుల వచను దొరల కులరాణి వాసములు
తోవలనె లంజలై తుది మీరిరి
ఏ వంక జూచినా యిట్లనే ధర్మంబు
గావు వట్టితివిగా కలికాలమా ॥కట॥

వట్టభద్రుల సతులు పలుమారు నింద............
............రివెంబు దీను లైరి
దీ(ఇ)ట్టయిన దిరు వేంకటేశ దాసులు నిన్ను
గట్టివేతురు సుమీ కలికాలమా 11-2-77

బోయనాయకులు భూసుర రాణుల్ని చెరపట్టడం, వారు మానరక్షణ కోసం మంటల్లో దూరకడం, ఇలాగే పతివ్రతలు అభిమానవతుల్ని అమ్మివేయడం కులరాణీ వాసాలు వేశ్యలు కావడం మొదలగు వర్ణనలున్న ఈ కీర్తన అనాటి అరాచక స్థితికి పట్టని దర్పణం.

2 - 3 - 2 రెడ్డిపాళెగార్లు : తిమ్మిరెడ్డి మాకునిచ్చె దిష్టమైన పొలము
బొమ్మిరెడ్డి కప్పగించి పొదిచేసె పొలము 10-52

అనే కీర్తనలో తిమ్మిరెడ్డి, బొమ్మిరెడ్డి అనే వారి పేర్లు కనబడతాయి. అదే మాదిరగా బొడ్డువెర్ల బొమ్మిరెడ్డి, పాలకొల్ని చందిరెడ్డి, కామకొల్ని మారిరెడ్డి, గండుగంటి దేవిరెడ్డి, వెలిగొండ కాపిరెడ్డి[11-2-41] మొదలగువారి ప్రస్తావన కనబడుతుంది. వీరందరు రాజులో పాలెగాళ్ళో అనడానికి—

ఒక్కడవె లోకాన కొడయవు నీవె
దిక్కుగా నెవ్వరు లేరు తిమ్మినాయడా [11-2-41]

అనే సంకీర్తన సాక్ష్యమిస్తుంది. వీరికి సంబంధించిన చారిత్రక ఆధారాలు ఏవీ లభ్యం కావడం లేదు.

2-3-3 ఇతరులు: వీరిలో కాచన, కేతు, తిక్కన, తిప్పన, తొప్పన, దేవన, పోచన, బాచన, బావన, బుక్కన, బొప్పన మొదలగు వారి పేర్లు [1-206] కనబడతాయి. కానీ వీరు ఏ ప్రాంతము వారో వారికి అన్నమయ్యతో గల సంబంధం ఏమిటో తెలియదు.

2 - 4 విజయనగర ప్రజల దృష్టిలో పాలనా వ్యవస్థ: పాలన రెండు రకాలు. ప్రజల క్షేమమే పరమార్థంగా భావించడమొకటి. తన సింహాసనం భద్రంగా ఉండడానికి ఏర్పాట్లు చేయడం రెండవది. ఈ రెండింటి పట్ల ప్రజల మనోభిప్రాయాలు భిన్నంగానే ఉంటాయి. వాటిని అన్నమయ్య కవిగా, ప్రజా ప్రతినిధిగా తన కీర్తనల్లో స్పష్టం చేశాడు.

2 - 4 - 1 రాజు — రాజ్యం: అన్నమయ్య సంకీర్తనల్లో బలవంతులయిన రాజులు సమర్థవంతమైన పరిపాలనకు సంబంధించిన కొన్ని విశేషాలు కనబడతాయి.

ఒలు దుర్గము వానికి భయమేమిటా లేదు
కలిమి గల వానికి కడమ లేదు [2-237]

ఇలాగే అసమర్థులైన రాజులు అసమర్థుని పాలనకు సంబంధించిన చరణాలు కూడా ఉన్నాయి.

పట్టభద్రుఁడు గూర్చుండె బలు సింహాసనంపై
వెట్టి బంటు బెట్టేవారు వెఱ్ఱులే కారా [2-17]
కొండంత దొరతనము కోరి మీద వేసుకొంటే
నుండనే యీ బహురూప మాడక పోదు [1-417]
అడ్డము లేని నాలిక నాడుమరు గాక భూమి
దొడ్డవాడేమి సేసినా దోసమందునేది [10-89]
సిరుల రాజైతే నేమి సేసిన నేరమి లేదు
పరమాధికారియైతే బాపము లేదు [2-29]

ఇవేగాక రాజ్యకాంక్షులై ప్రజల్ని పట్టించుకోని రాజుల దుర్వర్తనాల్ని అన్నమయ్య ప్రస్తావించాడు.

తావులేలే రాజులకు దయగొంత పుట్టదాయ

పలుమారు నమ్మించి ప్రాణములు గొనగాను
యిల దమలో బ్రాణారెట్లుండెనో [11-1-133]

ఇవేగాక రాచబలిమి [6-165], రాచయీవి [10-243], రాచాజ్ఞ [7-209]లు వ్యవహారాలు అన్నమయ్య తన కీర్తనల్లో స్పష్టం చేశాడు.

2-4-1-2 రాజులు భటులు: ఏ రాజు ప్రసిద్ధుడు కావాలన్నా అతని రాజ్యంతో బాటు అతని బలగం నారి అండదండలు కూడా ఉండాలి అన్నమయ్య ఈ విషయాన్ని తన సంకీర్తనల్లో స్పష్టం చేశాడు.

ఏలికకై పగవారి నెదిరించి బంటౌకడు
మేలైన పదవులంది యెరసెాట [2-352]
ఎన్నగ బంట్లనేలే యేలిక జీతాలు వెట్టి
మన్నించి కాచుకొని మనపినయట్లు [2-343]

భటుడేవిధంగా ఉండాలో ఒక హనుమత్సంకీర్తనలో అన్నమయ్య స్పష్టం చేశాడు.

ఏలికను దైవముగా నెంచి కొల్చేవాడె బంటు
తాలిమి గలిగిన యాతడె బంటు
పాలుమాలిక యేపొద్దు పనిసేయువాడె బంటు
వేళ గాచుక వుండేటి వెరవదే బంటు
తనుమనోవంచన లెంతటా లేనివాడె బంటు
ధనము పట్టున శుద్ధాత్మకుడు బంటు
అనిశము నెదురు మాటాడని వాడె బంటు
అనిమొన దిరుగని యాతడె బంటు
చెప్పినట్లనే నడచిన యాతడె బంటు
తప్పలేక హితుడైె నాతడె బంటు
మెప్పించుక విశ్వాసాన మెలుగువాడె బంటు
యెప్పుడును ద్రోహి గాని హితుడె బంటు [10-278]

ఇది అనాటి భటుల ప్రవృత్తి కావచ్చు అలాగే రాచబలంతో విర్రవీగే భటుల వర్ణనను అన్నమయ్య—

రాజువద్దనున్న బంటు రాజే తానౌనా [2-139]

అని స్పష్టం చేశాడు. పై పరిశీలనవల్ల తాళ్ళపాక అన్నమయ్య జీవిత కాలంలో

కర్ణాటాంధ్ర ప్రాంతాలు కల్లోలాలతో సతమతమైనట్లు, శాంతి సౌఖ్యాలు కరువైనట్లు స్పష్టమవుతుంది.

### సంఖ్యా సూచికలు

1 *A History of South India* *Page 310*
2 విజ్ఞాన సర్వస్వం, సం. 8 పుట 154
3 విజయనగర చరిత్ర, పుట 51
4 ఆంధ్రుల సంస్కృతి – చరిత్ర, సం. పుట 109

## 3 అన్నమయ్య కాలం నాటికి కర్ణాటాంధ్ర ప్రాంత మత వ్యవస్థ

మతమనే మాటకు అభిప్రాయం, సమ్మతి. శాస్త్రం, సమ్మతం తెలియబడింది పూజింపబడింది అనే అర్థాలున్నాయి. మతం మానవత్వానికి ప్రధాన ధర్మం. మతం అంటే మనస్సు నమ్మిన విధానమని పేరు, అభిప్రాయం అని అర్థం. లోకంలో అనేక మతాలు ఆవరించి ఉన్నాయి. ప్రతి మతంలోను జగత్కర్తృత్వం, జగత్కర్త యొక్క సాకార నిరాకారవాద లక్షణాలు కనబడతాయి.

### 3 – 1 ప్రసిద్ధ గ్రంథాలలో మత నిర్వచనాలు :

**ENCYCLOPAEDIA BRISTANICA:** Mans relation to that which he regards as ''holy'' need not to be thought of as supernatural, which less as personal; and if the world ''God'' be defined in personal or supernatural terms, it follows that religion includes far more than the, relation to God or a God Similarly, the term ''relation'' to the holy may be conceived of in a variety of forms.

తెలుగు విజ్ఞాన సర్వస్వం :

Religions of the natural life, and of an animistic force. Religions of anthropomorphism and external morality. Religions of true monotheism and reconcili- ation. Religions of monothistic tendency and ethical dualism.

మతం అంటే పాశ్చాత్యుల అభిప్రాయంలో పరమేశ్వరునితో, మానవునికిగల [illegible] ప్రవర్తనం, ఆచారాలు. అభ్యాసాలు, మత

అభ్యాసాలు. మత సంబంధాలని అంటారు. మతం మనుష్యుల్లో వుండే రీతిని దైవారాధన, సంఘ బాధ్యతల వైపు మళ్లిస్తుంది.

**OXFORD ENCYCLOPEDIC DICTONARY:**

Human recognation of superhuman controlling and esp. of a personal God Gods entitled to Obediance power and worship' effect of such recognition on conduct or mental attitude.

**STANDARD COMPREHENSIVE INTERNATIONAL DICTIONARY:** A belief binding the spirtual nature of man to a supernatural being, as involving a feeling of defendence, and responsibility, together with the feelings and practices which naturally flow from such a belief.

శబ్ద రత్నాకరం మతం; అభిప్రాయం, సమ్మతి, శాస్త్రం, సమ్మతం, తెలియబడింది, పూజింపబడింది [త్రిమతములు, వైష్ణవం, శైవం, శాక్తం గాణపత్యం, సౌరం, కాపాలికం].

3 - 2 అన్నమయ్య సంకీర్తనల్లో 'మతం': భారతదేశంలో నాటికి నేటికి మతం, భాష రెండూ, చాలా శక్తివంతమైన అంశాలు. అన్నమయ్య కాలంలో ప్రజలకు మతం పట్ల గట్టి అభినివేశము వుండేది. దక్షిణ దేశంలోని వీరశైవ, అద్వైత సంప్రదాయాలే కాకుండా ఉత్తర దేశ నుండి మరి కొన్ని సంప్రదాయాలు దిగుమతి అయినాయి రామానుజ మతమే వైష్ణవ అని భావించే వారికి పై మతాలు కొరుకువడని కొయ్యలయ్యాయి. సామాన్య మానవునికి దిక్కు తోచని పరిస్థితులు ఎదురయ్యాయి. అంచేత అన్నమాచార్యులు సామాన్య మానవునిలాగ మతం గురించిన బాహ్య చర్చ చేశాడు.

ఎక్కడి మతములింక నేమి సోదించేము నేము
తక్కక శ్రీపతి నీవే దయ జూతు గాక 2-52

అన్ని మతములు సరియైతే ను వాసి లేదా
వెన్నగు బురాణాలు చెప్పగాక 2-170

వింత చదువులవల్ల వేవేలు మతాలు గంటి 2-256

వంత కర్మముల వల్ల సాము గంటిని 7-22

పెక్కు మతములు చూచి బెండు పడ్డవారు లేరా 2-495

ఎవ్వరు వేల్పులో ఎరుగమి సుర
లెవ్వరో నేమెఱుగము 11-2-17

దేవుడూ నొక్కడె తెలియుదాక పెక్కు
దేవత లై భ్రమించుచు దేహము కొన్నాళ్ళు 10-256

**3 - 3 అన్నమయ్య కాలంనాటి మత సంప్రదాయాలు:** తాళ్ళపాక అన్నమయ్య కాలం నాటికి ఆంధ్ర దేశంలో అనేక సంప్రదాయాలు ప్రచారంలో వున్నాయి. వాటిలో వీర శైవ సంప్రదాయం ముఖ్యమైనది. అన్నమయ్య ఈ సంప్రదాయాన్ని ప్రత్యక్షంగా పరోక్షంగా వ్యక్తం చేశాడు.

**3-3-1 వీరశైవ సంప్రదాయం:** శైవం నుంచి వెలువడిన ఒక శాఖ వీర శైవం. వీర శైవ మతాన్ని లింగాయతమని కూడా అంటారు. వీరు తమ మత చిహ్నంగా లింగాన్ని ధరిస్తారు అంచేత లింగాయతులయ్యారు. వీర శైవం ఎప్పుడు వ్యవస్థాపిత మయిందో చెప్పడం కష్టం లోక వ్యవహారాన్ని అనుసరించి వీర శైవ మతానికి దర్శనానికి కూడా వ్యవస్థాపకుడు బసవడు అనే బ్రాహ్మణ యువకుడు. వీరసైవుల దార్శనిక సిద్ధాంతం శివ విశిష్టాద్వైతం. వీరు శివుడే పరతత్వమని విశ్వసిస్తారు. ఆ శివుడు విశిష్టుడు. శక్తి శివునిలోనే వుంటుంది. శివుడు అనంతుడు, స్వయం ప్రకాశుడు, చేతనాచేతన రూపమైన జగత్తంతా కారణ రూపంలో శివునియందే అణగి వుంటుంది శివుడు కోరినప్పుడు సృష్టి కార్యానికి ఉపక్రమిస్తుంది. శివుడు స్థితి కారకుడు, లయకారుడు. ఆయన లీల వల్లనే సృష్టి కార్యం కొనసాగుతుంది.

వీర సైవ దర్శనంలో 'స్థలం "లింగం" 'అంగం' అనేవి చాలా ముఖ్యమైన పదాలు సాధారణంగా 'ప్రదేశం' అనే అర్థంలో వాడబడే 'స్థల' పదానికి ఈ దర్శనంలో విశ్వానికి ఆధారం భూమి అని అర్థం. వీరసైవ మతంలో మరొక విలక్షణ కల్పణ మానవ శరీరంతో లింగానికి అభేదం కల్పించడం దీనిని బట్టి పరమ దైవమైన లింగానికి పరిమితి జీవుడైన అంగానికి అభేదం.

**3-3-1-1 అన్నమయ్య సంకీర్తనల్లో వీర శైవ విశేషాలు:** అన్నమయ్య తన కాలం నాటి వీర శైవులు, వారి ఆచార విశ్వాసాలను సంకీర్తనల్లో ప్రస్తావించాడు.–

అరుత లింగము గట్టి యది నమ్మ జాలక
ఏరువత యేగినబత్తుడ నైతి 1-13

అరయ జీవుల కెల్లా నబేద మైతే

గురుడు శిష్యుడు లేడు కూడద ధర్మము
సహజ లీలా విభూతి సర్వము మిథ్యయైతే 1-13
అక్కటం రావణు బ్రహ్మహత్య నీకు నేడది
పుక్కటి పురాణ లింగపూజ నీకు నేడది 9-204
కలకాలమునకు లింగము మీద యెలుకయై
తల కొనియె నాత్మ పరి తాపము 11-3-109
మీరు చేతు లీయ వద్దు మీరుగాళ్ళీయ వద్దు
బీరాన గుండెలు గోసి పెట్టవద్దు
గోరపడి చిప్పలోన గుండాలు వొలవద్దు
ఊరకే మీవార మని వున్న జాలు
సిడిదల లియ్యవద్దు జీవాల జంపవద్దు
బడి బడి పగ్గాల బొరవద్దు 11-2-62
సిడిమీద చిత్తరవు చిమ్ములు చిమ్మగ వద్దు.

పై పాదాలబట్టి వీరశైవులకు లింగారాధనపట్ల అనురక్తి, శివాధిక్యంపట్ల పట్టుదల, భక్తి ప్రదర్శన పట్ల అచంచల విశ్వాసం మొదలయినవి తెలుస్తాయి.

3 – 3 – 2 అద్వైత సంప్రదాయం ; 'అద్వైతమ్' ద్వే – ఇతేయస్యతత్ ద్వితం. ద్వితయేవ ద్వైతమ్, న ద్వైతం అద్వైతమ్-అని విగ్రహం. రెండు విధాలుగా లేనిది, ఒకటే విధం. అంటే విజాతీయమైన జగత్తు మిథ్య కాబట్టి విజాతీయమే లేనందువల్ల విజాతీయ భేదం ఆత్మకు ప్రాప్తించదు. సజాతీయమైన మరొక ఆత్మ లేనందువల్ల సజాతీయ భేదం కూడా ఆత్మకు ప్రాప్తించదు. విజాతీయ స్వగత శూన్యమైన చిద్రూప బ్రహ్మమొక్కటియే సత్యం. ప్రపంచం అంతా మిథ్య అని అద్వైతం అనే పదం వల్ల తేలిన అంశం.

ఈ అద్వైత గురు పరంపర అద్వైతం, శ్రుతి, స్మృతి పురాణేతిహాస ప్రసిద్ధం దీన్ని సదాశివ, విష్ణు, చతుర్ముఖ, బ్రహ్మ, వశిష్ఠ, శక్తి, పరాశర, వ్యాస, శుక, యోగీంద్రునికి, తద్వారా గౌడపాదాచార్య గోవింద భగత్పాదులను ఉపదేష్టలై ఈ అద్వైతాన్ని భూలోకంలో వ్యాపింపచేశారు. జీవాత్మ పరమాత్మలకు దశా భేధమే కాని వస్తువు ఒక్కటే అనునది అద్వైతం.

3-3-2-1 అన్నమయ్య సంకీర్తనల్లో అద్వైతం : అన్నమయ్య కీర్తనలలో చాలా చోట్ల అద్వైత మత సిద్ధాంతాలు కనిపిస్తాయి. ఈ అంశాలను గురించి

"అన్నమయ్య నందవరీ వంశమునకు చెందిన స్మార్త బ్రాహ్మణుడు. కావున అతడు కులానుగతముగా అద్వైతి. అది తన పుట్టుకతో గట్టి వైష్ణవముగా మారినది. కాని కొన్ని పట్టులందు వంశ క్రమంగా వచ్చిన అద్వైత వాసన జిడ్డు ఈతనిని వదలలేదు." అని అన్నారు. శ్రీ యల్లంరాజు శ్రీనివాసరాజు-"అన్నమయ్య అధ్యాత్మిక సాధానికంతటికి పునాది అయిన అద్వైత విజ్ఞానం అసలు అన్నమయ్య వైష్ణవుడు కాడు గొప్ప అద్వైతి. వైష్ణవమాయన మధ్యలో పుచ్చుకొన్నదే. మధ్య వైష్ణవుని నామాలు పెద్ద అన్నట్టు నామాలు పెద్దగా దిద్ది వుండవచ్చు. నారాయణుణ్ణి ఏకైక దైవమని కొనియాడి వుండవచ్చు. మాధవేతర కథా బధిరుడే కావచ్చు. అయినా చిన్నప్పటినుంచి ఒంటబట్టిన అద్వయిత తత్వాన్ని మరువలేక పోయాడన్నమయ్య. ఎక్కడ బడితే అక్కడ అద్వయిత వాసనలే గుబాళిస్తాయి" 2 అన్నారు ఈ అద్వయిత దృష్టిని అన్నమయ్య కీర్తనలలో మూడు కోణాలలో పరిశీలించవచ్చు

1. దేవతా స్తుతి, 2. అద్వయిత సిద్ధాంతాలు, 3. అద్వయిత పరిభాష

3-2-2-1-1 దేవతా స్తుతి వైష్ణవులకు నరసింహుడు సాక్షాత్తు విష్ణుమూర్తి. కానీ అద్వయితులకు నరసింహుడు హరిహర మూర్తి వారికి నరసింహస్వామి ఊర్ధ్వభాగం శివరూపం క్రింది భాగం విష్ణు రూపం. "ఆ కంఠం విష్ణురూపాయ అత ఊర్ధ్వం శివరూపిణే" అన్నది ప్రమాణం, శివ స్తుతిలో నమక చమకాదులక్కు ప్రాధాన్యం ఉంది అద్వయితులు శివ పూజలో నమ్మకాలను విధిగా చదువుతారు. కానీ వైష్ణవుల పూజలలో ఎక్కడా నమక చమకాల ప్రసక్తి కనపడదు. అద్వయితి కావడంవల్ల అన్నమయ్య ఈ నమక చమకాలతో నరసింహుని—

నమక చమక హిత నారసింహా
నవనీత చోర శ్రీ నారసింహా 1-259

అని కీర్తించాడు

3-3-2-1-2 అద్వయిత సిద్ధాంతాలు : అద్వయిత సిద్ధాంతాలలో మాయావాదం శుద్ధ చైతన్యం, సమదర్శనత్వం మొదలుగునవి ప్రధానాలు.

మాయావాదం: అద్వయితుల మాయవల్ల కనబడే ప్రపంచం అంతా అసత్యమని

ప్రకృతిలో బయటకు కనబడని పరమాత్మ సత్యమని నమ్ముతారు. అందువల్లనే అద్వైతుల్ని మాయావాదులు అంటారు. అన్నమయ్య సంకీర్తనల్లో చాలా చోట్ల మాయావాద ప్రస్తావన కనబడుతుంది.

తల లేదు తోక లేదు దైవ మాయలకు
తెలిసియు తెలియక తిరిగేము నేము
ఏమి సేయవచ్చు హరి యెల యించే మాయలివి
వేమరు నాతని గొల్చి వేడుకొంటగాక
ఎరగడు పరసుఖ మీశ్వరుని మాయలను
నెఱి విచారముల నెగడిన దాక
పుట్టు మాలిన బోకివి నన్ను
దిట్టవదే మోసి దిమ్మరి మాయ 1-107

కన్నుల యెదుటను గాంచిన జగమిది
పన్నిన ప్రకృతియు బ్రహ్మముని
జీవుడించు కింతచేత సముద్రమంత
వేవెక్కి పలుమారు చిగిరించే మాయ
చాపల బుద్ధులు సమయమని రాసులు
రాపాడి గడవ రాదు వో మాయ
నటనల భ్రమయకు నా మనసా
ఘటించు హరియె కలవాడు
చచ్చేటి దాక మాయ సరి బుట్టేదాక మాయ
మచ్చు వేపుల సిరులు మాయలో మాయ
వచ్చేటి దాక మాయ వచ్చి పొయ్యేదాక మాయ 7-224

యింకను యీ మాయ 10-67, 6-180, 8-234, 15-100, 11-1-79, 11-3-133, 7-122, 10-134, కీర్తనలలో కనబడుతుంది.

శుద్ధ చైతన్యవాదం: అద్వైత మతానికి చైతన్యది ఒక పటిష్టమైన సత్యం వారు ఈ శుద్ధ చైతన్యానికి భిన్నంగా ఏదీ లేదని అంటారు. దీనిని అన్నమయ్య—

నెరి చైతన్యమెల్లా నీ సొమ్మై వుండగాను
యెరుక వొక్కటే కాక యెవరున్నా రీడను
తెలియని వారికి తెర మరుగు
తెలిసిన వారికి దిష్టం బిదియే

వాక్యాలలో స్పష్టం చేశాడు.

సమ దర్శనత్వం : అన్నమయ్య సాధన సంపత్తి కోసముపదేశించిన అధ్యాత్మ గుణ సంపత్తీ కూడా కొత్తదిగాదు. అద్వైతుల సమదర్శనమే ఇది అన్నమయ్య "శరణాగతి" అన్నప్పటికి అతని దృష్టిలో శరణాగతికర్థం వేరు. అది జ్ఞాన పూర్వకమైన ప్రపత్తి. విశ్వమంతా వాసుదేవమయంగా భావించడం జ్ఞానం కాని దాసత్వమే శరణాగతి కాదు. ఇదే సమ దర్శనం. అన్నమయ్య రచనల్లో ఈ భావం—

దైవమొక్కడే సంతత భజనీయుడు
భావము సమబుద్ధి బాయక దగదు
హరియే సకలాంత రాత్మకుడట గాన
తిరమై యొకరి నిందింప దగదు
అరయగ లోకముల నిత్యమటు గాన
మరిగి కొందర మీాడి మమతయు వలదు

3-3-2-1-3 అద్వైత పరిభాష: ఒక్కొక్క మతానికి కొన్ని పరిభాషలు, కొన్ని ఉదాహరణలు పరిమితం అద్వైత భావమే గాదు, అద్వైత పరిభాష కూడా అన్నమయ్య పుణికి పుచ్చుకొన్నాడు. మచ్చుకు కొన్ని—

వరుసల నన్నిటా వన్నె బంగారమె
పరిపరి విధములా పలు సొమ్ములైనట్లు
వెలయ వేంకటేశ వివిధ జంతువులకు
అలవి లేని భూమే ఆధారమైనట్లు
జలము లోపల నున్న చంద్రుని నీడవలె
నలుగడల గదలీ నా మనసు
వెలుచు మేఘములు గప్పిన సూర్యుని వలె
వెలుగదు నాలోని విజ్ఞానము
చిత్తమే పాపము చిత్తమే పుణ్యము
చిత్తమే మోక్ష సిద్ధియును

విష్ణువే దైవతం అని, విశ్వసించే మతం వైష్ణవ మతం విష్ణు భగవానుడు వేద కాలంనాటి దేవత. ఇతడే పరాత్పరుడు, జగదీశ్వరుడు, వైష్ణవ మతానికి అంకురం ఋగ్వేదంలో కనబడుతుంది. మహాభారతేతిహాసంలో పరమాత్మ, లేదా

పరబ్రహ్మ, నారాయణుడని, విష్ణువని వర్ణిస్తూ ఇతడే వాసుదేవుడని చెప్పబడింది.

3-4 అన్నమయ్య కాలంనాటి అర్చామూర్తులు: అన్నమాచార్యుల కాలం నాటికి వైష్ణవానికి సంబంధించి శ్రీమద్రామానుజ సంప్రదాయమే కాకుండా మరి కొన్ని ఆరాధన సంప్రదాయాలు వచ్చాయి. వాటిలో విఠలారాధన, జగన్నాథారాధన, రాధామాధవ ఆరాధన, హనుమదారాధన, మొదలుగునవి ముఖ్యమైనవి.

3-4-1 విఠలారాధన; విఠలుడంటే పాండురంగ విఠలుడని అభిప్రాయం. ఈ విఠలుడు మహారాష్ట్రంలో భీమా నదికి ఉప నది అయిన చంద్రభాగ నదీ తీరంలో సాక్షాత్కరించిన మూర్తి. ఈ మూర్తి జిన దేవుడని, శివుడని అభిప్రాయ భేదాలున్నాయి. అయినా ద్వైత మతానుయాయులు, తుకారాం లాంటి భక్తులు ఈ స్వామిని విష్ణువుగానే కీర్తించారు. విజయనగర కాలంలో కర్ణాటాంధ్ర ప్రాంతాలు కలిసి మెలిసి ఉండేవి. అందువల్ల కన్నడిగులు తెలుగువారి మధ్య ఎన్నో ఆదాన ప్రదానాలు జరిగాయి వాటిలో విఠలారాధన ఒకటి. తాళ్ళపాక వారు విఠలున్ని వేంకటేశ్వరునిగా భావించారు. ఆ కారణం వల్లనే హరిదాసులుకూడా వేంకటేశ్వరుణ్ణి విఠల రూపంగా సాక్షాత్కరించుకొన్నారు. ఈ సమ భావనవల్ల కర్ణాటాంధ్ర ప్రాంతాలలో ఎన్నో విఠలాలయాలున్నాయి. వేంకటేశ్వరాలయాలు వెలిశాయి.

3-4-1-1 అన్నమయ్య సంకీర్తనల్లో విఠలుడు: అన్నమయ్య విఠలుని సంకీర్తనలు వ్రాయడానికి ప్రధానంగా రెండు కారణాలున్నట్లు డా॥ కె. సర్వోత్తమ రావుగారు—

మొదటిది అన్నమయ్యది విస్తృత వైష్ణవ మతాభిమానం. విశిష్టాద్వైతాన్ని స్థాపించినవారు రామానుజుల వారు. ఆళ్వారులు 108 దివ్య తిరుపతుల్ని దివ్య దేశాలుగా కీర్తించారు. వారికి శ్రీరంగం, అహోబిలం, కంచి, తిరుపతి ప్రధాన మత కేంద్రాలు మరి నాలాయిర దివ్య ప్రబంధం పవిత్ర గ్రంథం. మంత్రాలకిచ్చిన గౌరవాన్ని ఈ నాటికి తమిళులు దివ్య ప్రబంధ పఠనానికి ఇస్తారు. అన్నమయ్య మొదట స్మార్తుడు. ఘన విష్ణువు చలువతో వైష్ణవుడయినాడు. అయినా అతనిది వీర వైష్ణవం కాదు. విస్తృత వైష్ణవం. అందువల్లనే చైతన్యుల పంథాను గౌరవించాడు. రాధామాధవుల్ని కొనియాడాడు. ద్వైతులు హనుమంతునికిచ్చే స్థానాన్ని గుర్తించి ఆళ్వార్లకంటె అధికంగా కీర్తనలు వ్రాశాడు మరి మహారాష్ట్రులు మాధ్వులు విఠలునికిచ్చే ఆదరాన్ని గుర్తించి విఠల సంకీర్తనలు వ్రాశాడు.

అన్నమయ్యకు ఆశ్రమమిచ్చినవాడు సాళువ నరసింహరాయులు అన్నమయ్య

ఆశీర్వాదబలం వల్ల సామాన్య దండనాథుడు సార్వ భౌముడయ్యాడు విజయనగర పట్టాభిషిక్తుడయ్యాడు అప్పటికే విజయనగరంలో విఠలారాధన ఉంది ఇమ్మడి దేవ రాయులు విఠల స్వామికి చేసిన కైంకర్యం గురించిన ప్రస్తావన క్రీ. శ. 1508 నాటి శాసనంలో వుంది అన్నమయ్య విజయనగరాన్ని ఎన్నోసార్లు దర్శించినట్టుంది మహారాష్ట్ర భక్తులైన జ్ఞానదేవనామదేవాదుల ప్రభావం విజయనగర ప్రజలపై వుండడం అన్నమయ్య గుర్తించాడు మహమ్మదీయుల ధాటికి గురికాకుండా హిందూ మతాన్ని రక్షించడానికోసం స్థాపించబడిన సామ్రాజ్యం విజయనగర సామ్రాజ్యం ఉత్తమాశ యం కోసం విభేదాలను విస్మరించడం న్యాయమని అన్నమయ్య భావించి ఉండవచ్చు అందువల్ల దక్షిణాది వైష్ణవులకు విఠలుడు శ్రీరంగడంత ముఖ్యుడు కాకపోయిన అన్నమయ్య తన సంకీర్తన రాశిలో విఠలునికి శాశ్వత స్థానం కల్పించి ఇతరులకు మార్గదర్శకుడయ్యాడు." 3 అని భావించాడు.

వసుధఁజూడ పిన్న వానివలె నున్నవాఁడు
దెసనన్ని విద్యలాను వెలసె విఠలుడు 2-217

మొక్కులీడవయ్యా నీవు ముద్దు విట్టలా మా
పక్కవాయ నెప్పుడును పండరంగ విట్టలా 26-369

పాదికెత్తు మెరుఁగారు బంగారు గుండు
సేనదీర మెడఁగట్ట చిత్తగించితి
యేదెస కానిక తెచ్చి యిచ్చి యిచ్చిరి నీకెవ్వరో
పాదపు గజ్జెలు మోయ పండరంగిరాయి 12-219

రసికుడవౌదు పండరంగి నాథా నీ
పసల జిక్కితి మిదె పండరంగినాథా 17-127

అన్నమయ్య విఠలుణ్ణి వేంకటేశ్వరుడుగా భావించి కీర్తనలు రచించాడు. మచ్చుకు-

ఎలమి శ్రీ వేంకటేశు డితడే పదారు వేల
చెలులతో గూడినాడు శ్రీ విట్టలేశుడు
ఖిల్లదపు శ్రీ వేంకటపతివై పాండురంగాన
చల్లగా నెలకొంటివి జయ విఠలేశ్వరా 10-171

వెన్నతో శ్రీ వేంకటాద్రి విట్టలేశా నీవు
వెన్నుడవు వెయి నామాల విట్టలేశా 26-449

3-4-2 రాధా మాధవ ఆరాధన : ఉత్తరంనుండి దక్షిణానికి ప్రాకిన మరొక ఆరాధనా సంప్రదాయం రాధామాధవ సంప్రదాయం. ఇది నింబార్కు మతానికి సంబంధించినది ఇతని మతంలో రాధకు ప్రత్యేక స్థానం వుంది. చైతన్య రచనలలో కూడా రాధాకృష్ణుల ప్రేమ తత్వం స్పష్టంగా కనబడుతుంది ఈ రాధను మొదట ఆంధ్ర దేశంలో కావ్యోన్ముఖంగా ప్రస్తావించిన వాడు శ్రీనాథుడు. అతడు తన భీమేశ్వర పురాణంలో

[library stamp]

వాలిక మోము మత్తవన
బరివా కిశోర లాస్య లీలపై
వాలిచి పచ్చ కప్పురపు
వాసన తోడి ముఖారవింద తాం
బూలపు మోవి మోవిపయి
మోపుచు రాధకు నిచ్చు ధూర్త గో
పాలుడు బ్రోచు గావుత న
పార కృపామతి మంత్రియన్ననిన్

[భీమేశ్వర. పు. ఆ 1, పద్యం 3]

భారత, భాగవత, హరి వంశాల్లో రాధ లేదు. బ్రహ్మ వైవర్తపురాణం బ్రహ్మఖండం 45వ అధ్యాయంలో రాధ ప్రసక్తి ఉంది. గోలోకంలో బృందావనం ఉంది. శతశృంగనే చోట మల్లికావనంలో జగన్నాథుడు రత్న సింహాసనంలో ఆశీనుడై ఉన్నాడు. అపుడు తనకు క్రీడాభిలాష కలిగింది. ఆ మల్లికా వనంలో ఎవరేది అనుకొంటే అలా జరుగుతుంది, అందువల్ల ఆ స్వామి రెండు రూపాల వాడయ్యాడు. కుడి దేహం కృష్ణుడైతే, ఎడమ భాగం రాధ అయింది.

3-4-2-1 అన్నమయ్య సంకీర్తనల్లో రాధామాధవులు అన్నమయ్య సంస్కృత సంకీర్తనలలో రాధ పూర్వ జన్మ వృత్తాంతం కనిపించదు.

అతి శోభితేయం రాధా
సతత విలాస వశా రాధా
దర్పక బలబోధా రాధా
తర్పణ గంధవిధా రాధా
దర్శక రసవేధా రాధా
తారి తాప రోధా రాధా

తారుణ్యోద్బోధా రాధా
దారి తాను రోధా రాధా
ధారి తాప రాధా రాధా 4-48

పై కీర్తనలో కృష్ణలాలితయైన రాధ వర్ణన, లాలింపబడిన తీరు అన్నమయ్య వర్ణించాడు.

రాధా మాధవ రతి చకితమితి
బోధావహం శ్రుతి భూషణం 3-664
ఏవం విచర హేలా విముఖ
శ్రీ వేంకట గిరి దేవోఽయం;
పావన రాధా పరిరంభ సుఖ
శ్రీ వైభవ సుస్థిరో భవతి 12-166

3-4-3 జగన్నాథారాధన: జగన్నాధుడైన శ్రీకృష్ణ భగవానుని ఆలయం ఇక్కడ ఉండడంవల్ల దీన్ని జగన్నాధం అంటారు. ఇది భారత దేశంలోని ప్రజలందరికి తెలిసిన ఆలయం. ఆలయానికి మూడు వైపుల మాగాణీ భూములు తూర్పు దిక్కులో సముద్రం ఉన్నాయి. ఆలయ ప్రధాన గోపురం ఎత్తు 192 అడుగులు. ఈ ఆలయానికి చాల విశాలమైన ప్రాంగణం ఉంది. ఆలయం పొడవు 652 అడుగులు వెడల్పు 630 అడుగులు. ఆలయ ప్రాంగణంలో దాదాపు నూట ఇరవై హిందూ మత అంతరాలయాలు ఉన్నాయి. ఇందులో జగన్నాధస్వామి ఆలయం ముఖ్యమైంది ఆలయానికి ఎదురుగా పెద్ద ధ్వజ స్తంభం ఉంది. ఆలయం లోపల కానుకల మందిరం, నృత్య మంటపం, సభా మందిరం, గర్భ గుడి ఉన్నాయి. గర్భ గుడిలో బలరామ, సుభద్రా సమేతుడై శ్రీకృష్ణ భగవానుడు జగన్నాధస్వామి అనే పేరుతో ఉన్నాడు. సృష్టి, స్థితి, లయ కారకులలో స్థితికర్త అయిన జగన్నాధుడు అత్యంత ప్రేమమూర్తి. స్థితి కర్త కావడంవల్ల మానవకోటికి అత్యంత ప్రియుడు.

జగన్నాధాలయంలో గొప్పవాడనిగాని, కొద్దివాడనిగాని బీదభాగ్యవంతుడనే భేదం గాని, బ్రాహ్మణ ఛండాలుడనే భేదంగాని, జాతి మత విచక్షణలు లేవు ప్రజలంతా గుంపుకూడి స్వామిని సేవిస్తారు. ఆలయంలోని పూజారులు మంగలి కులం వారు. వీరిచే నివేదితమైన ప్రసాదాన్ని బ్రాహ్మణులాదిగా అన్ని కులాలవారు స్వీకరిస్తారు. అందుచేతనే స్వామివారిని "సర్వం జగన్నాథం అంటారు."

పూజాదికాలు: స్వామివారికి నిత్య పూజలు జరుగుతున్నాయి. ఇవిగాక జగన్నాధ

స్వామి ఆలయంలో సంవత్సరానికి 24 పర్యాయాలు ఉత్సవాలు జరుగుతున్నాయి ఇందులో ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో జరిగే బ్రహ్మోత్సవాలు, రథోత్సవాలు ముఖ్యమైనవి జగన్నాథ, బలరామ, సుభద్రల చందనతరు నిర్మిత విగ్రహాలు వేర్వేరు రథాలపై ఉంచి ఊరేగిస్తారు జగన్నాథస్వామి రథం చాలా పెద్దది. దీనికి 16 చక్రాలున్నాయి. ఈ రథాలను లాగడానికి జాగీరుదారులున్నారు వివిధ వాద్యాలతో స్వామివారి రథోత్సవం కోలాహలంగా వుంటుంది. ఈ స్వామి ఆరాధన అన్నమయ్య కాలంనాటికి విస్తరించింది. అన్నమయ్య బహుశః ఈ క్షేత్రం దర్శించి ఉండవచ్చు లేదా గజపతుల ప్రభావంవల ఆంధ్ర దేశంలోను ఈ స్వామి ఆరాధనపట్ల మక్కువ పెరిగి ఉండవచ్చు.

ఒగి నొడ్డి భాషలాడి నొడ్డెవాడ నైతిని
తెగి తెలుంగాడ నేర్చి తెలుగువాడ నైతి
అగడై శ్రీ వేంకటేశ అన్నియు విడిచి నేను
తగు నీ దాసుండ నై దాసరి నైతి 9-90

3-4-3-1 అన్నమయ్య కీర్తనల్లో జగన్నాథుడు: అన్నమయ్య సంకీర్తనల్లో 'జగన్నాథ' ప్రస్తావన నామావళిలో ఒక భాగంగా కనిపిస్తుంది. కొన్ని కీర్తనలలో పూరీ జగన్నాథ ఆలయ స్మరణ పూర్వకంగాను కనిపిస్తుంది.

నారాయణం జగన్నాథం త్రిలోకైక
పారాయణం భక్త పావనం
దూరీ కరోమ్యహం దురిత దూరేణ సం
సార సాగర మగ్న చంచల త్వేన 1-265

అందరికి నితడెపో అంతరాత్ము డనుచు
నందు రితడో మఱియు నవల నొకడో
నందక ధరుడు జగన్నాథు డచ్యుతుడు గో
విందు డీతడు గాక వేరొకడు గలడో 1-37

దేవ జగన్నాథ యంటే తెగని జన్మములేవి
కైవశము నా మనసు గాదుగాక 1-407

అండజ గామన నిత్య హరి ముకుంద
పండరి గమన ...

జలధి విహార కుంజర వరద
సులభ సుభద్రా సుముఖ సురేశ్వర
కలిదోస హరణ జగన్నాథా 1-323
అరుదరుదు నీ మహి మతి మానుషము ఛూడ
పురుషోత్తమ దివ్య పుర జగన్నాథా 7-195
జగన్నాథుడు వీడే సర్వ రషకుడు వీడే
నిగమ వేద్యుడైన నిత్యుడు వీడే 11-1-205
త్వమేవ శరణం త్వమేవ శరణం
కమలోదర శ్రీ జగన్నాథా 11-3-111

3-4-4 హనుమదారాధన; రామానుజ వైష్ణవంలో పంచాయుధాలకు గరుత్మంతాదులకు ప్రాధాన్యం ఎక్కువ. ద్వైత సంప్రదాయంలో హనుమంతునికి అగ్రస్థానం ఉంది. మధ్వాచార్యులవారు హనుమదవతారమని భావించడంవల్ల ద్వైతులు ఆ మూర్తికి అగ్రతాంబూలమిచ్చారు. ఉత్తరాంధ్ర ప్రాంతాలలో ప్రత్యేకంగా హరిదాస సంప్రదాయాలవల్ల రాయలసీమలో ప్రత్యేకించి అనంతపురం, చిత్తూరు జిల్లా ప్రాంతాలలో ఎన్నో హనుమదాలయాలు వెలిశాయి.

3 - 4 - 4 - 1 అన్నమయ్య సంకీర్తనల్లో హనుమంతుడు : అన్నమయ్య సంకీర్తనలలో హనుమత్సంకీర్తనలెక్కువగా కనిపించడానికి ప్రధాన కారణాలు మూడు. మొదటిది అతడు కర్ణాటాంధ్ర ప్రాంతంవాడు కావడం. రెండవది శ్రీపాద రాయలు పురంధరదాసు మొదలగు హరిదాసుల రచనలలో హనుమత్ప్రస్తావన విశేషించి కనబడడం. మూడవది తాను అన్ని ఆరాధనల సమన్వయం కోరేవాడు కావడం. అన్నమయ్య హనుమత్సంకీర్తనల్లో మధ్వాచార్యపరంగా కాకుండా కేవలం రామభక్తునిగా హనుమంతుని కీర్తించాడు. భగవద్భక్తికి ప్రాధాన్యమిచ్చేటప్పుడు అన్నమయ్య హనుమంతునికే అగ్రతాంబూలమిచ్చాడు.

ఏమని నుతింపవచ్చు నితని రూపము
భీమ విక్రము డితడు పెద్ద హనుమంతుడు 7-116
మొక్కరో మొక్కరో వాడె ముందర నిలుచున్నాడు
యెక్కువ రాముని బంటు యేకాంగ వీరుడు 9-12
అదివో నీ ప్రతాపము హనుమంతా
ఎదురు లేదు నీకు నెక్కడా హనుమంతా 9-211

ఎక్కడా నెదురు లేక యీరేడు లోకములందు
వొక్కడె నిలిచెనమ్మ వుగ్ర హనుమంతుడు 10-85

ఆంజనేయ యనిజల హనుమంత నీ
రంజకపు చేతలు సురల కెంచ వసమా? 11-1-163

పెరిగినాడ చూడరో పెద్ద హనుమంతుడు
పరగి నానా విద్యల బలవంతుడు 31-233

చీటికి మాటికి తురుష్కుల దండయాత్రలతో చీకాకు పడుతున్న హైందవ జాతికి ఊరటగా, మత సమన్వయానికి ప్రత్యేకించి వైష్ణవ మత ప్రచారానికి అన్నమయ్య నడుము కట్టాడని స్పష్టం. అందువల్లే అనేక ఆరాధన సంప్రదాయాలను సమన్వయించే ప్రయత్నం జరిగిందని తెలుస్తున్నది.

సంఖ్యా సూచికలు

1 ఆధ్యాత్మ సంకీర్తనలు, సంపుటం 1, పీఠిక పు 34
2 తాళ్ళపాక అన్నమయ్య జయంతి ఉత్సవ సంచిక, పు. 41
3 రామదాసు — త్యాగయ్య, పు. 56.

4. అన్నమయ్య దర్శించిన వైష్ణవ క్షేత్రాలు

ఏ ఆలోచనా సరళి అయినా ప్రజలలో ప్రచారం పొందాలంటే ప్రచారకులు వారితో కలిసిపోయి వారి బాణిలో చెప్పగల్గిన సమర్థులై ఉండాలి అటువంటప్పుడే వారికి ప్రజల ఆదరణ తప్పక ఉంటుంది. అటువంటి వ్యక్తులను పాలకులు కూడ పరికించి జూడడం తటస్థమవుతుంటుంది. ఆలోచనా సరళులనేకాలు అవి రాజకీయాలకు సంబంధించినవి కావచ్చు. సాంఘిక సమస్యలవీ కావచ్చు, మతానికి సంబంధించినవీ కావచ్చు. మత ప్రచారానికి రాజాస్థానాలు, మఠాలు, ఆలయాలు ప్రధాన కేంద్రాలు. "రాజానుమతోధర్మః" అనడం బట్టి మతం మారుతూ ఉంటుంది. మఠాలు, మత ప్రవక్తకుల ఆలోచనా సరళికి నిలయాలు. రామానుజ కూటం, దాస కూటం, వ్యాస కూటం మొదలగునవి అట్టివి. ఆలయాలు ఇటు రాజులకు, అటు మఠాధిపతులకు, ఇటు ప్రజానీకానికి అవశ్యం సందర్శించవలసిన ప్రదేశాలు. అవి కళలకు కాణాచి. మత ప్రచారానికి ఆయువు పట్టుకేంద్రాలు, కనుకనే హైందవ జీవితంలో ఆలయాలకు అగ్రస్థానం ఉంది.

ఆంధ్ర వాగ్గేయకారుల్లో అనేక దివ్య స్థలాలను దర్శించి కీర్తించిన ఘనత తాళ్ళపాక అన్నమయ్యది. ఏ వాగ్గేయకారునిలోను ఇన్ని క్షేత్ర సంకీర్తనలు

కనిపించవు. దీనికి ప్రధానంగా రెండు కారణాలున్నాయి. హైందవులకు 108 దివ్య తిరుపతులు ఆరాధ్య స్థలాలు. వాటిలో రెండు మాత్రం [అహోబిలం, తిరుపతి] ఆంధ్రదేశంలో ఉన్నాయి వైష్ణవం అంటే తమిళ మతమనే అభిప్రాయం నాటికి నేటికి ఉంది. అందువల్ల అన్నమయ్య ఆంధ్ర దేశంలోని అనేక దేవాలయాలను సందర్శించి వైష్ణవులు దర్శించదగ్గ దివ్య దేశాల సంఖ్యను పెంచాడు. ప్రజల బాణీలో పాటలు పాడి, పదుగురిని ఆకర్షిస్తూ పరమ వైష్ణవ ధర్మాన్ని స్థాపించ డానికి కృషి చేశాడు. అన్నమయ్య దర్శించిన ఆలయాలను భౌగోళికంగా రాయలసీమ సాగరసీమ. ప్రాచీన కర్ణాటాంధ్ర ప్రాంతాలని వర్గీకరించవచ్చు. ఇవేగాక ఖచ్చితంగా ఫలానా పేర్లు అని తెలియని ఊళ్లున్నాయి, అవి అనిశ్చిత ప్రదేశ ఆలయాలు,

4-1 రాయలసీమ: ఇందులో అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలు చేరుతాయి, రాయలు ఈ ప్రాంతాన్ని పాలించడంవల్ల దీన్ని రాయలసీమ అంటారు. ఒకప్పుడు బళ్ళారి కూడా రాయలసీమలో ఉండేది. కాని ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రంలో ఒక జిల్లా కేంద్రం.

4-1-1 అనంతపురం జిల్లా: చారిత్రకంగా, భౌగోళికంగా, సాంస్కృతికంగా నాటికి నేటికి గణనీయమైన జిల్లా అనంతపురం జిల్లా. ఈ జిల్లా విజయనగర ప్రాంతానికి సమీపం కావడం భౌగోళిక భద్రత ఈ జిల్లాకు ఉండడం ప్రధాన కారణాలు. కర్ణాటాంధ్ర సంస్కృతీ సమన్వయం, ఈ జిల్లాలో కనిపించినట్టుగా ఇతర జిల్లాలలో కనిపించకపోవడం గమనించదగ్గ అంశం. సాళువ నరసింహ రాయల కాలంలో అన్నమయ్య టంగుటూరులో ఉండడం సహజంగా సంచారశీలి కావడంవల్ల, అన్నమయ్య ఈ జిల్లాలోని ఎన్నో దేవాలయాలను దర్శించి ఉండ వచ్చు. కాని అన్నమయ్య అధ్యాత్మిక సంకీర్తనలెన్నో నష్టమైపోయాయి. లభ్యమైన వాటిలో కదిరి, గుత్తి గ్రామాలలోని ఆలయాలు పేర్కొనదగినవి.

4-1-1-1 కదిరి నృసింహుడు: రాయలసీమలో వెలసిన సుప్రసిద్ధ దేవాలయాలలో కదిరి నరసింహస్వామి ఆలయం ఒకటి కదిరి 1910వ సంవత్సరం వరకు కడప జిల్లాలో వుండేది. కాని ప్రస్తుతం అనంతపురం జిల్లాలో కదిరి ఒక మండల కేంద్రం. ఇది పాకాల ధర్మవరం రైలు మార్గంలో ఉంది,

ఆలయానికి సంబంధించిన స్థానిక కథలు: కదిరికి ఖాద్రి పౌరాణిక నామం. ఖాద్రి అను పేరుగల చెట్టు క్రింద ఒక పుట్ట ఉండేదని, ఆ పుట్టనుండి లక్ష్మీ

నరసింహస్వామి ఆవిర్భవించడంతో ఖాద్రి అనే పేరు ఏర్పడినట్లు కథనం. పూర్వం ఈ క్షేత్రంలో ఖదిరి వృక్షం వుండేదని ఆ వృక్షం క్రింద ఒక భక్తునికి నరసింహస్వామి ప్రత్యక్షమైనందువల్ల కదిరి అనే పేరు వచ్చిందని ఐతిహ్యం 'ఖ' అంటే విష్ణు పాదం అని, 'అద్రి' అంటే కొండ అని విష్ణుపాదం ఉన్న కొండ కాబట్టి దీనికి 'కదిరి' అని మరో అభిప్రాయం. ఈ క్షేత్రానికి శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహ క్షేత్రమని కూడా పేరు. 'ఖాదిరి' అంటే చంద్రవృక్షము, ఈ వృక్షం సంపద విరివిగా ఉన్న ఈ క్షేత్రానికి "ఖాదిరీ క్షేత్రము" అని, దాని రూపాంతరమే కదిరి అని అయింది. పూర్వం ఖదిరీ వృక్షకారణ్యంలో వెలసిన లక్ష్మీనృసింహ స్వామి ప్రశస్తివల్ల ఆ ప్రాంతానికి 'కదిరి' అని పేరు వచ్చింది. ఒకప్పుడు ఈ మహారణ్యం భృగు మహర్షికి నివాసం కావడంవల్ల దీనికి భృగు ఆశ్రమము అని కూడా పేరని ఇక్కడివారు చెబుతున్నారు.

స్థల పురాణం: ఈ క్షేత్ర మాహాత్మ్యం 'శ్రీ ఖాద్రి స్థల పురాణం'లో ఉంది. ఈ క్షేత్ర మాహాత్మ్యాన్ని గురించి శంకర భగవానుడు నారద మహర్షికి చెప్పాడు శంకరుడు నృసింహస్వామి మహిమలతో పాటు ఆ ప్రదేశంలోని తీర్థాల, స్థలాల గొప్పతనాన్ని వివరంగా చెప్పారు. ఈ ఖాద్రి స్థల పురాణాన్ని దేవాలయాధికార్లు ముద్రించారు, దీనిని శ్రీ చెట్లూరు నరసింహాచార్యులుగారు పూర్వోత్తర భాగాలుగా వచన కావ్యంగా వ్రాసి ముద్రించారు.

శాసనాలలో ఆలయ విశేషాలు. కదిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం పూర్వ చరిత్ర అంతగా తెలియదు, కాని ఆలయ వివరాలకు సంబంధించిన శాసనాలు క్రీ. శ. 1352వ సంవత్సరం నుండే కనిపిస్తున్నాయి. మొదటిది క్రీ. శ 1352వ సంవత్సరం వీరబుక్కణ ఒడయవరు దోరసముద్రం పెనుగొండ ప్రాంతాలను పరిపాలించే కాలంలో "వందిమ సన్నాయిని చెలనాయక" కదిరి ఔళళ దేవనగిరి మంటపాన్ని కట్టించాడు 2. రెండవది క్రీ. శ. 1367వ సంవత్సరం పాపినాయుడు కుమారుడు 'బమ్మినాయుడు' పాంతరపల్లి ఆయకట్టు చెరువు నీళ్ళు పారే 'ఒక పుట్టి' భూమిని కదిరి అహోబల దేవస్వామి నైవేద్య ఉపయోగార్థం నియమనం చేశాడు 3. మూడవది క్రీ. శ 1418వ సంవత్సరం వీర హరిహరరాయ కుమారుడు వీర కుమార దేవరాయలు హరిజన అరుంధతీయులకు [మాల మాదిగలకు]పన్ను లేకుండా చేసి దేవాలయంలో ప్రవేశం కల్పించాడు 4.

నాలవది క్రీ. శ. 1529వ సంవత్సరం శ్రీకృష్ణదేవరాయల పరిపాలనా కాలంలో కోనపరాయని అల్లుడు వెంకటనాయుడు మొక్కుబడి చెల్లించే నిమిత్తం

కదిరి నరసింహస్వామికి 'మడి' ని కట్టడి చేశాడు[5]. ఐదవది క్రీ. శ. 1547వ సంవత్సరం అబ్బారాజు ఓబులరాజు కుమారుడు మహామండలేశ్వర అప్రతీక మల్ల అచ్యుతరాజు, పాంతరపల్లి అనే గ్రామానికి చెందే భూములను సంకీర్తన కేశవయ్య సుదర్శన ఓబులయ్య మరియు కాలువ కృష్ణయ్యలకు కదిరి నృశింహస్వామి సన్నిధిలో శ్రీ జయంతి పుణ్యకాలంనాడు "ఉంబళి" కి గాను ఏర్పాటు చేశాడు. ఈ పాంతరపల్లి గ్రామం "పట్టువగుళ్ళ" సీమకు చెందింది[6].

**ఆలయ విశేషాలు:** ఈ ఆలయానికి పూర్వం నాలుగు గోపురాలుండేవి. వీటిలో దక్షిణ దిక్కున ఉండే రాజగోపురం 1963వ సంవత్సరంలో శిథిలమైంది, ప్రస్తుతం ఈ గోపురం 6 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం జరుగుతోంది. అయితే ఉత్తర దిక్కున ఉండే రాజగోపురాన్ని 1978వ సంవత్సరంలో తూర్పు పడమర దిక్కుల్లో ఉండే రాజ గోపురాలను 1980-82 సంవత్సరాల్లో జీర్ణోద్ధరణ గావించారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం చాలా విశాలమైంది చుట్టూ ప్రహరీ గోడ ఉంది. నాలుగు వైపులా ద్వారాలు వాటిమీద గోపురాలున్నాయి. ఈ ఆలయం తూర్పు ముఖంగా కట్టబడింది. తూర్పు గోపురం నుండి లోనికి ప్రవేశిస్తే ఆంజనేయస్వామి మంటపం కనిపిస్తుంది ఈ మంటప గర్భ గృహంలో ముకుళిత హస్తుడైన ఆంజనేయస్వామి విగ్రహం ప్రతిష్ఠింపబడింది

ఆలయానికి ముందు భాగంలో ఉన్న చిన్న మంటపంలో గరుడ విగ్రహం ఉంది. ప్రధాన ఆలయంలో గర్భగుడి, దానిమీద ఏకతల విమానం ఉంది. దీనికి నలుమూలలా నాలుగు కూర్చున్న సింహాలు అంజలి ఘటిస్తున్న నాలుగు గరుడ విగ్రహాలున్నాయి ఆలయ దక్షిణ దిక్కులో చిన్నమ్మ మందిరంలో చిన్నమ్మ రాతి విగ్రహం, ఆమె త్రవ్వించిన బావి ఆలయ ప్రాంగణంలో ఉన్నాయి. క్రీ శ 1829లో శ్రీనివాసరాయలు ఆలయ మంటపం మీద రామాయణ భారత గాథలను రకరకాల రంగుల బొమ్మలతో చిత్రించారు. అయితే వీటిలో చాలా భాగం రూపు మాసిపోయినాయి.

గర్భగుడిలో నరసింహస్వామి [మూలబేరం, మూల విరాట్] పద్మపీఠంపై వీరాసన పద్ధతిలో ఆసీనుడై ఉన్నాడు ఈ స్వామివారు అష్ట బాహువులు కలిగి ఉగ్రస్వరూపుడై, భయంకరమైన కోరలు కల్గి, హిరణ్యకశిపుని తొడలపై పెట్టుకొని సంహరిస్తున్నట్లు సాక్షాత్కరిస్తున్నాడు. స్వామివారికి వెనుక భాగంలో ప్రహ్లాదుడు అదే ఆలయంలోనే స్వామివారి మరో విగ్రహం ఉంది. ఆ విగ్రహం ఎడమ తొడ పై దేవి ఆశీనురాలైంది ఈ స్వామి చతుర్భుజుడు. శంఖుచక్రాలు కలిగి ఉన్నాడు,

ఇక్కడివారు ఈ స్వామిని ప్రహ్లాద అనుగ్రహమూర్తిగా భావిస్తున్నారు.

పూజా విశేషాలు : ఆలయంలో పూజలు వైఖానస ఆగమ పద్ధతిలో కొనసాగుతున్నాయి. ఈ ఆలయంలో నిత్య, వార, విశేషోత్సవాలు సంబరంగా జరుగుతున్నాయి. తిరుమలలో మూల మూర్తికి అభిషేకం శుక్రవారం జరుపుతారు. కదిరిలో మూల బేరానికి శనివారం అమ్మవారకి మాత్రం శుక్రవారం పంచామృత అభిషేక ఉత్సవం చేయడం సంప్రదాయం. కదిరి లక్ష్మీనృసింహస్వామివారి ఆలయంలో ఉగాది ఆస్థానం, వసంతోత్సవం శ్రీరామనవమి. నృసింహ జయంతి, ఉట్లు ఉత్సవం, వినాయక చవితి, దసరా ఉత్సవం, విజయదశమి, బృందావన పూజ, కార్తీక దీపోత్సవం, ధనుర్మాసోత్సవం, ముక్కోటి ఏకాదశి, సంక్రాంతి ఉత్తరాయణ పుణ్యకాలం, పారువేట ఉత్సవం జరుగుతున్నాయి. ఈ ఉత్సవ కాలంలో జరిగే ప్రత్యేక సంప్రదాయాలు రెండు—

1 బ్రహ్మోత్సవ కాలంలో, సుద్దులు చెప్పేవారు కొందరు సాసువుల చిన్నమ్మ కథ గానం చేస్తారు. ఆ భక్తురాలికి శ్రీ నరసింహస్వామి మద్దులేటయ్య రూపంలో దర్శనమిచ్చి అత్తగారు పెట్టిన కష్టాలను నివారించినట్లు కథలు వల్లిస్తారు

2 12వ దినం ఉదయం రథం కదలక ముందే కదిరి పట్టణంలో ఉన్న అలంఖాన్ మసీదులో చదివింపులు జరుపుతారు, ఈ విధంగా చదివింపులు జరుపక పోతే రథం ముందుకు కదలదనే నమ్మకం ఉంది. నేటికీ ఈ సంప్రదాయం నిలిచి ఉండడం ఒక విశేషం.

అన్నమయ్య కీర్తనల్లో 'కదిరి నృసింహుడు': ప్రసిద్ధ వాగ్గేయకారులైన తాళ్ళపాక వంశీయులు శ్రీ వేంకటేశ్వరునితో పాటు అనేక వైష్ణవ క్షేత్రాలలో వెలసిన ఆయా దేవతలను కీర్తించారు అలా కీర్తించిన వాటిలో శ్రీ కదిరి లక్ష్మీనృసింహ క్షేత్రమొకటి. ఈ కదిరి నృసింహునిపై అన్నమయ్య పాడిన కీర్తనలు మూడు మాత్రమే ఇందులోని విశేషాలు—

1 కదిరి నృసింహస్వామికి, వేంకటేశ్వరునికి అభేదం పాటించడం:

వెలగి కదిరిలోన శ్రీ వేంకటాద్రి మీద
మెలగేటి చక్కని లక్ష్మీనారసింహము 10-182

వెకిలి యగుచు శ్రీ వెంకటేశ్వరుడె
ప్రకటపు దుష్టుల భంజించె నిద్విషా 10-32

తాళ్ళపాక అన్నమయ్య నవ నారసింహుల్ని తన కీర్తనలో పరిచయం చేశాడు జ్వాలానరసింహుడు, యోగానంద నరసింహుడు, భార్గవూటు నరసింహుడు, మట్టెమళ్ళ నరసింహుడు, కానుగమాని నరసింహుడు, ప్రహ్లాద నరసింహుడు, వరాహ నరసింహుడు, లక్ష్మీనారసింహుడు, వీర నరసింహుడు. ఈ నవ నారసింహులలో కదిరి లక్ష్మీనృసింహుని ఒకనిగా కీర్తించాడు.

నవమూర్తులైనట్టి నరసింహము వీడె
నవమైన శ్రీ కదిరి నరసింహము 10-182

అన్నమయ్య కదిరి నరసింహ స్వామి సంకీర్తనలలో అకార వర్ణనకే ప్రాధాన్యం కనిపిస్తుంది.

కదిరి నృసింహుడు కంభమున వెడలె
విదితముగా సేవించరా మునులు

చాల లోచనము భయదోగ్ర ముఖము
జ్వాలామయ కేసరములును
కాలరౌద్ర సంఘటిత దంతములు
హేలాకతి ధరియించుక నిలిచె 10-332

4 అకారణంగా గిల్లికజ్జాలు పెట్టుకొనే పురుష మనస్తత్వాన్ని నరసింహునిలో ఆరోపించి, తానునాయికగా అతనిని నిందించే వైఖరిని అన్నమయ్య ఒక కీర్తనలో వర్ణించాడు.

కానమె నేమింత తానుల్లికదిరి కాడౌత
మోనాన నేనూరకున్న మోము చూచీదాను
నగుతా నేనొక మాట నాలో గొణుగుకొంటే
తగిలి సూడుకుబాడు తానిదేమి
మొగి నా పుక్కిటి తమ్మ ముంద నే నుమిసితి
జగడానకే వచ్చీ జాణ డౌనే తాను 25-471

4-1-1-2 గుత్తి రఘురాముడు : అనంతపురం జిల్లాలో చాలా ప్రసిద్ధి పొందిన చారిత్రాత్మక గ్రామం గుత్తి. ఈ గ్రామం మండల కేంద్రం కూడా, ఇది మదరాసు బొంబాయి ప్రధాన రైల్వే రహదారిలో ఉంది, అనంతపురం నుండి 33 మైళ్ళు. గుత్తి అని పేరు రావడానికి ప్రధానంగా మూడు కారణాలున్నాయి. మొదటిది గౌతమ మునులు బుక్కరాయలకు కనబడి తమ పేరు పెట్టమని చెప్పడంవల్ల గౌతమ

దుర్గం గుత్తి దుర్గంగా మారిందని కథ. రెండవది కొండలన్నీకూడ గుచ్ఛంలా వుండడంవల్ల గుత్తి ఏర్పడిందని మరో కారణం, తెలుగులో కూడ గుత్తి అనడానికి చీపు, గుంపు, అత్తం, గుత్తు అనే పేర్లున్నాయి. దీనిక శంఖపురి అని కూడ నామం.

శాసనాలలో ఆలయ విశేషాలు : ఈ రామాలయం జనమేజయ కాలం నాటిదని స్థానికుల కథ, అయితే ఇది 7వ శతాబ్దం నుండి ప్రసిద్ధి పొందిన వారి తాత్మక గ్రామం. క్రీ. శ. 22-5-1593వ సంవత్సరం రఘునాధ రాజయ్య దేవమహారాజు వేయించిన శాసనం ఈ దేవాలయంలో ఉంది. ఇతడు జగతాపి గుత్తి శ్రీ రామ చంద్రదేవుని తోమాల సేవకు నెలకు రెండు గద్యాస్ వంతున సంవత్సరానికి 24 గద్యాస్ పూలు సరఫరాకు ఖండేరాయనికి ఇచ్చాడని శాసన విషయం[7]

క్రీ. శ. 1593వ సంవత్సరం విజయనగర రాజైన వీరవెంకటపతిదేవ మహారాజు గుత్తి రామచంద్ర దేవునికి ప్రతిరోజు 'పుష్పములు' సమర్పణకు' డబ్బు'ను ఏర్పాటు చేశాడు[8].

ఆలయ విశేషాలు, పూజాదికాలు : గుత్తిలో నెలకొన్న స్వామి రఘురాముడు. శంఖచక్రం ధరించిన శ్రీరామచంద్రుడు తన వామాంకలో సీతాదేవి సమేతుడై భక్తులకు అభయహస్తమిస్తున్నాడు. ఈ దృశ్యం అతి మనోహరం, భద్రాచల రామాలయంలో తప్ప మరి ఏ రామాలయములోను ఇలాంటి దృశ్యం కనబడదు. సూర్యాస్తమయ వేళలో సూర్య కిరణాలు శ్రీరాముని పాదాలపై పడేటట్లు వాస్తు శాస్త్రజ్ఞులు ఈ ఆలయాన్ని నిర్మించడం మరో విశేషం. శ్రీరామచంద్రునికి కుడి వైపున కొంత దూరంలో శ్రీ లక్ష్మణస్వామి నిలుచున్నాడు. ఆలయం వెలుపల స్వామికి ఎదురుగా శ్రీ రామానుజుల విగ్రహం నెలకొల్పబడింది. ఆలయంలో పది మంది ఆళ్వార్ల విగ్రహాలు కూడా ఉన్నాయి. పైగా శ్రీ ఆంజనేయ విష్వక్సేన విగ్రహాలు ప్రత్యేక స్థలాల్లో ప్రతిష్ఠించబడ్డాయి. ఈ ఆలయంలోని కళ్యాణ మంటపం నేలకూలింది. ఆ మంటపానికి అమర్చిన స్తంభాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. వాటిపై తెలుగు లిపిలో శాసనాలు కనబడతాయి. శ్రీరామచంద్రస్వామి వారికి నిత్య పూజలు పాంచరాత్రాగమం ప్రకారం జరుగుతున్నాయి. స్వామివారికి చైత్ర శుద్ధ నవమి నుండి తొమ్మిది రోజులపాటు [ఏప్రిల్ మే] ఉత్సవాలు జరుగుతున్నాయి.నిత్య పూజలతోబాటు ప్రతిదినం రాత్రి స్వామివారికి ఉత్సవాలు హరికథా కాలక్షేపాలు జరుగుతాయి. తొమ్మిదో రోజు శ్రీవారికి గ్రామంలో ఊరేగింపు మహోత్సవం జరుగుతుంది ఇదంతా గ్రామ ప్రజల సహకారంతో, విరాళాలతో జరగడం విశేషం.

అన్నమయ్య సంకీర్తనల్లో రఘురాముడు: అన్నమాచార్యుల సంకీర్తనల రాశిలో గుత్తి రఘురామునికి సంబంధించిన కీర్తన ఒకటే కనబడుతూంది.

సౌమిత్రి సహోదర దశరథ రామా
చేముంచి గుత్తిలో వెలసిన రఘురామా ॥పల్లవి॥
చెలిమి సుగ్రీవు తోడ జేసిన రామ తొల్లి
శిలను బడతి గావించిన రామా
చెలరేగిన వానర సేనల రామా
శిలుగు మాయా మృగము జంపిన రామా ॥సౌమి॥
తరణి వంశ తాటకాంతక రామా
నరనాథ కౌసల్యా నందన రామా
సిరుల బెండ్లాడిన సీతారామా
గరిమతో సేతువు గట్టిన రామా ॥సౌమి॥
రావణాది దనుజ హరణ రామా
కావించి విభీషణుని గాచిన రామా
దీవెనల యోధ్యలో జెందిన రామా
శ్రీ వేంకటాద్రి మీది శ్రీరామా ॥సౌమి॥ 9-210

ఈ సంకీర్తన గుత్తి రఘు రాముని పట్టాభిషేకోత్సవ సమయంలోని కీర్తన కావచ్చు. ఒక విశిష్ట వ్యక్తి అధికార స్వీకార సందర్భంలో అతని గుణ కీర్తన చేయడం ఆనవాయితి కావడం వల్లను, అన్నమయ్య కీర్తనలో రఘు రాముని అనంత కళ్యాణ గుణాలు, అద్వితీయ పరాక్రమాధికారాలు చెప్పబడడంవల్లను ఇది పట్టాభిషేకోత్సవ కీర్తన కావచ్చు'

4 - 1 - 2 కడప జిల్లా: చారిత్రకంగా కడప జిల్లా చాల ప్రసిద్ధికెక్కింది. పల్లవులు, చాళుక్యులు, రాష్ట్రకూటులు, తొలిచోళరాజులు ఈ ప్రాంతాన్ని పాలించారు, క్రీ శ. 1198లో కాకతీయ గణపతిదేవుడు చోళ సామంతుల్ని ఓడించి కడపను కాకతీయ సామ్రాజ్యంలో కలుపు కున్నాడు, అటు మహమ్మదీయుల పాలనలో కొంత కాలం ఉంది. విజయనగర రాజుల వశమైంది, విజయనగర రాజులు ఈ ప్రాంతంలో తమ కళా నైపుణ్యాన్ని చాటిచెప్పే అనేక ఆలయాలను నిర్మించారు. కమనీయమైన దర్శనీయ స్థలాలకు ఆటపట్టు కడప జిల్లా, జిల్లాలో ప్రవహించే వివిధ నదీ తీరాలలో పుణ్య క్షేత్రాలు వెలిశాయి, అన్నమయ్య జన్మించిన జిల్లా

కూడా ఇదే పైగా అన్నమయ్య ఆలయ కీర్తనలలో ఎక్కువ భాగం కడప జిల్లా దేవాలయాలవే కావడం గమనించదగ్గ అంశం.

4-1-2-1 ఒంటిమిట్ట కోదండరాముడు: కడప జిల్లాలో చాలా ప్రసిద్ధి పొందిన చారిత్రాత్మక గ్రామం ఒంటిమిట్ట. ఇది మద్రాసు-బొంబాయి రైలు మార్గంలో ఉంది ఈ గ్రామం మండల కేంద్రం కూడా. ఇది కడపకు 15 మైళ్ళ దూరంలో ఉంది.

స్థల పురాణం, స్థానిక కథలు : ప్రాచీన కాలంలో ఈ ప్రాంతం దొంగలకు నిలయమై కీకారణ్యంగా ఉండేది. ఈ గ్రామాన్ని ఒంటడు, మిట్టడు అనే వారు నిర్మించడంవల్ల దీనికి ఒంటిమిట్ట అనే పేరు వచ్చింది. ఒంటిమిట్ట అంటే ఒకే రాయి అనే అర్థం ఉంది. రామలక్ష్మణసీతా ప్రతిమలు ఒకే శిలపై చెక్కడంవల్ల దీనికి ఏకశిలా నగరమని కూడా పేరు. ఈ స్వామి త్రేతాయుగంలో స్వయంభూవుగా వెలిశాడని జాంబవంతునిచే ప్రతిష్ఠింపబడిందని కథ. ఇక్కడ మార్కండేయుడు పరమేశ్వరుని ధ్యానించి మృత్యుంజియుడైనాడని, శృంగి పరిక్షితుని శపించి తన తొందరపాటుకు చింతించి ఇక్కడ తపం చేసి పాప విముక్తుడైనాడని మరో కథ.

శాసనాలలో ఆలయ విశేషాలు: ఈ ఆలయంలో కనిపించే శాసనాలలో—

మొదటిది క్రీ శ. 1554వ సంవత్సరం కల్లూరి లింగరాజు తిమ్మయ్య కుమారుడైన లింగప్ప శాసనం. ఇతడు ఒంటిమిట్ట శ్రీ రఘునాయకుల నిత్య పూజలకు అంగరంగ వైభవాలకు, మాసోత్సవాలకు, మరియు పంచ పర్వాలకు 'పులుపతూరు' యిందుకు చెలే రెనుతూం వల్లె. ఒంటిమిట్టలోని బుగెకల్లె, ఒంటిమిట్టకు చెల్లే కొంత మడి భూములను కట్టడి చేశాడు[9]. రెండవది 17వశతాబ్దంలో ఒంటిమిట్ట రామాలయంలో సిద్ధిరాజు ద్వారపాలకులను ప్రతిష్ఠించాడు[10].

మూడవది శా. శ. 1744వ సంవత్సరంలో తిప్పన సూరారెడ్డి. పోలిచెంచు నారాయణరెడ్డి, మడకల శేషారెడ్డి, చామ గంగిరెడ్డి, చంనెల కొండారెడ్డి, కరణం పేరయ అనేవారు ఒంటిమెట్ట కోదండరామస్వామికి అఖండ దీపానికి ప్రతి నెల నెయ్యిని సమర్పించారు[11] నాల్గవది శా. శ. 1715వ సంవత్సరంలో మాడుపూరు తాలూకాలో 18 గ్రామాల రెడ్లు కరణాలు ఒంటిమెట్ట కోదండ రామస్వామి తళిగ, దీపారాధన, కైంకర్యాలకు నెలకు ఒక్కొక్క గ్రామం ఒక రూపాయి వంతున ఇచ్చేటట్లు ఏర్పాటు చేశారు[12].

ఆలయ విశేషాలు : ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం ఎత్తైన మిట్టమీద నిర్మించబడింది. ఈ ఆలయానికి మూడు గోపురాలున్నాయి. ప్రధాన ప్రవేశ రాజ

గోపురం ఆరు అంతస్తులు గలిగి చాలా ఎత్తుగా ఉంది. ఈ గోపురం చక్కని బొమ్మలతో చిత్రింపబడింది. ఉత్తర దక్షిణ గోపురాలు నాల్గు అంతస్తులున్నాయి. అయితే వాటి గుండా ప్రవేశం లేదు ఈ మూడు గోపురాలు నాటి శిల్పకళను చెక్కుచెదరకుండా భక్తాదులకు దూరంనుండే కనువిందు చేస్తాయి. ఆలయ నిర్మాణం ఒకే కాలంలో జరిగినట్లు కనబడదు. శిల్ప నిర్మాణాన్నిబట్టి చూస్తే గర్భగృహం, అంతరాళం చోళుల కాలంలో నిర్మించారు. ముఖ మంటపం, మహా మంటపం విజయనగర కాలం నాటివి ఆలయం చుట్టూ విజయనగర రాజులు వారి సామంత రాజులైన మట్ల ప్రభువులచేత కట్టించిన విశాలమైన ప్రహారీ గోడ ఉంది

ప్రధాన ఆలయంలో గర్భగృహం, అంతరాళం, ముఖ మంటపం, రంగ మంటపాలున్నాయి గర్భగృహం పైభాగంలో ద్రావిడ విమానం, కలశాలు ఉన్నాయి. ఆలయంలో 2 రాతి మంటపాలున్నాయి. ఒక దానిలో 32 స్తంభాలు ఒక దానిలో 14 స్తంభాలున్నాయి. మొదటి మంటపంలో ఉత్సవ విగ్రహాలకు అలంకరణ జరుగుతుంది రెండవది కల్యాణ మంటపం. ఇందులో రథోత్సవంతో పాటు సీతారాముల కల్యాణం జరుగుతుంది ఆలయ ప్రాంగణం విశాలమై ఆకర్షణీయంగా ఉంది తూర్పు ద్వారానికి ఎదురుగా ధ్వజ స్తంభం ఉంది.

ఆలయానికి వెనుక భాగంలో రామ తీర్థం, సీతమ్మ తీర్థం అనే రెండు తీర్థాలున్నాయి. ఆలయంలో మూడు లక్షల రూపాయల వ్యయంతో యాగం చేశాడు. యాగ గుండాన్ని త్రవ్వేటప్పుడు నాలుగు అడుగుల లోతులో పానవటం లేని లింగం దొరికింది. దానిని ఆలయం లోపల గర్భ గుడికి తూర్పు దిశలో ప్రతిష్ఠించారు గర్భగృహంలో ఒకే రాతిలో చెక్కబడిన సీతారామలక్ష్మణుల సుందర విగ్రహాలున్నాయి అంతరాళానికి ముందు భాగంలో జయవిజయులు ద్వారపాలకులుగా ఉన్నారు ముఖ మంటపానికి ప్రక్కనే గరుడ విగ్రహం మంటపం ఉంది. ఇందులో అంజలి ఘటిస్తున్న గరుడ విగ్రహం ఉంది. ఇక్కడే పేరు తెలియని చోళ రాజు, అతని దేవేరుల సుందర శిల్పాలున్నాయి. ముఖ మంటపానికి సమీపంలో సంజీవరాయుని గుడి ఉంది. ఇందులో హనుమంతుడు అంజలి ఘటిస్తున్న భంగిమలో ఉన్నాడు.

**పూజాదికాలు :** ఒంటిమిట్ట కోదండరామస్వామికి ప్రతి దినం పాంచరాత్ర ఆగమ ప్రకారం పూజలు జరుగుతున్నాయి. ప్రతి శనివారం మూల విరాట్‌కు అభిషేకం, అలంకరణ, పుష్పాలు, నైవేద్యం, రాత్రి వేళల్లో భజన కార్యక్రమాలు జరుగుతాయి స్వామివారికి చైత్ర శుద్ధ నవమి నుండి బహుళ పంచమి వరకు [ఏప్రిల్, మే]

పన్నెండు రోజులుపాటు వైభవంగా ఉత్సవాలు జరుగుతాయి. ప్రాచీన సంప్రదాయం ప్రకారం జరిగే ఈ ఉత్సవాలలో భక్తులు ధనరూపంలోను, వస్తు రూపంలోను కానుకలు సమర్పిస్తారు.

అన్నమయ్య కీర్తనలో ఒంటిమిట్ట రఘు రాముడు : ఈ రఘురామునికి సంబంధించిన ఒక కీర్తన అన్నమయ్య పదాలలో కనిపిస్తుంది.

ఇందులోనే కానవద్దా యితడు దైవమని
విందువలె వొంటిమిట్ట వీరరఘురాముని ॥పల్లవి॥
యెందు చొచ్చె బ్రహ్మవరమిల రావణు తలలు
కందువ రాఘవుడు ఖండించునాడు
ముందట జలధి యేమూల చొచ్చె గొండలచే
గొంది బడగట్టినేసి కోపించెనాడు
యేడనుండె మహిమలు యిందరికితడు వచ్చి
వేడుకతో హరువిల్లు విరిచే నాడు
వోడక యింద్రాదు లెందు వొదిగి రీతని బంటు
కూడ బట్టి సంజీవికొండ దెచ్చెనాడు
జముడెక్కడికి బోయి సరయువులో మోక్ష
మమర జీవుల కిచ్చే నల్లనాడు
తెమలి నావరులై యీ దేవతలే బంట్లైరి
తిమిరి శ్రీ వేంకటపతికి నేడు నాడు ॥ఇందు॥ 5-302

ఒంటిమిట్ట రఘు రాముని వీరరఘురామునిగా కీర్తించుట ఇందలి విశేషం. పేరుకు తగ్గట్టి శ్రీరామచంద్రుని వీరోచిత కృత్యాలిందు ప్రస్తావించబడ్డాయి. అన్నమయ్య కాలంనాటికి 'వానర' సంపద ఒంటిమిట్ట, తిరుమలలో ఎక్కువ కావడం వల్లనేయేమో—

తెమలి వానరులై యీ దేవతలే బంట్లైరి
తిమిరి శ్రీ వేంకటపతికి నేడు నాడు 5-302

అని అన్నమయ్య వ్యంగ్యతరంగా ప్రస్తావించి ఉండవచ్చు.

4-1-2-2 కోన చెన్నకేశవుడు ఇది కడపకు దక్షిణంగా నాలుగు మైళ్ళ దూరంలో ఉండే పుణ్యక్షేత్రం. దీన్నే పాలకొండ కోన అంటారు. ఇక్కడ వెలిసిన స్వామి చెన్నకేశవుడు. ఈ స్వామిని పాలకొండరాయుడు అని కూడా అంటారు.

దట్టమయిన పొదలు, కొండ చరియలు, జలాశయాలు ఉన్న ప్రాంతం. ఇది విహార యాత్రకు ప్రసిద్ధి.

**ఆలయ వివరాలు :** ఆలయం పడమటి ముఖం కలిగి ఉంది. ముఖ మంటపం ఉంది. గర్భగుడిపై విమానం ఉంది. ఆలయానికి ప్రాకారంగాని, గోపురాలుగాని లేవు. స్వామివారు నిలబడి భక్తులకు అభయమిస్తున్నాడు. ఈ స్వామివారికి పూజలు పాంచరాత్ర ఆగమం ప్రకారం జరుగుతున్నాయి అన్నమయ్య సంకీర్తనలలో కోన చెన్నకేశవుడు—

నేనొకటి సేయగాను నీవొకటి సేసేవు
కోన చెన్నరాయడ నీ గుణమింక మానవు
కందువ లంటుచు నిన్ను కాగిట నించగాను
పొందుల నువ్వు వేసి పొత్తు గూడేవూ
అందపు శ్రీ వేంకటేశ అట్టె కోన చెన్నడవై
ముందు వెనకా గూడి మోహము చల్లేవూ ॥నే॥ 17-423

4-1-2-3 **గండికోట చెన్నకేశవుడు:** కడప జిల్లాలో మైలవరం ఒక మండల కేంద్రం మైలవరం మండలంలోని గ్రామం గండికోట, ఇది జిల్లాలో ప్రసిద్ధి పొందిన చారిత్రాత్మక దుర్గం, మద్రాసు బొంబాయి రైలు మార్గంలోని ముద్దనూరు రైల్వే స్టేషనుకు 15 మైళ్ళ దూరంలో ఉంది.

**స్థలపురాణం – స్థానిక కథలు :** పూర్వం ఇది అరణ్య ప్రదేశం. ఈ ప్రదేశంలో రెండు కొండల మధ్య గండి తొలుచుకొని పినాకినీ నది ప్రవహించేది ఈ అభేద్యమైన ప్రదేశంలో కోట నిర్మించారు గండివద్ద కోట నిర్మించడంవల్ల గండికోట అనే పేరు వచ్చిందని కథనం గండి అంటే బిలం, కొండల సందు, కనుమ అనే అర్థాలున్నాయి. ఈ గండికోటలో వెలసిన స్వామిని చెన్నకేశవుడని, మాధవరాయడని అంటారు. గర్భగుడిలోని మూలవిరాట్ మైదుకూరుకు తరలించినట్లు స్థానికుల కథనం.

**శాసనాలలో ఆలయ విశేషాలు :** క్రీ. శ. 21 - 3 - 1545వ సంవత్సరం నరసింగయ్య దేవమహారాజులుంగారి పుత్రుడైన తిమ్మదేవ మహారాజు శాసనం. ఇతడు గండికోట రఘునాథదేవునికి అమృతపడి, అంగరంగ వైభవాలకు శ్రీరామ జయంతి పుణ్యకాలమందు కట్టడి చేశాడు[13]. క్రీ. శ. 29-12-1557వ సంవత్సరం శోభలేశ్వర దేవ మహారాజులుంగారి శాసనం. ఇతడు గండికోట రఘునాథ నాయకుల

దివ్య చరణాలవిందములకు పెదకోమెర్ల గ్రామాన్ని, దధ్యోదనానికి, అఖండ తిరువళికెకు తెప్ప తిరుణాల మహోత్సవం, మకర సంక్రాంతి మహోత్సవం, పారువేటకు తోపు తిరునాళకు, కోట తిరునాళ్ళ, మహోత్సవానికి, ఊంజల్ తిరునాళకు, విజయదశమి మహోత్సవానికి, తేరు తిరునాళ మహోత్సవానికి పల్లకి సేవకు కట్టడి చేశాడు[14],

ఆలయ విశేషాలు : కడప జిల్లాలో చారిత్రాత్మక దుర్గం గండికోట, కోట ముఖ ద్వారం దృఢంగా ఉంది లోపలికి పోయే మార్గం మలుపులతో నిర్మించబడింది. ఈ కోటలో దక్షిణ దిశగా చెన్నకేశవాలయం ఉంది దీన్నే మాధవరాయస్వామి ఆలయమని కూడా అంటారు, ఆలయం చుట్టూ పెద్దపెద్ద రాళ్ళతో ప్రాకారం నిర్మించబడింది, ప్రాకారానికి నాలుగు వైపులా ప్రవేశ ద్వారాలున్నాయి. తూర్పు దిశలో ఎత్తైన రాజగోపురం ఉంది మిగిలిన వాటిపై గోపురాల్లేవు ఆలయ ప్రాంగణం విశాలంగా ఉంది. ప్రధాన ఆలయం ఎత్తైన వేదికపై నిర్మించబడి ఉంది. ఆలయం పొడవు 10 మీటర్లు, వెడల్పు 20 మీటర్లు ఉంది. ప్రధాన ఆలయానికి ముఖమంటపం, అంతరాళం, గర్భగుడి ఉన్నాయి. ముఖమంటపంలోని స్థంభాలపై జంతుజాలంతోబాటు, మానవ మూర్తులు హనుమాన్, వినాయక శిల్పాలు అందంగా మలచబడ్డాయి ఆలయ గోడలపైన పైకప్పు భాగంలోను, ఉప మంటపాలపైన హంసల జంటలతోను, మీన సమూహాలు సజీవుల్లా జీవకళ ఉట్టిపడుతున్నది ఇవే గాక వివిధ నాట్య భంగిమల్ని తెలిపే స్త్రీల విగ్రహాలు మనోహరంగా ఉన్నాయి.

ప్రధాన ఆలయానికి ఆగ్నేయ భాగంలో వేదికపై అలంకారశాల, వాహన శాల, నైఋతి భాగంలో వేదికపై శిలా స్తంభాలతో కూడిన కళ్యాణ మంటపం ఉన్నాయి. గర్భగుడిలో మూల విరాట్ లేదు. వేదిక మాత్రం ఉంది, స్వామి విగ్రహాన్ని మైసూరుకు తరలించినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ఇప్పటికీ మాధవరాయస్వామి ఆలయం ఉంది. స్వామివారికి నిత్య పూజా కైంకర్యాలు లేవు. ఉత్సవాలు జరగడంలేదు ఈ ఆలయం ప్రస్తుతం పురావస్తు శాఖవారి సంరక్షణలో ఉంది. గండికోటలో శ్రీరంగనాథస్వామి ఆలయం కూడ ఉంది,

అన్నమయ్య కీర్తనలలో గండికోట చెన్నకేశవుడు : అన్నమయ్య ఈ స్వామిని దర్శించి నాలుగు కీర్తనలు రచించి గానం చేశాడు[15].

చెల్లునా నీకీ పనులు చెన్నకేశా
కొల్లవాడ వొర గండికోట చెన్నకేశా 26-50

అన్నమయ్య గండికోటలోని శ్రీరామచంద్రునిపై పాడిన కీర్తన—

నావంటి నేతను నాగేటి కొన దెచ్చితి
రావాడి తమకముతో రామచంద్ర
యీవేళ శ్రీ వేంకటాద్రి నిరవై నన్ను గూడితివి
చేవదేరర గండికోట శ్రీరామచంద్ర 26-50

4-1-2-4 **గాలివీడు వెంకటేశ్వరుడు :** కడప జిల్లాలో గాలివీడు ఒక మండల కేంద్రం, ఇది పాకాల-ధర్మవరం రైలు మార్గంలోని కురబలకోట రైల్వే స్టేషన్‌కు 25 కి. మీ. దూరంలో ఉంది.

స్థలపురాణం-స్థానిక కథలు : పూర్వం ఈ ప్రాంతం పాళెగాండ్రకు కేంద్రం. గాలివీడు అనేది కుటుంబ నామాన్ని బట్టి వచ్చింది, ఇక్కడ గాలి అనే ఇంటి పేరు గల కుటుంబం ఉండేది, ఆ కుటుంబం వారి పేరుతో ఇది గాలివీడుగా పిలువబడింది 'వీడు అంటే నగరం; దండు అనే అర్థాలున్నాయి, గాలివీడులో వెలసిన స్వామి వేంకటేశ్వరుడు. ఈ ఆలయానికి సంబంధించిన ప్రాచీన శాసనాధారాలు లభించడం లేదు.

ఆలయ విశేషాలు: గాలివీడులో పాడుబడిన ప్రాచీన ఆలయం ఉంది. ఇందులోని మూర్తి వేంకటేశ్వరస్వామి. ఆలయానికి గోపురాలు శిథిలమైపోయినాయి. ఆలయ ప్రాకారం శిథిలావస్థలో ఉంది. ఆలయం తూర్పు ముఖంగా ఉంది, ప్రధాన ఆలయానికి ముఖమంటపం, అంతరాళం. గర్భగుడి ఉన్నాయి. గర్భగుడిపై విమానం శిథిలమయింది. ప్రధాన ఆలయానికి ఎదురుగా చిన్న గుడిలో అంజలి ఘటిస్తున్న గరుత్మంతుని విగ్రహం ఉంది. ప్రధాన ఆలయంలో ఎలాంటి విగ్రహాలు లేవు. గర్భగుడిలోని మూర్తి అభయ హస్తంతో నిలబడి ఉన్నాడు, ద్వారపాలకులు లేరు ఆలయం చాలా ప్రాచీన కాలంనాటిది. ప్రస్తుతం పూర్తి శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని చూస్తే జాలి వేస్తుంది. స్థానికులు క్రమంగా ఈ ఆలయాన్ని మరచిపోతున్నారు. స్వామివారికి పూజావిశేషాలు జరగడంలేదు. దీన్ని పాడుబడిన ఆలయంగా పరిగణిస్తున్నారు. ఆలయంలోనికి జనం చాలా అరుదుగా వెళుతుంటారు.
అన్నమయ్య కీర్తించిన గాలివీడు వేంకటేశ్వరుడు : ఈ స్వామిపై అన్నమయ్య ఒక ఆధ్యాత్మిక కీర్తన పాడాడు,

ఒక్కడవె లోకాన కొడయవు నీవె
దిక్కుగా నెవ్వరు లేరు తిమ్మినాయడా

పాలికొల్లి చందిరెడ్డి పంటసేయ బొద్దులేక
గాలివీటి కాపురాన గసుగంధగా
కోలుపుమ దినము నీ కొండ మీది నాయకులు
తెలుపర చేరుగనే తిమ్మినాయడా 11-4-1

4-1-2-5 చింతకుంట చెన్నకేశవుడు : కడప జిల్లాలో ప్రొద్దుటూరు ఒక మండల కేంద్రం అందులో ఒక గ్రామం చింతకుంట. ఇది మద్రాసు-బొంబాయి రైలు మార్గంలోని యర్రగుంట్ల రైల్వే స్టేషనుకు 25 మైళ్ళ దూరంలో ఉంది.

స్థలపురాణం స్థానిక కథలు : పూర్వం పెద్దణబోళ మహారాజు అంతఃపురంలో చింతమ్మ అనే బోణకత్తె ఉండేది ఆమె తన పేరుమీద కుంట కట్టించింది. పల్లె కూడ నిర్మించింది చింతకుంట అని నామకరణం చేసింది. పూర్వం ఇది ఒక బ్రాహ్మణ అగ్రహారం. ఒకసారి ఈ ప్రాంతంలో క్షామం సంభవించింది, చెరువులు బావులు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. గ్రామస్థులు, క్షామ ప్రభావంవల్ల చింతాక్రాంతులయ్యారు. అంచేత అగ్రహారం అనే మాట మాసిపోయింది క్రమ క్రమంగా చింతలకుంట అనే మాట చింతకుంట్లగా మారిందని కథనం. ఒక అత్త చింతను పోగొట్టడానికి కోడలు కట్టించిన ఊరని మరొక ఐతిహ్యం చింతకుంట, చింతలకుంట, చింతకుంట్ల అని నామాంతరాలు. ఈ గ్రామంలో వెలసిన స్వామి చెన్నకేశవుడు. ఈ ఆలయానికి సంబంధించిన ప్రాచీన శాసనాధారాలు లభించడం లేదు.

ఆలయ విశేషాలు : చింతకుంటలో వెలసిన స్వామి చెన్నకేశవుడు. ఈ ఆలయం తూర్పు ముఖంగా ఉంది ఆలయానికి గల రాజగోపురం శిథిలమైంది. అధిష్ఠానం మాత్రం ఉంది. ఆలయం చుట్టూ ప్రాకారం ఉంది. ఆలయం ప్రాంగణం విశాలంగా ఉంది ప్రధాన ఆలయం మధ్య భాగంలో నిర్మించబడింది. ముఖ మంటపం, అంతరాళం, గర్భగుడి ఉన్నాయి. గర్భగుడిపై విమానం ఉంది. ఆలయానికి ఎదురుగా ఎత్తైన ఆంజనేయ విగ్రహం వుంది, ఈ స్వామి గర్భగుడిలోని స్వామి కంటె ఎత్తుగా వుండడం విశేషం. ఆంజనేయుని వెనుక భాగంలో రాతి ధ్వజస్తంభం ఉంది, కాని దీనిపై భాగంలో గంటలు వ్రేలాడుతున్నాయి. ఆలయ ప్రాంగణంలో దట్టమైన చెట్లు, బావి, పూల మొక్కలు ఉన్నాయి. ఆలయం వెనుక భాగంలో నాగుల కట్ట ఉంది. గర్భగృహంలో చెన్నకేశవస్వామి నిలబడి ఉన్నాడు. స్వామి విగ్రహం కృష్ణ శిలతో చేయబడింది. భక్తులకు అభయహస్తమిస్తున్న భంగిమలో ఉన్నాడు. అంతరాళంలో జయ విజయులున్నారు.

**పూజాదికాలు :** చెన్నకేశవస్వామికి పాంచరాత్ర ఆగమం ప్రకారం నిత్య పూజా కైంకర్యాలు జరుగుతున్నాయి, స్వామివారికి సంక్రాంతి పండుగ సందర్భంలో అంటే పుష్య మాసంలో [డిసెంబరు, జనవరి] ఉత్సవాలు జరుగుతున్నాయి. సంక్రాంతి పండుగ రోజు స్వామివారిని గ్రామంలో ఊరేగిస్తారు.

**అన్నమయ్య సంకీర్తనల్లో చెన్నకేశవుడు :** తాళ్ళపాక అన్నమయ్య ఈ స్వామిని కంభం రాయనిగా పేర్కొన్నాడు.

ఘనుడవు చింతకుంట కంభము రాయ మము
గనుగొని రక్షించు కంభము రాయ
కంతుని గరుడ వో కంభము రాయ శ్రీ
కాంత తొడపై నిడిన కంభము రాయ
కాంతులు నీమేనెల్ల గంభము రాయ యే
కాంతమాడే వింతలతో గంభము రాయ

కప్పురపు విడేల కంభము రాయ
కప్పము గొనే వింతట గంభము రాయ
కప్పులు దేర నీమోవి గంభము రాయ
కప్పుకొమ్మ పచ్చడము కంభము రాయ 29-209

'కంభంరాయ' అన్నది సాధారణంగా నరసింహస్వామిని సూచిస్తుంది. కాని చింతకుంటలో ప్రస్తుతం చెన్నకేశవ ఆలయం ఉంది. బహుశః అన్నమయ్య కాలం నాటికి 'కంభం రాయుడు ఉన్నాడేమో, లేదా ఈ ఊరి ప్రాంతంలో మరొక కంభం రాయని గుడి ఉందేమో. ఈ విషయం ఇంకా పరిశీలించతగ్గ అంశం. ఈ దేవాలయంలోని ఒక 'స్తంభాన్ని' కంభం రాయనిగా స్థానికులు భావిస్తున్నారు.

### 4-1-2-6 జల్లావాండ్లపల్లి నృసింహుడు :

**జల్లావాండ్లపల్లి గ్రామ నామ విశేషాలు :** కడప జిల్లాలో చిన్నమండెం మండల కేంద్రం. ఈ మండలంలోని కుగ్రామం జల్లావాండ్లపల్లె. ఇది చిన్నమండెం నుండి 4 కి. మీ. దూరంలో ఉంది, మద్రాసు-బొంబాయి రైలు మార్గంలోని కడప రైల్వే స్టేషనుకు 42 మైళ్ళ దూరంలో ఉంది,

**స్థల పురాణం-స్థానిక కథలు :** పూర్వ కాలంలో ఇక్కడ జల్లావాళ్ళనే కుటుంబం ఉండేది. వారి ప్రాంతంలో పలుకుబడి కలవారు. అందుచేత వారి కుటుంబ పేరుతో

ఈ ఊరికి జల్లావాండ్లపల్లె అనే పేరు వచ్చిందని స్థానికుల కథ. ఇది కుటుంబ నామాన్ని సూచిస్తుంది. పూర్వం చిన్నమండెం నుండి మల్లూరు వరకు ఈ ఊరు ఉండేవి, ఈ రెంటికి మధ్యలో నరసింహస్వామి ఆలయం ఉంది. ఇదంతా ఇప్పటికీ ఒకే వీధిలాగ వరుసలో ఉన్నాయి మండెంలో వుండడంవల్ల మండెం రాయడని మండెం నారసింహుడని ఇప్పటికీ అంటున్నారు. ఈ గ్రామం ఒకప్పుడు పాళెగాండ్రకు కేంద్రంగా వుండేదని కథనం. జల్లావాండ్లపల్లెకు నరసింహస్వామి ఆలయానికి మధ్య పెద్ద ఏరు ప్రవహిస్తున్నది. ఆలయం ఈ పల్లెకు పడమటి దిక్కుగా కొంత దూరంలో ఉంది.

శాసనాలలో ఆలయ వివరాలు : ఆలయ వివరాలకు సంబంధించి ప్రాచీన శాసన ఆధారాలు లభించడం లేదు.

ఆలయ విశేషాలు : నరసింహస్వామి ఆలయం ఏటి ఒడ్డున కొంత ఎత్తైన ప్రదేశంలో ఉంది. ఆలయానికి ముందు భాగంలో ఏరు ప్రవహిస్తున్నది. ఆలయం పంట పొలాల మధ్యలో ఉంది నరసింహస్వామి ఆలయానికి రాజగోపురం ఒకటే ఉంది. దీనికి అయిదు అంతస్తులున్నాయి. మిగిలిన మూడు వైపులా గోపురాల్లేవు. ఆలయం చుట్టూ ప్రాకారం శిథిలావస్థలో ఉంది. ఆలయ ప్రాంగణం విశాలంగా ఉంది. స్వామి తూర్పు ముఖంగా ఉన్నాడు. ప్రధాన ఆలయానికి ముఖమంటపం, అంతరాళం, గర్భగుడి ఉన్నాయి. గర్భగుడిపై విమానం ఉంది ఆలయ ముందు భాగంలో ఆంజనేయ గుడి, వంటశాల, కళ్యాణ మంటపం ఉన్నాయి. ఆలయానికి వెలుపల మూడు కోనేర్లు ఉన్నాయి. గర్భగుడిలోని స్వామి నరసింహస్వామి. స్వామి నిలబడి ఉన్నాడు. స్వామికి ఎదురుగా అంజలి ఘటిస్తున్న భంగిమలో గరుత్మంతుడు ఉన్నాడు.

పూజా విశేషాలు : స్వామి వారికి నిత్య పూజలు జరుపుతున్నారు. వీటిని పాంచరాత్ర ఆగమం ప్రకారం జరుపుతారు. స్వామివారికి జూన్ నెలలో 9 రోజుల పాటు ఉత్సవాలు జరుపుతారు, చివరి రోజు తిరునాళ జరుగుతుంది.

అన్నమయ్య కీర్తనల్లో మండెం రాయడు : తాళ్ళపాక అన్నమయ్య ఈ మండెం రాయని దర్శించి తొమ్మిది16 శృంగార సంకీర్తనలు పాడాడు, దీనిని బట్టి అన్నమయ్య పలుసార్లు ఈ స్వామిని దర్శించినట్లు తెలుస్తున్నది,

మమ్మేలతో నీవు నానేరపులెంతు నంటానాదేవు
కొమ్మలతోడుత నిట్టె కొనియాడుదువా

మమ్ము శ్రీ వేంకటేశుండ మండెము రాయండవై
సమ్మతించి గూడె ఎట్టి చనవిత్తునా 3-94

4-1-2-7 దేవుని కడప–ప్రసన్న వేంకటేశ్వరుడు : కడప జిల్లా కేంద్రం. కడప గ్రామీణ మండల కేంద్రంలోని గ్రామం దేవుని కడప. ఇది మద్రాసు-బొంబాయి రైలు మార్గంలోని కడప రైల్వే స్టేషనుకు నాలుగు మైళ్ళ దూరంలో ఉంది.

స్థల పురాణం–స్థానిక కథలు : ఇది తిరుమల శ్రీనివాసుని క్షేత్రానికి గడపగా ప్రసిద్ధి, తిరుపతి వెళ్ళే యాత్రికులు ముందుగా ఈ స్వామిని దర్శించి వెళ్ళేవారు అంచేత ఈ క్షేత్రానికి దేవుని కడప అనే పేరు వచ్చింది, కడపకు దేవుని కడప, దేవరి కడప, పాత కడప, కృప నగరం, కడప, గడప నడప అని నామాంతరాలు కడప కృశబ్దభవం, వేదాంత దేశికులు దేహళీ పురుషుని పేర్కొన్నారు 'దేహళీ' అంటే గడప. దేవుని కడపలో నెలకొన్న స్వామి వేకటేశ్వరుడు భక్తులు ఈ స్వామిని ప్రసన్న వెంకటేశ్వరునిగా భావిస్తారు. స్వామిని కృపాచార్యులు ప్రతిష్ఠించారని ప్రతీతి.

శాసనాలలో ఆలయ వివరాలు : కడప దేవాలయానికి సంబంధించిన శాసనాలు నాలుగున్నాయి. మొదటిది క్రీ శ. 1517వ సంవత్సరం శాసనం. ఈ శాసనం కర్త శ్రీకృష్ణదేవరాయల ప్రధాని అయిన తిమ్మరుసు. ఇతడు తిరువేంగళనాథుని ఆరగింపులు, చతుర్మూర్తి హోమం, బలి ప్రదానం మొదలయినవి ఏర్పాటు చేశాడు[17]. రెండవది క్రీ. శ, 1537వ సంవత్సరం ఔభళ మహారాజు శాసంలో చలివేంద్రం కట్టడి చేశాడు[18]. మూడవది క్రీ. శ 1553వ సంవత్సరం శాసనం. నంద్యాల పిన ఔభళ రాజు శాసనం ఇతడు తిరువేంగళనాథదేవునికి ఉద్యానవనం కట్టడి చేశాడు[19]. నాల్గవది 1553వ సంవత్సరం పెద్ద ఔభళ రాజు కుమారుడు చిన్న ఔభల రాజు శాసనం ఇతడు తిరువేంగళనాథ దేవునికి తులసిమాల సమర్పణ తోమాల కైంకర్యం మొదలయినవి కట్టడి చేశాడు[20].

ఆలయ విశేషాలు : వేంకటేశ్వర ఆలయానికి రాజగోపురం ఉంది, దీని ఎత్తు ఆరు అంతస్థులు. ఆలయం పశ్చిమాభిముఖంగా ఉంది. తిరుపతి గోవిందరాజ స్వామి ఆలయ గోపురం దేవుని కడప రాజగోపురం ఒకే కాలంలో నిర్మించారని ప్రతీతి ఆలయానికి ఉత్తర దక్షిణాల్లో ప్రవేశ ద్వారాలున్నాయి. తూర్పు దిశలో ప్రవేశ ద్వారం లేదు. ఆలయం చుట్టూ ప్రాకారం ఉంది. ఆలయానికి విశాల

ప్రాంగణం ఉంది. ప్రధాన ఆలయానికి ముఖమంటపం, అంతరాళం, గర్భగుడి ఉన్నాయి. ముఖమంటపంలో శిల్పకళ శోభాయమానంగా ఉంది. స్తంభాలపై నాట్య భంగిమలలో తాండవ గణపతి, రామాయణ, శిల్పాలు, శ్రీనివాసుని కళ్యాణ ఘట్టాలను చిత్రించారు. అంతరాళంలో జయవిజయులున్నారు. స్వామి మందిరానికి ఎడమ వైపు పద్మావతి ఆలయముంది. దీనికి కూడ ముఖమంటపం, అతరాళం, గర్భగుడి ఉన్నాయి. ఈ ఆలయ ముఖమంటపం పై కప్పులో రాతిబల్లులున్నాయి. కంచిలోవలె ఈ బల్లులను తాకితే పాపం పరిహారమవుతుందనే నమ్మకం ఉంది. విశాలమైన ఈ ఆలయ ప్రాంగణంలోనే విష్వక్సేన, అండాళ్ ఆలయాలు నాగుల విగ్రహాలు, ఆళ్వార్ల సన్నిధి, పాకశాల, రథవాహనశాల, యాగశాల, అలంకార మండపం, కళ్యాణ మంటపం, గరుడాళ్వార్ల సన్నిధి, తులసి బృందావనం బలిపీఠం మొదలుగునవి ఉన్నాయి. ప్రధాన ఆలయంలోని స్వామి కృష్ణ శిలతో చేయబడ్డాడు. స్వామి నిలబడి భక్తులకు అభయమిస్తున్నాడు స్వామి పాదాలవద్ద ఉత్సవమూర్తులు ఉన్నారు. స్వామికి ఎదురుగా అంజలి ఘటిస్తున్న భంగిమలో గరుత్మంతుడున్నాడు.

**పూజాదికాలు :** ప్రపన్న వేంకటేశ్వరస్వామివారికి పాంచరాత్ర ఆగమం ప్రకారం పూజలు జరుగుతున్నాయి. ఆలయంలో షట్ బేరాలున్నాయి. ఇక్కడ పాంచరాత్ర ఆగమం నిర్దేశం మేరకు దేవాలయంలో షట్ భేరాలుండడం విశేషం. దేవాలయాలలో షట్ బేరాలుండడం చాలా అరుదు. ఆలయంలోని శ్రీవారికి పునర్వసు నక్షత్రోత్సవం, శ్రీలక్ష్మి అమ్మవారికి ఉత్తరా నక్షత్రోత్సవం, ఉగాది కృష్ణ జయంతి, దీపావళి, చిలుకు ద్వాదశి, సంక్రాంతి, ఆండాళమ్మగారికి తిరువాడి పుణ్యోత్సవం, శ్రీలక్ష్మి అమ్మవారికి వరలక్ష్మి వ్రతం, నవరాత్రి ఉత్సవాలు, బ్రహ్మోత్సవాలు, తెప్పోత్సవం మొదలైన ఉత్సవాలు నిర్వహిస్తారు. భక్తులు మొక్కుబడులు తీర్చుకొనేందుకు సహస్ర నామార్చన, ఆకుపూజ, అభిషేకం, పూలంగి, అర్చన, కళ్యాణోత్సవం మొదలైన ఆర్జిత సేవలు కొనసాగుతున్నాయి.

**అన్నమయ్య కీర్తనలలో కడప రాయడు :** తాళ్ళపాక అన్నమయ్య ఈ స్వామి వారిని దర్శించి నలబై[21] కీర్తనలు రచించి గానం చేశాడు. వీటిని రెండు వర్గాలుగా విభజించవచ్చు— 1 ఉత్సవ కీర్తనలు, 2 మధుర భక్తి కీర్తనలు.

1 ఉత్సవ కీర్తనలు; కడపరాయనికి జరిగే ఉత్సవాలలో అన్నమయ్య రథోత్సవం, కళ్యాణోత్సవాలను తన కీర్తనలలో ప్రస్తావించాడు.

రథోత్సవం: కడప శ్రీనివాసునికి ప్రతి సంవత్సరం రథ సప్తమినాడు రథోత్సవం నిర్వహిస్తారు. ఈ రథోత్సవం రథ సప్తమినాడు అరుణోదయానికి ముందే నదిలో

దీపం వదలి స్నానం చేయాలి. స్నానం చేసేటప్పుడు ఏడు జిల్లేడు ఆకులు, ఏడు రేగు ఆకులు తలపై పెట్టుకోవాలి. దీనిని ఉత్తరాయణ పుణ్య కాలంగా భావిస్తారు ఇలాంటి రోజున కడపలో జరిగే రథోత్సవ వైభవాన్ని తాళ్ళపాక అన్నమయ్య—

కన్నుల పండుగలాయ గడపరాయని తేరు
మిన్ను నేల శృంగారము మితిమీరినట్లు
కదలెగదలె నదె గరుడధ్వజుని తేరు
పొదిగి దేవ దుందుభులు మ్రోయగ
పదివేలు సూర్య బింబము లుదయించు నట్లు
పొదిరి మేరువు వచ్చి పొడసూపి నట్లు
వచ్చె వచ్చె నంతనింత వాసుదేవుని తేరు
అచ్చుగ దేవకామినులాడి పాడగా
ముచ్చటతో గరుడుడు ముందు నిలిచినట్లు
మెచ్చుల మెరుగులతో మేఘము వాలినట్లు
తిరిగె దిరిగె నదె దేవ దేవోత్తముని తేరు
వరుస దేవతలెల్ల బయ వెట్టగా
విరివి గడపలో శ్రీ వేంకటేశుడు తేరుపై
సిరవాయ సింహాసన మిదేయన్నట్లు        8-93

వర్ణించాడు. అలాగే రథంలో ఊరేగే వారిని మరొక కీర్తనలో—

కాంతతో శ్రీ వేంకటేశ కడపలో డేరెక్కి
యింత నన్ను గూడి వీథులేగితివి నీవూ        17-4-7

వర్ణించాడు.

కల్యాణోత్సవం : కడప శ్రీనివాసునికి జరిగే కళ్యాణోత్సవాన్ని అన్నమయ్య తన కీర్తనలలో కీర్తించాడు, కల్యాణానంతరం స్వామి వూరేగే ప్రసక్తిని అన్నమయ్య క్రింది కీర్తనలో వర్ణించాడు.

సిగ్గరి పెండ్లి కొడుక చెలువరాయ నన్ను
వెగ్గళించకిక నీవు వెస జెలువరాయ
యిప్పుడే శ్రీ వేంకటేశ యేకతము కడపలో
జెప్పితిగా అలనాడే చెలువరాయ        28-108
నేరు పరులకు నెల్లా నీవు సేసిన దేవాడి
అరయ గడపరాయ అంతవాడ వాదువు

కందువ మాటలనే కంకణాలు గట్టికట్టి
సందడి బెండ్లాడేవు చతురుడవు
చందమామ గుడుకల సారెనవ్వి వావులెల్లా
అందలాన బెట్టుకొంటి వంతవాడ వౌదువు 14-148

మధుర భక్తి : మధుర భక్తి శృంగార సమ్మిళితం కావడం ఒక ధర్మం. తాను సేవించే దేవుడు నాయకుడు,భక్తుడు నాయిక, దేవుడొక్కడే పురుషోత్తముడు. తక్కిన జీవరాశి అంతా స్త్రీ సమూహం. ఆ స్త్రీ పురుషుల అనంత శృంగార లీలలే మధుర భక్తి విశ్వ రూపం, మచ్చునకొకటి—

కాదనకు నా మాట కడప రాయ నీవు
గాదె బోసే వలపులు కడప రాయ
కప్పుర మియ్యగ రావా గడప రాయా నీకు
గప్పిత నాపయ్యెదెల్ల గడపరాయ
కప్పుమిదె కుచములు కడప రాయ వో
కప్పు మొయిలు మేనివాయా కడపరాయ
కొంకుపకు రారాదా కడప రాయ ముందే
గండమిచ్చిన వాడవు కడప రాయా
కందము నీమాటలిక గడపరాయా వో
కందర్ప గరుడ మొక్కే గడపరాయ
కలిసితివిటు నన్ను గడపరాయా నా
కల నేడు నిజమాయ గడపరాయ
కలదాననే నీకు గడపరాయా వో
కలికి శ్రీ వేంకటాద్రి కడపరాయా 19-458

4-1-2 8 నల్లబల్లి చెన్నకేశవుడు: కడప జిల్లాలో ముద్దనూరు ఒక మండల కేంద్రం, ఈ మండలంలోని గ్రామం నల్లబల్లె ఇది మద్రాసు బొంబాయి రైలు మార్గంలోని ముద్దనూరు రైల్వే స్టేషనుకు మూడు కిలో మీటర్ల దూరంలో ఉంది.

స్థల పురాణం స్థానిక కథలు : పూర్వం ఈ ప్రాంతంలో కిరాతులు నల్లరాతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈమె స్త్రీ మూర్తి. ఈమెను నలసానెమ్మ, నల్లసానెమ్మ, నల్సానమ్మ, నల్చాలమ్మ అంటారు కృష్ణ శిలతో చేయబడిన ఈ విగ్రహం చెన్నకేశవ స్వామి ఆలయానికి వెనుక భాగంలో ఉంది. ఈమె పేరు మీదుగా ఈ

ఊరు నల్లబల్లె అని పిలువబడిందని కథనం. నల్లబలెలో సాక్షాత్కరించిన స్వామి చెన్నకేశవుడు ఈస్వామిని జనమేజయుడు ప్రతిష్ఠించాడని స్థానికుల కథ. కాని ప్రస్తుతం ఆలయ ప్రాకార పునాదులు తప్ప మరేమి లేదు. స్థానికుల అభిప్రాయం ప్రాకారం ప్రధాన ఆలయం పూర్తిగా పాడుబడి పోయిందట. కొన్ని వందల సంవత్సరాలుగా వృధాగా ఉన్న ఈ మధ్య ప్రదేశంలో ఇల్లు కట్టుకొన్నారు ప్రస్తుతం ఆలయ ప్రాంగణంలో ఇల్లు వుంది. ఇందులో కాపురం ఉన్నారు. ఈ ఆలయానికి సంబంధించిన ప్రాచీన శాసనాధారాలు లభించడం లేదు.

ఆలయ వివరాలు : నల్లబల్లిలో వెలసిన అతి ప్రాచీన దేవాలయం చెన్నకేశవ ఆలయం. పరిశీలించి చూస్తే, దేవాలయానికి రాజగోపురం ఉండినట్లు కనబడుతుంది. ఆలయ ప్రాకారం శిథిలావస్థలో ఉంది. ఆలయ ప్రాంగణం విశాలంగా ఉంది. శ్రీ చెన్నకేశవస్వామి ఆలయం పశ్చిమాభిముఖంగా ఉంది. ఆలయంలో విరిగిపడి వున్న ధ్వజ స్తంభం ఉంది. ఈ చెన్నకేశవ ఆలయానికి ఎదురుగా రామాలయం ఉంది. ఇది స్తంభాల మంటపం. మధ్యలో గర్భగుడి ఉంది. ఆలయానికి ముందు భాగంలో ధ్వజ స్తంభం ఉంది. చెన్నకేశవస్వామి ఆలయానికి ఉత్తరం వైపు ఆంజనేయ గుడి మరో రామాలయం ఉన్నాయి. ఆంజనేయస్వామి గుడికి ముందు భాగంలో ధ్వజస్తంభం ఉంది. చెన్నకేశవస్వామి ఆలయానికి వెనుక భాగంలో నల్సాలమ్మ గుడి ఉంది. ఇందులో కృష్ణ శిలతో చేయబడిన నల్సాలమ్మ విగ్రహం ఉంది.

పూజాదికాలు : పూర్వం స్వామికి వైభవంగా పూజలు జరిగేవట. లక్ష్మీనరసయ్య అనే బ్రాహ్మణుడు చివరి పూజారిగా ఉండేవాడని స్థానికుల కథ.

అన్నమయ్య కీర్తనలలో నల్లబలి చెన్నుడు : అన్నమయ్య నల్లబల్లి చెన్నకేశవుని దర్శించి స్వామిపై అయిదు కీర్తనలు పాడాడు[22]. ఈ చెన్నకేశవ స్వామిని అన్నమయ్య చెన్నుడని, చెన్నరాయడని, చెన్నకేశవుడని, ఆదికేశవుడని కీర్తించాడు.

నల్లబల్లి చెన్నుడు నా పాలిటి వెన్నుడు
యెల్ల జీవులకు మరి యిన్నిటా బ్రసన్నుడు
కమలావరుడు శ్రీకర మదనగురుడు
సమర దానవ కుల సంహారుడు
విమల గుణాకరుడు విజయ చక్రధరుడు
కమనీయ భక్తజన కరుణాకరుడు 10-168
కొలువరో మొక్కరో కోరి తలచరో

చెలగి మనిల రక్షించని వీడె
పాయపువాడు నల్లబల్లి చెన్నుడు
వేయి నామముల చెన్నుడు 10-282

అన్నమయ్య ఈ చెన్నకేశవుని భక్తితో తాను కొనియాడినాడు, స్వామిని కొలువుడని ప్రజల్ని ఉద్బోధించినాడు.

4-1-2-9 నందలూరు సౌమ్యనాథుడు : కడప జిల్లాలో చారిత్రాత్మక గ్రామం నందలూరు. ఇది మండల కేంద్రం. మద్రాసు బొంబాయి రైలు మార్గంలో ఉంది. బాహుదా నదీ తీరంలో ఉంది.

స్థల పురాణం స్థానిక కథలు : దృష్టద్యుమ్నుని కుమారుడు నిరంతర మహారాజు. అతడు బాహుదా నదీ తీరంలో నిరంతరపురం అనే అగ్రహారం కట్టించాడు ఈ అగ్రహారం బాహుదా నది వెల్లువవల్ల కొట్టుకొనిపోయింది. నెలంద అనే ఆమె రాజుగారి ఉంపుడుకత్తె ఈమె వేశ్య. కొట్టుకుపోయిన ఈ ప్రదేశం సందర్శించింది ఆ ప్రదేశానికి ఉత్తరంగా ఒక గ్రామం నిర్మించింది. దానికి తన పేరుమీద 'నెలందలూరు' అని నామకరణం చేసింది. దాన్ని సర్వాగ్రహారంగా బ్రాహ్మణులకు దానం ఇచ్చినట్లు స్థానికుల కథనం ఇది నంద వంశీయులు పరిపాలించిన ప్రాంతం అందుచేత దీనికి నందలూరు అనే పేరు వచ్చిందని మరో కథ. నందలూరుకు నిరంతరపురం, నెలందలూరు, నెలదలూరు, నెండలూరు, తొండాయమండలం అనే నామాంతరాలున్నాయి. ఈ నందలూర్‌లో వెలసిన స్వామి చొక్కనాథుడు. బాహుదానదికి భృగునది చెయ్యేరు అని నామాంతరాలు నారదుడే స్వామిని ప్రతిష్ఠించారని కథనం.

శాసనాలలో ఆలయ విశేషాలు : ఈ ఆలయంలో కనబడే శాసనాలలో మొదటిది. 2-7-1433వ సంవత్సరం, బాహుదానదీ తీరమందు శ్రీ చొక్కనాథ పెరుమాళ్ళ సన్నిధిని సోమగ్రహ పుణ్యకాలమందు, పొత్తపినాటిలోని పోలినాడు, లేంబాన తాళపాక, టంగుటూరి, ఓపిలి మొదలగు గ్రామాలందలి ప్రముఖులు కొందరు వీసబాడిపన్ను కాసిగప్పాలు మొదలైనవి నెలదలూరు చొక్కనాథ పెరుమాళుకు నియమనం చేశారు[23]. రెండవది క్రీ. శ. 28-6-1501 సంవత్సరం నాటిది. దేవినేనిగారి కుమారుడు పర్వతనాయనిగారు వేయించిన శాసనం. ఇతడు నరసా నాయని పుణ్యానికిగాను నెలదలూరి చొక్కనాథదేవునికి ప్రాతఃకాల దధ్యోదన అవసరానికి పొత్తపినాటి రాజ్యంలోని అకింపోడనే గ్రామాన్ని ఏర్పాటు చేశాడు[24]. మూడవది క్రీ. శ. 8-1-1537వ సంవత్సరం నాటిది. రామబట్లయ్యవారు

శాసనం. అండుపూరు అనే గ్రామం పూర్వం నందలూరి సౌక్కనాథ పెరుమాళ్‌కు ఏర్పాటు చేశాడు. ఈ గ్రామం రాజకీయంగా రద్దయింది. తాళ్ళపాక తిరుమలయ్యం గారు అచ్యుతమహారాయలకు చెప్పి, ఆ గ్రామాన్ని యథాతథంగా సౌక్కనాథ పెరుమాళుకు సర్వమాన్యంగా యిప్పించారు[25].

నాల్గవది క్రీ. శ. 28-12-1556 సంవత్సరం నెలదలూరి జక్కుల తిప్పోబత్తుని కూతురు తిమ్మసాని శాసనం. ఈమె సౌక్కనాథదేవునికి నెలందలూరు పాటూరు ఆడుపూరు, టంగుటూరు, పొళదలూరు, ఒపిల, తాళ్ళపాక, గండ్లూరు, ఊటుకూరు అనే తొమ్మిది గ్రామాలకు చెందిన మడి కుంటలను [వెట్ ల్యాండ్స్] దాశెలపడికి ఏర్పాటు చేసింది[26]. ఐదవది క్రీ. శ. 1742వ సంవత్సరం వీరప్ప కుమారుడు వెంకటాచలం శాసనం. సౌమ్యనాథస్వామి దేవాలయ అర్చకుడైన వెంకటాచలం పేరుతో సౌమ్యనాథస్వామికి కర్పూర హారతిని ఏర్పాటు చేశాడు[27].

**ఆలయ విశేషాలు :** నందలూరులో సాక్షాత్కరించిన స్వామి సౌమ్యనాథుడు ఈ ఆలయానికి చారిత్రకంగా చాలా ప్రాధాన్యం ఉంది. ఆలయం తూర్పు ముఖంగా ఉంది. దీనికి మూడు గోపురాలున్నాయి. పడమటి దిశలో గోపురం లేదు. రాజ గోపురం ఎత్తు 60 మీటర్లు దీన్ని గోధుమ రంగు రాళ్ళతో నిర్మించారు ఆలయ ప్రాంగణం విశాలంగా ఉంది కడప జిల్లాలో ఏ ఆలయానికి ఇంత విశాల ప్రదేశం లేదు. చుట్టూగల ప్రాకారం శిథిలావస్థలో ఉంది. ఆలయ ప్రాంగణంలో యోగ నరసింహ, ఆంజనేయ, వినాయకులకు దేవాలయాలున్నాయి. ప్రధాన ఆలయమంతా స్తంభాల మంటపంలా ఉంది. పైగా గర్భగుడి చుట్టూ ప్రదక్షిణం లోపలే చేయవచ్చు. ఈ విషయంలో శ్రీకాళహస్తి ఆలయాన్ని పోలివుంది. ఆలయ ద్వారాలు తెరవినపుడు సూర్యకాంతి స్వామి పాదాలపై పడుతుంది.

ఆలయంలో సౌమ్యనాథుడు నిలబడి భక్తులకు అభయమిస్తున్నాడు ప్రక్కనే దేవేరి సుందరవల్లి అమ్మవారున్నారు. స్వామిని అత్యంత సౌందర్యవంతునిగా శిల్పులు తీర్చి దిద్దినారు అందుకే ఈ స్వామిని సౌమ్యనాథుడంటారు ఆలయంలో పంచలోహ విగ్రహాలున్నాయి వీటిని ఉత్సవవర్లు అంటారు వీటిని ఊరేగింపు సమయాల్లో ఉపయోగిస్తారు. స్వామికి ఎదురుగా గరుత్మంతుడు అంజలి ఘటిస్తున్నాడు ఆలయంలో స్వామి తూర్పు ముఖంగా ఉన్నాడు. అయితే యోగ నరసింహస్వామి, వీరాంజనేయస్వామివారు ఉత్తర ముఖంగా ఉండడం విశేషం.

**పూజాదికాలు ;** స్వామివారికి నిత్య పూజా కైంకర్యాలు జరుగుతున్నాయి వీటిని

వైఖానస ఆగమం ప్రకారం జరుపుతారు. శ్రీవారికి ఆషాఢ మాసంలో [జూన్. జూలై] పది రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయి.

**అన్నమయ్య కీర్తనల్లో సౌమ్యనాథుడు :** తాళ్ళపాక అన్నమయ్య ఈ స్వామిని దర్శించాడు. నాలుగు కీర్తనలు వ్రాశాడు[28]. ఇందులో స్పష్టంగా నెలదలూరు ప్రస్తావన ఒక కీర్తనలో ఉంది.

ఒరి శ్రీ వేంకటగిరి నుండి వచ్చి కూడితివి
మేరతో నెలదలూరి మేటి చొక్కనాథా    26-175

ఈ కీర్తన అన్నమయ్య మధుర భక్తి ప్రదర్శకంగా వ్రాశాడు ఇందులో నాయిక అన్నమయ్య, నాయకుడు వేంకటేశ్వరుడు. మిగిలిన మూడింటిలో నెలదలూరు ప్రస్తావన లేదు. బహుశః వీటిని కూడ అన్నమయ్య నెలదలూరి చొక్కనాథునిపై వ్రాసి వుండవచ్చునని నా యూహ.

పూనిన శ్రీ వేంకటాద్రి నుండి వచ్చి ననుంగూడె
సూన్యాస్త్ర గురుడైన చొక్కనాథుడు    3-237
సొమ్ములతో విఱ్ఱవీగే చొక్కనాథుపోదు
సుమ్మీ నీకు నాకు జొక్కనాథా    27-436

'సొమ్ములతో విఱ్ఱవీగే చొక్కనాథా' అనడం బట్టి అన్నమయ్య కాలం నాటికి ఈ స్వామికి సకలాభరణాలుండేవని అంగరంగ వైభోవంగా వుండేదని స్పష్టమవుతుంది.

**4-1-2-10 పాలగిరి చెన్నకేశవుడు ;** కడప జిల్లాలో ఒక మండల కేంద్రం వీరపనాయనిపల్లె. ఈ మండలంలోని గ్రామం పాలగిరి. ఇది మద్రాసు-బొంబాయి రైలు మార్గంలోని యర్రగుంట్ల రైల్వే స్టేషనుకు 14 మైళ్ళ దూరంలో ఉంది.

**స్థల పురాణం-స్థానిక కథలు :** ద్వాపర యుగంలో 'సాందీపుని' ఆశ్రమానికి వాల్మీకాది ఋషులు వచ్చారు. వారి క్షుత్పిపాసలు తీర్చడానికి సాందీపుని నిజాశ్రమమైన పర్వతంలోని పాదపథములను యాచించారు. వాటి శాఖలనుండి క్షీరవృష్టి కురియించినందువల్ల ఆ పర్వతానికి క్షీరగిరి అనే పేరు వచ్చింది ప్రజల వ్యవహారంలో ఇది పాలగిరి అయిందని స్థానిక చరిత్ర. ఈ ప్రాంతంలోని కొండలకు పాలకొండలని పేరు ఈ కొండల్లో ఊరు కట్టుకోవడంవల్ల దీనికి పాలగిరి అనే పేరు వచ్చింది. పాలగిరికి ఉత్తర దిశలో శిథిలమైన దుర్గం కనబడుతుంది ఇది పాళెగాళ్ళకు పొలిమేరగా వుంటుందని స్థానికుల కథనం.

పాలగిరిలో వెలసిన స్వామి చెన్నకేశవుడు. ఈ ఆలయం చాలా ప్రాచీనమైనది.

శాసనాలలో ఆలయ విశేషాలు : క్రీ. శ. 1504వ సంవత్సరం విజయనగర రాజుల పాలన కాలంలో పాలగిరి చెన్నకేశవ స్వామికి మడిమాన్యాలను రామదాసు తిమ్మయ్యగారు ఉత్థాన ద్వాదశి రోజున కట్టడి చేశాడు.29.

ఆలయ విశేషాలు : చెన్నకేశవస్వామి ఆలయానికి గోపురాల్లేవు. ఆలయ ప్రాకారం శిథిలమైపోయింది. స్వామివారు పశ్చిమాభిముఖుడు. ప్రధాన ఆలయం సురక్షితంగా ఉంది. ఆలయానికి ముఖమంటపం, అంతరాళం, గర్భగుడి ఉన్నాయి. ముఖ మంటపం విశాలంగా ఉంది. మంటపం శిల్పకళా నిర్మితం. ఆలయ ప్రాంగణంలో ఒక స్తంభాల మంటపం తప్ప చిన్న చిన్న గుళ్ళు లేవు. ధ్వజస్తంభం ఉంది. గర్భగుడిలో చెన్నకేశవస్వామి నిలబడి ఉన్నాడు. భక్తులకు అభయమిస్తున్నాడు. ముఖ మంటపంలోగాని, అంతరాళంలోగాని విగ్రహాలులేవు. ద్వారపాలకులు కూడా లేరు. స్వామివారికి ఎదురుగా గరుత్మంతుడు అంజలి ఘటిస్తున్న భంగిమతో ఉన్నాడు.

పూజా విశేషాలు : స్వామివారికి పాంచరాత్ర ఆగమం ప్రకారం పూజలు జరుపుతున్నారు. నిత్యం ఉదయం సాయంకాలం పూజలు నిర్వహిస్తున్నారు. చెన్నకేశవ స్వామికి జ్యేష్ఠ శుద్ధ సప్తమి నుండి తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయి. స్వామిని రోజుకో వాహనంలో ఊరేగిస్తారు. ఇందులో రథోత్సవం ముఖ్యమైనది. స్వామివారికి రథం కూడా ఉంది. కాని ప్రస్తుతం ఈ ఉత్సవాలు జరపడం లేదు. నిత్య పూజలు మాత్రం జరుగుతున్నాయి.

అన్నమయ్య కీర్తనలలో పాలగిరిరాయడు : తాళ్ళపాక అన్నమయ్య చెన్నకేశవ స్వామిని దర్శించి ఒక శృంగార సంకీర్తన పాడాడు—

కంటిరా నీగుణ మెల్ల కడగడనే
వంట మెచ్చితేనె కాడ పాలగిరి రాయడా ॥పల్లవి॥
నిన్ననే వూ కొంటిరా నేడు నీ మాటలకు
వున్నవెల్ల మానియిక నూర కుండరా
చెన్నవంటె మనసింతే చెతకోపరా
పన్నిన మాయలకాడ పాలగిరి రాయడా ॥కంటి॥
ఇప్పుడే మెచ్చితిరా నీఇటమీది చేతలకు
చెప్పనేల ఏచ్చిచిచ్చి సిగ్గులయ్యారా

కొప్పుజారె గోరికకు గురిలేదురా
పప్పు లాయ దాలిమెల్ల పాలగిరి రాయ
అంతలో మఱివితిరా ఆయము నీ వంటేవి
సతమైతి నీకాగిట వాలు జాలురా
యింతటి జాణడ నీకు ఇటు మొక్కెరా
పంతపు శ్రీ వేంకటాద్రి పాలగిరి రాయడా 30–182

4-1-2-11 పులివెందుల రంగనాయకులు: కడప జిల్లాలో పులివెందుల ఒక మండలం కేంద్రం. ఇది పాకాల-ధర్మవరం రైలు మార్గంలోని కదిరి రైల్వే స్టేషన్‌కు 27 మైళ్ళ దూరంలో ఉంది.

స్థల పురాణం-స్థానిక కథలు: పూర్వం ఈ ఊరికి పులిమందలు అని పేరు. ఈ ప్రాంతంలో పులులు మందలు మందలుగా తిరుగాడుతుండేవి. వేటగాళ్ళు మందలుగా వుండే చోట్లకు బోయి పులుల్ని చంపేవారు. అందుచేత దీనికి పులిమందల అని పేరు వచ్చింది. పులివెందుల అంటే పులులకు నిలయం అని అర్థం. పూర్వం రంగనాయకులస్వామి ఆలయానికి పల్లికి 2 కి. మీ దూరం ఉండేది. ఈ మధ్య ప్రదేశం ఘోరారణ్యం. ఈ పల్లెకు పోలేపల్లి అని పేరు, స్వామి పూజారులు ఈ పల్లెలో నివసిస్తుండేవారు. వారు పులులకు భయపడి చెట్ల మీదికి పోయి రంగనాయకుల స్వామికి పూజలు చేసి వస్తుండేవారు. స్వామి అర్చకుల భక్తికి మెచ్చాడు. రంగనాయకుల స్వామి 'పులివెందుల' [పులులు నశించుగాక] అని శపించాడు. పులులు నశించాయి. పూజారులు సంతోసించి స్వామి పలుకులనే ఈ గ్రామ నామంగా పరిగణించినారు. అప్పటినుండి అది పులివెందులుగా పిలువ బడిందని స్థానికుల కథనం. ఈ పోలేపల్లి క్రమంగా జన వ్యవహారంలో పులివెందులుగా మారిందని కథ. పులివెందుల, పులివింద్దల, పులివిందళ, పులివిందల సీమ, పుల్విందల, వ్యాఘ్రపురి అని నామాంతరాలు. పులివందలలో వెలసిన స్వామి రంగనాయకుల స్వామి. ఈ ఆలయం పులివెందల గ్రామానికి పడమటి దిశలో పంట పొలాల మధ్యలో ఉంది.

శాసనాలలో ఆలయ వివరాలు: క్రీ. శ: 1509వ సంవత్సరం తమ్మరాయని కుమారుడైన బసవరాజుగారి తమ్ముడయిన నరసయ్య దేవ మహారాజుగారి శాసనం. ఇతడు కుందల్కూడు గ్రామాన్ని పులివెందుల శ్రీరంగదేవునికి నైవేద్యం, అంగరంగ వైభవాలకు కట్టడి చేశాడు[30].

**ఆలయ విశేషాలు :** పులివెందల శ్రీ రంగనాయకస్వామి దేవాలయం చాలా ప్రాచీనమైనది. ఆలయం పంట పొలాల మధ్యలో ప్రశాంత వాతావరణంలో ఉంది. ఆలయ గోపురం తాలూకాలో పెద్దది. ఆలయా-నికి ఉండే రాజగోపురం అయిదు అంతస్థులుంది. అధిష్టానం చక్కని శిల్పకళా నిర్మితం. ఆలయం తూర్పు ముఖంగా ఉంది. ఆలయానికి చుట్టూ ఎత్తైన ప్రాకారం ఉంది. ప్రాకార గోడపై భాగంలో అక్కడక్కడ చిన్న చిన్న గోపురాలు నిర్మించారు. ప్రాకారానికి దక్షిణ ద్వారం కూడా ఉంది అయితే ఉత్తర పడమట దిశల్లో లేవు. ఆలయ ప్రాంగణం విశాలంగా ఉంది. ప్రధాన ఆలయానికి ముఖ మంటపం, అంతరాళం. గర్భగుడి ఉన్నాయి. గర్భగుడిపై విమానం ఆధునికంగా నిర్మించడం జరిగింది. ముఖ మంటపం కూడా ఆధునికంగా నిర్మిస్తున్నారు. రంగనాయకుల స్వామి గుడి ప్రక్కనే లక్ష్మీదేవి ఆలయం ఉంది. ఈ ఆలయాన్ని ఆధునీకరణ చేశారు. కొత్తగా విమానం నిర్మించారు,

ప్రధాన ఆలయంలోని స్వామి శయన భంగిమలో ఉన్నాడు. స్వామి పడుకొని చేతిని తలక్రింద పెట్టుకొని ఉన్నాడు స్వామి పాదాలవద్ద శ్రీదేవి, భూదేవి ఉన్నారు అంతరాళానికి ముందు భాగంలో జయవిజయులున్నారు ఆళ్వార్ల విగ్రహాలు కూడా ఆలయంలో ఉన్నాయి ఆలయానికి వెలుపల రంగనాయకుల స్వామికి ఎదురుగా అంజలి ఘటిస్తున్న భంగిమలో ఉన్నాడు

**పూజాదికాలు :** స్వామివారికి నిత్య పూజా కైంకర్యాలు స్మార్త ఆగమం ప్రకారం జరుగుతున్నాయి రంగనాయకుల స్వామి ఉత్సవాలు ప్రతి సంవత్సరం మాఘ మాసం[జనవరి, ఫిబ్రవరి]లో జరుగుతాయి ఈ ఉత్సవాలు పౌర్ణమినాడు ప్రారంభమై ఎనిమిది రోజులపాటు జరుగుతాయి స్వామివారికి ఈ ఉత్సవ సమయంలో ప్రతి రోజు గ్రామంలో ఊరేగింపు జరుగుతుంది

అన్నమయ్య సంకీర్తనలలో రంగనాయకుల స్వామి : అన్నమయ్య ఈ స్వామిని దర్శించి ఒక శృంగార కీర్తన పాడాడు

ఇంకనేల వెరపు యెదుటనే వున్నారము
వంక లొత్తకిక మాలి వద్దువద్దు
వెలినవ్వేల పదారువేల బేడ్లాడితివి
బనిమి కాడవు గావా భావించినదే
కలిసితి మిదె శ్రీ వెంకటరాయనేము 20-15

4-1-2-12 పెద్ద చెప్పలి చెన్నకేశవుడు: కడప జిల్లాలో కమలాపురం ఒక మండల కేంద్రం. ఈ మండలంలోని గ్రామం పెద్దచెప్పలి. ఇది కమలాపురం రైల్వే స్టేషనుకు నాలుగు మైళ్ళ దూరంలో ఉంది

స్థల పురాణం-స్థానిక కథలు : చెప్పలి అనే పేరు గల వ్యక్తి పేరుతో ఈ ఊరు వెలిసినట్లు స్థానికుల చరిత్ర చెప్పల్లె, చప్పలి, చెప్పల్లి చెప్పలి అని నామాంతరాలు. ఈ ఊరిలో వెలసిన స్వామి చెన్నకేశవుడు. అగస్త్యునిచే ప్రతిష్ఠింపబడినట్లు స్థానికుల కథనం.

శాసనాలలో ఆలయ విశేషాలు : ఈ ఆలయానికి సంబంధించిన ప్రాచీన శాసన ఆధారాలు లభించడం లేదు,

ఆలయ విశేషాలు : ఆలయం తూర్పు ముఖంగా ఉంది. ఈ ఆలయానికి రెండు ప్రధాన రాజగోపురాలున్నాయి మొదటి గోపురం 6 అంతస్తులు. రెండవది 5 అంతస్తులు. ఆలయం చుట్టూ ప్రాకారముంది. ఈ ఆలయం ప్రాంగణంలో రెండు ప్రధాన ఆలయాలున్నాయి. మొదటిది చెన్నకేశవ ఆలయం. రెండవది అగస్త్యేశ్వర ఆలయం. ఒకే ఆవరణలో రెండు ఆలయాలున్నా, నిర్మాణంలో తేడా కనబడుతుంది చెన్నకేశవస్వామి ఆలయానికెదురుగా ఉండే గోపురం చాలా ఎత్తుగా ఉంది. ఈ స్వామి ప్రధాన ఆలయానికి ముఖ మంటపం, అంతరాళం, గర్భగుడి ఉన్నాయి. గర్భగుడిపై విమానం ఉంది. ఆలయంలో శిల్పకళా విశేషాల్లేవు. ఆలయం ముందు భాగంలో ధ్వజ స్తంభం, విఘ్నేశ్వరాలయం, స్వామి కళ్యాణ మండపం, వంటశాల ఉన్నాయి.

పూజాదికాలు : స్వామివారికి పాంచరాత్ర ఆగమం ప్రకారం నిత్య పూజలు జరుపుతున్నారు స్వామి ఉత్సవాలు చైత్ర శుద్ధ ఏకాదశి నుండి చైత్ర బహుళ పంచమి వరకు జరుగుతాయి.

అన్నమయ్య కీర్తనల్లో చెప్పలి చెన్నకేశవుడు : తాళ్ళపాక అన్నమయ్య ఈ స్వామిని దర్శించి ఒక కీర్తన పాడాడు.

వరుసకు మాపటంత వచ్చేగాని
గెరసు దాటకు వోయి కేశవరాయ ॥పల్లవి॥

చేసన్న చాలదా చెట్టవట్టి తియ్యనేల
ఆసల నెదురు చూచే ఆట దానికి

రాసీ గుచములవి రాయడి బెట్టకు వోయి
సేస కొప్పుగంటు జారె జెన్నరాయా ॥వరుస॥

పదమంట చాలదా బలిమి సేయగనేల
కిదియగ దమకించే కామినికిని
చెదరె గస్తురి బొట్టు చెరకు విడవ వోయి
అదె నాపై చెమరించె హరి కృష్ణరాయ ॥వరుస॥

కాగిలిదె చాలదా కన్నుల యొక్కగ నే[నేల?]
నాగు వారె ననుపుల నన్నుబోటికి
అగి కూడితివి నన్ను అలసితి రతులలో
వీగేవు చెప్పలి శ్రీ వేంకటరాయా ॥వరుస॥ 13-307

4-1-2-13 పెద్దముడియం నృసింహుడు : కడప జిల్లాలో పెద్దముడియం ఒక మండల కేంద్రం. ఇది జమ్మలమడుగుకు 12 మైళ్ళ దూరంలో ఉంది. మద్రాసు-బొంబాయి రైలు మార్గంలోని ముద్దనూరు రైల్వే స్టేషనుకు 26 మైళ్ళ దూరంలో ఉంది

స్థల పురాణం-స్థానిక కథలు : చాళుక్య సామ్రాజ్య స్థాపకుడైన విష్ణువర్ధనుడు ఇక్కడ జనించాడని కథ విష్ణువర్ధనుని తండ్రి త్రిలోచనుడు మరణించాడు ఆ సమయంలో విష్ణుభట్ట సోమయాజి అనే బ్రాహ్మణుడు స్వామి దేవేరిని కన్న కూతురులాగా సంరక్షించాడు విష్ణువర్ధనుడు రాజయ్యాడు తల్లిని ఆపద సమయంలో రక్షించి పోషించిన బ్రాహ్మణుడు ఈ ముదివేము గ్రామాన్ని అగ్రహారంగా ఇచ్చాడు అందేత దీనికి ముదివేము అగ్రహారం అని పేరు పూర్వం ఇక్కడ 184 బ్రాహ్మణుల కుటుంబాలుండేవని కథ పెద్ద వేపచెట్టు క్రింద ఈ అగ్రహారం ఉండడవంల్ల దీన్ని పెద్దవేము అనే వారు, ఈ ముదివేమును క్రమంగా ముడియ్యం, ముడివేముల, ముడియంగా రూపాంతరం చెంది ముడియం అయింది, ముడి అంటే చెట్టు అనే అర్థం కూడా ఉంది పెద్ద వేప చెట్టు క్రింద ఉండడంవల్ల దీనికి పెద్దముడియం అనే పేరు వచ్చింది, దీనికి త్రిలోచన పురం, బ్రాహ్మణుల ముడియం అని కూడా పేర్లు. పెద్దముడియంలో నెలకొన్న స్వామి లక్ష్మీనరసింహుడు. ఈ స్వామిని జనమేజయుడు ప్రతిష్ఠించాడని కథ,

శాసనాలలో ఆలయ విశేషాలు : ఇది అసంపూర్తి శాసనం, సంవత్సరం లేదు. పెద్దముడియ-లోని నరసింహ స్వామి దేవాలయ గోపుర శిఖర నిర్మాణార్థం బ్రాహ్మణుల ముడియం ఆ అగ్రహారాన్ని మాన్యంగా ఇచ్చారు 31.

ఆలయ విశేషాలు : నరసింహస్వామి ఆలయానికి రాజగోపురం శిథిలమైపోయింది. ఆలయం చుట్టూ గల ప్రాకారం శిథిలావస్థలో ఉంది ఆలయం తూర్పు ముఖంగా ఉంది. ప్రధాన ఆలయానికి ముఖ మంటపం, అంతరాళం, గర్భగుడి ఉన్నాయి. ఆలయం ప్రక్కనే లక్ష్మీదేవి ఆలయం శిధిలావస్థలో ఉంది. ఆలయానికి ఎదురుగా రాతి ధ్వజ స్తంభం ఉంది. ప్రధాన ఆలయానికి వెనుక భాగంలో నాగుల పడిగ విగ్రహాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. గర్భగుడిలో ఉగ్ర నరసింహమూర్తి హిరణ్యకశిపుని తొడలపై పెట్టుకొని పొట్ట చీల్చుచున్నాడు. లక్ష్మీదేవి ఆలయం గర్భగుడి ప్రత్యేకంగా ఉంది. అయితే ప్రస్తుతం శిథిలమయింది. స్వామికెదురుగా అంజలి ఘటిస్తున్న భంగిమలో ప్రహ్లాద విగ్రహం ఉండేదట. కాని ప్రస్తుతం లేదు.

పూజాదికాలు : స్వామి వారికి వైఖానస ఆగమం ప్రకారం నిత్య పూజలు జరుగుతున్నాయి శ్రీవారి ఉత్సవాలు వైశాఖ శుద్ధ చతుర్దశి నాడు[ఏప్రిల్, మే] జరుగుతున్నాయి ప్రస్తుతం ఈ ఆలయం పురావస్తు శాఖవారి అధీనంలో ఉంది.

అన్నమయ్య సంకీర్తనలలో ముడియం నారసింహుడు : తాళ్ళపాక అన్నమయ్య ఈ స్వామిని దర్శించి ఒక కీర్తన పాడాడు.

జయమాయ నీకు నాడె నురసములూ
నయగారి ముడియము నారసింహా ॥పల్లవి॥

మోము చూచి నీతోడ ముచ్చటలాడ వలసి
కోమలి నీ తొడ మీద గూచున్నది
ఆముకొని [illegible]టలాడవయ్య ఆపెతోడ
నా మాట వి[illegible]ట్టె నారసింహా

మన్నన నీ యలుకుల మంకు దెలువ వలసి
చన్నులురమున బెట్టి సతతమైనది
వెన్నుడ వాపె చనువు చెల్లించ వయ్య యిట్టె
నన్నడిగే దింకా నేమి నారసింహా

చేతుల నిన్ను నలమి చెక్కు జెక్కు గదియించి
నీతితో నీ మెడ సొమ్మై నేలకొన్నది
యీతల వెంకటాద్రి నెనసితి వాపె తోడ
నా తలపు లీడేరించి నారసింహా 17-139

అనే శృంగార సంకీర్తనను బట్టి యిందులోని స్వామి లక్ష్మీనరసింహుడని చెప్పాడు అన్నమయ్య.

**4-1-2-14 ప్రొద్దుటూరు చెన్నకేశవుడు :** కడప జిల్లాలో ప్రొద్దుటూరు ఒక మండల కేంద్రం. ఇది మద్రాసు–బొంబాయి రైలు మార్గంలోని యర్రగుంట్ల రైల్వే స్టేషనుకు 9 మైళ్ళ దూరంలో ఉంది.

**స్థల పురాణం-స్థానిక కథలు :** శ్రీరాముడు రావణుని సంహరించాడు. రావణుడు బ్రహ్మ. పైగా శివ భక్తుడు. అంచేత బ్రహ్మ హత్యా పాపం అంటింది. దాని విముక్తి కోసం శ్రీరామచంద్రుడు ఈ ప్రాంతంలో శివ లింగం ప్రతిష్టించాడు శివ లింగ ప్రతిష్ఠ ప్రొద్దున్నే చేశాడు ప్రొద్దు అంటే సూర్యుడు ఉదయించే సమయం. ఊరు అంటే గ్రామం ఆ విధంగా ఇది ప్రొద్దుటూరుగా మారింది. అగస్త్యుడు తన ముని గణాలతో ఈ ప్రాంతంలో సంచరించినట్లు చెబుతారు. పూర్వం రామిరెడ్డి రంగారెడ్డి అనే కాపులుండేవారు వారి దేశంలో క్షామం వచ్చింది. అంచేత వారక్కడ నుండి పొదలపల్లెకు వచ్చారు వారు ప్రొద్దున్నే శంఖుస్థాపన చేశారు. ఇండ్లు కట్టుకొన్నారు ఉదయం పూట శంఖుస్థాపన చేయడంవల్ల దీనికి ప్రొద్దుటూరు అనే పేరు వచ్చింది దీనికి ప్రొద్దుటూరు, పొదలపల్లె, బంగారు ప్రొద్దుటూరు, ప్రఖ్యాతపురం అని నామాంతరాలు. ఇక్కడ వెలసిన స్వామి చెన్నకేశవుడు. ఇది జనమేజయ ప్రతిష్ట అని అర్థం

**శాసనాలలో ఆలయ విశేషాలు :** మొదటి శాసనం క్రీ. శ. 1878 సంవత్సరం నాటిది. ప్రొద్దుటూరు చిన్నరెడ్డి మనుమడు వెంకటరెడ్డి కుమారుడు అచంన జీవరెడ్డి శాసనం. ఇతడు ఆద్లికేశవస్వామి సంవత్సరోత్సవం రెండవ దినం సింహోత్సవం. ఉభయానికిగాను రూ. 250/-లు విలువగల 8 ఎకరాల మెట్ట భూమిని కట్టడి చేశాడు[32]. రెండవది క్రీ. శ 1880వ సంవత్సరం ఆదికేశవ స్వామివారికి సంవత్సరోత్సవ రెండవ దినం శేష వాహనోత్సవం ఉభయానికి ప్రొద్దుటూరు కొండయ్య భార్య వెంకమ్మ రూ. 200/- విలువగల రెండున్నర ఎకరాల పుంజ భూమిని ఏర్పాటు చేశాడు[33]. మూడవది అసంపూర్తి శాసనం. ఇందులో ప్రొద్దుటూరు ఆలయ పరిచారక వర్గమైన అర్చక, ధర్మకర్త, పురోహిత రెడ్డి, కరణం, కట్టుబళ్ళు, దాసుడికి, బోగంవాండ్లకు, భజంత్రీలకు యిచ్చే ధన వివరాలు ఉన్నాయి[34].

**ఆలయ విశేషాలు :** చెన్నకేశవస్వామి ఆలయ రాజగోపురం శిథిలమైపోయింది. ఈ స్వామి పశ్చిమాభిముఖుడు ఆలయ ప్రాంగణం విశాలంగా ఉంది. చుట్టూ ఎత్తైన ప్రాకారం ఉంది ప్రధాన ఆలయానికి ముఖ మంటపం, అంతరాళం,

గర్భగుడి ఉన్నాయి. గర్భగుడిపై విమానం ఉంది. ముఖ మంటపం విశాలంగా ఉంది. ప్రధాన ఆలయానికి ఉత్తర దిశలో రెండు చిన్న ఆలయాలున్నాయి ఒక ఆలయంలో రామచంద్రుడు, మరొక దానిలో ఆంజనేయుడు ఉన్నారు. గర్భగుడి యందలి స్వామి చెన్నకేశవుడు. స్వామివారు మహాలక్ష్మీ సమేతుడు. విష్ణువుకు కుడి చేతిలో చక్రం ఉంటుంది. అయితే ఈ స్వామికి కుడి చేతిలో శంఖు వుండటం విశేషం అంతరాళంలో జయవిజయులున్నారు. అందులోనే విష్వక్సేన విగ్రహం ఉంది లక్ష్మీదేవి విగ్రహం ప్రత్యేకంగా అంతరాళంలోనే ప్రతిష్ఠింపబడింది. 13 మంది ఆళ్వార్ల విగ్రహాలున్నాయి. చెన్నకేశవస్వామికి ఎదురుగా గరుత్మంతుడు అంజలి ఘటిస్తున్నాడు. ప్రవేశ ద్వారానికి ముందు భాగంలో ధ్వజ స్తంభం కొంత భాగం విరిగి పడింది.

**పూజా విశేషాలు :** ప్రొద్దుటూరు చెన్నకేశవస్వామికి ప్రతి దినం పాంచరాత్ర ఆగమం ప్రకారం పూజలు జరుపుతారు ఈ చెన్నకేశవస్వామికి వైశాఖ మాసంలో [మే, జూన్] బ్రహ్మోత్సవాలు జరుగుతాయి, ఉత్సవ సమయాల్లో ధ్వజారోహణం కళ్యాణోత్సవం, సింహ, హనుమ, శేష, గరుడ కటి వాహనాల్లో స్వామిని ఊరేగిస్తారు. తరువాత స్వామికి అత్యంత వైభవంగా రథోత్సవం జరుగుతుంది. ధనుర్మాసం[నవంబరు, డిసెంబరు]లో వైకుంఠ ఏకాదశి మహోత్సవం జరుపుతారు ఈ ధనుర్మాసోత్సవాలను పగల్ పత్ రాపత్తు ఉత్సవాలుగా నిర్వహిస్తారు ఈ సమయంలో స్వామికి పులిహోర, దధ్యోజనం నైవేద్యం పెడతారు.

**అన్నమయ్య కీర్తనలలో ప్రొద్దుటూరు చెన్నకేశవుడు;** ప్రొద్దుటూరు పురవాసి శ్రీచెన్నకేశవస్వామి. ఈ స్వామిని అన్నమయ్య ఒక కీర్తనలో కీర్తించాడు

కరుణించవయ్య యిక కడు జాణవౌదువు
వారి సేరింతలు పొదటూరి చెన్నరాయా ॥పల్లవి॥

వెగ్గళించి కన్నుల వెడనవ్వులు నవ్వుతా
వొగ్గేరు వలపు పొదటూరి చెన్నరాయా ॥కరు॥

చల్లలమ్మే మాటలనే వరసములాడేరు
వెల్లము లలర పొదటూరి చెన్నరాయా ॥కరు॥

చీరలు సీవియ్య గాను చేకొని కాగిలించిరి
మేరతో శ్రీ వేంకటాద్రి మీదనే నిన్ను

గారవించి యిందు నందు కందవలు మెరసిరి
పూరటగా నీకు బొదటూరి చెన్నరాయా ॥కరు॥ 13-537

4-1-2-15 పొట్లదుర్తి చెన్నకేశవుడు: కడప జిల్లాలో 'యర్రగుంట్ల' ఒక మండల కేంద్రం. ఈ మండలంలోని గ్రామం పొట్లదుర్తి.ఇది మద్రాసు బొంబాయి రైలు మార్గంలోని యర్రగుంట్ల రైల్వే స్టేషనుకు 5 మైళ్ళ దూరంలో ఉంది.

స్థల పురాణం-స్థానిక కథలు: సారు మహారాజు వేటాడుతూ ఈ ప్రదేశం వచ్చారు కుందేళ్ళ పైన శునకాల్ని వదిలారు. కుందేళ్ళు శునకాలపై తిరగబడి పోట్లాడినాయి. ఆ స్థలం చాలా శౌర్య ప్రభావం కలిగింది. అంచేత గ్రామం కట్టించారు. కుందేళ్ళు శునకాలపై తిరగబడి పోట్లాడటంవల్ల దీనికి పోట్లదుర్తి అనే పేరు వచ్చింది. తురుష్కులు వెలమలతో పోట్లాడి ఈ స్థలం సంపాదించారు. పోట్లాడి సంపాదించటంవల్ల దీనికి పోట్లదుర్తి అనే పేరు వచ్చింది దుర్తి అంటే త్రోవ, దోవ, తెరువు అనే అర్థాలున్నాయి. పోట్లదురితి పోట్లదుర్తి, ఫోట్లదురితి, ఫోట్లదుర్తి అవి నామాంతరాలు. ఈఫోట్లదుర్తిలో వెలసిన స్వామి చెన్నకేశవుడు. జనమేజయుడు ఈ స్వామిని ప్రతిష్ఠించాడని కథనం.

శాసనాలలో ఆలయ విశేషాలు: క్రీ. శ. 1513వ సంవత్సరం విజయనగర రాజైన కృష్ణదేవరాయల కాలంలో ఎర్రగుడి గుండయ్యయ్య దేవమహారాజు కుమారుడు 'రేచిరాజు' పోట్లదుర్తి చెన్నకేశవస్వామికి సుంకాన్ని ఏర్పాటు చేశాడు[35] క్రీ. శ. 1546వ సంవత్సరం విజయనగర రాజుల కాలంలో నందేల తిమ్మరాజయ్య చెన్నకేశవ స్వామికి 'నల్లబల్లిట్టకి' గ్రామంలోని అంగళ్ళ ....... పన్నులను ఏర్పాటు చేశాడు[36].

ఆలయ విశేషాలు: ఫోట్లదుర్తిలో వెలసిన స్వామి చెన్నకేశవుడు. ఈ ఆలయ రాజగోపురం శిథిలమయింది, అయితే ప్రవేశ ద్వారం ఉంది, ప్రొద్దుటూరులోని చెన్నకేశవస్వామిలాగే ఈ స్వామి పశ్చిమాభిముఖుడు. ఆలయం చుట్టూ ప్రాకారం ఉంది. ఆలయ ప్రాంగణం విశాలంగా లేక పోయినా ఆధునికంగా ఉంది ప్రధాన ఆలయానికి ముఖ మంటపం, అంతరాళం, గర్భగుడి ఉన్నాయి. గర్భగుడిపై విమానం ఉంది. ప్రధాన ఆలయం చుట్టూ ఏ చిన్న ఆలయంకూడా లేదు. అయితే దక్షిణ దిశలో ఆధునికంగా నిర్మించిన నాగ ప్రతిష్ఠ ఉంది. ముఖ మంటప ముందు భాగంలో ఇత్తడి ధ్వజస్తంభం ఉంది. ప్రత్యేక శిలా విగ్రహంగా కాకుండా ఒక పెద్ద శిలపై స్వామిని మలచడం స్వామి చుట్టూ దశావతార శిల్పాలు మకర

తోరణంగా నిలవడం ఈ ఆలయ ప్రత్యేకత. విష్ణ్వాలయాలలో నవగ్రహాలుండవు కాని ఇక్కడ నవగ్రహ యంత్రం ఉండడం విశేషం.

పూజా విశేషాలు : స్వామివారికి ప్రతి దినం వైఖానస ఆగమం ప్రకారం పూజలు జరుపుతారు. పూజలు ఉదయం, సాయంకాలం కూడా జరుపుతారు. సహస్ర నామార్చనతో ప్రారంభమై అష్టోత్తర పూజతో ముగుస్తాయి. కార్తీక మాసంలో [అక్టోబరు, నవంబరు] స్వామివారికి ఉత్సవాలు జరుపుతారు. ఆశ్వయుజ శుద్ధ దశమి [సెప్టెంబరు, అక్టోబరు]లోను పుష్య మాసంలోను [జనవరి, ఫిబ్రవరి] ఉత్సవాలు జరుపుతారు. అయితే కార్తీక మాసంలో జరిగే ఉత్సవాలకు చాలా ప్రాధాన్యమిస్తారు. ఈ ఉత్సవాలకు స్థానికంగా చాలా ప్రాధాన్యం ఉంది.

అన్నమయ్య కీర్తనలలో పొట్లదుర్తి చెన్నకేశవుడు : తాళ్ళపాక అన్నమయ్య ఈ స్వామిని దర్శించి ఒక కీర్తన పాడాడు

అప్పుడెట్టుండెనో చిత్తమయ్యో యెఱగనైతి
చెప్పుడు మాటలకే నే జేరనైతిగా ॥పల్లవి॥

కొసరి కొసరి నీపై కోపమున నుంటిగాని
అసమిచ్చి నీతో మాటలాడనైతిగా
పసలేని సిగ్గుతోడి పంతాననే వుంటిగాని
ముసిముసి నవ్వు మోపి మోపనైతిగా
విరహపు గాకల నావిసుపే చూపితిగాని
సరిబిల్చితే నూకొన జాననైతిగా
వరుసంతులకై నేవాదులాడితి గాని
మురిపేన మొక్కితే నే మొక్కనైతిగా 6-10

వేగమే నీవు గూడితే వెస భ్రమసితిగాని
చేగల నీమేను వచ్చి చేయనైతిగా
భోగపు శ్రీవేంకటేశ పొట్లగొరితి లోన
నీగతి జెన్నుడవైతే నెనసితిగా 27-499

భోగపు శ్రీవేంకటేశ అనే మాటను బట్టి అన్నమయ్య కాలంనాటికి పొట్లదుర్తి చెన్న కేశవుడు అంగరంగ వైభవాలతో విరాజిల్లేవాడని ఊహించడానికి వీలుంది.

4-1-2-16 మాచనూరు చెన్నకేశవుడు : కడప జిల్లాలో పెండ్లిమర్రి ఒక మండల కేంద్రం. ఈ మండలంలోని గ్రామం మాచనూరు. ఇది మద్రాసు-

బొంబాయి రైలు మార్గంలోని కడపకు 25 కి. మీ. దూరంలో ఉంది.

మాచనూరు అనేది కుటుంబ నామం నుండి వచ్చింది. 'మాచన' అనేవాడు కట్టించాడని స్థానికుల కథనం. అందుచేత అతని పేరుతో మాచనవోలుగా పిలువ బడింది. క్రమంగా అది మాచనూరుగా మారింది. మాచనవోలు, మాచనూరు అనేవి నామాంతరాలు. మాచనూరు చెన్నకేశవస్వామి ఆలయానికి సంబంధించి శాసన ఆధారాలు లభించడం లేదు. స్వామివారికి వైఖానస ఆగమం ప్రకారం పూజలు జరుపుతున్నారు. అన్నమయ్య మాచనూరు చెన్నకేశవస్వామిని దర్శించి మూడు కీర్తనలు కీర్తించాడు[37].

కేరడమాడగల వా కేశవరాయా
చూరగొని మర్మములు సోకింతుగాక

పంతమాడితే నీతో బతి యాడగలనా
కాంతలతో జెప్పి నవ్వగల గాక
దొంతి సాకిరి వెట్టేవు తొలమనగలగాక
కొంత మోము మూసుక సిగ్గువ నుందుగాక

కాగిలించితే నిన్ను గాదనగ గలనా
లోగి యందులకే చొక్కలోనాదుగాక
నాగులెల్ల దీర మాచనవోలి చెన్నుడవై
మూగితి శ్రీ వేంకటేశ మోవి యిచ్చేగాక 27-495

4-1-2-17 మాడుపూరు చెన్నకేశవుడు మాడుపూరు గ్రామ నామ విశేషాలు : కడప జిల్లాలో అట్లూరు ఒక మండల కేంద్రం. ఈ మండలంలోని గ్రామం మాడుపూరు. ఇది మద్రాసు–బొంబాయి రైలు మార్గంలోని కడపకు 25 మైళ్ళ దూరంలో ఉంది ఈ గ్రామానికి మాడుకూరు, మాడుపూరు అని రూపాంతరాలు. ఈ ఆలయానికి సంబంధించిన ప్రాచీన శాసనాధారాలు లభించడం లేదు.

ఆలయ వివరాలు : మాడుపూరుకు పడమటి దిశలో కొంత ఎత్తైన ప్రదేశంలో ఈ దేవాలయం ఉంది. ఇది చాలా ప్రాచీనమైన దేవాలయం. ప్రస్తుతం శిథిలావస్థలో ఉంది. పరిశీలించి చూస్తే ఆలయానికి రాజగోపురం ఉన్నట్లు కనబడుతుంది. ఆలయ ప్రాకారం శిథిలమైంది. ఆలయ ప్రాంగణం విశాలంగా ఉంది. దేవాలయం తూర్పు ముఖంగా నిర్మించబడింది. ప్రధాన ఆలయం మధ్యలో ఉంది. దీనికి ముఖ మంటపం, అంతరాళం, గర్భగుడి ఉన్నాయి. ఒకే

గర్భగుడిలో ముగ్గురు మూలమూర్తులుండడం ఈ ఆలయం యొక్క ప్రత్యేకత. ఆలయ ప్రాంగణంలో ఏ ఇతర చిన్న ఆలయాలు లేవు. ధ్వజస్తంభం, బలిపీఠం ఉన్నాయి. గర్భగుడిలో వరుసగా చెన్నకేశవస్వామి, నారాయణస్వామి, మాధవరాయస్వామి ఉన్నారు. ఈ ఆలయానికి చెన్నకేశవాలయం లేక మాధవ రాయాలయం అనే పేర్లు వ్యవహారంలో ఉన్నాయి. ఆలయ పూర్వ పరిస్థితి సరిగా తెలియదు. కారణం అతి ప్రాచీన ఆలయం కావడం అందులో పూజాపురస్కారాలు లేక ఆలయం పాడుపడిపోవడం. ఆలయం ఒకప్పుడు మహోన్నత స్థాయిలో ఉండేదని స్థానిక వృద్ధులు చెబుతారు. ఈ ఆలయానికి జనం అరుదుగా వెళుతుంటారు. ఆలయానికి రక్షణ లేదు.

పూజాదికాలు: ఆలయానికి నిత్య పూజా కైంకర్యాలు చేయడం లేదు. పూర్వం ఈ దేవాలయంలో నిత్య పూజలు జరిగేవి. ప్రతి శనివారం భజనలు, స్వామివారి వేడుకలు జరిగేవని స్థానికులు చెబుతారు. వైభవోపేతంగా జరిగిన ఈ ఆలయానికి క్రమక్రమంగా దైవ మాహాత్మ్యం తగ్గడం వల్లనో, ప్రజలకు పరిస్థితులు అనుకూలించకపోవడం వల్లనో దేవాలయం పాడుబడిపోయింది.

అన్నమయ్య సంకీర్తనల్లో మాడుపూరి చెన్నరాయుడు తాళ్ళపాక అన్నమయ్య ఈ స్వామిని దర్శించి ఏడు అధ్యాత్మ శృంగార సంకీర్తనలు కీర్తించాడు[38] స్వామిని చెన్నకేశవుడని కేశవుడని చెన్నరాయుడని మాధవరాయుడని వేంకటేశుడని కీర్తించాడు

చేరియందెల మోతతో చెన్నకేశవా
యిరీతి మాడుపూరిలో నిట్లాడేవా 8-179

మొదలుగువవి ఈ మాడుపూరి చెన్నకేశవునికి సంబంధించిన కీర్తనలు.

4-1-2-18 వత్తలూరు చెన్నకేశవుడు: కడప జిల్లాలో పుల్లంపేట ఒక మండల కేంద్రం. ఈ మండలంలోని గ్రామం వత్తలూరు ఇది మద్రాసు–బొంబాయి రైలు మార్గంలోని రాజంపేటకు 6 మైళ్ళ దూరంలో ఉంది.

స్థల పురాణం-స్థానిక కథలు: వత్తలూరుకు పూర్వం బత్తలూరు అని పేరు. ఈ బత్తలూరు వ్యవహారంలో వత్తలూరుగా మారింది. దీనికి బత్తులూరు, బత్తలూరు. వత్తలూరు అని నామాంతరాలు. ఈ ప్రాంతంలో శిగిచెన్నయ్య అనే భక్తుడు ఉండేవాడు. హరిజనుడు కావడంవల్ల ఏ ఆలయానికి వెళ్ళేవాడు కాడు. పరమ భక్తుడు తానే ఒక చిన్న రాళ్ళగుడి నిర్మించుకొని పూజలు చేసేవాడు. అందులో స్వామి విగ్రహం బదులు స్వామివారి ఆయుధాన్ని[3 కొణతలు]ప్రతిష్టించు

కొన్నాడు. కొద్ది రోజులకే స్వామి మహిమ ఆ ప్రాంత ప్రజలకంతా తెలిసింది. ప్రజల మొక్కుబళ్ళ సంఖ్య పెరిగింది. ఈ మొక్కుబళ్ళలో భాగంగానే ఆలయ నిర్మాణం జరిగింది. ప్రొద్దుటూరుకు చెందిన ఒక వైశ్యునికి ఎంతో కాలంగా సంతానం లేదు. స్వామి మొక్కుబడివల్ల సంతానం కల్గింది. స్వామికి మొక్కుబడిగా ఆలయం నిర్మించాడు. ఈ స్వామికి చంద్రాయుడు, చెన్నయ్య, చెన్నకేశవుడు, విష్ణువని నామాంతరాలు.

**శాసనాలలో ఆలయం :** ఈ ఆలయంతో శాసనాలు లేవు.

**ఆలయ విశేషాలు :** చెన్నకేశవ స్వామి ఆలయం ఊరికి దక్షిణంగా ఉంది. ఆలయం ముందు భాగంలో ధ్వజ స్తంభం పడి ఉంది. ముఖ మంటపం, గర్భగుడి ఉన్నాయి. ఆలయం నిరాడంబరంగా ఉంది. ఆలయంలో స్వామి విగ్రహం లేదు. స్వామి ప్రతిరూపాలైన ఆయుధాలు మాత్రం ఉన్నాయి వీటిని కొణతలు అంటారు. వీటి ఆకారం ప్రత్యేకంగా ఉన్నాయి. ఆలయానికి ఉత్తర భాగంలో పోతులయ్య, అంకాళమ్మ అనే గ్రామ శక్తులున్నారు.

**పూజా విశేషాలు :** స్వామి వారికి నిత్య పూజ నిర్వహణ లేదు. సంవత్సరానికి ఒకసారి తిరుణాళ్ళు జరుగుతుంది, ఈ తిరుణాళ్ళు శ్రావణ మాసంలో జరుగుతుంది. ఈ ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా పదకొండు దినాలపాటు జరుగుతాయి. ఇందులో భక్తాదులు మొక్కుబడులు చెల్లించడం జరుగుతుంది. ఈ సందర్భంగా హరికథలు చెన్నరాయని కథలు చెప్పిస్తారు.

**అన్నమయ్య సంకీర్తనల్లో వత్తలూరి కేశవుడు :** ఈ చెన్నకేశవ స్వామిపై అన్నమయ్య ఒక కీర్తన పాడాడు.

వత్తలూరి కేశవా వెన్నలీడ జేపేవా
బత్తిగల వాడవౌదు పట్టకు వయ్యా ॥పల్లవి॥

పిల్లగోవి వింటిమి బిరుదులు గంటిమి
చల్లలమ్మే బోవలె జాలువయ్యా
పల్లదాలు యికనేల పదవయ్యా ॥వత్తలూరి॥

నిందలు వేసితివి నేరమీ జేసితివి
మందకును బోవలె మానవయ్యా
బిందె మోవి దేనెలు సిగ్గులాయ మేనులు
...ంద ు కట్టే కాని మొక్కకు వయ్యా ॥వత్తలూరి॥

చీర నీచేజిక్కెను చిత్తమెల్లా బొక్కెను
నీరు గొల్ల నాడవలె నిలవయ్యా
యారీతి శ్రీ వేంకటేశ యిటు నన్ను గూడితివి
తేరి పనులేమి గల్లా తెలికికి రావయ్యా ॥వత్తులూరి॥

28-108

ఈపాటలోని నాయిక ఒక గోపిక. ఆ గోపిక మరెవరో కాదు అన్నమయ్య. మధుర భక్తి ప్రదర్శకంగా వ్రాసిన సంకీర్తనలో 'చిత్తమెల్లా బొక్కెను' అను పద పంక్తిలో స్వామి పట్ల అనురక్తి అయిన భక్తి భావం సాక్షాత్కరిస్తుంది.

4-1-2 19 వేయి నూతులకోన వరాహుడు : కడప జిల్లాలో పెండ్లిమర్రి ఒక మండల కేంద్రం. ఈ మండలంలోని గ్రామం చిన్నదాసరపల్లె ఈ పల్లెకు దక్షిణ దిశలో 2 కి మీ. దూరంలో కొండ లోయలున్నాయి. ఈ ప్రదేశాన్ని వేయినూతులకోన అంటారు. ఇది పెండ్లిమర్రికి 3 మైళ్ళ దూరంలో ఉంది. మద్రాసు బొంబాయి రైలు మార్గంలోని కడపకు 13 మైళ్ళ దూరంలో ఉంది.

స్థల పురాణం–స్థానిక కథలు : పూర్వం వాల్మీకి ఈ ప్రాంతంలో నివసించేవాడు. ఈ కొండ లోయల్లో వేయి నూతులను త్రవ్వించాడు. ఇతడే నరసింహస్వామిని ప్రతిష్ఠించాడని కథ. అహోబలంలాగే ఇదికూడా నరసింహ క్షేత్రం. కనుకనే బౌభలేశుడని అంటారు. ఈ ప్రదేశానికి వేనూతులకోన, బౌనూతులకోన, ఓగు నూతులకోన, వెయ్యినూతులకోన అని నామాంతరాలు. జన వ్యవహారంలో ఇలా మార్పు వచ్చింది. అంతేగాని ఓగునూతుల అనే ప్రదేశంకాని ఊరుకాని లేదు. ఈ స్వామి మహిమలు విచిత్రం గుడిలో నడిరేయి గంట మ్రోగటం, రాత్రిపూట లక్ష్మీ పాదాలవద్ద అర్చన ద్రవ్యాలుండడం వంటివి. ధ్వజ స్తంభానికి తైలం రాస్తే కష్టాలు నయమవుతాయనే నమ్మకం ఉంది ఇది అరణ్య ప్రదేశం. సమీపం లోనికి వచ్చేవరకు ఇంత విశాల ప్రదేశం ఉన్నట్లు కనబడదు. కొండ లోయలు, జలపాతాలు, వృక్ష సముదాయాలతో అలరారుతున్నది. జన సంచారం చాలా అరుదు ప్రశాంత వాతావరణం, పక్షుల కిలకిలరావాలు తప్ప ఆధునిక ప్రపంచ ఛాయలు కనబడవు, ఆలయానికి సంబంధించిన ప్రాచీన శాసనాధారాలు లభించలేదు.

ఆలయ విశేషాలు : నరసింహస్వామి ఆలయం ఒక మూల ఎత్తైన ప్రదేశంలో ఉంది. ఆలయానికి ప్రవేశ గోపురం లేదు. చుట్టూ ప్రాకారం కూడా లేదు స్వామి ఉత్తరాభిముఖుడు ప్రధాన ఆలయానికి ముఖ మంటపం, అంతరాళం, గర్భగుడి

ఉన్నాయి గర్భగుడిపై విమానం ఉంది ఆలయ ప్రాంగణంలో యాగశాల, కళ్యాణ మంటపాలు స్వామివారి తలంబ్రాలు మంటపం ఉన్నాయి ఆలయ ముందు భాగంలో కొయ్య ధ్వజస్తంభం ఉంది. ఇది ఎప్పుడు నూనెతో తడిసి జిడ్డుగా ఉంటుంది. ఆలయంలోని స్వామి లక్ష్మీసమేతుడై వీరాసనంలో ఉన్నాడు అంతరాళంలో జయవిజయులున్నారు. స్వామికెదురుగా ఆంజనేయుడు అంజలి ఘటిస్తున్న భంగిమలో ఉన్నాడు, నరసింహస్వామి ఆలయానికి తూర్పు దిశగా మెట్లు దిగితే క్రింది భాగంలో చెట్లలో ఇరుక్కుపోయిన ఒక ఆలయం కనబడుతుంది. పరిశీలించి చూస్తేగాని ఆలయం కనబడదు. అది లక్ష్మీదేవి ఆలయం. ఈ ఆలయానికి ముఖ మంటపం, గర్భగుడి ఉన్నాయి. ఆలయం దక్షిణ ముఖంగా ఉంది. నరసింహ స్వామి ఆలయానికి పడమటి భాగంలో ఒక కొండ చరియ కనబడుతుంది. ఇక్కడ రెండు కోనేర్లున్నాయి. ఇవి శిథిలం కాకుండా సురక్షితంగా ఉన్నాయి కొండ చరియల్లో నుండి వచ్చే నీరు ఈ కోనేర్లగుండా ప్రవహిస్తున్నది.

పూజాదికాలు: స్వామివారికి వైఖానస ఆగమం ప్రకారం నిత్యపూజా కైంకర్యాలు జరుగుతున్నాయి. స్వామివారికి వైశాఖ మాసంలో [ఏప్రిల్, మే] లో ఉత్సవాలు మూడు రోజులపాటు జరుగుతాయి. వైశాఖ శుద్ధ చతుర్దశినాడు ధ్వజారోహణం, పౌర్ణమిరోజు గరుడసేవ జరుగుతుంది. ఈ గరడసేవ రోజు స్వామివారికి చిన్న దాసరపల్లెలో ఊరేగింపు మహోత్సవం జరుగుతుంది. తరువాత 'పాడ్యమి' రోజు స్వామివారికి కళ్యాణోత్సవం, కళ్యాణం తరువాత కోనేటి దగ్గర వసంతాలు, చక్రస్నానం జరుపుతారు.

అన్నమయ్య కీర్తించిన ఓగుసూతుల నారసింహుడు: అన్నమయ్య ఈ స్వామిని దర్శించి అయిదు కీర్తనలు రచించి గానం చేశాడు. స్వామివారికి వైశాఖ శుద్ధ పౌర్ణమినాడు గరుడోత్సవం జరుగుతుంది. ఆ దినం స్వామిని చిన్నదాసరపల్లెలో ఊరేగిస్తారు. ఆ గరుడోత్సవాన్ని తిలకించిన అన్నమయ్య—

ఆడరమ్మ పాడరమ్మ అంగనలు చూడరమ్మ
వేడుక బరుషలెల్ల వీధినుండరమ్మా
అల్లదివో వోగు నూతులౌభలేశ పెద్దకోన
వెల్లివాల నీటి జాలు వెడలే కోన 11-1-80

అన్నాడు.

4-1-2-20 సంబటూరు చెన్నకేశవుడు: కడప జిల్లాలో కమలాపురం ఒక మండల కేంద్రం. ఈ మండలంలోని గ్రామం సంబటూరు. ఇది మద్రాసు-రాయచూరు

రైలు మార్గంలోని కమలాపురానికి 3 మైళ్ళ దూరంలో ఉంది. ఇది పెన్నా నదీ తీరంలో ఉంది.

స్థల పురాణం – స్థానిక కథలు: చ్యవనకుడు అనే ఋషి ఆశ్రమం ఇక్కడ ఉండేది. చ్యవనుని ఆశ్రమం కావడంవల్ల దీనికి చ్యవనాశ్రమం అని పేరు. ఈ ఆశ్రమం కొంత కాలానికి ఊరుగా మారింది. చమటూరుగా పిలువబడింది. క్రమ క్రమంగా సమ్మటూరు, సంబటూరుగా మారింది. సంబటూరుకే శ్రీభాష్యపుర అగ్రహారం అని కూడా పేరు.

శాసనాలలో ఆలయ విశేషాలు: ఈ ఆలయ విశేషాల్ని తెలిపే శాసనాలు మూడు క్రీ. శ. 1667వ సంవత్సరం కమలాపురం తాలూకాలోని సంబటూరు చెన్నకేశవ స్వామి దేవాలయ ప్రవేశ ద్వారంవద్ద ఉండే శాసనం. సంబటూరు చెన్నకేశవ స్వామికి అభిజిన్ లగ్నంలో జరుగుతున్న అన్ని పూజా కైంకర్యాలు, లక్ష్మీ నారాయణ స్వామికి జరగాలని చెప్పల్లిలోని నింగప్ప గంగాయమ్మ అనతిచ్చింది[40]. రెండవ శాసనం చెన్నకేశవ దేవాలయం గోడపై ఉన్న శాసనం. అసంపూర్ణ శాసనం కావడంవల్ల వివరాలు పూర్తిగా తెలియడం లేదు. సంబటూరు గ్రామ ప్రజల నుండే డబ్బు ధాన్యం రోజుకు యిరుస వంతున వసూలుచేసి భద్రపరచి అందులో సగం లక్ష్మీనారాయణ స్వామికి, మిగిలిన సగం ఆ దేవాలయ యజమానులైన నియోగులకు ఖర్చు పెట్టాలి[41]. మూడవది సంబటూరు చెన్నకేశవ దేవాలయ ముఖ మంటపంలోగ స్తంభంపై ఉండే శాసనం. సంబటూరి లక్ష్మీ నారాయణ స్వామికి వెంకన్న, వెంకటపతి, కోనేరు లక్ష్మీనారాయణగార్లు నిత్య దానసేవా కార్యక్రమాల ఏర్పాటు చేశారు[42]. నాల్గవది క్రీ. శ. 1554 సంవత్సరం సంబటూరు కేశవ పెరుమాళ్ళు సకల విధ కైంకర్యాల నిర్వహించడానికి భోజనపల్లి శ్రీనివాసయ్యగారు కళ్యాణ మంటపాన్ని కట్టించాడు[43]. ఐదవది ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మంటపంలో ఒక స్తంభానికి తెలుగు శాసనం ఉంది. ఇందులో 4, 5 వరుసలలో సంబటూరుకు శ్రీభాష్యపురం అనే పేరు స్పష్టంగా ఉంది.

ఆలయ విశేషాలు: సంబటూరులో చెన్నకేశవస్వామి ఆలయం ఉంది. ఆలయం శిథిలావస్థలో ఉంది ఆలయ రాజగోపురం పడిపోయింది. ప్రవేశ ద్వారం మాత్రం ఎత్తుగా శిలా నిర్మితమై ఉంది. ఆలయం చుట్టూ విశాలమైన ప్రాకారం ఉంది. ప్రధాన ఆలయానికి ముఖ మంటపం, అంతరాళం, గర్భగుడి ఉన్నాయి, ముఖ

మంటపం చక్కని శిల్పకళా నిర్మితం. ఈ మంటపానికి గల స్తంభాలకు చెక్కబడిన సింహాలు మీదికి దూకినట్లు ఉన్నాయి. ఇవి కంచి వరదరాజస్వామి ఆలయ మంటపంలోని స్తంభాలను గుర్తుకు తెస్తాయి. ఈ ముఖ మంటపానికి మూడు ప్రవేశ ద్వారాలున్నాయి. అంతరాళంలో ఒక పెద్ద రాతి బండ పగిలింది. ఇంత పెద్ద బండ ఎలా శిథిలమయిందో ఆశ్చర్యం కలుగుతుంది. గర్భగృహంపై విమానం ఉంది. ప్రధాన ఆలయం చుట్టూ యాగశాల, తలంబ్రాలు మంటపం, లక్ష్మీదేవి ఆలయం, కళ్యాణ మంటపం ఉన్నాయి. ఈ కళ్యాణ మంటపానికి 24 స్తంభాలు ఉన్నాయి. ఆలయానికి ఉత్తర భాగంలో మరో రెండు చిన్న గుళ్ళు ఉన్నాయి. వీటికి ముఖ మంటపం, గర్భగుడి, గర్భగుడిపై విమానం ఉన్నాయి. అయితే వీటిలో విగ్రహాలు లేవు అందుకే ఈ గుళ్ళ పేర్లు తెలియడం లేదు. మొదటి గుడిలో గర్భగృహంలో పెద్ద పుట్ట పెరిగింది. ఆలయంలో అక్కడక్కడా స్తంభాలు నాగుల కట్ట చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. వీటిని బట్టి ఒకప్పుడు ఈ చెన్నకేశవ ఆలయం రాజరీతితో గడపినట్లు కనబడుతుంది

ఇక ఆలయంలో శ్రీచెన్నకేశవస్వామి నిలబడి అభయ హస్తంలో ఉన్నాడు. అంతరాళ లో లక్ష్మీదేవి విగ్రహం ఉంది. అక్కడే ఆళ్వార్ల విగ్రహాలు ఉన్నాయి ప్రధాన ఆలయానికి ఎడమ వైపు గోడకు ఆనుకొని ఒక పెద్ద అంజనేయ స్వామి విగ్రహం పడి ఉంది. స్థల మూర్పిడివల్లనో ఏమో స్వామి తల భాగం శిథిలమై అక్కడే ఉంది. ఈ అంజనేయస్వామికి పూజల్లేవు.

పూజాధికాలు : శ్రీ చెన్నకేశవ స్వామికి నిత్య పూజలు జరగడం లేదు. ప్రతి శనివారం పాంచరాత్ర అగమం ప్రకారం పూజలు జరుపుతున్నారు. చెన్నకేశవ స్వామి ఉత్సవాలు చైత్ర శుద్ధ పాడ్యమిలోను [మార్చి. ఏప్రిల్] ఆషాఢ శుద్ధ ఏకాదశి[జూన్, జూలై]లోను, ఆశ్వయుజ శుద్ధ ద్వాదశి[సెప్టెంబరు, అక్టోబరు]లోను మరియు పుష్యమిలోను [జనవరి] జరుగుతాయి. ఈ ఉత్సవాలు రాత్రి తొమ్మిది గంటలకు ప్రారంభమవుతాయి. స్థానిక ప్రజలంతా ఈ ఉత్సవంలో పాల్గొంటారు. కాని ప్రస్తుతం ఈ ఉత్సవాలు జరగడం లేదు.

అన్నమయ్య సంకీర్తనల్లో సంబటూరి చెన్నుడు : అన్నమయ్య ఈ చెన్నకేశవ స్వామిని ఎనిమిది కీర్తనల్లో స్తుతించాడు[45]. ఇందులో అన్నీ శృంగార కీర్తనలు కావడం విశేషం, అన్నమయ్య ఈ స్వామిని చాలాసార్లు దర్శించినట్లు కీర్తనలవల్ల తెలుస్తున్నది.

చక్కని యీ చెన్నుడూ సంబటూరిచెన్నుడూ
అక్కడ నిక్కడ చూపి అసలు రేచీని 17-162

ఒక కీర్తనలో [29-245]సంబటూరి చెన్న కేశవుని కీర్తిస్తూ అందులోనే-

జాగుల నవ్వుల నవ్వి జాజర పాటలు పాడి
బాగుగా నప్పటి గొంత భ్రమయించేవు 29-245

జాజర పాటలు అనడం బట్టి ఆనాడు పౌర్ణమినాడు జాజర పాటలు పాడి వెన్నెలలో ఆడుకొనేవారని తెలుస్తున్నది.

4-1-3 కర్నూలు జిల్లా: ఆంధ్రప్రదేశ్‌లోని ఒక జిల్లా కర్నూలు. తెలుగు చోళుల ఆదిమ నివాస స్థలాలలో కర్నూలు కూడా ఒకటి. 4వ శతాబ్దంలో రేనాటి చోళుల పరిపాలన ఈ జిల్లాలో సాగింది. 8వ శతాబ్దం వరకు వీరు పాలించారు. 1686 వరకు బిజాపురం అధీనంతో ఉంది, ఆ తరువాత ఢిల్లీ సుల్తానయిన ఔరంగజేబు ఆధిపత్యంలోనికి వచ్చింది. 1839 సెప్టెంబరు 3వ తేదీన బ్రిటిషువారు కర్నూలును స్వాధీనం చేసుకొన్నారు 1866లో కర్నూలు పురపాలక సంఘం ఏర్పడింది, 1953 అక్టోబరులో ఆంధ్ర రాష్ట్ర విభజన జరిగినప్పుడు బళ్ళారినుండి ఆలూరు, ఆదోని తాలూకాలను విడదీసి కర్నూలు జిల్లాలో కలిపినారు. ఆంధ్ర దేశంలో ప్రసిద్ధి పొందిన శ్రీశైలం, అహోబలం వంటి పుణ్యక్షేత్రాలు ఈ జిల్లాలో వెలిశాయి.

4-1-3-1 అహోబలం నృసింహుడు: కర్నూలు జిల్లాలో శిరివోలు ఒక మండల కేంద్రం. ఈ మండలంలోని గ్రామం రుద్రవరం. ఈ రుద్రవరానికి 5 మైళ్ళ దూరంలో ఉంది అహోబలం. ఇది అడవుల మధ్య నల్లమల కొండలలో ఉంది. నంద్యాల గుంటూరు రైలు మార్గంలో నంద్యాల రైల్వేస్టేషన్‌కు 42 మైళ్ళ దూరంలో ఉంది. కొండమీద ఉండే ప్రాంతానికి ఎగువ అహోబలం అని, పెద్ద అహోబలం అని అంటారు. క్రింది ప్రాంతానికి దిగువ అహోబలం, చిన్న అహోబలం అని అంటారు.

స్థల పురాణం-స్థానిక కథలు: పూర్వం శ్రీ మహావిష్ణువు ఉగ్ర నరసింహావతారం ధరించి చండప్రచండుడై హిరణ్యకశిపుని పట్టి తన తొడలపై వేసుకొని వాన్ని వధించగా సకల దేవతలు, మునులు 'అహో....బలం, అహో....బలం' అన్నారట. అంటే 'ఆహా ఎంత బలం' అని అర్థం ఆ పదమే కాలక్రమంలో అహోబలంగా మారిందని కథ, హిరణ్యకశిపుడు విష్ణుద్వేషి, హరి భక్తుడైన తన

నా భవనములోని స్తంభంలో విష్ణువును" చూపమన్నాడు. స్తంభాన్ని ంభం ముక్కలైంది. అందులోనుంచి నృసింహుడు అవతరించినాడు. ) సంహరించాడు. హిరణ్యుని చంపిన ప్రదేశం ఈ అని అంటారు, షష్ట పరాంకుశ స్వామి అనేవారు ఇక్కడ తపస్సు వేశం చేశాడు, అంచేత ఈ ప్రదేశానికి అహోబిలం అనే పేరు భళ రాజు అనే పేరుగల నంద్యాల రాజు నరసింహస్వామి భక్తుడు యాదగానే ఈ క్షేత్రానికి అవుభళ క్షేత్రం అనే పేరు వచ్చింది. కాల ది అహోబిలంగా మారిందని కథనం. పీఠాధిపతులకు మూల నివాసాచార్యుడు. అతనికి నరసింహ స్వామి స్వప్నంలో కనబడి మిచ్చాడు. వైష్ణవాళ్వారులు ఈ క్షేత్రాన్ని 'శింగవేల్ కున్రం' గా . నవ నారసింహులు ఐదు క్రోశాల చుట్టూ ప్రక్కల్లో ఉండడంవల్ల 'పంచ క్రోశ తీర్థం' అనే పేరు వచ్చిందని కథ.

ాలయ విశేషాలు : అహోబల స్వామి ప్రశంస వున్న శాసనాలు వై. అందు చిన్న అహోబల ప్రశంస 15 శాసనాలలోను, పెద్ద ప్రశంప అయిదు శాసనాలలోను కనిపిస్తుంది. వీటిలో చిన్న స్వామి ప్రశంస వున్న శాసనం క్రీ. శ. 1515వ సంవత్సరంలో శాసనాలలో చిన్న అహోబిలం పెద్ద అహోబిలం అని స్పష్టంగా ఎన్నీ అన్నమయ్య తర్వాత కాలం నాటివే.

బలం : మొదటిది క్రీ. శ. 1515వ సంవత్సరం శ్రీ వీరకృష్ణమహా శాసనంలో స్వామి అంగరంగ వైభవాల ప్రశంస కనబడుతుంది[46]. , శ. 1532వ సంవత్సరం గుబ్బిరాజు కుమారుడు అబ్బిరాజు మనందవనం పూలతోట ప్రశంస[47]. మూడవది క్రీ, శ 1545వ నరసింగదేవ మహారాజు కుమారుడు తిప్పయ్యరాజు శాసనంలో ము రథోత్సవ వైభవం[48]. నాల్గవది క్రీ. శ. 1547వ సంవత్సరం కుమారుడు ఉగ్గరాసయ్యంగారి శాసనంలో 'క్షీరాబ్ధి మహోత్సవ క్రీ శ. 1548వ సంవత్సరం మహామండలేశ్వర గోబూరి ఓబయ్య . శాసనంలో 69 నిత్యోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవ సంవత్సర శంస[50]. ఆరవది క్రీ, శ. 1552వ సంవత్సరం మహామండలేశ్వర నేటిరాజ కుమారుడు కొండయ దేవమహారాజు శాసనంలో 61 టంలో జరిగే కార్యక్రమ ప్రశంస[51].

ఏడవది క్రీ. శ. 1554 వ సంవత్సరం శఠగోపజియ్య హరిహరనాథముని పెద్ద రాజు వగైరా శాసనంలో 62 పూలతోట పెంపకం[52]. ఎనిమిదవది క్రీ. శ. 1563 సంవత్సరం, కోనేటి అయ్యదేవ మహారాజు కుమారుడు ఓబులయ్య శాసనంలో 63 అహోబల స్వామికి 308 వరహాల ఉపయోగం[53]. తొమ్మిదవది క్రీ శ. 1586 సంవత్సరం తిమ్మన్న కుమారుడు వెంకట్రాజు దేవచోడ మహారాజు శాసనంలో 64 అహోబల స్వామి దేవాలయ కార్యక్రమాల ప్రశంస కనిపిస్తాయి[54].

పెద్ద అహోబలం : మొదటిది క్రీ. శ. 1548వ సంవత్సరం నరసింగయ్య దేవ కుమారుడు మహామండలేశ్వర నంద్యాల చిన్న ఔభళరాయని శాసనంలో అహోబలస్వామి ఆరగింపు తళిగెల ప్రశంస[55]. రెండవది క్రీ. శ. 1553వ సంవత్సరం ఓబులరాజు కుమారుడు అప్రతీక మల్ల వెంకటాద్రి మహారాజు శాసనంలో ప్రతి సంవత్సరం పదహారు కాళ్ళ మంటపంలో అహోబల స్వామి పదహారు రోజుల ఉత్సవాల ప్రశంస[56]. మూడవది 1563వ సంవత్సరం శఠకోపజియ్యంగారు శాసనంలో 68 అహోబలేశ్వర స్వామి తిరునాళ్ళ ప్రశంస కనిపిస్తాయి[57]. పశ్చిమ చాళుక్య భూపతి రెండవ విక్రమాదిత్యుడు[1078-1126] శాసనంలో ఆలయానికి అనేక దానధర్మాలు చేసినట్లు ప్రస్తావన ఉంది. ఆ శాసనం బట్టి మూల బేరం మాత్రం ఆ ఆలయంలో ఉండేదని స్పష్టమవుతుంది[58]. కడపటి కాకతీయ ప్రభువు రెండవ ప్రతాపరుద్రుడు [1300-1325] బంగారంతో ఉత్సవ విగ్రహం చేయించడమే కాకుండా స్వామికి సక్రమంగా పూజా విధానం జరిగేటట్లు చేశాడట, రాయల కాలంలోనే ఈ స్వామికి పూజా నైవేద్యాలు బాగా ప్రచారంలోకి వచ్చినట్లు స్పష్టమవుతాయి.

ఆలయ విశేషాలు : కొండమీద ఉండే ప్రాంతానికి ఎగువ అహోబలం, పెద్ద అహోబలం అని అంటారు. ప్రధాన ఆలయం చుట్టు ఎత్తుగా బలిష్టంగా నిర్మించిన ప్రాకారం ఉంది. ఆలయానికి పడమట తూర్పు రాజగోపురాలున్నాయి. పడమటి గోపురం ఆలయ ప్రవేశ ద్వారంగా ఉంది. స్వామి పశ్చిమాభిముఖుడు. ఆలయానికి ముఖ మంటపం, గర్భగృహం ఉన్నాయి. అంతరాళం లేదు ముఖ మంటపం వరుసకు నాలుగు స్తంభాల చొప్పున రెండు వరుసలతో ఏడు అడుగుల ఎత్తున్న స్తంభములచేత నిర్మించబడింది. ముఖ మంటపం స్తంభాలు ఒకే కాలంలోనివి అయినా నిర్మాణంలో భేదం కనబడుతుంది. ముఖ మంటపం తర్వాత గర్భగృహం గర్భాలయ ద్వారానికి ఇరువైపుల గూళ్ళయందు ద్వారపాలక విగ్రహాలున్నాయి.

హిరణ్యకశిపుడు ఉన్న మూల బేరం ఉంది. స్వామి పాదాలవెంత ప్రహ్లాదుని విగ్రహం ఉంది. స్వామిని స్వయంభువు అంటారు. ఆలయ సమీపంలోని నీరు ఎర్రగా ఉంటుంది. నరసింహస్వామి హిరణ్యకశిపుని చంపడంవల్ల ఆ రాక్షసుని రక్తం ఒక మడుగుగా ఏర్పడిందని, అదే నేడు రక్తకుండమనే పేరుతో వ్యవహరింపబడుతున్నది. భవనాసిని అనే తీర్థం అంతర్వాహినిగా వేదాద్రి, గరుడాద్రుల మధ్య ప్రవహిస్తుంది. ప్రహ్లాద వరద నరసింహాలయానికి ఒక ఫర్లాంగు దూరంలో ఆళ్వారుల కోనేరు ఉంది. ఈ ప్రదేశంలోనే 'లంజ కోనేరు' అన్న తీర్థం ఉంది. దీన్ని ఒక వేశ్య తన పాప ప్రక్షాళన కోసం కట్టించిందని అంటారు.

**పూజాదికాలు :** అహోబలం లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలో [ఫిబ్రవరి, మార్చి] బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఇవి ఫాల్గుణ శుద్ధ పంచమినుండి 11 రోజులపాటు జరుగుతున్నాయి. ప్రాచీన సంప్రదాయం ప్రకారం జరిగే ఈ కార్యక్రమాల్లో మొదటి దినం దిగువ అహోబల స్వామికి అంకురార్పణ, రెండవ దినం ధ్వజారోహణం, భేరి పూజ, మూడవ దినం సూర్యప్రభ వాహనం. నాల్గవ దినం హనుమద్వాహనాల్లో ఊరేగిస్తారు. ఎగువ అహోబలంలో కూడ అంకురార్పణ, ధ్వజారోహణం, శేషవాహనం, అశ్వ వాహనం, హనుమద్వాహనాలలో ఊరేగింపు, కళ్యాణోత్సవం, గరుడోత్సవం మరియు అవరోహణం అనేవి క్రమంగా 11 రోజులు జరుగుతున్నాయి. ఇందులో బ్రహ్మోత్సవం వైభవంగా జరుగుతుంది. ఫాల్గుణ పూర్ణిమనాడు ఈ దేవునికి తిరునాళ జరుగుతుంది. ఈ ఉత్సవాలలో చెంచులకు ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే చెంచుల డపడుచు చెంచులక్ష్మిస్వామి దేవేరి. మొదట ఈ దేవుడు అటవీకులైన చెంచు, కోయలకు ఆరాధ్య దైవంగా ఉండినాడు. అంచేత చెంచు వారికి ఇప్పటికికొన్ని విశేష పూజాదికాలున్నాయి. సమీపంలోని అడవులలోని చెంచువారు ఈ స్వామి భక్తులు.

**అన్నమయ్య సంకీర్తనలలో అహోబలం :** అన్నమయ్య సంకీర్తనలలో అహోబలం ప్రశంస కనబడడానికి మూడు కారణాలు కన్పిస్తాయి. మొదటిది శ్రీ మద్రామానుజులవారు స్థాపించిన మఠాలలో అహోబల మఠం ఒకటి కావడం. తద్వారా అది వైష్ణవుల ముఖ్య కేంద్రమయింది రెండవది అన్నమయ్య 25వ సంవత్సరం ఆదివన్ శఠకోపయతి దగ్గర సకల వేదాంత శాస్త్రాలు నేర్వడం. మూడవది విష్ణ్వవతారాలలో నరసింహస్వామికి ప్రత్యేకత ఉండడం.

వినరయ్య నరసింహ విజయము జనులాల
అనిశము సంపదలు నాయువు నొసగును 11-1-218

కీర్తనలో అన్నమయ్య హరిభక్తి విభవములైన అహోబల నరసింహావతార కథా ఘట్టాలను నరసింహ విజయంగా గానం చేశాడు. అన్నమయ్య ఎగువ అహోబలాన్ని దిగువ అహోబలాన్ని వేరు వేరు కీర్తనలలో కీర్తించాడు. మొత్తం 65 కీర్తనలలో వర్ణించాడు[59].

ఎగువ అహోబలం :

అదివో చూడరో అదిమ పురుషుని
పెదయోభళము మీది పెను సింహము 1-13

పెదయోభళము గొండ చెరిగి నిదే
వదలక కొలిచితే వరములిచ్చేని 11-1-13

**దిగువ అహోబలం :**

దిగువ అహోబలంలో ఉండే స్వామిని అన్నమయ్య ఉగ్రనరసింహస్వామిగా వర్ణించాడు. పెదయోభళ మని పేర్కొనక పోవడం వల్ల దిగువ అహోబలం అని ఊహించడానికి వీలుంది.

అందపు శ్రీవేంకటాద్రి నహోబలమునను
ఇందిరపు నీకు ఇరవై వుండగను 30-482

ఒక్కట మీరిద్దరు నహోబలేశ
వుక్కలమై కాచుకొండ హోబలేశ 27-202

తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తన రాశిలో శ్రీ నరసింహస్వామికి జరిగే నిత్యోత్సవ వివరాలు కానరావు అయితే బ్రహ్మోత్సవంలో భాగమయిన తురగోత్సవ, కళ్యాణోత్సవ కొలుపు ప్రశంసలు మాత్రం కనిపిస్తాయి ఇవేగాక నారసింహ జయంతి ప్రశంస కూడా ఉంది.

తురగోత్సవం : అహోబల నరసింహ స్వామికి ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పంచమినాటినుండి పదకొండు రోజులపాటు బ్రహ్మోత్సవం నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవం అంకురార్పణతో ప్రారంభమవుతుంది. ధ్వజారోహణం, శేషవాహనం అశ్వవాహనం, హనుమంత వాహనం, కళ్యాణోత్సవం గరుడోత్సవం మొదలైన వాహనాల ఊరేగింపు లుంటాయి అన్నమయ్య తురగవాహనారూఢుడైన స్వామిని

దేవశిఖామణి దివిజులు పొగడగ
వేవేల గతుల వెలసేవాడే
వీదుల వీదుల వెస దురగముపై
భేరిలు బల్లెము బిరబిర దిప్పుచు
మోదము తోడుత మోహన మూరితి
యేదెస చూచిన నేగేవాడే

కన్నులదిప్పుచు కరములు గదల
సన్నల రాగెను చౌకళించు చును
అన్నిటి దేజి యాడగ దేవుడు
తిన్నగ వాగేలు దిప్పేనాడే

వలగొన దిరుగుచు వాలము విసరుచు
నిలవి గుజ్జములు నేర్పులు చూపగ
బలు శ్రీ వెంకటపతి యహోబలపు
భోలమున సారెకు బొదలీవాడే 2-93

అనే కీర్తనలో వర్ణించాడు.

కళ్యాణోత్సవం : అన్నమయ్య కీర్తనలో స్వామి కళ్యాణోత్సవ ప్రశంస స్పష్టంగా కానరాక పోయిన ఛాయలు మాత్రం కనిపిస్తాయి.

తొల్లే అన్నిటా బుద్ధిమంతురాలవమ్మా
చల్లగా నితనికి నొజ్జలవైతివమ్మా
తొడమీద గూచుండి తోసిలించి తలచాలు
విడువక చల్లేనమ్మా వేమారు నీవు
వడతినీ విభుని కోపము మానుమని తీవే
జడియక పెట్టే మంత్రాక్షతలాయనమ్మా
ముసిముసి నవ్వులతో మొగము చూచి చూచి
యెసగి ఆకు మడచి యిచ్చేవమ్మా
వెసనీమోవి తేనెల విందులారగించుటకు
ఇసుమంత దేగ పదనిచ్చినట్లమ్మా
అయ శ్రీ వేంకటాద్రి అహోబలేశ్వరుని
గూరిమితో గాగలించి కూడితివమ్మా

నేరుపుతోనితని సొమ్ముగా జేసుకొని
ధారుణి పెట్టి బెట్టిదాచినట్లమ్మా 19-343

ఈ కీర్తనలో 'తలబాలు' 'మంత్రాక్షతలు' 'విందులారగించడం' అనే మాటలను బట్టి స్వామి కళ్యాణోత్సవం ఊహించవచ్చు

నారసింహజయంతి :

తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తన రాశిలో నరసింహ జయంతి ప్రస్తావన ఉన్న కీర్తన ఒకటి కనిపిస్తుంది ఈ నారసింహ జయంతి అనాదినుంచి జరుగుతుంది అనడానికి కింది కీర్తన.

నరులాార నేడు నారసింహజయంతి
సురలకు నానందమై శుభము లొసగెను 11-1-14

నిదర్శనం

అహోబలపరిసరాల్లోని నవనారసింహులు :

ఎగువ అహోబలంలోను దిగువ అహోబలంలోను వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి భక్తులకు తొమ్మిది రూపాల్లో దర్శనం యిస్తూ వారి కోర్కెలను మన్నించి అనుగ్రహిస్తున్నాడు ఈ నవనారసింహులను అన్నమయ్య మూడు [1-453 5-278, 10-182] కీర్తనలో ప్రస్తావించాడు

నవనారసింహా నమో నమో
భవనాశ తీర యహోబల నారసింహా ॥పల్లవి॥

సతత ప్రతాప రౌద్ర జ్వాలానారసింహ
వితత వీరసింహ విదారణం
అతిశయ కరుణ యోగానంద నరసింహ
మతి శాంతపు కానుగు మాని నారసింహా ॥నవ॥

మరలి భీభత్సపు మట్టెమళ్ళ నరసింహ
నరహరి భార్గోటి నారసింహ
పరిపూర్ణ శృంగార ప్రహ్లాద నరసింహ
సిరుల నద్భుతపు లక్ష్మీనారసింహ ॥నవ॥
వదన భయానాకపు వరాహ నరసింహ
చెదరని వైభవాల శ్రీ నరసింహా

అదన శ్రీ వేంకటేశ అందు నిందు నిరవైతి
పదివేలు రూపముల బహునారసింహ ॥నవ॥ 1-453

జ్వాలా నరసింహుడు : ఎగువ అహోబలానికి మూడు మైళ్ల దూరములో ఎత్తైన ప్రాంతములో ఉండే దైవం జ్వాలానరసింహుడు ఈ స్వామి గరుడాచలం వేదాచలం అనే రెండు కొండల మధ్యలో ఉన్న అచలచ్ఛాయ మేరువు అనే ప్రాంతంలో కోటి సూర్య ప్రభల కాంతితో వెలసి ఉన్నాడు

వీరనరసింహుడు: ఎగువ అహోబిలంలో వెలసిన స్వామి. ఇక్కడ ఒక గుహలో చక్రాకారంగా కొండ నీటి ధార అడుగు భాగంలో వున్న ఒక అరుగుమీద దశ భుజములతో హిరణ్యకశిపుని సంహరించెడు సంహార మూర్తిగా వీరసింహుడై శ్రీ నరసింహస్వామి దర్శనం ఇచ్చుచున్నాడు.

యోగానంద నరసింహస్వామి : దిగువ అహోబిలానికి ఆగ్నేయ దిశలో రెండు మైళ్ళ దూరంలో యోగానంద నరసింహుడు వెలసివున్నాడు. ప్రహ్లాదునికి యోగాభ్యాసం నేర్పించడవల్ల యోగానంద నరసింహస్వామి అనే పేరు వచ్చింది. ఇచ్చట నరసింహుడు యోగ పట్టంతో దర్శనమిచ్చుచున్నాడు

కానుగుమాని నరసింహస్వామి[కారంజ నరసింహుడు]: దిగువ ఎగువ అహోబల మార్గం మధ్యలో వెలసిన స్వామి ఇతడు. కానుగమాని క్రింద వుండడంవల్ల కానుగమాని నరసింహుడు అని పేరు వచ్చింది ఇక్కడ స్వామి శార్ఙ్గం అనే ధనస్సును, చక్రంను ధరించి ఆసీన రూపంలో దర్శనమిస్తున్నాడు.

మట్టిమళ్ళ నరసింహుడు : పెద్ద అహెూబలానికి నాలుగు మైళ్ళ దూరంలో మట్టిమళ్ళ అనే ఊరుంది ఆ వూరిలో భీభత్సమూర్తిగా వెలసివున్న భీభత్స మూర్తియే మట్టిమళ్ళ నరసింహస్వామి.

భార్గోటి నరసింహస్వామి : దిగువ అహోబలానికి మూడు మైళ్ళ దూరంలో భార్గవ తీర్థం అనే పుణ్య క్షేత్రం ఉంది. అక్కడికి సమీపంలో ఒక పర్వతంపై భార్గోటి నరసింహస్వామిగా వెలసి వున్నాడు.

ప్రహ్లాద నరసింహ స్వామి: ఎగువ అహోబలంలోని శ్రీ నరసింహస్వామికి ఉగ్ర స్తంభానికి మధ్యలో ప్రహ్లాద నరసింహస్వామి ఉన్నాడు

లక్ష్మీనరసింహస్వామి : శ్రీ వరాహ నరసింహస్వామి సన్నిధినుండి ఎగువగా సు[illegible]రు రెండు మైళ్ళ [illegible]

ఈ స్వామే మాలోల నరసింహస్వామి. 'మా' అంటే లక్ష్మి అని అర్థం. మాలోలుడు అనగా లక్ష్మిప్రియుడని అర్థం.

వరాహ నరసింహస్వామి [కోడాకార నరసింహస్వామి]: ఎగువ అహోబలంలో శ్రీ నరసింహస్వామి ఆలయానికి వెళ్ళే దారిలో భవనాశిని తీరం ఒడ్డులో ఈ ఆలయం ఉంది. ఈ స్వామి వరాహ రూపుడై శ్రీ లక్ష్మీనరసింహులతోబాటు దర్శనం ఇస్తున్నాడు అంచేత ఈ స్వామిని శ్రీ వరాహ నరసింహస్వామిగా పిలువబడుతున్నాడు. అన్నమాచార్యులు పేర్కొన్న ఈ నవ నరసింహ మూర్తులే

జ్వాలా హోబల మాలోలకోడ కరంజ భార్గవా:
యోగానంద ఛత్రవట పావనానవమూర్తయే ॥

అనే శ్లోకంలో పేర్కొనబడినారు

4-1-3-2 బాగలమట్టి చెన్నకేశవుడు: కర్నూలు జిల్లాలో బాగలమట్టి ఒక మండల కేంద్రం ఇది మద్రాసు బొంబాయి రైలు మార్గంలోని కడపకు 57 కి. మీ. దూరంలో ఉంది.

స్థల పురాణం స్థానిక కథలు: పూర్వం ఈ గ్రామంలో బాగలమ్మ అనే గ్రామ దేవత ఉండేది ఈ ప్రాంత ప్రజలకు అమెపై భక్తివిశ్వాసాలు ఎక్కువ కరువు కాటకాలు, అంటువ్యాధులు సంభవించినపుడు ఆ దేవత గ్రామాన్ని కాపాడేది. ఆ దేవత మీద భక్తికొద్దీ బాగలమ్మను ఊరికి దక్షిణంగా ప్రతిష్ఠించారు. ఆమె పేరనే ఊరికికూడా బాగలమ్మర్రి అని పేరు పెట్టుకొన్నారు, ఈ బాగలమ్మర్రి క్రమంగా బాగలమట్టిగా మారిందని కథ. బాగలమ్మ విగ్రహం ఇప్పటికీ మనం చూడవచ్చు. ఈ బాగలమట్టిలో వెలసిన స్వామి కేశవుడు. ఈ ఆలయానికి సంబంధించిన ప్రాచీన శాసనాధారాలు లభించడం లేదు.

ఆలయ విశేషాలు: ఆలయం చుట్టూ ప్రాకారం సురక్షితంగా ఉంది. రాజ గోపురం శిథిలమయింది ఆలయం తూర్పుముఖంగా ఉంది. ఆలయ ప్రాంగణం విశాలంగా ఉంది. ప్రధాన ఆలయానికి ముఖమంటపం, గర్భగుడి ఉన్నాయి. గర్భగుడిపై విమానం ఉంది. గర్భగృహం ఎదురుగా ధ్వజ స్తంభం బలిపీఠం ఉన్నాయి, గర్భగృహంలోని చెన్నకేశవుడు నిలబడి అభయహస్త భంగిమతో ఉన్నాడు. ఆలయంలో మిగిలిన ఎలాంటి విగ్రహం లేదు. ఆలయం పురాతనమైంది కావడంవల్ల శిథిలమైపోయాయి ఆలయ ప్రాంగణం విశాలంగా ఉంది. ఆలయ ప్రాంగణంలోనే ధ్వజ స్తంభం ఉంది గర్భగుడికి దక్షిణంగా కోనేరు ఉంది

ఇందులో స్వామివారికి తెప్పోత్సవం జరిగేదని కథ. స్వామివారికి నిత్యం పాంచ రాత్ర ఆగమం ప్రకారం పూజలు జరుపుతున్నారు. స్వామివారికి ప్రతి సంవత్సరం మాఘమాసంలో ఉత్సవాలు జరుపుతున్నారు.

అన్నమయ్య కీర్తనలలో బాచలమర్రి చెన్నుడు : అన్నమయ్య బాగలమర్రి చెన్నకేశవుని దర్శించి ఆరు శృంగార కీర్తనలు పాడాడు[60].

ఇచ్చలోని దాననేను ఇన్నిటా నీకు
గుచ్చులేమిటికిరా వేగలమర్రి చెన్నుడా 25-162

4-1-3-3 వెలుగోడు చెన్నకేశవుడు : కర్నూలు జిల్లాలో వెలుగోడు ఒక మండల కేంద్రం. ఇది గుంతకల్లు-గుంటూరు రైలు మార్గంలోని నంద్యాలకు 32 కి. మీ. దూరంలో ఉంది,

స్థల పురాణం-స్థానిక కథలు : పూర్వం ఇది అరణ్యప్రదేశం. ఈ ప్రదేశంలో ఎలుగుబంట్లు ఎక్కువగా తిరుగాడుతుండేవి. కాలక్రమంలో అరణ్యం నశించి ఒక పల్లెటూరుగా ఏర్పడింది. ఎలుగుబంట్లు ఎక్కువగా ఉండడంవల్ల దీనికి ఎలుగువాడ అనే పేరు పెట్టారు అప్పట్నుంచి అది ఎలుగువాడగానే పిలువబడింది. బ్రిటిషు పరిపాలనలో ఇక్కడ ఒక కోట ఉండేది. బ్రిటిషువారు ఆ కోటలో నివసించే ప్రజల్ని వెలివేశారు. అలా వారిని వెలివేయడంవల్ల ఇది వెలివాడ అయింది అదే క్రమంగా వెలుగోడు అయింది, ఈ వెలుగోడులో వెలసిన స్వామి చెన్నకేశవుడు. ఆలయ వివరాలను తెలిపే శాసనాలు లభించడం లేదు.

ఆలయ విశేషాలు : చెన్నకేశవస్వామి ఆలయానికి చుట్టూ ప్రాకారం ఉంది. ఆలయం పడమటి ముఖంగా ఉంది. ఆలయానికి ఉండే రాజగోపురం శిథిలమైంది. అధిష్ఠానం మాత్రం ఉంది. ఆలయ ప్రాంగణం విశాలంగా ఉంది ప్రధాన ఆలయానికి ముఖమంటపం, అంతరాళం, గర్భగుడి ఉన్నాయి. ముఖమంటపంలోని స్తంభాలు శిల్పకళా నిర్మితాలు. గర్భగుడి చుట్టూ శ్రీకాళహస్తిలో వలె ప్రదక్షిణా పథం ఉంది. గర్భగుడిపై విమానం ఉంది. గర్భగుడిలోని స్వామి నిలబడి అభయ హస్తంలో ఉన్నాడు. గర్భగుడి ముందు భాగంలో జయవిజయులున్నారు. ఆలయ ప్రాంగణంలోనే శివాలయం కూడా ఉంది అయితే ఇది తూర్పు ముఖం కలిగి ఉంది.

పూజాదికాలు. స్వామి వారికి పాంచరాత్ర ఆగమం ప్రకారం నిత్య పూజలు జరుగుతున్నాయి స్వామి వారికి ధనుర్మాస ఉత్సవాలు మార్గశిర శుద్ధ పౌర్ణమి నుంచి పుష్యమి శుద్ధ పౌర్ణమి వరకు జరుగుతున్నాయి. అలాగే స్వామి వారికి

శరన్నవరాత్రి ఉత్సవాలు అశ్వయుజ శుద్ధ ఏకాదశి నుంచి దశమి వరకు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా విజయదశమి రోజు శమీదర్శనం, ఉత్సవాలు కూడా జరుగుతాయి.

అన్నమయ్య కీర్తనలలో వెలుగోడు చెన్నకేశవుడు : ఈ స్వామిని దర్శించి అన్నమయ్య ఒక ఆధ్యాత్మక కీర్తన పాడాడు.

కేవల కృష్ణావతార కేశవా
దేవ దేవ లోకనాథ దివ్యదేహ కేశవా
కింకర బ్రహ్మాది గణ కేశవ నా
మాంకిత శ్రీ వేంకటాద్రి కేశవ
కుంకుమాంకవక్ష వెలగోట కేశవ సర్వ
శంకాహరణ నమో జగదేక కేశవా 11-1-96

ఈ చెన్నకేశవుని అన్నమయ్య కేవల కృష్ణావతారంగా వర్ణించాడు.

4-1-4 చిత్తూరు జిల్లా: మౌర్యుల దక్షిణాపథ విస్తరణతో చిత్తూరు జిల్లా ప్రాంతంయొక్క లిఖిత చరిత్ర ప్రారంభమవుతుంది. తర్వాత కొంత కాలం శాతవాహనులు పరిపాలించారు. పల్లవులు. చోళులు, చాళుక్యులు, రేనాటి చోళులు, యాదవులు, తెలుగు చోళులు, ఆదియమాన్ మొదలయిన వంశాలవాళ్ళు 5వ శతాబ్దం నుండి 13వ శతాబం వరకు పరిపాలించారు. 1408లో దేవరాయల ప్రతినిధి చంద్రగిరి రాజ్యానికి రావటంతో విజయనగర రాజుల పాలన ప్రారంభం అవుతుంది. సాళువ నరసింహుడు చంద్రగిరి రాజ్యానికొచ్చినాడు. ఇమ్మడి నరసింహుని కాలంలో [1490] కందాడై రామానుజయ్యంగారు మతవ్యాప్తి చేసినాడు. 1510లో కృష్ణదేవరాయలు విజయనగర రాజ్యానికొచ్చినాడు. విజయనగర రాజుల కాలంలోనే మట్లిని కేంద్రంగా దేవ చోడ వంశంవాళ్ళు రాయచోటి, మదనపల్లె వాయల్పాడు తాలూకాల్ని పరిపాలిస్తూ వుండేవాళ్ళు. ఒకప్పుడు ఈ జిల్లా ఉత్తర ఆర్కాటు జిల్లాకు చెందింది, 1911 ఏప్రిల్ 1వ తేదీన విడివడి కొత్త జిల్లాగా ఏర్పడింది. జిల్లాలో దర్శనీయ స్థలాలు అనేకం ఉన్నాయి. వాటిలో ప్రధానమయినవి తిరుమల తిరుపతి, తరువాత శ్రీకాళహస్తి, చంద్రగిరి, మదనపల్లె సమీపంలోని హార్స్లీ కొండలు, రిషివాలీ వంటివి ప్రసిద్ధం.

4-1-4-1 తిరుపతి గోవిందరాజు: భారతదేశంలో తిరుపతి ప్రసిద్ధ పుణ్య క్షేత్రం. ఇది చిత్తూరు జిల్లాలో ఒక మండల కేంద్రం, ఇది మద్రాసు-బొంబాయి

రైలు మార్గంలో రేణిగుంటకు 10 కి. మీ. దూరంలో ఉంది.

స్థల పురాణం—స్థానిక కథలు: పాత తిరుపతి ఈశాన్య దిశలో ఒక కొండ అనుకొని వుండేదట. అక్కడ వన్య మృగాల బెడదవల్ల జనమేజయ మహారాజు ఆ వూరును మార్చి ఇపుడున్నచోట నిర్మించాడట. ఈ ప్రదేశంలో గోవిందరాజ స్వామి ఆలయం ప్రధానమైంది కావడంవల్ల ఆ వూరికి 'గోవిందరాజ పట్టణమని' పిలిచేవారని కథ రామానుజాచార్యుడు వైష్ణవ మత ప్రచారం చేస్తూ తిరుపతికి వచ్చాడు. ఈ ప్రదేశం వైష్ణవ మతాభివృద్ధికి అనువైనదని భావించాడు. పార్థసారథి ఆలయంలోనే ఉత్తరం వైపు ఒక మంటపం ఏర్పాటు చేశాడు. అందులో గోవింద రాజస్వామి తాత్కాలిక మూలబేరాన్ని ఉత్సవమూర్తిని ప్రతిష్ఠించాడు. ఆలయం చుట్టూ నాలుగు వీథులు నిర్మించి వాటికి 'మాడ' వీథులని గ్రామానికి గోవింద రాజ పట్టణం' అని నామకరణం చేశాడట. ఈ తిరుపతి పట్టణాన్ని తమిళ వాఙ్మయంలో తిరువేంగడం, తిరువేంగడం కొట్టం అని వ్యవహారం. ఈ పట్టణానికి చాలా పేర్లున్నాయి. 12వ శతాబ్దం తిరుమల తిరుపతి దేవస్థానం శాసనం[61]లో తిరుప్పడి అని, 16వ శతాబ్దం దక్షిణ భారత దేశ శాసనం[62]లో వేంకటాద్రి అని పేర్లు కన్పిస్తాయి. ఎపిగ్రాఫికా ఇండికా[63]లో ఈ ప్రదేశానికి శేషాచలం, ఫణీశ్వర గిరి పేర్లున్నట్లు వ్రాయబడి ఉంది. తిరుమల తిరుపతులు ఆనాడు ఒకే ప్రాంతంగా వ్యవహరించడంబట్టి ఒకే ఊరికి ఇన్ని పేర్లు వచ్చాయి తిరుపతి దేవాలయాలలో గోవిందరాజస్వామి ఆలయం ప్రధానమయింది. ఈ దేవాలయానికి సంబంధించి ఒక ఐతిహ్యం ఉంది.

రెండవ కులోత్తుంగ చోళుడు శైవ మతాభిమాని, వైష్ణవ మత ద్వేషి అయిన ఇతడు గోవిందరాజస్వామి విగ్రహాన్ని సముద్రంలో పారవేయమని ఆదేశిస్తాడు. వైష్ణవ మతోద్ధారకుడైన రామానుజాచార్యులు ఈ విషయాన్ని తెలుసుకొని చిదంబరంలో ఉన్న గోవిందరాజస్వామి ఉత్సవ విగ్రహాన్ని తిరుపతిలో 24-2-1130లో మూల విగ్రహంగా వుండిన పార్థసారథి విగ్రహాన్ని గోవింద రాజస్వామికి ఉత్సవ విగ్రహంగా మార్పించినాడు. గోవిందరాజస్వామి ఆలయ ప్రాంగణంలోనే శ్రీ ఆండాళ్ విగ్రహాన్ని ప్రతిష్ఠింప చేశాడు. యాదవ రాయలు రామానుజాచార్యుల కోరికను మన్నించి గోవిందరాజస్వామికి ఆలయాన్ని కట్టించాడు క్రీ శ. 1628లో మట్లకుమార అనంతరాజు సన్నిధి వీధిలోని గోపురం నిర్మించాడు క్రీ. శ. 1509 కారువట్టిప్పు లె ఆళ్వార్ అప్పాపిళ్ళై గోవిందరాజస్వామి ఆలయానికి

**శాసనాలలో ఆలయ విశేషాలు :** తిరుపతి గోవిందరాజస్వామి ఆలయ గోడల పై గోవిందరాజ చరిత్రను తెలిపే అనేక దాన శాసనాలు తెలుగు, తమిళ, కన్నడ, సంస్కృత భాషలలో చెక్కబడి ఉన్నాయి. ఈ ఆలయంలోని మొదటి శాసనం క్రీ. శ. 1235వ సంవత్సరం నాటిది. ఇది గర్భగుడి ముఖ ద్వారానికి తూర్పు దిక్కున గల ఎడమ వైపు గోడపై చెక్కబడి ఉంది. దీన్ని త్రిభువన చక్రవర్తి రాజేంద్ర దేవర్ వేయించాడు. ఈ శాసనంలో కుడపూర్‌నాడులోని నాత్తార్ అనే వ్యక్తి ప్రతిష్ఠించిన ఆళ్వార్ విగ్రహ పూజా నివేదనం కోసం కొట్టాన్ కాల్వ గ్రామంలోని కొంత భాగాన్ని యిచ్చినట్లు ఉంది. ఇవిగాక ఈ ఆలయంలోని అనేక శాసనాలు, ఆలయంలోని ఉత్సవాలు, వాటికయ్యే ఖర్చులు, ఆ ఉత్సవాలను ప్రవేశ పెట్టిన దానకర్తని, ఉత్సవాలు ఏఏ రోజులలో జరిగేవో వివరంగా తెలియ జేస్తున్నాయి. ఈ స్వామికి ఎన్నో ఉత్సవాలు జరుగుతున్నా అన్నమయ్య కాలం నాటికి ఈ స్వామికి ఉట్ల ఉత్సవం, కళ్యాణోత్సవం బాగా ప్రసిద్ధి పొందినట్లు తెలుస్తున్నది.

**ఉట్ల ఉత్సవం :** గోవిందరాజస్వామికి జరిగే ఉరి అడి ఉత్సవ ప్రస్తావన క్రీ. శ. 1485వ సంవత్సరం తిరునిన్రవూర్ శాసనం[64] ఉరి-కట్టుయి ప్రస్తావన, క్రీ. శ. 1493వ సంవత్సరం పెరుమాళ దాసర్ అరిరాయ ముదళియార్ అప్పయ్యన్ శాసనంలో[65], క్రీ. శ. 1491 సం॥ కోయిల్ కెళ్విరామానుజ జియ్యర్ శాసనంలో[66], 1506 సం॥ కారవట్టి ప్పత్తై ఆళ్వార్ కుమారుడు అప్పా పిళ్ళై శాసనంలో[67], క్రీ. శ 1516వ సంవత్సరం శ్రీమాన్ నారాయణ జియ్యర్ శాసనంలో[68], క్రీ శ 1547 సంవత్సరం తాళ్ళపాక చినతిరుమలయ్యంగారి శాసనంలో శ్రీగోవింద రాజస్వామి ఉరిఅడి ప్రస్తావన కైంకర్య విశేషాలు వివరంగా పేర్కొనబడినాయి.

**కళ్యాణోత్సవం :** తిరుపతి గోవిందరాజస్వామి కళ్యాణోత్సవ ప్రస్తావన ఉన్న శాసనాలు అయిదు మొదటిది క్రీ. శ. 1485వ సంవత్సరం తిరునిన్రవూర్ ఉదయార్ శాసనంలో[69] తిరుపతి గోవిందరాజస్వామికి బ్రహ్మోత్సవ సందర్భంలో ఐదవరోజు పెండ్లి క్రీ శ. 149౯ సంవత్సరం కామరాజు సిరుతిమ్మరాజు ఉదయార్ కుమారుడు నరసరాజు ఉదయార్ శాసనంలో[70] గోవిందరాజస్వామికి వైశాఖ బ్రహ్మోత్సవాల సందర్భంలో ఐదవరోజు పెండ్లి క్రీ. శ. 1547వ సంవత్సరం తాళ్ళపాక పెరియ తిరుమలయ్యంగారి కుమారుడు తాళ్ళపాక సిరు తిరుమలయ్యంగారి శాసనంలో[71] తిరుపతి గోవిందరాజస్వామికి ప్రతి సంవత్సరం చిత్తిరి మాసంలో పెండ్లికి నూటయాభై బంగారు నాణాలు కట్టడి. మొదటి నాలుగు రోజులలో స్వామివారికి వాహన యోగం, క్రీ శ. 1554వ సంవత్సరం తాళ్ళపాక

సిరు తిరుమలయ్యంగారి కుమారుడు తాళ్ళపాక తిరువేంగలప్పన్ శాసనంలో[72] వైవాహికోత్సవానికి అధికంగా వస్తువుల ఏర్పాటు, క్రీ. శ. 1558వ సంవత్సరం తాళ్ళపాక తిరువత్తై అయ్యగారి కుమారుడు తాళ్ళపాక తిరువేందర్ శాసనంలో[73] కళ్యాణోత్సవం మొదటి రోజు యితని యింటిముందు ఒక కునుకుపడి ఏర్పాటు మొదలైనవి వివరంగా పేర్కొనబడినాయి.

**ఆలయ విశేషాలు :** శ్రీ గోవిందరాజస్వామి ఆలయానికి మూడు గోపురాలు ఒకే వరుసలో ఉన్నాయి. అంటే ప్రధాన ఆలయం చేరాలంటే మూడు గోపురాల ద్వారాల్ని దాటాలి మొదటి గోపురం ఎనిమిది అంతస్తులు కలిగి ఉంది. దీనికి క్రీ. శ. 1624 సంవత్సరంలో మట్ల అనంతరాయలు నిర్మించాడు. ఈ గోపురం లోపలి అధిష్ఠానపు గోడలమీద గోపుర నిర్మాత మట్ల అనంతరాయలు, అతడి దేవేరులు, అతని తల్లిదండ్రుల శిల్పాలు శిల్పాంకితం చేయబడినాయి. గోపుర అధిష్టానంపై పలు జంతువులు, పక్షులు, మిధున స్త్రీపురుష మరియు అనేక వైష్ణవ శిల్పములు మనోహరంగా ఉన్నాయి. ప్రధాన గోపురం దాటగానే ఆలయ ప్రాంగణంలోనికి ప్రవేశించడానికి ఉత్తర దక్షిణ మాడవీధుల నుండి మెట్ల వరుసలతో నిర్మించిన ప్రవేశద్వారాలున్నాయి. ఈ ద్వారాలనుండి ఆలయంచుట్టూ ఉత్తర, దక్షిణ, పడమర వైపుల ఉన్న ప్రాకారం నిర్మించబడింది. లక్ష్మీదేవి ఆళ్వారుల మంటపం మధ్యలో రెండవ గోపురం ఉంది ఈ గోపుర ప్రవేశ ద్వారమందలి అధిష్ఠాన గోడలపై రామాయణ, భాగవత గోపికా వస్త్రాపహరణ, కోలాట శిల్పాలు అత్యంత మనోహరంగా చెక్కబడినాయి. గోపురం లోపలి భాగంలో ఉత్తరం వైపు గోడలపై హిరణ్యకశిపుని సంహరిస్తున్న నరసింహస్వామి శిల్పం. మరొక శిల్పంలో నరసింహస్వామి ప్రక్కనే శ్రీదేవి భూదేవి ఆసీనులై ఉన్నారు. అధిష్ఠానానికి వివర మిథున శిల్పాలున్నాయి. ప్రధాన ఆలయ ప్రవేశం మూడవ గోపురం నుండే చేయాలి

ఈ గోపుర అధిష్ఠానంపై విజయనగర రాజముద్రిక శిల్పాంకితమై ఉంది. ఈ అధిష్ఠానం పైననే హిరణ్యుని సంహరిస్తున్న నరసింహస్వామి, శంఖుచక్రాలను ధరించిన నరసింహుడు, శ్రీదేవి భూదేవులు తిలకిస్తుండగా విష్ణువు ఒక రాక్షసునితో పోరాడుతున్న శిల్పాలున్నాయి. వాస్తు శాస్త్రానికి నిర్దిష్టమైన అనేక కట్టడాలు చోటు చేసుకోవడం ఈ ఆలయ ప్రత్యేకత. ప్రధాన ఆలయానికి రెండు గర్భగృహాలు ఉన్నాయి. దక్షిణ భాగంలో పార్థసారధి, ఉత్తరం గోవిందరాజస్వామి మందిరాలు ఉన్నాయి. పార్థసారధి ఆలయం కొన్ని శతాబ్దాలు మూసివేయబడి ప్రస్తుతం

పూజలందుకొంటున్నాయి. గోవిందరాజస్వామి, పార్థసారధిస్వామి మందిరాలు నాలుగు గోడల మధ్యలో నిర్మింపబడి, ఒకే మందిరంగా ఉండి, ఒక్కొక్క మందిరానికి ప్రత్యేకంగా స్తంభాల సాయంతో వసారా, తూర్పు వైపున రెండు అంతస్తులుగా నిర్మించిన ముఖ మంటపాలున్నాయి. ముఖ మంటపానికి క్రింది అంతస్తునందు గరుడ మందిరం ఉంది. ఈ మంటపంలోని స్తంభాలు కొన్ని చోళ శిల్పరీతిని, కొన్ని విజయనగర వాస్తురీతిని కలిగి ఉన్నాయి. గర్భగుడిలో శయన మూర్తి [అనంతశాయి] విగ్రహం గోవిందరాజు పేరిట ప్రతిష్ఠింపబడి ఉంది. స్వామికి తలక్రింద తలగడ [కుంచం], పాదాలవద్ద శ్రీదేవి, భూదేవి విగ్రహాలు ఉన్నాయి. వేంకటేశ్వరుడు పద్మావతిని వివాహము చేసుకొనేటప్పుడు కుబేరునివద్ద తీసుకొన్న అప్పును తిరిగి చెల్లించేటప్పుడు గోవిందరాజస్వామి ఆ ధనాన్ని కొలిచి కొలిచి అలసిపోయి కుంచమును అలాగే తలక్రింద పెట్టుకొని నిద్రించాడని స్థానికుల కథ, గోవిందరాజస్వామి గర్భగృహంపై అయతాగ్ర శిఖరం ఐదు బంగారు పూతపూసిన కలశాలు ఉన్నాయి, స్వామివారి ఉత్సవ విగ్రహం శ్రీకృష్ణుడు. గోవిందరాజ స్వామి మందిరానికి దక్షిణంగా పార్థసారధి మందిరం ఉంది. ఇది అతి పురాతనమైన మందిరం. గోడలపై ఎలాంటి శిల్పాలు కనబడవు, ఈ మందిరానికి గర్భగృహం, అంతరాళం, ప్రదక్షిణాపథం, 16 స్తంభాలు కలిగిన ముఖ మంటపం ఉన్నాయి గర్భగృహంలో రుక్మిణీ, సత్యభామా సమేత పార్థసారధిస్వామి ఆసేన విగ్రహం ఉంది. స్వామిపై రెండు చేతుల్లో శంఖ, చక్రాలు క్రింద కుడిచేయి అభయముద్రలోను, ఎడమచేయి సుఖతుండముద్రలోను ఉన్నాయి. పార్థసారధి మందిరానికి తూర్పువైపు చిత్రకూట మంటపంనందు అండాళ్ మందిరం ఉంది. ఈ మందిరంలో లభ్యమగుచున్న శాసనాన్నిబట్టి ఇది క్రీ, శ, 1308వ సంవత్సరంలో నిర్మింపబడిందని చెప్పవచ్చు, గర్భగృహంలో నిలువెత్తు అండాళ్ విగ్రహం ఉంది.

పూజాదికాలు : వైఖానస అగమం ప్రకారం ఈ దేవాలయంలో పూజలు జరుగుతున్నాయి. సంవత్సరంలో స్వామివారికి రెండు ప్రధాన ఉత్సవాలు జరుగుతున్నాయి అందులో మొదటిది బ్రహ్మోత్సవం, శ్రీ గోవిందరాజస్వామి వారికి ఫిబ్రవరి మాసంలో పది రోజులపాటు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. అవి వరుసగా మొదటిరోజు సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణ, రెండవరోజు తిరుచ్చి ఉత్సవం, ధ్వజారోహణం, మూడవరోజు చిన్న శేషవాహనం, పెద్ద శేషవాహనం, హంస వాహనం, నాల్గవరోజు సింహవాహనం, ముత్యపు పందిరి వాహనం, ఐదవరోజు

కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం. ఆరవ రోజు మోహినీ అవతారోత్సవం, గరుడ వాహనం, ఏడోరోజు హనుమద్వాహనం, వసంతోత్సవం, గజ వాహనం, ఎనిమిదో రోజు సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం. తొమ్మిదో రోజు రథోత్సవం, అశ్వవాహనం, పదోరోజు పల్లకీ ఉత్సవం, తీర్థవారీ తిరుచ్చిలో అవబృథోత్సవం ధ్వజారోహణం ఉత్సవం.

**రెండవది తెప్పోత్సవం :** ఈ ఉత్సవం జనవరి 31 నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు మూడు రోజులపాటు జరుగుతున్నాయి. ఇవి మాఘ పూర్ణిమ వరకు జరుగుతున్నాయి. తెప్పోత్సవానికి తమిళంలో 'తిరుపల్లివోడం' సంస్కృతంలో 'ప్లవోత్సమని' పేర్లు. పల్లి అనగా శయనం, తిరుపల్లి అనగా సుఖ శయనం లేదా మంగళకరమైన శయనం అని అభిప్రాయం, 'ఓడం' అనగా తెప్ప ఓడలో స్వామి సుఖాసీనులై కోనేటిలో తిరగడం 'తిరుపిల్లి' ఓడం తిరునాళ్ అవుతుంది.

**అన్నమయ్య సంకీర్తనలలో తిరుపతి గోవిందుడు :** ప్రస్తుతమున్న గోవిందరాజ స్వామి దేవాలయంలో ఎన్నో మూల విగ్రహాలున్నా, అన్నమయ్య తిరుపతి గోవిందుని మాత్రం కీర్తించినట్లు కనిపిస్తున్నది. అన్నమాచార్యులు శ్రీ గోవిందరాజ స్వామిని, శ్రీనివాసునికి అభేదంగానే భావించాడు.

తిరమై శ్రీవెంకటాద్రి తిరుపతి లోపలను
గొరబాయ నీ బ్రతుకు గోవిందరాజా 2-364

తిరుపతిలోన నొద్దిక శ్రీ వేంకటేశుడై
గొరబై నవ్వీగదే గోవిందరాజా

ఈరీతి శ్రీవేంకటాద్రి నిరవై తిరుపతిలో
కూరిములు నెరపను కొలువున్నాడు

అది శ్రీవేంకటగిరి నదె తిరుపతిలోన
రేచిన మోహాన గూడె రేయి బగలదివో 17-575

ఇమ్ముల శ్రీ వెంకటాద్రినెరవై తిరుపతిలోన
కొమ్మలతో నీడువెట్టి గోవిందుడు 27-384

తెంకిని శ్రీవెంకటాద్రి దిగువ తిరుపతిలో
కొంకక వరము లిచ్చే గోవిందరాజా 5-303

**అన్నమయ్య కీర్తనలలో గోవిందరాజస్వామి ఉత్సవాలు:** అన్నమయ్య సంకీర్తన రాశిలో నిత్యోత్సవ పర్వోత్సవ కీర్తనలు కొన్ని కనబడతాయి.

సంకీర్తనలలో నిత్యోత్సవాలు: నిత్యోత్సవాలలో కొలువు పవళింపు మొదలైనవి అరాధన రూపంలో కాకుండా వర్ణన రూపంలో అన్నమయ్య కీర్తించాడు. పైగా స్వామి భంగిమలలో ఉండడంబట్టి వీటిని నిర్దిష్టంగా వేరుచేసి చెప్పడానికి వీలులేదు. స్వామి యథాతథ భంగిమను అన్నమయ్య అభినివేశంతో కీర్తించాడు.

యథాతథ భంగిమ :

కన్నుల పండుగలాయ కమ్మి సేవించే వారికి
సన్నల నీ దాసులము సంతసించేము
పడతులిద్దరు నీ పాదము లొత్తగాను
కొడుకు బ్రహ్మదేవుడు కొలువగాను
కడుపులో లోకములు కడ జయవెట్టగాను
గుడిలోనే నీ బ్రతుకు గోవిందరాజా

మెత్తగా శేషుడు నీకు మించు బరుపై వుండగా
జొత్తు మధుకైటభులు సుక్కి వోడగా
హత్తి దేవతలు దిన్ను నందరు బూవించగాను
కొత్తలాయ నీ బ్రతుకు గోవిందరాజా

పరగి నీ ముందరను పంచ బేరములుండగా
గరిమ జక్రము నీకు గాపై వుండగా
తిరుమై శ్రీ వేంకటాద్రి తిరుపతిలోపలను
గొరబాయ నీ బ్రతుకు గోవిందరాజా 2-364

ఈ కీర్తనబట్టి గోవిందరాజస్వామి దేవాలయ పంచబేరాల ప్రసక్తినిబట్టి తిరుపతి గోవిందరాజులకు అన్ని ఉత్సవాలు జరగడమనే అంశం స్పష్టమవుతున్నది.

కొలువు : 'కొలువు' అనే మాటకు దేవాలయంలో జరిగే నిత్యపూజా కార్యక్రమం రాజాస్థానం పండుగ దినాలలో బొమ్మలు పెట్టడం మొదలయిన అర్థాలు ఉన్నాయి నిత్య వ్యవహారాలలో కొలువున్నాడు, కొలువు చేస్తున్నాడు మొదలయిన మాటలు కూడా ఉన్నాయి. అంగరంగ భోగాదులనుభవిస్తూ పది మందిలో పెద్దరికం నిలబెట్టుకొంటూ అసీనుడు కావడం కొలువవుతుంది ఈ కొలువు రెండు రకాలు నిత్యం జరిగే కొలువు, పర్వదినాలలో సాగే కొలువు. అన్నమయ్య వేంకటేశ్వర కీర్తనలలో వీటిని స్పష్టంగా నిరూపించడానికే వీలుంది అయితే గోవిందరాజ స్వామి కీర్తనలలో వేరుచేయడానికి వీలు లేదు. లభ్యమయిన గోవిందరాజస్వామి

కొలువు కీర్తనలు రెండు రకాలు— మొదటిది శ్రీభూదేవులతో కూడిన గోవింద రాజు కొలువు.

కొలువై వున్నాడు వాడె గోవిందరాజు మించి
చెలులిద్దరు పాదాలు చేరి యొత్తగా 25-143
ఎలమి దెర వెనుక ఇద్దరి గొగిట గూడీ
కొలువు లోపలనే గోవిందుడు 24-414

రెండవది సఖీజనంతో కూడిన గోవిందరాజు కొలువు

కోడెకాడు వీడుగదె గోవిందరాజు
జోడైన సఖులుదాను చొక్కుచున్నాను
యీరీతి శ్రీవేంకటాద్రి నిరవై తిరుపతిలో
కూరిములు నెరపుచు కొలువున్నాడు 24-479

ఎఱిగించి నిరుమేలానిదివో నీ మనసు
గుడిగాడి పారీని గోవిందరాజా
కొలువులోపల నున్న కొమ్మలు పాటలు వింటూ
అలరి నీవు పరాకై వుడంగా
కులికి పాదములొత్తే కొమ్మలు కొనగొళ్ళ
యెలమి దమ మోహము లెచ్చరించేరు 29-154

పవళింపు: నిత్యం దేవాలయంలో స్వామివారికి జరిగే సేవా కార్యక్రమాలలో పవళింపు సేవ కడపటిది. దీనికి పవళింపు సేవ అని వ్యవహారం. పంచబేరాలలో ఒకటైన భోగ శ్రీనివాసమూర్తికి పవళింపుసేవ పానుపుసేవ జరుపడం సంప్రదాయం. కానీ గోవిందరాజస్వామి కీర్తనలలో నిర్దిష్టంగా ఈ సూచన లేదు, కీర్తన భావంబట్టి అన్నమయ్య పవళింపు పాట మూలమూర్తిదే కావచ్చు కౌతుక బేరానిది కావచ్చు.

పరగగ మేలుకొని పవ్వళించి వున్నవాడు
సొరిది దేవుల్లకు చోటిచ్చినాడు 24-479

తెల్లని కన్నులతోడ తేనెగారు మోవితోడ
చెల్లుబడి బవ్వళించే శేషునిమీద
వెల్లిగొను పూర్పులతో వెన్నెల నవ్వులతోడ
కొల్ల వలపులతోడ గోవిందరాజు 12-141

పులిపచ్చి నవ్వులతో వత్తిగిలి పవళించి

కొలువు సేయించుకొని గోవిందరాజు
జలజాక్షు లిద్దరూనూ సరిపాదాలొత్తగాను
కొలదిమీర మెచ్చేని గోవిందరాజు 13-470

పీడెము లందియ్యగాను వింజామరలు వేయగా
వోడక చెలులు పాదాలొత్తగా
మేడలోన బవళించి మెత్తని పరుపు మీద
కోడెసేతలు సేసేసి గోవిందరాజు 29-454

గోముల శ్రీవెంకటాద్రి గోవిందరాజు వాడె
రామలతోడను సరస మాడేని
గామిడై పాన్పుపై గూడి కందువ గోవిందరాజు
మోముల చూచు దరితో ముచ్చటలాడేని 20-95

వాడివో గోవిందరాజు వలపులు చల్లుతాను
పోడిమితో బవ్వళించి బోగించని
కోడికోడి[?] చూపులను కొమ్మలు చూడగాను
నాడునేడు వొక్కెరీతి నవ్వునవ్వేని 19-128

పర్వోత్సవాలు: అయా పర్వాలలో జరిగే ఉత్సవాలు పర్వోత్సవములు. వాటిలో ఉట్ల ఉత్సవం, కళ్యాణోత్సవం ప్రధానమైనవి.

అన్నమయ్య సంకీర్తనలలో ఉట్ల ఉత్సవాలు: తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనల్లో తిరుపతి గోవిందరాజస్వామి శ్రావణ బహుళాష్టమీ ప్రస్తావన ఉన్న కీర్తన ఒకటి, ఉట్ల ఉత్సవ కీర్తన ఒకటి కనిపిస్తాయి. శ్రీ గోవిందరాజ స్వామి ఆలయంలో ఏకాదశినాటి రోజు గోవిందరాజస్వామివారి చిన్నవీధి ఉట్ల ఉత్సవం. ద్వాదశిరోజు పెద్దవీధి ఉట్ల ఉత్సవం నిర్వహిస్తారు.

దేవతలు చెలగిరి దిక్కులెల్లా సంతోసించే
ఆవల నసురలెల్ల నడగిరి యపుడే
అందమై మధురలోన నదివో కృష్ణావతార
మందెను శ్రావణ బహుళాష్టమి నేడు 19-22

భామలు చూడరే తిరుపతి గోవిందుడు వాడే
ప్రేమతో జన్నుల పాలుపిండే నవ్వులకు
అట్టులెల్లా దినిదిని అదివో యెవ్వరివాడే

పుట్టలపై బిల్లగోవులూదుచున్నాడు
పట్టపగలే కొందరు పడుచుల గూడుకొని
అట్టుగపై బిల్లగాట్లాడుచున్నాడు     20-456

కల్యాణోత్సవం : ఆగమ విధుల ప్రకారం బ్రహ్మోత్సవంలో భాగంగాను, లేదా ప్రత్యేకంగా స్వామికి కల్యాణోత్సవం జరుపడం సంప్రదాయం. దీనినే సర్కారు సేవ అని దేవాలయంలో వ్యవహరిస్తున్నారు. క్రమంగా తమ కోరికలు ఫలించడం వల్ల భక్తాదులు చేసే ఉత్సవంగా మారిపోయింది. దీన్ని అర్జిత సేవగా వ్యవహరిస్తున్నారు. ఇవి తిరుమలలో ఉన్నాయిగాని గోవిందరాజ స్వామి దేవాలయంలో సర్కారు సేవగానే కొనసాగుతోంది.

సంకీర్తనలలో కల్యాణోత్సవం: గోవిందరాజ స్వామి ప్రస్తావన ఉన్న అన్నమయ్య కీర్తనలలో కల్యాణోత్సవం అని స్పష్టంగా లేకపోయినా కల్యాణోత్సవ ఛాయలు కనిపిస్తాయి.

కొత్తలు నీచేతలు గోవిందరాజ
పొత్తుల మగండవై భోగించేవిపుడు
అండనె శ్రీవేంకటేశ అదె గోవిందరాజవై
చండివీర సరికి భూపతికి నీవు
రెండు చేతుల యిద్దరికి గాగలిచ్చియిచ్చి
కొండుక జమళి పెండ్లికొడుకవు నైతివి     13-183

4-1-4-2 తిరుపతి హనుమంతుడు : తిరుపతిలో మూడు హనుమదాలయాలు ఉన్నాయి, అవి కోదండ రామస్వామి ఆలయానికి ఎదురుగా, గోవిందరాజ స్వామి ఆలయానికి ఎదురుగా, ప్రాచ్య కళాశాల సమీపంలోను ఉన్నాయి. ఇందులో కోదండరామస్వామికి ఎదురుగా ఉండే హనుమదాలయం తూర్పుముఖంగా ఉంది. మిగిలిన రెండు ఆలయాలు పశ్చిమాభిముఖంగా ఉన్నాయి. వీటిలో శ్రీ కోదండ రామస్వామికి ఎదురుగా ఉండే హనుమదాలయం మిగిలిన రెండింటికంటె పెద్దది. అందులోను శ్రీరాముని భక్తుడుగా అంజలి ఘటిస్తూ శ్రీరాములవారికెదురుగా వుండడంవల్ల అన్నమయ్య ఈ స్వామినే కీర్తించి ఉంటాడని నా ఊహ. ఈ స్వామివారికి పూజలు వైఖానస ఆగమం ప్రకారం జరుగుతున్నాయి.

మగటి మిగల హనుమంతరాయ
డిగువ పట్టణంలోని దేవ హనుమంత

చక్కగా దోకబావి జంగబెట్టి చేబావి
అక్కజపు ప్రతాపవు హనుమంతుడా
రక్కసుల దనుమాడి రాముని దేవులకు
దిక్కై వుంగరమిచ్చిన దేవ హనుమంత
తమితోడి దాసులను తప్పక కాచేవని
అమర నభయమిచ్చిన హనుమంతుడా
జమళి శ్రీ వేంకటేశు పరసవూడిగానకు
తిమిరుచు నుండేయట్టి దేవ హనుమంతుడా 7-16

4-1-4-3 తిరుమల శ్రీ వేంకటేశ్వరుడు : చిత్తూరు జిల్లాలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రం 'తిరుమల'. ఇది తిరుపతికి 23 కి. మీ. దూరంలో ఉంది. ఈ కొండ సముద్ర మట్టానికి 1045 మీ. ఎత్తులో ఉంది,

స్థల పురాణం-స్థానిక కథలు : 'శ్రీశైలం' అనే సంస్కృత రూపానికి సమాన అర్థకంగా 'శ్రీమల 'తిరుమల అనే పేరు కలిగింది అంటారు. ఈ కొండకే ఇంకా శేషాచలం, గరుడాచలం, వెంకటాద్రి, నారాయణాద్రి వృషభాద్రి అంజనాద్రి తీర్థాద్రి, శ్రీనివాసాద్రి, వరాహాద్రి, జ్ఞానాద్రి, కనకాచలాద్రి ఆనందాద్రి, నీలాద్రి, సుమేరు, శిఖరాద్రి, పుష్కరాద్రి, క్రీడాద్రి, చింతామణిగిరి, శ్రీశైల సింహాచలం అనే పేర్లు కూడా ఉన్నాయి తిరుమల అన్ని యుగాల్లోను ఒక పవిత్ర క్షేత్రంగా వెలుగొందుతూ ఉంది. కృతయుగంలో వృషభాచలంగా, త్రేతాయుగంలో అంజనాచలంగా, ద్వాపరయుగంలో శేషాచలంగా, కలియుగంలో వెంకటాచలంగా పేరు పొందింది, వెంకటేశ్వరుడుండే ఏడు కొండలు ఆదిశేషుని తలగాను, నరసింహ స్వామి ఉండే అహోబిలం నడుముగాను, మల్లిఖార్జున స్వామి ఉండే శ్రీశైలం తోకగా భావిస్తారని స్థానిక కథనం తిరుమలలో వెలసిన స్వామి శ్రీ వేంకటేశ్వరుడు.

శాసనాలలో ఆలయ విశేషాలు ; తిరుమల శ్రీవేంకటేశ్వర ఆలయంలో చెక్కబడిన మొత్తం శాసనాలు 807. వీటిలో తెలుగు 47, కన్నడం 24, సంస్కృతం 15 హిందీ 1. వీటిలో ఎక్కువగా తమిళంలో 720 శాసనాలున్నాయి. ఈ శాసనాలలో ఆలయం దాని వివరాలు, పూజాది విశేషాలు చెప్పబడ్డాయి. వీటిని శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రిగారు పరిష్కరించారు. తిరుమల తిరుపతి దేవస్థానంవారు ప్రకటించారు. ఎన్ని పుస్తకాలు వెలువడినా, ఎన్ని పరిశోధనలు ప్రకటింపబడినా, తిరుమలకు సంబంధించిన ఇంకా కృషి జరుగవలసి ఉంది,

**ఆలయ విశేషాలు ;** తిరుమల శ్రీ వేంకటేశ్వర ఆలయానికి చుట్టూ ఎత్తైన ప్రాకారం ఉంది. ఆలయానికి 5 అంతస్తుల రాజగోపురం ఉంది. ఆలయం తూర్పు ముఖం గలిగి ఉంది. ఆలయం లోపల అనేక మందిరాలున్నాయి. వేంకటేశ్వరుని ప్రధానాలయం అనేక మందిరాల కలయిక. తూర్పున తిరుమామణి మంటపం, పడమర గర్భగృహం, ఆలయం చుట్టూ వైకుంఠ ప్రదక్షిణం ఉన్నాయి. ఆలయం ముందు భాగంలో పదహారు స్తంభాలతో నిర్మించిన తిరుమామణి మంటపం, లేక తిరువిలన్‌కోయిల్ అనే మంటపం ఉంది. అక్కడే స్వామివారి హుండీ, దేవుని గంటలు, గరుడ మంటపాలున్నాయి. ఇక్కడే 'పరకామణి' జరుగుతుంది. ఈ మంటపం క్రీ. శ. 1339వ సంవత్సరం చంద్రగిరి నివాసి మల్లన్న నిర్మించాడు.

ఈ మంటపంలోనే భోగ శ్రీనివాసుని కొలువు ఏర్పాటు చేయబడుతుంది. ఈ మంటపానికి పడమటిగా బంగారు [ప్రధాన] వాకిలి ఉంది. ఈ వాకిలికి ఇరు వైపులా ఆయుధపాణులయిన జయవిజయులున్నారు. బంగారు వాకిలి దాటగానే నాలుగు స్తంభాలతో నిర్మింపబడిన స్నాపన మంటపం ఉంది. దీని తరువాత చిన్న మంటపం ఉంది. దీన్ని 'రామర్ మేడై' [రాముల మంటపం] అంటారు. ఈ మంటపం ఉత్తరం వైపున ఉండే అరుగులపై అంగదుడు, హనుమంతుడు, దీపకన్య విగ్రహాలున్నాయి. రామర్ మందిరం దాటగానే స్వామివారి శయన మంటపం ఉంది. ఏకాంత సమయాలలో స్వామికి ఇక్కడే పవళింపు సేవ, శయన మంటపం[అంతరాళం] దాటగానే గర్భగృహం ఉంది.

గర్భగుడిపై వేసర జాతికి చెందిన ద్వితల విమానం, ఎత్తైన శిఖరం ఉంది. విమానానికి నాలుగు వైపులా సింహపు ప్రతిమలున్నాయి. విమానం మొత్తం బంగారు తొడుగు కలిగి ఉంది. ఈ విమానాన్నే ఆనంద నిలయం అంటారు. గర్భగృహంలో కనుల పండుగ చేసే కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వరుని దివ్య మంగళమైన విగ్రహం ఉంది. స్వామివారి పాద పద్మాల క్రింద గంగానది సమానమైన పవిత్ర 'విరజానది' పారుతూంది. స్వామిపై రెండు చేతులలో శంఖు చక్రాలు, క్రింది కుడి చేయి వరద ముద్రలోను, ఎడమ చేయి కట్యవలంబిత ముద్రలోను ఉన్నాయి. స్వామివారి ముందు భాగంలో ఉత్సవ విగ్రహం ఉంది. అన్నమయ్య తిరుమల ఆలయ ప్రాంగణంలోని సన్నిధి, భాష్యకారులు, నృసింహ స్వామి గరుడాళ్వారు, విష్వక్సేనుడు, ఆదిశేషుడు, రంగనాథస్వామి, రామస్వామి, శ్రీకృష్ణ దేవతల్ని దర్శించి కీర్తించాడు74.

పూజా విశేషాలు: శ్రీ వేంకటేశ్వరస్వామివారికి నిత్యం వైఖానస ఆగమం ప్రకారం

పూజలు జరుగుతున్నాయి. స్వామివారికి జరిగే నిత్య, పర్వోత్సవాలను గురించి డా॥ సి గోవిందరాజు "తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలలో ఉత్సవ విశేషాలు" అనే గ్రంథంలో క్షుణ్ణంగా పరిశీలించారు[75]. అన్నమయ్య సంకీర్తనలలో ఈ ఉత్సవాలకు సంబంధించిన కీర్తనలెన్నో ఉన్నాయి.

నిత్యోత్సవాలు : రోజూ ఉదయం నుండి రాత్రి పవళింపు దాకా జరిగేవి నిత్యోత్సవాలు. వాటిలో మేలుకొలుపు, కొలువు, ఏకాంతసేవల ప్రసక్తి అన్నమయ్య సంకీర్తనలలో కనిపిస్తుంది.

మేలుకొలుపు :

కావిరింతయు విరిసె కడు వంధ్య బొద్దాయ
శ్రీవేంకటేశని విచ్చేయు మనరే 10-130

కొలువు :

హరినీకు నజుడు పంచాంగంబు వినిపించ
నిరతమగు వాకిటను నిలిచినాడు
సురలు నీయవసరము చూచుకొని కొలువునకు
సరవినా ఇత్తపడి సందడించేరు 2-426

ఏకాంతసేవ :

అద్దో నీ పాదాలు పాడి అట్టే నిన్ను జోకొట్టితే
కొద్దిమీర వలపులు గుప్పళించేవు 3-629

వారోత్సవాలు : వారంలో నిర్దిష్టమయిన రోజు జరిగే ఉత్సవం వారోత్సవం, స్వామివారికి శుక్రవారం రోజున జరిగే అభిషేకం కూడా ఇలాంటిదే.

అభిషేకం :

నేడె సుక్కురారము నెలతలాల
పొడమి సేవసేయరే పుణుగు కాపు 14-153

ఆకాశము వంటి మేననమరే మూర్తివిగాన
ఆకాశ నదియే నీకు నభిషేకము 7-46

పర్వోత్సవాలు :

ఆయా పర్వదినాల్లో పురస్కరించుకొని స్వామివారికి జరిగే ఉత్సవాలు పర్వోత్సవాలు

ఉగాది:

లిను దపికోటె చూచి పవమాపె

వున్నతి నొక నిమిషముగాది పండుగ పేసే 17-184

శ్రీరామ పట్టాభిషేకము; రామ రఘుకుల వీర రాజీవలోచన
కోమల శ్యామ వర్ణ కొలువు వేళ
వామ దేవాది మునుల వలె సుగ్రీవుడు వాడె
వేమారును వానర వీరులు మొక్కేరు 11-77

వసంతోత్సవం : వరుసతో పాసముఖావసంత పూర్ణిమ నేడు
సిరుల యీ విభవాలు సేవించరో 13-445
వనితలకు విదికిదె వసంతము
దినదినము నమరె తిరుమల మీద 26-49

కోడై తురునాళ్ :

శ్రీ వేంకటేశ్వరుడు శ్రీయలమెల్మంగ తోడ
కోవిదుడై విహరించీ కోడ తిరునాళ్ళ 20-240

ఉట్ల ఉత్సవం :

పైకొని చూడరో వుట్ల పండుగ నేడు
అకడ గొల్లెతలకు నానందము నేడు 8-161
వలువురా వుట్ల పండుగను
చిలుకు చిడుక్కని చిందగను 12-57

అనంత పద్మనాభ చతుర్దశీ ఉత్సవము :

సొగసి భాద్రపద శుద్ధ చతుర్దశి
తగువేడుక నిందరు గొలువ
పగటు సంపదలు బహుళ మొసంగు
నీవగు వేంకటగిరి యనంతుడా 11-329

బ్రహ్మోత్సవాలు :

నానాదిక్కుల నరులెల్లా
వానలలోనే వత్తురు గదలి 11-3-134
నానా భూములవారు నమ్మి శ్రీవేంకటపతి
గాననవచ్చి యేటనేట ఘనులయ్యేరు 9-94
తిరువీధుల మేరసీ దేవదేవుడు
గరిమల మించిన సింగారములతోడను 13-192

కల్యాణోత్సవం ;

పసిడి యక్షంతలివె పట్టరో వేగమేరారో
దెసల బేరటాండ్లు దేవుని పెండ్లికిని 18-194
వెలయగ లక్ష్మి విభుని పెండ్లికిని
బలిసి అంకురార్పణ మదివో 28-96

డోలోత్సవం :

డోలయాంవల డోలయాం హరే డోలాయం
మీనకూర్మ వరాహ మృగపతి అవతార 7-140
అలర జంచలమైన ఆత్మలందుండనీ
యలవాటు సేసె నీవుయ్యాల 1-67

రథోత్సవం :

మిగుల గోపగించి మెరయు రావణుమీద
తెగియెక్కి తోలేనదే దేవేంద్రుంథము 1-400
కొట్టి తోలె హంపడిభకులపై తేరు 2-110

విజయదశమి :

భజన నిందిర గూడి పంతమున వమ్ము వేసె
విజయదశమిని శ్రీవేంకటేశుడు 9-183

పుష్పయాగం :

వివిధ పుష్పములతో వేదఘోషములతో
అవల దిరువా ముడియము నంగనల యాటతో
అకవి వందిసుతులతో కమ్మబూజులతోడ
నవధరించీ బుష్పయాగంబు 30-209
పూవుబోణుల కొలువే పుష్పయాగంబు 13-60

దీపావళి :

నవకపు వేగుదాకా దీపావళి పండుగ వేసె
జవకట్టి నిసుబాసి జాగరాలను 17-184

వనభోజనోత్సవం :

చక్కని జవ్వన మిదె సింగారపు దోట నీకు
వుక్కిటి విడేలు వనబోజనాలు 20-408

**ధనుర్మాసోత్సవం :**

హృదయ మలర భజింపరో మీ
రిటు ధనుర్మాసముల విధులన్ ఘనులు
అరుదుగా ధూపముల బహు దీపాదులను తాంబూలనిధులను
పరగ బూజింపుడు సమస్త ప్రభు ధనుర్మాసమున
విధులన్ ఘనులు 11-2-45

**తెప్పోత్సవం :**

ఒప్పుగ శ్రీవేంకటాద్రి నున్నతి గోనేటిలోన
తెప్పరిల్లె నేటనేట తెప్ప తిరుణాళ్లం 2-143
దేవదేవ నికి తెప్పల కోనేటమ్మ 7-192

**కౌముదీ మహోత్సవం :** కౌముదీ అంటె వెన్నెల. వెన్నెల కాలంలో జరిగే ఉత్సవం కౌముదీ మహోత్సవం:

సందెకాడ బుట్టి నట్టి చాయల పంట యెంత
చందమామ జూడరమ్మ చందమామ పంట 11-47

4-1-4-4 **మంగాబుధి హనుమంతుడు :** పూర్వ కాలంలో తిరుమలలోని శ్రీ వేంకటేశుని దర్శించుకోవడానికి పోవాలంటే అక్కడి క్రూర మృగాలకు భయపడి యాత్రికులు సాహసం చేసేవారు కాదు అలాంటి భక్తులకోసం కొండదిగువన మూడు చోట్ల వేంకటేశ్వరాలయాలు వెలసినాయి. అవి నారాయణవనం, తిరుచానూరు, శ్రీనివాస మంగాపురం. వీటిలో శ్రీనివాస మంగాపుర దేవుడు తిరుమల దేవునికి సమాంతరంగా మైదానంలో వున్నాడు. పైగా కొండ పైకి పోయే దారిలో వున్నాడు నారాయణవనంలో స్వామి పద్మావతిని పెళ్ళి చేసుకొని కొండ ఎగబడి పోదామని వచ్చాడు. దారిలో తొండవాడ దగ్గరున్న అగస్త్యమునిని పలరించాడు. పెళ్ళి కొడుకు పసుపుబట్టలతో కొండ ఎక్కకూడదని ముని సలహా ఇచ్చాడు. అక్కడే శ్రీనివాస మంగాపురంలో కొంత కాలం ఉండిపోయాడని కథ. అలానే 'కల్యాణి' నదీ తీరంలో వెల్లియడంవల్ల కల్యాణ వేంకటేశ్వరుడు. అన్నమయ్య సంతతివారు ఈ దేవాలయాన్ని పునరుద్ధరించారు.

**శాసనాలలో ఆలయ విశేషాలు :** శాలివాహన శకం 1335లో శ్రీవీరప్రతాపదేవ రాయలు రాజ్యపాలన కాలంలో శ్రీనివాస మంగాపురాన్ని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వేదపారాయణం చేసే బ్రాహ్మణులకు సమర్పించాడు[79].

శా. శ. 1540వ సంవత్సరంలో వినతిరుమలయ్య వేయించిన శాసనం. ఇందులో వినతిరుమలయ్య ఆలయ జీర్ణోద్ధరణ గావించినట్లు స్పష్టమవుతున్నది[80].

**ఆలయ విశేషాలు :** శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయానికి ఎత్తైన గోపురం ఉంది. గోపుర అధిష్ఠానం శిల్పకళా నిర్మితమైనది. ఆలయం తూర్పుముఖంగా ఉంది. ఆలయ ప్రాంగణం విశాలంగా ఉంది ధ్వజస్తంభం, ధ్వజస్తంభం వెనుక బలిపీఠం ఉన్నాయి. ఆలయం చుట్టూ ప్రాకారం ఉంది. ప్రధాన ఆలయానికి ముఖమంటపం, మహామంటపం, అంతరాళం, గర్భగుడి ఉన్నాయి. గర్భగృహం చతురస్రాకారంలో ఉంది. స్వామి విగ్రహం తిరుమలలోని స్వామికంటె పెద్దది. గర్భగుడిపై విమానం ఉంది మహామంటపంలో నల్లని స్తంభాల మీద అనేక వైష్ణవ శిల్పాలున్నాయి ఆలయంలో అనంతుడు, గరుడుడు, విష్వక్సేనుడు, ఆళ్వారులు మొదలైన విగ్రహాలు ప్రతిష్ఠించబడినాయి

**పూజాదికాలు :** స్వామి వారికి నిత్యపూజలు పాంచరాత్ర ఆగమ ప్రకారం జరుగు తున్నాయి ఈ స్వామి వారికి ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు అవి ఫిబ్రవరి మాసంలో 10 రోజులపాటు కన్నుల పండుగగా జరుగుతున్నాయి.

**అన్నమయ్య సంకీర్తనలలో మంగాంబుధి హనుమంతుడు :** అన్నమాచార్యులు మంగాంబుధిని హనుమంతునిపై నూడు అధ్యాత్మ సంకీర్తనలు రచించి గానం చేసినాడు[81].

బలుదైత్యులను డుంచ బంటతనము మించ
కలకాలమును నెంచ కలిగితిగా
అలశ్రీ వేంకటపతి యండనె మంగాంబుధి
నిలయపు హనుమంత నెగడితిగా 11-1-163

4-1-4-5 **వాయల్పాడు శ్రీరామచంద్రుడు :** చిత్తూరు జిల్లాలో ఒక మండల కేంద్రం వాయల్పాడు. ఇది పాకాల ధర్మవరం రైలు మార్గంలో ఉంది మదనపల్లెకి 18 కి. మీ. దూరంలో ఉంది.

**స్థలపురాణం స్థానిక కథలు:** పూర్వం ఈ ప్రాంతంలో వాల్మీకి మహర్షి నివసించేవాడు అందుచేత దీనికి వాల్మీకి పురమని పేరు వాల్మీకి బోయ కులానికి చెందినవాడు కావడం చేత బోయలపాడనే పేరు వాల్మీకి రామాయణాన్ని నోటితో పాటలాగా పాడాడు నోటితో పాట అనడానికి తమిళంలో 'వాయినాలపాట్టు' అంటారు అది క్రమంగా వ్యవహారంలో వాయల్పాడుగా మారిందని కథ తురుష్కుల కాలంలో ఈ కొండ

ప్రదేశంలో వావిలిచెట్లు ఎక్కువగా ఉండేవి అంచేత దీన్ని వాయల్‌పహాడ్ అనేవారు అంటే వావిల చెట్లు ఎక్కువగా ఉండే కొండ ప్రదేశం. వావిలపాడు, వాయల్ పహాడ్, వాయల్‌పాడు అని నామాంతరాలు. వాయల్పాడులో సాక్షాత్కరించిన స్వామి పట్టాభిరాముడు. ఈ స్వామిని జాంబవంతుడు ప్రతిష్ఠించాడని కథ.

శాసనాలలో ఆలయ వివరాలు: ఆలయానికి సంబంధించిన ప్రాచీన శాసనాధారాలు లభించడం లేదు.

ఆలయ విశేషాలు : వాయల్పాడు రామాలయానికి రాజగోపురం ఉంది, ప్రధాన ఆలయానికి వెనుక భాగంలో ఉండే రాజగోపురం పడిపోయింది. ఆలయం చుట్టూ ప్రాకారం ఉంది. స్వామివారు ఉత్తరముఖంగా సాక్షాత్కరిస్తున్నారు. ఆలయ ప్రాంగణం మధ్యలో ప్రధాన ఆలయం ఉంది. దీనికి ముఖ మంటపం, అంతరాళం గర్భగుడి ఉన్నాయి గర్భగుడిపై విమానం ఉంది ఆలయం చుట్టూ యాగశాల, గజశాల, ఉయ్యాల మంటపం, వాల్మీకి గుడి ఉన్నాయి. ఉయ్యాల మంటపం పై కప్పులో గోవిందరాజస్వామి శయనించి ఉన్నాడు. వాల్మీకి గుడిలో వాల్మీకి ఆసీనుడై ఉన్నాడు. ప్రధాన ఆలయానికి ముందు భాగంలో ఆంజనేయస్వామి గుడి ఉంది. గర్భగుడిలో సీతారామలక్ష్మణులతో పాటు భరత శత్రుఘ్నులు కూడా ఉన్నారు. అంతరాళానికి ముఖ మంటపానికి మధ్యలో ఆంజనేయ విగ్రహం ఉంది. ధ్వజస్తంభానికి ముందు స్వామికి ఎదురుగా ఆంజనేయుడు అంజలి ఘటిస్తున్న భంగిమలో నిలబడి ఉన్నాడు,

పూజాదికాలు : వాయల్పాడులో వెలసిన పట్టాభిరామునికి పాంచరాత్ర ఆగమ ప్రకారం పూజా కైంకర్యాలు జరుపుతున్నారు. స్వామివారికి చైత్ర శుద్ధ షష్ఠి నుండి త్రయోదశి వరకు[మార్చి, ఏప్రిల్] ఉత్సవాలు జరుగుతున్నాయి. రోజుకో వాహనం మీద స్వామిని ఊరేగిస్తారు. ఏడవ దినం సీతారామ కల్యాణం వైభవంగా జరుగుతుంది, ఆ మరుసటి దినం రథోత్సవం స్వామిని బ్రహ్మరథంపై మఖా నక్షత్రంలో స్వామివారిని ఊరేగిస్తారు, చివరిరోజు పవళింపు సేవ, ఉయ్యాల ఉత్సవం జరుపుతారు.

అన్నమయ్య సంకీర్తనలలో వావిలిపాటి రామచంద్రుడు : అన్నమయ్య వావిలిపాటి శ్రీరామచంద్రుని దర్శించాడు. ఆరు కీర్తనలు రచించి గానం చేశాడు[82] అన్నమయ్య బహుశః శ్రీరామనవమి రోజు వావిలిపాటిని దర్శించారు. ఆరోజు స్వామి వారికి కల్యాణోత్సవం.

సిగ్గరి పెండ్లి కూతుర సీతమ్మ
దగ్గరి సింగార బొమ్మ తల వంచకమ్మా ॥పల్లవి॥

అల్లన రాఘవుడు హరివిల్లు విరిచెను
యెల్ల నేడే పెండ్లాడి నిదివో నిన్ను
యెల్లగా జనకుడు నిన్నిచ్చి నటవీడె
వెల్లవిరి నీమాట వినవమ్మా ॥సిగ్గ॥

అదె పెండ్లి తెర యెత్తి రండనే వసిష్ఠుఁడుండి
చదివీ మంత్రాలు సేస చల్లవమ్మా
మొదల రాముని కంటె ముంచి తలబాలు దోసి
సుదతి యాతని మోము చూడవమ్మా ॥సిగ్గ॥

కంకణ దారాలు గట్టి కాలఁదొక్కితివి మీరు
పొంకాన బువ్వమందరో పొత్తులనమ్మ
వుంకువ వావిలిపాట నుండి శ్రీ వెంకటగిరి
తెంకుల నిన్ను గూడి తిరుమాయ నమ్మా ॥సిగ్గ॥

32-40

ఆనాడే శ్రీరామచంద్రుడు శివధనస్సు విరిచాడు, నేడు నిన్ను పెండ్లాడబోతున్నాడు జనకుడు కన్యాదానం చేయబోతున్నాడు, నామాట విను తల్లీ తల వంచకువమ్మా అంటున్నాడు. ఈ కీర్తనలో అన్నమయ్య తెలుగువారి ఆచారలయిన కన్యావరణం, కన్యాదానం, శుభ ముహూర్తంలో తెర ఎత్తడం, అక్షతారోహణం మొదలగు పెండ్లి తంతునంతా సశాస్త్రీయంగా వర్ణించినాడు.

4-2 సాగరసీమ: నెల్లూరు జిల్లాలో అన్నమయ్య దర్శించిన వైష్ణవ క్షేత్రాల్ని సాగరసీమ ప్రాంతాలుగా చెప్పవచ్చు.

4 2-1 నెల్లూరు జిల్లా: నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ ఆగ్నేయ దిశలో సముద్ర తీరంలో ఉంది, దీన్ని క్రీ శ, 11, 12, 13 శతాబ్దాలలో తెలుగు చోళులు పాలించారు. ఢిల్లీ సుల్తానుల దండయాత్రతో కాకతీయ సామ్రాజ్యం పతనమయింది. రాష్ట్రంలో పెక్కు స్వతంత్రరాజ్యాలు ఏర్పడ్డాయి, వీరినందరినీ జయించి కొండవీటి రెడ్డిరాజులు పరిపాలించారు. రెడ్డిరాజులకు ఈ జిల్లా మాతృభూమి, క్రీ. శ. 1427 లో జిల్లాలోని కొంత భాగం విజయనగర రాజుల స్వాధీనమయింది. తాళికోట యుద్ధంతో విజయనగర రాజ్యమంతరించింది. 1570తో గోలకొండ నవాబు

పాలనకు వచ్చాడు. 1801లో ఇంగ్లీషువారు ఈ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోగల జమీందారీలలో వెంకటగిరి సంస్థానం ముఖ్యమయింది. తాళ్ళపాక అన్నమయ్య ఈ జిల్లాలోని ఉదయగిరి, గంగవరం ప్రాంతాలను దర్శించాడు.

**4-2-1-1** ఉదయగిరి శ్రీకృష్ణుడు : నెల్లూరు జిల్లాలో ఉదయగిరి ఒక మండల కేంద్రం. మద్రాసు-విజయవాడ రైలు మార్గంలోని కావలి రైల్వే స్టేషనుకు 50 మైళ్ళ దూరంలో ఉంది.

స్థల పురాణం- స్థానిక కథలు : పూర్వం ఈ గ్రామం భోగ. భాగ్యాలతో తుల తూగింది. ఉదయగిరి గ్రామానికి 'కొండామపాలెం' అని కూడా పేరు. 14వ శతాబ్దంలో లాంగూల గజపతి మూలపురుషుడుగా గల ఒక రాజ్యానికి ఇది రాజధానిగా ఉన్నట్టు కథ క్రీ. శ. 1412లో విజయనగరరాజు కృష్ణరాయలు ఉదయగిరిని జయించాడు తిరుగు ప్రయాణంలో ఇక్కడి బాలకృష్ణ విగ్రహాన్ని విజయనగరానికి తీసుకొని వెళ్ళాడని స్థానికుల కథనం. ఉదయగిరిలో రామాలయం కృష్ణాలయం, ఆంజనేయ ఆలయం, రంగనాయకుల స్వామి ఆలయాలు ఉన్నాయి. ఇందులో ప్రసిద్ధమైనది కృష్ణాలయం, ఈ ఆలయానికి సంబంధించిన ప్రాచీన శాసనాధారాలు లభించడం లేదు.

**ఆలయ విశేషాలు :** ఉదయగిరిలో వెలసిన స్వామి శ్రీకృష్ణుడు. ఈ ఆలయం తూర్పు ముఖంగా ఉంది, చుట్టూ ఎత్తైన ప్రాకారం ఉంది, ఆలయ ప్రాంగణం విశాలంగా ఉంది. ఆలయ రాజ గోపురం శిథిలమయింది. అధిష్ఠానం మాత్రం ఉంది. ప్రధాన ఆలయానికి ముఖ మంటపం, అంతరాళం, గర్భగుడి ఉన్నాయి. గర్భగుడిపై గోపురం పల్లవుల ఆలయ నిర్మాణ పద్ధతిలో నిర్మించబడింది. ఆలయ నిర్మాణాన్నిబట్టి ఇది 11వ శతాబ్దానికి చెందిందిగా చెప్పవచ్చు గర్భగుడిపై ఉండే గోపురం చెక్కుచెదరకుండా ఉండడం విశేషం ఆలయ ప్రాంగణంలో అసంపూర్ణంగా ఓ కల్యాణ మంటపం ఉంది. నిర్మాణాన్ని బట్టి చూస్తే ఇది విజయనగర రాజులు నిర్మించిన కళ్యాణ మంటపాన్ని పోలి ఉంది. స్తంభాలపై శిల్పకళ అత్యద్భుతంగా ఉంది. ఇందులోని స్తంభాలు సాలెగూడులాగ వివిధ మలుపులతో చెక్కి శిల్పులు తమ శిల్పకళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు ప్రధాన ఆలయంలోని గర్భగుడిలో శ్రీకృష్ణ విగ్రహం లేదు. అయితే అన్నమయ్య ఈ ఉదయగిరి శ్రీకృష్ణుని దర్శించాడు అతనిపై కీర్తనలు పాడాడు దీనిని బట్టి చూస్తే అన్నమయ్య కాలం

నాటికీ ఈ బాలకృష్ణ విగ్రహం ఉండేదని ఊహింపవచ్చు. గర్భగుడిలో మూర్తి లేనందువల్ల పూజాదికాలు జరగడం లేదు. ఆలయం ప్రస్తుతం పురావస్తుశాఖవారి సంరక్షణలో ఉంది.

అన్నమయ్య కీర్తనలలో ఉదయగిరి కృష్ణుడు: తాళ్ళపాక అన్నమయ్య ఈ స్వామిని దర్శించి అయిదు కీర్తనలు పాడాడు[83]. ఇందులో రెండు ఆధ్యాత్మికం, మూడు శృంగార కీర్తనలు.

విచ్చెన విడినె యాడీ వీడె కృష్ణుడు
వొచ్చెము లేనివాడు వుద్దగిరి కృష్ణుడు 10-172

ఉద్దగిరి కృష్ణుడు వుబ్బరి కాడు వీడు
ముద్దులు చూపు తానే ముసుగులు దీసెనే 25-174

ఇందులో ఉత్సవ వర్ణనలు లేవు కేవలం బాలకృష్ణుని క్రీడలే వర్ణితాలు.

4.2-1-2 గండవరం గోపాలకృష్ణుడు: నెల్లూరు జిల్లాలో కోవూరు ఒక మండల కేంద్రం ఈ మండలంలోని గ్రామం గండవరం. మద్రాసు-విజయవాడ రైలు మార్గంలోని కొడవలూరు రైల్వే స్టేషనుకు రెండు మైళ్ళ దూరంలో ఉంది. మండల కేంద్రమయిన కోవూరుకు ఆరు మైళ్ళ దూరంలో ఉంది.

స్థల పురాణం- స్థానిక కథలు: గండవరాన్ని చోళ రాజైన గండక మహారాజు నిర్మించడంవల్ల గండవరమనే పేరు వచ్చింది. తురుష్కుల పరిపాలనా కాలంలో సుల్తాను గుర్రంపై స్వారి చేస్తుండగా ఆ గుర్రం బురదలో చిక్కుకొనింది. ఆ ప్రాంత ప్రజలు సుల్తానుకు సహాయం చేశారు. సుల్తాను గండంనుండి బయట పడడంవల్ల ఈ గ్రామానికి గండవరం అని పేరు పెట్టాడని కథ. గండవరం గ్రామంలో వేణుగోపాలస్వామి, ఆంజనేయస్వామి, నరసింహస్వామి, ఉదయకలేశ్వర స్వామి ఆలయాలున్నాయి. తాళ్ళపాక అన్నమాచార్యులు వేణుగోపాలస్వామిని దర్శించి తన కీర్తనలతో కీర్తించాడు.

ఆలయ విశేషాలు: ఆలయానికి అయిదు అంతస్తుల రాజ గోపురం ఉంది. ఆలయం చుట్టూ ప్రాకారం శిథిలావస్థలో ఉంది. ఆలయం తూర్పుముఖంగా ఉంది. ప్రధాన ఆలయానికి ముఖమంటపం, అంతరాళం, గర్భగుడి ఉన్నాయి. ముఖ మంటపం విశాలంగా ఉంది గర్భగుడిలోని స్వామి శ్రీకృష్ణుడు ఈ స్వామిని వేణుగోపాలస్వామి అంటారు. ఆలయం నిర్మాణం ప్రాచీనమైనా అధునికంగా ఉండడం విశేషం. అంటే స్వామికి నాటికి నేటికి పూజాదికాలు జరుపుతున్నారు.

ప్రస్తుతం ఈ స్వామివారికి శైవ బ్రాహ్మణుడు పూజలు చేస్తున్నాడు.

పూజాదికాలు : వేణుగోపాల స్వామికి శైవ బ్రాహ్మణుడు భరద్వాజగోత్రంగల పూజారి నిత్య సేవలు నిర్వహిస్తున్నాడు. ఈ స్వామివారికి బ్రహ్మోత్సవాలు చైత్ర శుద్ధ ద్వాదశి నుండి బహుళ విదియ [మార్చి, ఏప్రిల్] వరకు ఆరు రోజులపాటు జరుగుతున్నాయి. స్వామివారికి రెండు రోజులకొకసారి దీపారాధన నైవేద్యం పెడతారు.

అన్నమయ్య సంకీర్తనలలో గండవరం మదనగోపాలుడు :

లాలనుచు నూచేరు లలన లిరుగడల
బాల గండవర గోపాల నినుజాల

[అన్నమాచార్య చరిత్ర పీఠిక పుట 63]

పాటలో ఉయ్యాల వూస్తూ లాలిపాట పాడుతున్న స్త్రీ అంగనల సౌందర్య వర్ణనలు వారి విలాస చేష్టాదులు వర్ణించాడు, బహుశః ఇది డోలోత్సవ కీర్తన కావచ్చు.

4 - 3 ప్రాచీన కర్ణాటాంధ్ర ప్రాంతాలు : ప్రాచీన కర్ణాటాంధ్ర సామ్రాజ్యాన్ని క్రీ శ. 1336వ సంవత్సరం నుండి 1565 వరకు 229 సంవత్సరాలు విజయనగర రాజులు పరిపాలించారు. దీని రాజధాని నగరం విద్యారణ్య నగరం. ఇది విద్యానగరం, విజయనగరమని కూడా పిలువబడింది. తరువాత శిథిలమై హంపి రూయిన్స్‌గా పిలువబడింది బళ్ళారి జిల్లాలో హొస్పేటకు 7 మైళ్ళ దూరంలో కర్ణాటాంధ్ర దేశాలు కలిసే ప్రదేశంలో తుంగభద్ర నదీ తీరంలో ఉంది. అంగ రంగ భోగాలతో తులతూగిన ఈ విజయనగర సామ్రాజ్యం క్రీ, శ, 1565వ సంవత్సరంలో తాళికోట యుద్ధంతో అంతరించింది,

4-3-1 కలశాపురం హనుమంతుడు : హంపిలో మాల్యవంతమునకెదురుగా నున్న కొండల యుపత్యకయందు ఒక మంచి చక్కని హనుమద్విగ్రహమున్నది గుడి చిన్నదైనా మూర్తి పెద్దది. సుమారు 10 అ. ఎత్తు కళసాపురమాంజనేయులు అని నేటి వ్యవహారము కళసాపురం అనే గ్రామం ఆ దేవళం చుట్టుప్రక్కలనే ఉండినదంటారు. [రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ, తా. ప. భా. వి పీఠిక, పుట 9] ఈ గ్రామమందలి ఆంజనేయ స్వామిని తాళ్ళపాక అన్నమయ్య భక్తితో కీర్తించాడు. పాడిన కీర్తనలన్నీ అధ్యాత్మిక కీర్తనలే. స్వామిని 13 కీర్తనల్లో కీర్తించాడు84.

హెంకిపు కలశాపుర హనుమంతుడు
వేంకటరమణుని వేడుక బంటు 1-279

4 - 3 - 2 మతంగాద్రి పెద్ద హనుమంతుడు : బళ్ళారి జిల్లా హొస్పేట తాలూకాలోని గ్రామం హంపి ప్రాంతం. ఇది హుబ్లీ-గుంతకల్లు రైలు మార్గంలోని హొస్పేటకు 10 కి. మీ. దూరంలో ఉంది.

స్థలపురాణం-స్థానిక కథలు : శ్రీరామచంద్రుడు లంకకు వెళుతూ వదలిన మాల్యవంత పర్వతం ఉంది. దానిపై శ్రీరామాలయం నిర్మించబడింది. దీని సమీపంలోనే మతంగ పర్వతం ఉంది. విజయనగరంలో మాల్యవంత మతంగ పర్వతాలు ఉన్నాయి. వీటిలో మతంగ పర్వత బిలంలో ఉన్న హనుమంతుని పెద్ద హనుమంతుడు అంటారు. అన్నమయ్య మతంగాద్రి హనుమంతుని—

పంతగాడు మిక్కిలినీ పవనజుడు
రంతుకెక్కె మతంగా పర్వత పవనజుడు

ఈ స్వామిని విజయనగరంలోని పెద్ద హనుమంతునిగా కూడా కీర్తించాడు. ఈ స్వామిపై 3 కీర్తనలు పాడాడు[85].

వీడిగో నిలుచున్నాడు విజయనగరములోన
వేడుకొన్న ప్రతాపాన పెద్ద హనుమంతుడు 9-230

4-3-3 మతంగాద్రి వేంకటేశ్వరుడు : మతంగ పర్వతం మాల్యవంత పర్వతం వీటి మధ్య భాగంలో శ్రీ వేంకటేశ్వరుడున్నాడు విజయనగరంలోని కోనేటి వేంకటేశ్వరుడు ఈ మూర్తి అభిన్నులు. అన్నమయ్య ఈ స్వామిని—

మతంగ పర్వతము మాల్యవంతము నడుమ
సతమై శ్రీవేంకటేశ్వరుడున్నవాడు
శరణన్నవారికి చనవిచ్చి రక్షించి
గరిమ బూజించు వారిగరుణ జూచి
పరిపూర్ణుడగు తుంగభద్ర తటమునందు
విరివిగొన్నవాడు శ్రీవేంకటేశ్వరుడు 10-167

4-3-4 విజయనగరం వైష్ణవాలయాలు: విజయనగరం బళ్ళారి జిల్లా హొస్పేట తాలూకాలోని గ్రామం. ఇది హుబ్లి-గుంతకల్లు రైలు మార్గంలోని హొస్పేట రైల్వేస్టేషనుకు 7 మైళ్ళ దూరంలో ఉంది.

స్థలపురాణం స్థానిక కథలు: విజయనగరానికి హంపిక్షేత్రం, విద్యానగరం, విజయనగరం అని నామాంతరాలు. విజయనగర సామ్రాజ్యానికి రాజధాని నగరం. హంపి స్థాపన గురించి అక్కడి ప్రజలు అద్భుతంగా చెప్పే కథ. హరిహరరాయ,

బుక్కరాయలలో, ఒకరు మంత్రి, ఒకరు సేనాధిపతి. పాదుషా ఢిల్లీ వెళ్ళేటప్పుడు ఆ అన్నదమ్ముల్ని జమీనుగా ఉంచుకొన్నాడు. యుద్ధాల్లో తనకు అయిన ఖర్చును అంతా ఇస్తే వారికి వదలివేస్తానన్నాడు. తెలుగువారు డబ్బు ఇవ్వలేదు. లాభం లేక పాదుషా వాళ్ళను విడిచి వెళ్ళిపోయాడు. తరువాత అన్నదమ్ములు అవమానంతో అడవులలో తిరుగాడుతూ ఉండగా వారిని విద్యారణ్య స్వామివారు చూచి రాజ లక్షణాలు గ్రహించాడు. హంపిలో వారిని ప్రభువులుగా నియమించాడని ఈ స్థానిక కథవల్ల తెలుస్తుంది. విద్యారణ్యస్వామి దీన్ని నిర్మించడంవల్ల విద్యానగరం అని పేరు వచ్చిందని మరో కథ. స్థానికుల కథలవల్ల పరంపరాగత వృత్తాన్నిబట్టి ఇది రామాయణ కాలంనాటి కిష్కింధ అనికూడా అంటారు. మతంగ పర్వతం ఋష్యమూకం మాల్యవంతం అనేవి ఇక్కడి పేర్లు. ఈ అభిప్రాయానికి సాక్ష్యాలు. ఈ విజయనగరం క్రీ. శ. 1336లో స్థాపింపబడింది. క్రీ. శ. 1565 సంవత్సరం తల్లికోట యుద్ధంతో అంతరించిపోయింది. విశాలమయిన వీధులు, చక్కటి సౌధాలు సమీపంలోనే తుంగభద్ర నది నిర్మల వాతావరణం గల ప్రదేశం ఇది. విజయ నగరంలో ఎన్నో ఆలయాలు వెలిశాయి. వాటిలో విఠలేశ్వరుడు, హజార రామాలయం. కోనేటి వెంకటేశ్వరుడు[?], నృసింహస్వామి పెద్ద హనుమంతుడు, బాల కృష్ణుని ఆలయాలు ముఖ్యమైనవి,

4-3-5 విజయనగరం విఠలేశ్వరుడు: విజయనగరంలో ఎన్నో దేవాలయాలున్నా అన్నమయ్య విఠలుణ్ణి స్వాభిమానంతో కీర్తింటాడు. కన్నడిగులకు ముఖ్యంగా హరిదాసులకు ముఖ్య దైవం విఠలేశ్వరుడు. పాలకులు కన్నడ ప్రభువులు కావడం వల్ల, విస్తృత వైష్ణవానికి అన్నమయ్య ప్రయత్నించేవాడు కావడంవల్ల, విఠలుణ్ణి 31 సంకీర్తనల్లో స్తుతించాడు,

విజయనగరములో వీధుల వీథులవెంట
భుజమరికల తోడ బొద్దుపుచ్చేవో 14-40
తుంగభద్ర యేటికాడ తోరమైన కొండనీడ
రంగుమీరి పైడిగోడ రాతిమేడ 4-26

ఊరు పేరు స్పష్టంగాలేని సంకీర్తనలు కొన్ని ఉన్నాయి, అవి విజయనగర విఠలుడు కావచ్చు లేదా మరే విఠలుడయినా కావచ్చు.

ఎంత భాగ్యవంతులమో యీతని బొడగంటిమి
చెంతనుండి మమ్మునేలే శ్రీ విట్టలేశుడు 11-1-212

శాసనాలతో ఆలయ విశేషాలు; క్రీ. శ. 1515వ సంవత్సరంలో కృష్ణరాయ మహారాయలు హంపిలోని విఠల దేవునికి నూరు స్తంభాల మంటపం కట్టించాడు[86]. 1561లో సదాశివరాయలు విజయనగర రాజ్యమేలే ఓబుళరాజుగారి కుమారుడు శ్రీరంగరాజు వ్యవసాయ యోగ్యమైన భూమినుండి వచ్చే సంవత్సర ఆదాయంలో ఒక గట్టి వరాహ విఠలేశ్వరస్వామికి ప్రథమ ఏకాదశి పుణ్యకాలంలో సమర్పించాడు[87] కృష్ణరాయల కాలంనాటి 1513వ శాసనంలో విఠలదేవరు అని, 1530 నాటి శాసనంలో శ్రీవిఠలేశ్వర దేవరిగె శ్రీవిఠలదేవర భాండారక్కె అని, 1552 నాటి శాసనంలో చాలా స్పష్టంగా ఈ ప్రథమ ద్వాదశి పుణ్యకాలదరు తుంగభద్రా తీరదలి విఠలేశ్వర సన్నిధియలూ అని 1560 నాటి శాసనంలో శ్రీవిఠలదేవరకు విఠలేశ్వర్లు అని విఠలుణ్ణి అనేక పేర్లతో ప్రస్తావించడం కనిపిస్తుంది. రాయల కాలంలో విఠలారాధనకు విఠలాలయాలకు, వ్యాప్తి ఎక్కువ కనిపించినా, అంతకు పూర్వమే విజయనగరంలో 'విఠల ఆరాధనకు ప్రాముఖ్యమున్నట్లు సంకీర్తనవల్ల తెలుస్తున్నది. అన్నమయ్య విఠలుణ్ణి వేంకటేశ్వరాత్మకంగా కీర్తించి భక్తి మతాన్ని విస్తృత పరచాడు.

ఎలమి వేంకటేశుడితడే పదారు వేల
చెలులతో గూడినాడు శ్రీవిట్టలేశుడు
బల్లిదపు శ్రీవేంకటపతి పై పాండురంగాన
చల్లగా నెలకొంటివి జయవిఠలేశ్వరా 10-171
వెన్నతో శ్రీ వేంకటాద్రి విట్టలేశా నీవు 26-449

ఇంతే కాకుండా చిందులు తొక్కుతూ ఆడే విఠల భజనలను తనివితీరా కీర్తనల్లో వర్ణించాడు.

ఎందరి వలపించెనో యింట నింట
చిందుల పాటలు వింట పిరులు చేకొంట
తుంగభద్ర యేటికాడ తోయము కొండనీడ
రంగుమీరి పైకి గోడ రాతిమేడ
అంగడినున్నాడు చూడనదినో పెడతల
చంగుల పించెపు గూడ చుట్టు బాగతోడ 4-26

విజయనగరంలో విఠలునికి జరిగే మోహినీ రూపం పర్వదినం ఊరేగింపుల్ని ఉట్ల పండుగను, రథోత్సవాన్ని కీర్తనల్లో పేర్కొన్నాడు.

పాయపువాడు దానె పసిబాలుడు దానె
బాయల సన్నలచేత చనవిచ్చీనిపుడు
వేడుకకాడై యిదివో విఠలుడు వీధులను
వాడిక వలపు చల్ల వనితలపై
కోడెన నావుల గాచే గొల్లెతల యిండ్లను
వోడక వెన్నెల బాల నోలలాడే నిపుడు
సంగడి తేరులమీద సత్యభామ రుక్మిణుల
చెంగట సేసలు వెట్టే శ్రీకృష్ణుడు
ముందిట వ్రేపల్లెలో ముద్దులు గురియుచును
సింగారపుటుట్లకు చేయి చాచీ నిపుడు
అందపు మేడలెక్కి అష్ట మహిషులతోడ
విందుల మోవి యిచ్చి శ్రీ వేంకటేశుడు
యెందును తుంగభద్ర యేటివరి గూడియాడి
సందడి రతుల చేత పమకూడి నిపుడు 19-269

అదిగో విజయనగరమందు వాడవాడల
వెదజల్లె వరముల విఠలుడు
ఉదటు వెంకటాద్రినుండి వచ్చి గుడిలోన
సదన రుక్మిణి దామనదె విట్టలుడు 3-229

4-3-6 విజయనగరం శ్రీరామచంద్రుడు: విజయనగరం విశాలమైన నగరం. అందులో మూడు రామాలయాలున్నాయి. హజార రామాలయం, పట్టాభి రామాలయం, కోదండ రామాలయం. వీటిలో హజార రామాలయం ముఖ్యమైనది. హజార రామాలయం రాజదర్బారు సమీపంలో ఉంది హజారు అంటే 10 వందలు దీనికి సంబంధించి ఒక కథ ఉంది ఈ దేవాలయంలో గోడల మీద రామాయణ కథ సంపూర్ణంగా విగ్రహాల రూపంలో చిత్రింపబడింది వేయి ఘట్టాలతో ఇది పూర్తి చేయబడిందని అంటారు అంచేత దీనికి హజార రామాలయం అనే పేరు వచ్చింది. ఈ ఆలయంలోని స్వామి శ్రీరామచంద్రుడు ఈ ఆలయంలోని శిల్పకళా నైపుణ్యం వర్ణింపనలవి కానిది. ఒక నల్లరాతి స్తంభంపై చెక్కబడిన విగ్రహాల సొంపు, పనితనం, సౌకుమార్యం నీలంపు తునులు చూడవలసిందేగాని వాటిని వర్ణించడం వీలుకాదు ఈ దేవాలయం మధ్య భాగంతో ఇలాంటివి నాలుగు స్తంభాలున్నాయి ఈ శిల్పాలు శిల్పకళతో చెలగాటమాడినట్లుగా తమ పనితనం

చూపించారు. తాళ్ళపాక అన్నమయ్య తన క్షేత్ర పర్యటనలో ఈ స్వామిని దర్శించి నాలుగు కీర్తనలు పాడాడు[88].

రాముడు లోకాభిరాముడు
ఆముక విజయనగరమందు నున్నవాడు 8-233

4-3-7 విజయనగరం శ్రీకృష్ణుడు : శ్రీకృష్ణదేవరాయలు క్రీ. శ. 1514లో ఉదయగిరి దుర్గాన్ని జయించాడు తిరుగు ప్రయాణంలో ఒక బాలకృష్ణ విగ్రహం తెచ్చినట్లు శాసనాలవల్ల తెలుస్తుంది. కాని కాలాన్ని బట్టి చూస్తే అన్నమయ్య కీర్తించిన బాలకృష్ణుడు వేరు. కృష్ణరాయలు ఉదయగిరి నుండి తెచ్చిన బాలకృష్ణుడు వేరు. అన్నమయ్య క్రీ. శ. 1408-1503 ప్రాంతంవాడు కృష్ణరాయలు తెచ్చిన బాలకృష్ణ విగ్రహం క్రీ. శ. 1514 సంవత్సరం అన్నమాచార్యులు తరువాత ఈ విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. కాబట్టి అన్నమయ్య కాలంనాటికే తుంగభద్రా నదీ తీరంలో బాలకృష్ణుని ఆలయం ఉంటుందని నా యూహ. ఈ స్వామిని తాళ్ళపాక అన్నమయ్య మూడు శృంగార కీర్తనల్లో వర్ణించాడు[89].

పడుచు జేతలు గావు బాలగృష్ణుడు
తొడికి మోవిపంటికె దుండగపు గృష్ణుడు 17-121

వేడుక కాడు గదమ్మ విజయనగరములోన
వేడెవెట్టీ సతులను వెన్నముద్ద కృష్ణుడు 20-194

4-3-8 విజయనగరం నృసింహుడు : విజయనగరంలో తుంగభద్రా నదీ తీరంలో హంపి శిథిలాలయాలున్నాయి. ఇందులో హజార రామాలయం ఒకటి. దీనికి పశ్చిమంగా 22 అడుగుల ఎత్తయిన ఏకాంతపు రాతి విగ్రహం ఉంది. ఈ స్వామిని సుగ్రీవ నృసింహమూర్తి అంటారు. అన్నమాచార్యుల కీర్తనల్లో విస్తృతంగా కనిపించే మూర్తి సుగ్రీవ నరసింహమూర్తి. ఈ మూర్తి సుగ్రీవ ప్రతిష్ఠ నారసింహుడు కావచ్చునని శ్రీ రాళ్ళపల్లివారి అభిప్రాయం. ఈ సుగ్రీవ నరసింహమూర్తినే అన్నమయ్య—

"సులభుడై వున్నాడు సుగ్రీవ నారసింహుడు
నెలకొన్న దాసులకు విధానము వీడే
తుంగభద్రా తటమున తోడపై నిందరితోడ
చలువ బండల మీద చక్కని కాంతల చెంత
అలరని వీరనరహరి వీడె 11-1-217

సులభు డీతడి:వో సుగ్రీవ నారసింహుడు
చెలగి మొక్కులు మొక్కి సేవించరో
ఓలి తుంగభద్ర కా నుండి శ్రీ వేంకటాద్రిని
లీలతో బ్రహ్మాదుని కేలి కైనవాడు 10-275

4 - 4 అనిశ్చిత ప్రదేశాలు-ఆలయాలు : తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తన రాశిలో కీర్తింపబడి ఇదమిద్దంగా గుర్తు పట్టడానికి వీలులేని ప్రదేశాలు, ఆలయాలు ఈ విభాగంలో చేరుతాయి. కొన్నిచోట్ల ఊర్ల పేరు సమానమైనా, ఆయా గ్రామాలకు వెళ్ళి చూచినపుడు అన్నమయ్య కీర్తించిన ఆలయాలు లేకపోవడం స్పష్టమయింది. బహుశః ఊర్ల పేర్లు మారడమో లేక అన్నమయ్య కాలంనాటి ఆలయాలు నష్టం కావడమో జరిగి ఉండవచ్చు. అన్నమయ్య సంకీర్తన రాశిలో నా ఎరుకకు వచ్చిన అటువంటి ప్రదేశాలలోని ఆలయాలు— కనకగిరి, చింతనూరు, పెండాతుకూరు, తిరుపట్ల, దాసరపల్లె, దేవులచెరువు, బొమ్మిరెడ్డిపెల్ల, భూపతిచెరువు, నెల్లూరు.

4 - 4 - 1 కనకగిరి-నారసింహుడు : తాళ్ళపాక అన్నమయ్య ఈ కనకగిరి నరసింహునిపై రెండు శృంగార సంకీర్తనలు రచించి గానం చేశాడు. ఈ కనకగిరి ఏ ప్రాంతంలో ఉందో తెలియడంలేదు. కాని వేటూరి ఆనందమూర్తిగారు రాయచోటి సమీపంలోని కనగగిరి అయి వుండవచ్చునన్నారు. కానీరాయచోటి సమీపంలో కనకగిరి లేదు. నెల్లూరు జిల్లాలో కనిగిరి ఉంది కనిగిరి అన్నా కనకగిరి అన్నా అర్థం ఒకటే అయితే ఇక్కడ నరసింహాలయం లేదు. ఇక్కడ మార్తాండేశ్వర, రామాలయం, కన్యకాపరమేశ్వరి, శివ, ఆంజనేయ, అంకాళమ్మ ఆలయాలున్నాయి కాని నరసింహాలయం లేదు. బహుశః అన్నమయ్య కాలం నాటికి రాయచోటిలో నరసిసింహాలయం ఉండి శిథిలమై యుండవచ్చునని నాయూహ.

వంటున గనకగిరి నారసింహా
వెంటవెంట నాకు గానే వేడుక పడేవు 31-159
రాగదే బూతండిదె రసికుండగు కేలవాడి
కౌగిట రమణితోడి కనకగిరి వాసి
అదిగదే వసంతంబులాడి గూడి
కదలుంగనుంగవల చక్కని సతులతో
వెదకిపైకుంకుమలు వేసి రాశి
వుదుట చనుదోయి పైనొదిగి వొదిగి 3-14

4-4-2 చింతనూరు శ్రీవేంకటేశ్వరుడు : ఈ గ్రామం ఎక్కడిదో తెలియడం బహుశః ఇది రాయలసీమ జిల్లాలోని గ్రామం కావచ్చు. ఇక్కడ వెలసిన స్వామి శ్రీ వేంకటేశ్వరుడు అన్నమయ్య ఈ స్వామిని దర్శించి ఒక శృంగార కీర్తన పాడాడు.

తమకమేలే యింకను నీతలంపు తండెలుంగు
సమ ఖమందు నేడు నీచలము లెల్లం దీరిని
చింతనూరిలోన నీకుంజెయివానినితండు
మఁదెమేళమేలె వాని మానలేవు నీవు
కందువలర నగుతా యిట్టె కనకరాయండిపుడు
విందువలె నేయుచసె శ్రీ వేంకటేశండితడు 3-66

4-4-3 బండాతుకూరు జనార్ధనుడు : రాయలసీమ జిల్లాలో బండాతుకూరు అనే ప్రదేశంలేదు కాని ఈ బండాతుకూరు ఎక్కడ ఉందో తెలియడంలేదు. ఈ ఊరిలో నెలకొన్న స్వామి జనార్ధనుడు. తాళ్ళపాక అన్నమయ్య ఈ జనార్ధనుని ఒక శృంగార కీర్తనలో కీర్తించాడు.

ఏకతపు వేళ మీరెవ్వరు బోకురమ్మా
చీకాకు నెరులతో సిగ్గువడివాడే
తెల్లని కన్నుల మోము శేటలలో నోలలాడి
వెల్లవిరి నిందిరను వేడుక గూడి
చల్లగా బండాతుకూరి జనార్ధనుడై
యెల్లగా శ్రీ వేంకటేశుడో వాయవాడే 30-157

4-4-4 తిరుపట్ల మదనగోపాలుడు : చిత్తూరు జిల్లాలో పుదిపట్ల, వెల్లిపట్ల మొదలయిన ఊళ్ళు ఉన్నాయి కాని తిరుపట్ల లేదు ఇతర రాయలసీమ జిల్లాలలోను లేదు. తిరుపట్లలో నెలకొన్న స్వామి మదనగోపాలుడు. ఈ స్వామిని దర్శించి అన్నమయ్య ఒక జోలపాట పాడాడు.

జోవచ్యుతానంద జోజో ముకుంద
రావె పరమానంద రామగోవింద
అంగజుని గన్న మాయన్న యిటురారా
బంగారు గిన్నెలో బాలు పోసేరా
దొంగ నీవని సతులు పొంగుచున్నారా

ముంగిట నాడారా మోహనాకారా
గోవర్ధనం బెల్ల గొడుగుగాబట్టి
కావరమ్మున నున్న కంసులడ గొట్టి
నీవు మధురాపురమునిల జేపట్టి
ఠీవితో నేలిన దేవకి పట్టి
అంనగా తాళ్ళపాకన్నమయ్య బాల
శృంగార రచనగా జెప్పె నీ జోల
సంగతిగ సకల సంపదలు నీవేళ
మంగళము తిరుపట్ల మదనగోపాల
[అన్నమాచార్య చరిత్ర పీఠిక, పుట 61]

ఈ తిరుపట్ల గ్రామం గురించి ఇతర విశేషాలు లభించడం లేదు.

4-4-5 దాసరిపల్లె రఘురాముడు : ఈ పేరుతో ఉన్న గ్రామం కడప జిల్లా జమ్మలమడుగు. కమలాపురం మండలాలలో ఉన్నాయి కోలారు సమీపంలో దాసరిహల్లి ఉంది. కాని ఈ రెండు ఊర్లలోను రఘురాముని ఆలయం లేదు అన్నమయ్య దర్శించిన దాసరిపల్లె ఎక్కడ ఉందో తెలియదు అన్నమయ్య ఈ స్వామిని దర్శించి ఒక అధ్యాత్మ సంకీర్తన పాడాడు.

సీతారమణ వో శ్రీరామచంద్ర దా
దాత లక్ష్మణుడదే తగురామచంద్ర ॥పల్లవి॥
చెలువపు సింగారాల శ్రీరామచంద్ర నీ
సెలవుల నవ్వుగారీ శ్రీరామచంద్ర
చెలగీ చెక్కుల గళ శ్రీరామచంద్ర
మొలచె మోహనము నీమోమున రా. చంద్ర ।సీతా।
చిక్కని మురిపెముర శ్రీరామచంద
చిక్కులేను పెద్దకొప్పు శ్రీరామచంద్ర
చిక్కె నీచే మదనుడు శ్రీరామచంద్ర
చొక్కపు నున్నని మేని సొంపు రామచంద్ర
చేవదేరిన సిగ్గుల శ్రీరామచంద్ర
శ్రీ వేంకటాద్రి మీది శ్రీరామచంద్ర
యీవల దాసరిపల్లె నిరువుకొని మా
సేవకుల మమ్మునేలే శ్రీరామచంద్ర 8-157

4-4-6 దేవుల్చెరువు శ్రీవేంకటేశ్వరుడు : చిత్తూరు జిల్లాలో ములకల చెరువు ఒక మండల కేంద్రం ఈ మండలంలోని గ్రామం. దేవుల్చెరువు. ఇది తిరుపతి-గుంతకల్లు రైలు మార్గంలోని బత్తులాపురం రైల్వే స్టేషనుకు 5 కి. మీ. దూరంలో ఉంది

స్థానిక కథలు : పూర్వం ఈ ప్రాంతం పాళెగాళ్ళకు కేంద్రం ఈ ప్రాంతంలో అనేక దేవాలయాలుండేవి. సమీపంలో పెద్ద చెరువు ఉంది. చెరువు సమీపంలో అనేక దేవాలయాలు ఉండడంవల్ల దీనికి దేవుళ్ళ చెరువు అని పేరు. ప్రస్తుతం ఈ ఊర్లో నాలుగు ఆలయాలున్నాయి అవి రామాలయం, ఆంజనేయ గుడి, ఈశ్వరుని గుడి, గంగమ్మ గుడి. ఈ ఆలయాలు ఊర్లో అక్కడక్కడ ఉన్నాయి. కానీ వెంకటేశ్వర ఆలయం లేదు అయితే గ్రామ నామం దేవుళ్ళ చెరువు అనడం బట్టి, ఇప్పటికీ నాలుగు ఆలయాలు ఒకే ఊళ్ళో ఉండడంబట్టి, పూర్వం ఇక్కడ వెంకటేశ్వర ఆలయం ఉండి, ఏ కారణం వల్లనో శిథిలమై ఉండవచ్చు. చిత్తూరు, కడప జిల్లాలలో దేవుల చెరువు అనే గ్రామం లేదు కాబట్టి బహుశః అన్నమయ్య కీర్తించిన దేవుల చెరువు తిరువేంకటేశుడిక్కడివాడేనని నాయూహ.

అన్నమయ్య కీర్తించిన దేవులచెరువు వెంకటేశ్వరుడు : ఈ స్వామిని దర్శించి అన్నమయ్య ఒక శృంగార కీర్తన పాడాడు.

ఏమంక నేరిచితివో యింతేసి నీవు
దేవుల చెరువు యేలే తిరు వేంకటేశా 29-217

4-4-7 బొమ్మిరెడ్డిచెర్ల నారసింహుడు : ఈ గ్రామం ఎక్కడిదో తెలియదు. బహుశః ఇది కడప మండలంలోనిది కావచ్చు. ఇంకను పరిశీలించవలసిన విషయం ఈ ఊరిలో వెలసిన స్వామి నారసింహుడు. అతడు ప్రహ్లాద వరదుడు. ఈ స్వామికి జరిగే 'కొలువు ను అన్నమయ్య—

కొమ్మలాల యిదె మంచి కొలువు వేళ
చిమ్ముచు చిన్నపాలెల్ల జేయరే యిపుడు
భామ దొడపై నిడుక ప్రహ్లాద వరదుడు
ఆముకొని సరసములాడుచున్నాడు
దోమటి వలపులను తొప్పదోగి చెమటల
ఆమని వేడుక నోలలాడుచున్నాడు
చెలి విడెమియ్యగాను శ్రీనారసింహుడు

సఖియవలక ఖకఖక నవ్వుచున్నాడు
పులకల జొంపముల పువ్వుదండల తోడ
వెలరేగి నుబ్బికలు సేయుచున్నాడు
పొందిలకిమ్మ తోడ బొమ్మిరెడ్డిచెర్లహరి
యిందరి శ్రీవేంకటేశుడేలుచున్నాడు
సుందడిరతుల జొక్కి జవ్వన మదము మించె
మందె మేళము సేసుక మన్నింపుచున్నాడు 13.449

4.4.8 భూపతి చెరువు: భూపతి చెరువు అనేది గ్రామ నామం కాదు. ఇది చెరువు అయి ఉంటుంది ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నో నదులు, చెరువులు ఉన్నాయి. అయితే భూపతి చెరువు అనేది ఏ మారుమూల పల్లెలోనో ఉండి ఉంటుంది అయితే అన్నమయ్య కాలంలో ఉండి ప్రస్తుతం లేకుండాపోయి ఉండవచ్చు. కాని శ్రీ గౌరిపెద్ది రామసుబ్బన్నగారు— "చెరువు అంటే కోనేరు అనే అర్థం ఉంది కోన్ అంటే తమిళంలో ప్రభువు అని అర్థం. కోన్ + ఏరు = కోనేరు—స్వామి పుష్కరిణి" అన్నారు. ఈ భూపతి చెరువు శ్రీ వేంకటేశ్వరునిపై ఎనిమిది కీర్తనలు పాడాడు[90].

త్రిజగములు నేలిన తిరువేంకటేశుండ
భజన నిలిచితి భూపతి చెరువుకాడను 4-49

4 - 4 - 9 నెల్లూరు వేంకటేశ్వరుడు: ఆంధ్ర రాష్ట్రంలో నెల్లూరు ఒక జిల్లా కేంద్రం. అన్నమయ్య నెల్లూరులోని శ్రీ వేంకటేశ్వరునిపై ఒక శృంగార కీర్తన పాడాడు. అయితే నెల్లూరులో శ్రీరంగనాయకుల స్వామి ఆలయం ఉంది కాని శ్రీ వేంకటేశ్వర ఆలయం లేదు. అన్నమయ్య దర్శించిన నెల్లూరు అదేనో కాదో స్పష్టంగా చెప్పలేం

చెప్పరాదు నీ కిగ్గరి తనము
ముప్పిరి గొంటె మోపెను గాదా
గారవించి రతింగాలు చాచితె
నేరము యిది నీవు సేవు గాక
యీరతి శ్రీ వేంకటేశ నెల్లూరిలో
కోరిన సతులు కోట్లుగారా 3-92

4 - 5 అన్నమయ్య సంకీర్తనలలో కొన్ని భౌగోళిక ప్రదేశాలు: తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలలో ఆలయ మూర్తులేగాక మరి కొన్ని ఆంధ్ర దేశపు

భూభాగాల పేర్లుకూడా కనిపిస్తున్నాయి. అయితే అవి చాలవరకు ఆలయ పరిసరాలే కావడం గమనించదగ్గ అంశం. ఈ ప్రదేశాలు రెండు రకాలు. 1. తిరుమల పరిసరాలు, 2. కడప కనుమలు.

**తిరుమల పరిసరాలు :** తిరుమల పరిసరాలలో కనిపించే పల్లవిరాయని మటం, ఏట్లపేడ, అవ్వచరి, మోకాళ్ళ ముడుపు, పూలతోటలు, వనాలు, గోపురాలు, పాపవినాశనం, ఆకాశగంగ, పెద్దయెక్కుడు, కిక్కిరిసి పండిన మహా వృక్షాల్ని అన్నమయ్య —

అదె చూడు తిరు వెంకటాద్రి నాలుగు యుగము
లందు వెలుగొంది ప్రభ మీరగాను 5-130

అనే కీర్తనలో వర్ణించాడు. ఇవేగాక తిరుమల యాత్ర ఆనాటి యాత్రికులకెంత హాయి గొలిపేదో —

తోరణములే త్రోవెల్లా
మూరట బారట ముంచిన లతల
కూరిమి మటములు గోపురంబులు
తేరు గడపలే తెరువెల్లా
కోరిన పండ్లు గురవిసేటి తరువులు
తోరము లైన వెదురు జొంపములు
ఆటలు దిరుపులు నందపుటురుపులు
పాటలు వన వైభవ మెల్లా
కూటువ నెమిళ్ళ కోవిల గుంపులు
పేటల దేటల పెను గూటములును
వింజామరలును విసనకఱ్ఱలును
గొంజగొడుగులే కొండెల్లా
అంజనగిరి రాయడు వేంకటపతి
సంజీవని పరుసల కొదవగను 11-3-52

అనే కీర్తనవల్ల స్పష్టం. అన్నమయ్య కీర్తనల్లో 'తిరుమల కొండ'ల ప్రసక్తి సామూహికంగాను, విడివిడిగాను ఉంది.

కట్టెదుర వైకుంఠము కాణాచయిన కొండ
తెట్టెలాయ మహిమలే తిరుమల కొండ 9-182

కొండలెక్కి దాటువాడు కొండ మోచునట్టివాడు
కొండవలె నెలవుగా గైకొన్నవాడు
కొండొక ప్రాయపువాడు గుబ్బరైన తిరుమల
కొండమీద నెలకొన్న కోనేటివాడు 3-654

దండగాక దిరుమల కొండ యెక్కి సుజ్ఞానులు
పండిన మనసుతోడ బత్తిసేసి, 7-32

అంజనగిరి : మిసిమి నంజనగిరి మీద వసంత వేళను
వెసగల్ప వృక్షము విరుల్చినట్లు 19-107

ఉర్వి దపసులే తరువులై నిలిచిన కొండ
పూర్వటంజనాద్రి యీ పొడవాటి కొండ 9-182

శేషాద్రి : గాదిలి బ్రహ్మది లోకముల కొసల కొండ
శ్రీదేవుడుండేటి శేషాద్రి యీ కొండ 9-182

వెంగట నల్లదివో శేషాచలము
నింగినున్న దేవతల నిజ వాసము 5-23

వెంకటాద్రి : అతడు పూర్వాద్రి మీద నమరె నిందరు జూడ
నీతడు శ్రీ వెంకటాద్రి నిరవైనవాడు 8-114

అహోబల గిరులు : తిరుమల కొండలలో గరుడాద్రి వేదాద్రి అనే పేర్లు ఉన్నటే అహోబల కొండలలో కూడా ఈ పేర్లున్నాయి.

అహోబలాద్రి : అచ్చలపు బ్రహ్మాండ మదినీ పెద్ద గుహ
చెచ్చెర నహోబలాద్రి సింహాసనము 8-154

గరుడాద్రి : కంటిమి నేఁడిదె గరుడాచలపతి
యింటి వేలుపగు యీశ్వరుడితడు
శ్రీ నరసింహము చిన్మయ కాంతుడు 11-1-209

వేదాద్రి : కొండలే పీటలుగా గూచున్నారెదురుబడి
నుండనే నారసింహుడు నాదిలక్ష్మియు
వెండి బైడి నిండుకొన్న వేదాద్రి గరుడాద్రుల
పెండిలాడే రిద్దరును ప్రియముల జూడరే 24-436

కనుములు : అన్నమయ్య కడప మండలానికి చెందినవాడు. ఎంతయినా ఎవరికి అయినా పుట్టిన ఊరిపై, మండలంపై మమకారం సహజం. అదీగాక కడప మండలంలో ఎన్నో కనుమలున్నాయి వానిని అన్నమయ్య మధుర భక్తికి సమన్వయిస్తూ వర్ణించాడు.


సొంపుల నీ వదనపు సోమశిల కనుమ
యింపులెల్ల జేకొనగ నిల్లు నీపతికి
కలికి నీపిఱుదనే గద్దెరాతి కనుమ
మొలనూళ్ళతలనే ముంచుకొన్నది
కలయ బోక ముడినే కట్లువడ్డది
అలరు విలుతు దాడికడ్డము నీపతికి
ఇదివో నీకెమ్మోవి యెఱ్ఱశిల కనుమ
కదిసి లేజిగురుల గప్పుకొన్నది
వదల కింతకు దలవాకిలైనది
మదనుని బారికి మాటువో నీపతికి
కాంత నీ చిత్తమే దొంగల సాని కనుమ
యింతటి వేంకటపతికిరవైనది
పంతపు నీ గుబ్బలే గుబ్బల కొండ కనుమ
మంతనాల కనుమాయ మగువ నీపతికి 12-115

ఈ కీర్తనలో సోమశిల కనుమ, గద్దెరాతి కనుమ, ఎఱ్ఱశిల కనుమ, దొంగలసాని కనుమ, గుబ్బలికొండ కనుమల్ని అన్నమయ్య ప్రస్తావించాడు. ఈ కనుమల్లో ప్రతి కనుమ దగ్గర ఏదో ఒక వైపు వెంకటేశవ ఆలయాలున్నాయి ఈ కనుమల గురించి శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మగారు— "ఈ కనుమలు షట్చక్రాకృతిలో ఉన్నాయి షడ్కోంతర్గతాలని పెద్దలంటారు. సుదర్శన చక్రంలోని షట్కోణాలకు షట్చక్రాలకు, వైష్ణవ మంత్రశాస్త్ర విషయం ఏదైనా సంబంధ సామ్యమున్నదేమో వూహించాలి"[91] అన్నారు ఇవే గాక అన్నమయ్య సంకీర్తనలలో భవనాశి[5-278] తుంగభద్ర[11.1-217] మొదలయిన నదుల పేర్లు పుష్కరిణీ తీర్థం[7-192], భూపతిచెరువు[30-368] మొదలయిన చెరువుల పేర్లు మతంగ పర్వతం[10-273] లాంటి కొండల పేర్లు కూడా కనిపిస్తాయి. అన్నమయ్య సంకీర్తనలన్నీ వెలువడ్డాక, తాళ్ళపాక సాహిత్యంలోని భౌగోళిక ప్రదేశాల గురించి క్షుణ్ణంగా పరిచయం చేయడానికి వీలవుతుంది. వైష్ణవ క్షేత్ర ప్రచారం : కోనేటి తాళ్ళపాకలో అన్నమయ్య


విస్తృత దేశ సంచారం చేశాడన్నమాట వాస్తవం. అయితే ఆ మహా వాగ్గేయకారుడు ఖచ్చితంగా ఏయే ఊర్లు సందర్శించాడో చెప్పడానికి దాఖలాలు లేవు. ప్రధానంగా లభ్యమైన సంకీర్తనలలో ఆంధ్ర ప్రాంత ఆలయాల కీర్తనలే కనిపిస్తాయి. వైష్ణవుడు కావడంవల్ల, కర్ణాటాంధ్ర ప్రాంతంలోని ఏలుబడిలోని వాడు కావడంవల్ల ఈ వాగ్గేయకారుడు 108 దివ్య తిరుపతులను, కర్ణాటాంధ్ర ప్రాంతంలోని వైష్ణవ ఆలయాలను సందర్శించాడు కాని ఎన్నో వేల కీర్తనలు కాలగర్భంలో కలిసి పోవడంవల్ల వాటి ఆచూకీ తెలియడం లేదు. పైగా ముద్రితం కావలసిన మూడు నాలుగు సంపుటాలలో మరికొన్ని క్షేత్రాలు ఉండడానికి వీలుంది. అంతటా వ్యాపించినవాడు విష్ణుదేవుడనే అభిప్రాయంతో అన్ని ప్రదేశాలు తిరిగినవాడు అన్నమయ్య. ఇంక అన్నమయ్య కాలంనాటి వర్ణ వృత్తి విషయాల పరిశీలన అయిదవ ప్రకరణంలో చర్చింపబడుతుంది.

## సంఖ్యా సూచికలు


1 ఖాద్రి స్థల పురాణం
2 South Indian Inscrsptions, Vol XVI-4, page-3
3 " " Vol- XVI 5, page-3
4 " " Vol XVI- 4, page-26
5 " " Vol. XVI 83 page-99
6 " " Vol XVI-89, page-110
7 " " Vol XVI-304 page-311
8 Inscriptions of A. P Vol. II, art I 84, page 8
9 South Inbian Inscriotions, Vol XVI- 93, page 202
10 Inscriptions of A. P. Vol. Part-III-223, page- 83
11 " " Part III-227, page 185
12 " " Part III 229, page-185
13 South Indian Inscriptions. Vol. XVI-144, page-143
14 " " Vol. XVI 224, page-231
15 24-367; 26-50; 29-323; 25-165
16 1-259; 3-94; 5-162; 13 229; 13-455; 13-513; 19-524; 27-370; 31-388.
17 South Indian Inscriptions, Vol. XVI.
18 South Indian Inscriptions' Vol. XVI.




కదిరి – నరసింహస్వామి ఆలయం.



వేయినూతులకోన – నరసింహాలయం




శ్రీ. చెన్న కేశవస్వామి ఆలయం – గండికోట.



శ్రీ రంగనాయకులస్వామి ఆలయం – పులివెందుల





శ్రీ చెన్నకేశవస్వామి ఆలయం – ప్రొద్దుటూరు.



శ్రీ చెన్నకేశవస్వామి ఆలయం – పాలగిరి.


## తిరుమల బ్రహ్మోత్సవ విశేషాలు





శ్రీవారి వసంతోత్సవం

# తిరుమల బ్రహ్మోత్సవ విశేషాలు




పెద్దశేష వాహనము



సింహ వాహనము

# తిరుమల బ్రహ్మోత్సవ విశేషాలు





శ్రీవారి వసంతోత్సవం

# తిరుమల బ్రహ్మోత్సవ విశేషాలు





చిన్న శేషవాహనము



హంస వాహనము

19 " " , Vol. XVI.
20 " " , Vol XVI.
21 8-190, 8-93, 14-80, 31-325, 22-21, 25-490. 25-252, 17-290, 17-45, 17-291, 17-501, 17-245, 3-235, 27-139, 3-236, 24-472, 24-403, 28-123, 20-225, 20-257, 20-449 25-153, 28-108, 3-580, 3-234, 10-209, 19-500, 19-497, 19-458, 19-357, 19-302, 30-396, 13-108, 31-476, 29-326, 25-577, 25-324, 25-133, 17-563
22 10-168, 10-282, 19-329, 25-219, 30-161.
23 South Indian Inscriptions, Vol. XVi-31, page-32,
24 " " Vol. XVI, 40, page-42.
25 " " Vol. XVI-112, page-126
26 " " Vol. XVI-219, page-225
27 Inscriptions of A. P. Cuddapah Dt. P. III, 195, page-156
28 3-237, 19-331, 26-175, 27-436
29 Inscriptions of A. P. Vol. II, Part-I-317, page-150
30 South Indian Inscriptions, Vol. XVI-45 page-48
31 Inscriptions of A. P. Cuddapah Dt, Part-III-45, page-31
32 " " Part III-139, page-111
33 " " Part III-139, page-111
34 " " Part III-141, page-113
35 Inscriptions of Andhra Desa, vol II, part-I-368, page-155
36 " " vol-II-part I-369, page-155
37 10-78 26-157, 27-495.
38 8-179, 13-47, 20-227, 20-229, 20-232, 20-237.
39 11-1-80, 17-385, 27-490, 30-178, 31-131





40 Inscriptions of A. P. Cuddapah Dt, Part-III-109, page-85

41 " " Part III-110, page-86

42 " " Part III-111, page-88

43 " " Part III-112, page-88

44 ఆలయ కళ్యాణ మంటపంలో స్వీయ సేకరణ,

45 17-162, 17-455, 19-342, 27-498, 29-245, 29-554, 31-331.

46 South Indian Inscriptions, Vol. XVI-53.

47 " " Vol. XVI-96.

48 " " Vol. XVI-139.

49 " " Vol XVI-159.

50 " " Vol XVI-165.

51 " " vol XVI-181

52 " " vol, XVI-200

53 " " vol. XVI-260

54 " " Vol. XVI-271

55 " " Vol. XVI-165

56 " " Vol. XVI-188

57 " " Vol. XVI-248

58 " " Vol. XVI-261

59 అహోబలం 65 కీర్తనలు.

60 2-117. 2-125, 2-137, 2-138, 2-236, 5-13, 5-261, 5-278, 6-93, 6-112, 6-228, 7-9, 7-4, 7-44, 7-121, 7-274, 9-217, 9-218, 9-231, 14-141, 14-140, 15-217, 19-206, 19-343 19-471, 19-472, 22-17, 22-314, 22-430, 24-209, 24-436, 25-158, 25-385, 27-202, 27-472, 29-241, 30-482, 31-120, 31-182, 31-183, 31-328, 31-329, 13-495, 24-210, 24-310. 10-175, 10-275, 10-162, 10-140, 10-29, 18-271, 1-85, 1-436, 1-453, 8-151, 8-236, 11-1-171,

11--1-193. 11-1-194, 11-1-202, 11-1-215, 11-1-218, 11-1-229, 111--232, 11-1-136

60 3-562, 3-586, 13-451. 27-205, 25-162,

61 Tirumala Tirupathi Devasthanams Inscriptions Vol. I-40.

62 South Indian Inscription, Vol. XV-50.

63 Epigrapica Indica XIX page-92

64 T. T. D. Inscriptions, Vol. II-83

65 " " Vol. II-108.

66 " " Vol. II-182.

67 " " Vol. III 9.

68 " " Vol III-110.

69 " " vol. II-83

70 " " vol. II-127

71 " " vol. V-29

72 " " Vol. V-153

73 " " Vol. V-159

74 తాళ్ళపాక కవుల పద కవితలు భాషా ప్రయోగ విశేషాలు పుట 230

75 తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలలో ఉత్సవ విశేషాలు, పుట 15

79 శ్రీనివాస మంగాపురం మరియు మన ఆలయముల చరిత్ర, పుట 103

80 T. T. D. Inscriptions, Vol. IV-144.

81 11-1-167, 11-1-164, 11-1-163.

82 32-40, 7-39. 7-19, 6-178, 15-146.

83 10-172, 22-432, 8-235, 30-369, 25-174,

84 1-279, 7-113, 8-144, 8-148, 8-232, 9-13, 9-214, 9-232, 10-155, 10-167, 11-1-172, 11-1-188, 11-1-211.

85 7-116, 10-273, 9-230.

86 South Indian Inscriptions. Vol' XVI-55

87 " " Vol. XVI-257

88 6-219, 10-274, 11-219, 8-233.
89 20-194, 19-216, 17-121.
90 22-432, 31-157, 4-40. 30-368, 20-592, 25-424, 30-489, 25-175.
91 శృంగార సంకీర్తనలు 12 సంపుటం, పుట-40.

## 5 అన్నమయ్య కాలంనాటి వర్ణ వృత్తి వ్యవస్థ

5 - 1 వర్ణ వ్యవస్థ: వర్ణం, కులం, జాతి అనే మాటల్ని నేడు సమానార్థంలో వాడుతున్నాం. కానీ ఈ మాటల మూలార్థాలు వేరు. నిఘంటువుల్లో వీటి అర్థాలిలా ఉన్నాయి.

వర్ణం: అక్షరం, బంగారు, రూపం, బ్రాహ్మణాది[బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర], స్తుతి, యశం, గుణం.

కులం: వంశం, తెగ, ఇల్లు, ఊరు, శరీరం.

జాతి: కులం పుట్టుక, సామాన్యం, ఒక అర్థాలంకారం, పద్యభేదం, 18 జాతులు బ్రాహ్మ, క్షత్రియ, వైశ్య శూద్ర, వ్యావహారక, గోరక్షక, శిల్పక, పంచాణ, కుంభకార, తంతువాయ, క్షౌరక, రజక, వస్త్రచ్ఛేదక, చర్మకార, తిలఘాతలబ్ధక, చండాల, మాతంగ జాతులు.

ఈ వర్ణ, కుల, జాతులనేవి ప్రారంభంలో వ్యక్తులు చేసే వృత్తుల మూలాన ఏర్పడ్డవేగాని. వ్యక్తుల్నిబట్టి ఏర్పడినవి కావు. శ్రీకృష్ణ భగవానుడు

చాతుర్వర్ణ్యం మయాసృష్టం
గుణకర్మ విభాగశః
తస్యకర్తార మపిమాం
విద్ధ్యకర్తార మవ్యయమ్

[శ్రీమద్భగవద్గీత, కర్మయోగం 4-13]

అన్నాడు. ఒకప్పుడు మానవ సమాజాన్ని వారివారి రంగులబట్టి గుర్తించే పద్ధతి ఉండేది. తెల్లవారు, నల్లవారు అనే వ్యవహారం ఇలాంటిదే. ఇలాగే ఆర్యులంటే

పసిమి రంగు కలవారని, ద్రావిడులంటే నల్లవారని వర్గీకరించడం జరిగింది. సజాతీయమైన ప్రాణుల గుంపు జాతి. అలాగే ఒక సాంఘిక ప్రమాణాంశం కులం అవుతుంది. ఒక వర్ణం. ఒక కులం, ఒక జాతి మరొక వర్ణకుల జాతులను అణచడంతో సమాజంలో సమతౌల్యం దెబ్బ తినింది. బౌద్ధులు, వీరశైవులు ఈ అడ్డు గోడలు తొలగించడానికి ఎంతో కృషి చేశారు. కాని విష వృక్షంలాగ ఇది మరల చివురులు తొడుగుతూనే ఉంది ఈ భేదాన్ని రూపు మాపడం కోసం వైష్ణవులు కృషి చేశారు. ప్రత్యేకించి వాగ్గేయకారులు ప్రజల మధ్య తిరుగుతూ, ప్రజల బాణీలో పరమార్థం విశదీకరిస్తూ వచ్చారు.

అన్నమయ్య జాతి, వర్ణ, కుల వాచక గేయాలు వ్రాయడానికి కారణాలు :

అన్నమయ్య కేవలం ఒక్క ప్రాంతంలోనే స్థిరంగా ఉండి జీవితం గడిపిన వాడు కాకపోవడం, విస్తృత దేశ సంచారం చేసినవాడు కావడం, ఆయా ప్రాంతాల్లోని కులాల వాళ్ళలో భక్త్యానురక్తిని పెంపొందించడం భగవంతుడు సర్వాంతర్యామి అని భగవంతునికి కులమత న్యూనతాధిక్యత భేదాలుండవని నిరూపించడం ప్రధానోద్దేశం ఈ కారణంవల్లనే తాళ్ళపాక అన్నమయ్య తన సంకీర్తనల్లో వర్ణ కుల జాతులను పేర్కొన్నా వాటి ని పరమార్థాన్నే ప్రచారం చేశాడు. వర్ణాలకు సంబంధించి అన్నమయ్య అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.

అనాది జీవు డన్నియు గన్నవే
వినోద మిందలి విరతేవలయు

సహజపు వర్ణాశ్రమము లివెల్లా
యిహమున దా ధరించినవే 10-10

వట్టి నటరాజసాలు వర్ణాశ్రమములు 10-235

వర్ణాశ్రమములాల వడి జిత్రగుప్తలాల
వర్ణించి మమ్మిక దడవకురో మీరు 10-229

ఇదే మొత్తముగా 'కులం' గురించిన అన్నమయ్య అభిప్రాయాలు.

## 5-1-1 కులానికి సంబంధించి అన్నమయ్య అభిప్రాయాలు :

కొలిమాలి పున్న వేళ కులము చెడిన వేళ
చెలువడి వారుల చేజిక్కిన వేళ 2-158

పదిలమగు కులము గల ఫలము తా జదువుట
చదివిన ఫలం బర్థసారంబు గనుట 1-236

సతులై సుతులై చలమై కులమై
పతి వైతివి వో బంధమూ 1-238

ఏ కులజుడేమి యెవ్వ'డైన నేమి
ఆకడ నాతడె హరి నెఱిగిన వాడు 1-292

కులమును నీవే గోవిందుడా నా
కలిమియు నీవే కరుణానిధీ 1-385

కులమున జుట్టాలు కోటాన కోట్లు
కలిమి లేమి కొక్కడనే గుఱి
పలు లంపటముల ప్రజలే యిందరు
నిలిచిన చోటికి నొక్కడనే 6-99

కులజుని యింటనుండి కులహీనుని యింట నుండే
యిలలో నెండకు నేమి హీన మయ్యీనా 6 129

ఎక్కువ కులజుడైన హీన కులజుడైన
నిక్క మెఱిగిన మహానిత్యుడే ఘనుడు 11-3-106

పరమగు వేదాంత పఠన దొరకియు సదా
హరి భక్తి లేని సన్యాసికంటె
సరవిమాలిన యంత్య జాతి కులజుడైన
నరసి విష్ణుని వెదకు నాతడే ఘనుడు 11-3-106

గుట్టు నీ పెద్ద తనము కులమెంచి చూచితి నా
అట్టె బ్రహ్మ కులము నీయందు బుట్టెను 10-210

కులమె త కలిగినా కూడించు గర్వంబు 9-83

కులగోత్రంబులు గుణశీలంబులు
తెలియగ గర్వోద్రేకములు 9-176

5-1-2 జాతికి సంబంధించి అన్నమయ్య అభిప్రాయాలు :

తమలో నెవ్వరయినా తమ జాతి
తమనేర్పు ఎక్కుడైడె తోచు తక్కువనరు 8-262

జాతి యిందే దంత్యజాతి యిందేది
జాతులన్నిటా నాత్మ సర్వేశుడు 2-136

జాతి చండాలము తీరు జన్మాంతరములను

ఏతుల కర్మ చండాల మెన్నడూ పోదు 8-130

జాతి భేదములు శరీర గుణములు
జాతి శరీరము తోడనె చెడు 10-144

తగిన జన్మము లింపు తమ చక్కద నా లింపు
జగతి వారికి వారి జాతులింపు 11-1-178

పొంగు నానాజాతి చేత భువన మెట్లానెనో
కంగి లోకమిట్లాయ గలికాల మహిమ 11-1-133

కంతలేని గుడి నొక్క గంపంతయిన జాను
చింతలేని యంబలొక్క చేరడే చాలు
జంతగాని తరుణి యే జాతైన నదెచాలు
చింతలేని సంపదొక్క వీసమే చాలు 11-3-88

పరమగు వేదాంత పఠన దొరకియు సదా
హరిభక్తి లేని సన్యాసి కంటె
సరవి మాలిన యంత్య జాతి కులజుడైన
నరసి విష్ణుని వెదకు వాడే ఘనుడు 11-3-108

చేతనాత్మకుడట శ్రీవేంకటేశ్వరుడు
జాతిలేని జీవునికి స్వతంత్ర మేది 6-72

5 - 1 - 3 సంకీర్తనలలో చాతుర్వర్ణ్య ప్రశంస : బ్రాహ్మణాది చాతుర్వర్ణ్య విధానం ఋగ్వేదంలో పురుష సూక్తంలో కనిపిస్తుంది. ఈ అంశాన్ని అన్నమయ్య

మొగమున బ్రాహ్మలు మొలచిరట ఆమూర్తి
అవయవ రహితులట
తగు బాహువులను రాజులట అతత్వమే
ఎంతగ శూన్యమట
సగటున తొడలను వైశ్యులట ఆ బ్రహ్మము
దేహము బయలట
అగపడి పాదాల శూద్రులట అతని
రూపము లేదట 7-18

అని పలికాడు.

**5-1-4 సంకీర్తనలలో జాతి, కుల వాచక గేయాలు:** జాతులు, వర్ణాలు, కులాలు, వేరయినా అందరిలోను పరమాత్మ ఒక్కడే అనడం కోసం అన్నమయ్య జాతి వర్ణ కుల వాచక గేయాల్ని వ్రాశాడు. చాతుర్వర్ణ్య విధానంలో మొదట 'బ్రాహ్మణ' వర్ణాన్ని చెప్పడం అలవాటు.

**5-1-4-1** బ్రాహ్మణ :

ద్విజాత్యగ్రజన్మ భూదేవ బాడబాః విప్రశ్చ బ్రాహ్మణః
దేహోత్పత్త్యుపనయనాది లక్షణేద్వేజాతి జన్మనీ అన్యేతి ద్విజాతిః

దేహోత్పత్త్యుపనయనాది సంస్కారములనెడు రెండు జన్మములు గలవాడు.

బ్రాహ్మణోముఖే అగ్రేజన్మాస్యేతి అగ్రజన్మా — బ్రహ్మయొక్క ముఖమందు మొదటి జన్మము గలవాడు భువిదీవ్యతి బ్రహ్మవర్చసాభ్యాం ప్రకాశః దివుక్రీడాదౌ- బ్రహ్మ వర్చస్సుచేత భూమియందు ప్రకాశించువాడు బడబాగ్ని రివాతృప్తో బాడబః బడబాగ్నివలె తృప్తి లేనివాడు. బడబా బ్రాహ్మణీ తస్యా అపత్యా మితివా బాడబః బడబ యనగా బ్రాహ్మణ స్త్రీ. దానివలన బుట్టినవాడు. "బడబా కుంభదాస్య శ్వా స్త్రీ విశేషా ద్విజాంగనా" అని రభసుడు. విశేషేణ పాపేభ్యః ఆత్మానం పరంచ పాతీతి విప్రః రక్షణే — తన్నును పరునిని విశేషముగా పాపము నుండి రక్షించు వాడు, బ్రాహ్మణి పరబ్రహ్మణి నిష్ఠావత్త్వాత్ బ్రాహ్మణః — పరబ్రహ్మయందు నిష్ఠ కలవాడు. బ్రహ్మణః కులే భవత్వాద్వా బ్రాహ్మణః — బ్రహ్మ కులమందు బుట్టినవాడు, ఈ బ్రాహ్మణ శబ్దాన్ని అన్నమయ్య మూడు రకాలుగా సంకీర్తనలలో ప్రవచించాడు. మొదటిది బ్రాహ్మణ శబ్దాన్ని కులవాచకంగా కాకుండా యౌగికార్థంతో విస్తృతార్థ ద్యోతకంగా చెప్పడం — 'బ్రాహ్మణోస్య ముఖమాసీత్ అని పురుష సూక్తం. ఇది కేవలం అవయవ వాచకం కాదు ఆనాటి సమాజంలో ఉన్న మేధావుల్ని సూచించే సంకేత వాచకం. బ్రహ్మజ్ఞానం తెలవారు బ్రాహ్మణులనే అంటారు, ఈ విషయాన్నే అన్నమయ్య—

అణురేణు పరిపూర్ణుడైన శ్రీ వల్లభుని
బ్రణుతించువారు వో బ్రాహ్మలు
హరి నామములనె సంధ్యాది విధులొనరించు
పరిపూర్ణమతుల వో బ్రాహ్మలు
హరిమంత్ర వేద పారాయణులు హరిభక్తి
పరులైన వారు వో బ్రాహ్మలు

యేది చూచినను హరి యిన్నిటా గలఁడనుచు
భావించువారు వో బ్రాహ్మలు
దేవకీ నందనుఁడే దేవుఁడని మతి దెలిసి
పావనులు వారువో బ్రాహ్మలు
ఆదినారాయణుని ననయంబు దమ యాత్మ
బాదు కొలిపిన వారు బ్రాహ్మలు
వేద రక్షకుఁడైన వెంకట గిరీశ్వరుని
పాద సేవకులు వో బ్రాహ్మలు 1-365

అని స్పష్టం చేశాడు.

ఇట్టి బ్రాహ్మణ్య మెక్కడు యిన్నిటిలోన
దట్టమై తదెయ్యులకె తగును బ్రాహ్మణ్యము
హరి గొలిచే వారి కమరు బ్రాహ్మణ్యము
పరమ వైష్ణవమే వో బ్రాహ్మణ్యము
హరిణోర్ధ్వ పుండ్ర రేఖలౌటే బ్రాహ్మణ్యము
తిరుమంత్ర విదులచే తేకువ బ్రాహ్మణ్యము
సతమై చక్రాంకితుల చే తే బ్రాహ్మణ్యము
పతి శరణాగతియే బ్రాహ్మణ్యము
వెతలేని వీరల స్వాతికయే బ్రాహ్మణ్యము
తతిద్వయాధి కారులే తప్పరు బ్రాహ్మణ్యము
అంచ పరమ భాగవతాధీనము బ్రాహ్మణ్యము
పంచ సంస్కారములచే బ్రాహ్మణ్యము
యెంచగ శ్రీవేంకటేశుడితడే బ్రాహ్మణ్యుడు
ముంచి యీతని వారౌటే మొదలి బ్రాహ్మణ్యము 7-252

రెండవది భగవంతుని బ్రాహ్మణ నామాలతో కీర్తించడం :

ఎంత బాపన సోద్యమింత గలదా
అంతయు నీ మహిమే హరిభట్లా
సూరిభట్లాక ఎంక చొరని చోట్లు చొచ్చి
వారధియ్యమెత్తి యెత్తివడదాకి
నీరువట్టు గొని భూమి నీళ్లల్లా వారవట్టి
కేరికేరి నగవయ్య కృష్ణభట్లా 6-70

హోమపు విప్రుల సొమ్ము లోడిసి తాబుచ్చుకొని
వేమగు శ్రీ వేంకటాద్రి వెన్నుభట్లు 6-70

ఎంత బాపన సోదమింత గలవా
అంతయు నీ మహిమే హరిభట్లు 4-90

మొదలగునవి ఈ కోవలోకి వస్తాయి, కృష్ణభట్లు వెన్నుభట్లు మొదలుగునవి హరి అవతారాన్ని స్పష్టం చేస్తున్నాయి, మూడవది తన కాలంనాటి బ్రాహ్మణాధిక్యాన్ని నిరూపించడం, ప్రజలకు బ్రాహ్మణులమీది ఆదరాభిమానాల్ని చెప్పడమే కాకుండా బ్రాహ్మణులలోని లోపాల్ని కూడా చెప్పడం

అందరును సమమైతే నరుహ నరుహము లేదా
అందరిలో హరియైతే నౌగాక
బొందితో విప్రుని దెచ్చి పూజించినట్టు వేరే
పొందుగాని శునకము బూజించదగునా 2-170

హోమపు విప్రుల సొమ్ము లొడిసి తాబుచ్చుకొనీ
వేమరు శ్రీవెంకటాద్రి వెన్నుభట్లూ 2-70

ఆరీతి బ్రాహ్మణుడ ననుటే కాని దేహము
కోరి యాచారమునకు గొలువడు
పేరు వైష్ణవుడననే పెద్దరికమేకాని
సారమైన మనసులో జ్ఞానమే లేదు 7-21

కుక్కల వండుక తినే కులహీనుని దెచ్చి
వెక్కసపు బాపని గావించిన యట్లు 1-282

5 - 1 - 4 - 2 వైశ్య / కోమటి: గురుబాల ప్రబోధికలో 'వైశ్య' శబ్దానికి సంబంధించిన వివరణ ఇలా ఉంది,

ఊరవ్యా ఊరుజా అర్యా వైశ్యాభూమి స్పృసో విశః
బ్రాహ్మణ ఊరోర్భవా ఊరవ్యాః ఊరోర్జాతా ఊరుజాః

బ్రహ్మదేవుని తొడల వలన బుట్టినవారు గనుక ఊరవ్యులు. ఊరుజులును, అరణీయా అర్యాః ఋగతౌ — అందరిచేత బొందదగినవారు విశన్వ్యాపణాదిక మతి విశః విశఏవ వైశ్యాః విశప్రవేశనే అంగళ్ళు మొదలయినవి వానిని ప్రవేశించు వారు విశులు. విశులే వైశ్యులు, క్షేత్ర సంస్కారాయ లాంగలాదినా నిత్యం భూమిం

స్పృశ స్త్రీతి భూమి స్పృశః స్పృశ శంపత్యనే. పొలమును జీక్కచేయుట కొరకు నాగేలు మొదలయిన వానిచేత భూమిని స్పృశించువారు వైశ్యులు. ఆర్య వైశ్యులని రెండు రకాలు. అందులో ఆర్యవైశ్యులు పూర్వం కన్యకాపరమేశ్వరితో అగ్ని గుండంలో బడిన ఆర్యపుష్ప సంతతివారు. కన్యకాపరమేశ్వరితో అగ్ని ప్రవేశం చేయని వైశ్యులు వేకికోమటులని అంటారు వీరంతా వాణిజ్యం కుల వృత్తిగా కలవారు. ఊరూ తద్వైశ్యః అని పురుషసూక్తం ఈ అభిప్రాయాన్ని అన్నమయ్య

పగటున తొడలను వైశ్యులట ఆ బ్రహ్మము
దేహము బయటలు 7-18

ఉన్నతి వైశ్యులు పూరువు లందును 9-241

అని స్పష్టం చేశాడు. సనాతన సంప్రదాయం కలిగిన బ్రాహ్మణ వైశ్య కుటుంబాలలో నీరుల్లి వెల్లుల్లి మొదలయిన వానిని వంటకాల్లో కాని, ఇతరత్రాగాని వాడడం నిషేధం. కాని ఆ వస్తువుల మీది మోజుతోనో లేదా బలవంతంగానో సేవించిన వ్యక్తులు తాము తిన్నామని చెప్పుకోవడానికి ఇష్టపడరు; కాని ఈ వస్తువుల వాసనలు ఎదుటి వ్యక్తిని సులభంగా పట్టిస్తాయి. కనుక ఆయా వస్తువులు సేవించినవారు నోరు మెదపక ఉండడం సహజం. ఈ విషయాన్నే అన్నమయ్య

ఉల్లిదిన్న కోమటూరక వున్నట్లు
జల్లెడ నావాలు జారి పోయినట్లు 2-494

ప్రస్తావించాడు

5-1-4-3 శూద్ర :

శూద్రాశ్చాపర వర్ణాశ్చ వృషలాశ్చ జఘన్యజాః
శోచంతి ఖిద్యన్తే ఇతి శూద్రాః

శుచశోకే క్లేశపడువారు అవరః అధమః వర్ణో యేషాం తే అవర వర్ణాః. అధమమైన వర్ణము గలవారు. వృషం ధర్మం లునస్తీతి వృషలాః లుఞ్ ఛేదనే. ధర్మమును జెఱుచువారు బ్రహ్మణః జఘన్యాజ్జాతః జనీ ప్రాదుర్భావే బ్రహ్మ యొజఘన్యాంగ మందు బుట్టినవారు. ఈ విభజనలో ఏ కులాలు, ఏ వర్ణాలు, ఏ జాతులు చేరతాయి అనడంలో అభిప్రాయ భేదాలున్నాయి ఐనానేటి వ్యవహారం దృష్టిలో శూద్రులుగా చెలామణీ అవుతున్న ఈ విభాగంలోనే చేర్చడం జరిగింది. ఈ బ్రాహ్మణాది విభాగం ఆనాటి సమాజం చేసుకొన్న నియమాలనే మాట మరువరాదు అన్నమయ్య సంకీర్తనలలో ఎరుకుల, చెంచు, బోయడు/నాయడు, మాల, యాదవ/గొల్ల

రెడ్డి/కాపు వంటి కులాలు కనబడుతున్నారు.

5-1-4-3-1 ఎరుక/సోది వృత్తి: 'సోది' అనే మాటకు శబ్ద రత్నాకరం 'రాగల మేలుకీడులను గూర్చి చేసే ప్రసంగం' అని వివరించింది. సోది శోధన శబ్ద భవం కావచ్చు. శోధనమంటే అన్వేషించి సత్యాన్ని తెలుసుకోవడం, సోది చెప్పేవారు ఎరుకలు. ఎరుక అంటే జ్ఞానం. ఈ జ్ఞానం కలవారు సోదెలు. ఈ ఎరుకలు సంచార జీవనులు. వీధుల్లో వాడల్లో తిరుగుతూ సోదె చెబుతుంటారు. వీరు భగవంతుని అనుగ్రహంవల్లనో లేదా ఎదుటివారి మనస్తత్వాన్ని బాగా ఆకళించుకొన్నవారు కావడంవల్లనో భూత భవిష్యద్వర్తమానాలు చెబుతారు. సాధారణంగా లోకంలో జబ్బు వచ్చినపుడు, ఎవరయినా తప్పిపోయినపుడు, లేదా పెళ్ళి వ్యవహారాలలోనో సోదెలు చెప్పుకోవడం అలవాటు. ఎరుకలవాళ్ళు అంతఃపురాలలో ప్రవేశించి సోదె చెబుతారు. ఇలాంటిది శ్రీనివాస కల్యాణంలో శ్రీవేంకటేశ్వరుడు ఎరుకలసాని వేషం ధరించి అంతఃపురంలో ఉన్న ధరణీదేవికి సోది చెప్పడంలో కనబడుతుంది. ప్రాచీన కావ్యాలలో సోదెకు సంబంధించిన పద్యాలు అనేకం. ప్రభావతీ ప్రద్యుమ్నంలో—

"వనిత! యిటునీవ వచ్చి నీవలయు సోదె గొనుము" 5-12(

అని ప్రయోగింపబడినది. అలాగే మన్నారుదాసు విలాస నాటకంలో ఎరుకల వేష భాషలు వర్ణింపబడ్డాయి. అన్నమయ్య సంకీర్తనలలో సోది—

ఎరుక చెప్పె నీయిచ్చ యెల్లా నెరుగుదు
యెరుకైన సొమ్ములిచ్చి మెచ్చవయ్య నన్ను
చేతికి కలపలము చెప్పె రావయ్య నీకు
ఘాతల బరాంగనల గాగిలింతువు
ఈతల గన్నుల మేలిటు చెప్పె రావయ్య
సూతకపు మానములు [?] చూడగలదికను
మోవి లక్షణాలు నీకు మోన జెప్పె రావయ్య
చావ నొక్క రాకాసి చన్ను దాగితి
వావిరి నీ పాదముల వ్రాతల జయము చెప్పె
బావి మడుగున నొక్క పాము దొక్కితివి
ఇంగితాకారపు భాగ్యమిటు చెప్పె నీ వురాన
నంగన మోహాలవి పాయక యున్నది

తరగని శ్రీ వేంకటేశ తలపు చెప్పే నన్ను
బొంగుచు గూడి యిట్టి పోవనేవయ్యా      13-312

శ్రీనివాస కల్యాణంలో ఎరుక కత్తె దగ్గర పద్మావతి జోస్యం చెప్పించుకోవడం ప్రసిద్ధమైన విషయం. కానీ ఈ కీర్తనలో సోది చెప్పించుకొనేవాడు శ్రీవేంకటేశ్వరుడు పద్మావతి వేంకటేశ్వరుని వలచింది, ఇంక స్వామివారి దివ్య మంగళాకారాన్ని పరిశీలించి వాటివల్ల గోపికలను వలపించుకోవడం పూతనను సంహరించడం కాళీయ సర్పాన్ని మర్దించడం మొదలయిన జరిగిన అవతార ఘట్టాల్ని వివరించడం జరిగింది.

అండ యెఱుకు వారి కొట్టి చేసి యెన్ను
లారగించగా దెలిసె మీరుచులు [అ. వ. పీ, పుట 25]
ఎరగవా మాగుట్టు యే మోయి మమ్ము
ఉరక గుట్టర సేవు వోవోయి
యెరికెత నా నీకు యేమోయి మాపై
నొరగుంటేనే మాయనో వోవోయి      13-250

5-1-4 3-2 చెంచులు: చెంచులు అడవులలో జీవించే ఒకానొక జాతి. వీరు నివసించే ప్రదేశాలకు చెంచుపల్లె, చెంచుగూడెం అని పేర్లు. ఈ జాతివారు ప్రధానంగా రాయలసీమలో కొంత భాగం, తెలంగాణా సీమలో వ్యాపించి ఉన్నారు. చెంచులకు సంబంధించి ప్రధానంగా రెండు కథలున్నాయి. వేనచక్రవర్తి కుడి కాలు నుండి విరూపిగా సృష్టింపబడిన విషాదునికి పుట్టిన అడవి జాతులలో వీరొకరు. ఇక రెండవది చెంచులకు అహోబలేశ్వరునికి ప్రగాఢ సంబంధం కలదని చెప్పడం. ఈ కథనం ప్రకారం ఓబలేశ్వరుడు ఎర్రగొల్ల జాతి కన్యను చెంచితగా భావించి వివాహమాడాడు. చెంచితలలో కురూపులు ఉండడానికి ఓబలేశ్వరుని పెళ్ళాడిన అది చెంచితయే కారణమని కొందరి కథనం. బలవంతంగా తన్ను వివాహమాడి నందుకు నిరసనగా చెంచితలలో అందగాళ్ళు పుట్టగూడదని శపించినట్లు కథ. నిఘంటువుల్లో చెంచిత, చెంచెత అనే పదాలకు — ఒకానొక బోయజాతి స్త్రీ, చెంచెత, బోయలలో ఒక తెగ, చెంచు అంటే చెంచు జాతి మనిషి, కొండనగం, ఒక రకమైన చెట్టు అని అర్థాలు. ఛెంచుమల అంటే ఛెంచుకొండ, శ్రీశైలం, అహోబలం. అన్నమయ్య సంకీర్తనలలో ఈ చెంచుల ప్రసక్తి చాలా చోట్ల కనిపిస్తుంది. దీనికి ప్రధానంగా రెండు కారణాలున్నాయి. మొదటిది లక్ష్మీదేవి శాపగ్రస్తమై చెంచు కులంలో పుట్టిందని ఆ అమ్మవారిని నరసింహుడు పెళ్ళాడాడని

జానపదుల విశ్వాసం.

ఇక రెండవది అన్నమయ్య అహోబలంలో ఆదివన్ శఠగోపయతీంద్రుల వద్ద విద్యాభ్యాసం చేయడంవల్ల ఆ పరిసాలలోను, ఆ కథలతోను పరిచయం కలిగినవాడు కావడం. అందువల్లనే చెంచుల అలంకరణలు, మనోభావాలు అన్నమయ్య కీర్తనలలో చోటు చేసుకొన్నాయి.

మొల్లలేలె నాకు తన్నె ముడుచు కొమ్మనవె నే
జెల్ల పూవు కొప్పు తావి చెంచు దానను 4-108

చెడ్డ చెడ్డ మనసుల చెంచువారము ఆల
దొడ్డివాడ పోవయ్య దూరికాళ్ళరాక 12-58

సింగార రాయని దిట్టి చెంచెత వేలి
వుంగరాల చేత నన్నొత్తకు నీవనుచు
గురువింద పొదమరగున నుండి బిగి నీని
సిరివరు నెదుటనే చెంచెత 12-146

కొంచెము మా కులము గుణము చంచలము
చెంచెతతో నీకు నేల చెప్పవయ్య చలము
గదరు కస్తూరి మన్ను కమ్మని మైపూత
చెదరిన పట్టు నార చీర పాత
పదిలమైన పండు ఫలము మామేత
ఇదివోనే యెవ్వరికి నేలయ్యరోత 12-150

వద్దువద్దు కొండలలో వాడికిమాకింతేసి
పెద్దపెద్ద ముత్యాల పేరులిన్నేసి
అద్దము చూవిదె నాకు నంతకంటె సిగ్గయ్యీని
గదరి మా చెంచువారు ?ని నన్ను నగరా 12-14
చెంచులా గొల్లెతలా మెచ్చినయట్టి వాడవు
మించి నేనొక్కతెనే మెప్పించేనా 29-136

ఇందులో చెంచు జాతివారి మాటలో గడుసుదనం, చేతల్లో మోటుదనం, రెం
చోటు చేసుకొన్నాయి.

5-1-4-3-3 బోయలు/నాయడు: అనంతపురం మండలంలో బోయలు ఎక్కు
వారు కృష్ణదేవరాయలకు యుద్ధాలలో చాలా సహాయం చేసినట్లు ఆధారాలున్నా

పైగా అన్నమయ్య కాలం నాటికి 'బోయల' ఆధిక్యం అన్ని రంగాలలో ఉన్నట్టు ఉంది మంకుతనం, మోటునివాసం పగసాధించే గుణం, సిగ్గుబిడియం లేకపోవడం అనేవి వారి గుణాలకు సంబంధించినవి. అన్నమయ్య బోయితల సౌందర్యాన్ని బోయల ఆకారాన్ని తన ఆధ్యాత్మ శృంగార కీర్తనల్లో చెప్పాడు.

భోగేంద్ర శయనుని బోయతి దివ్య
భోగాలు మరిగిన బోయతి
పొదిగొన్న పెనుగొప్ప బోయతి మించు
బొదలిన గుబ్బల బోయతి
పొదల బూవులు చూచి బోయతి యంప
పొదిసవి వెరచెనె బోయతి
పొడల గందపు మేని బోయతి పచ్చి
పొడి కప్పురపు బూత బోయతి
పొడవైన హరి జూచి బోయతి నేడు
పుడుకు వేసురుగొన్న బోయతి
పొందైన రచనల బోయతి పతి
బొందక పొందిన బోయతి
పొందులెరగని బోయతి రతి
బొందె వేంకటపతి బోయతి 12-175

మంద బోయిరాండ్ల మానముపై దిట్టుకొంటా
అంది పోకముడి విడిచాడు కొంటాను
కిన్నెర కులుకుల కెరలి జారెడి గుబ్బ
చన్నుల మూయదు బోయ జవరాలు 4-116

అని అన్నమయ్య బోయతుల సౌందార్యాన్ని వర్ణించాడు. బోయ జవరాండ్ల సౌందర్యాన్ని వర్ణిస్తూ ఆమె కిన్నెర వాయిస్తూ తన్మయత్వంతో తన పయ్యెదను కూడా సర్దుకోవడం లేదని ఒక భావ చిత్రాన్ని గీశాడు. అలాగే అన్నమయ్య బోయ నాయకుల వేషం గుణాల్ని వర్ణించాడు.

పొలసి మాసాల పెద్ద నాయకుడు
మలిగి వీపున గట్టె మంకు బోయ నాయకుడు
పొలము రాజై తిరిగే బోయ నాయడు
వెలయ మోటున మండే వేట బోయినాయడు 1-460

మోటు ప్రదేశంలో నివాసం, పొలం పనులు చేసుకొనే ప్రవృత్తి పెద్దపెద్ద మీసాల వేషం మొదలయిన వాటిని అన్నమయ్య ఈ వర్ణనలో స్పష్టం చేశాడు.

5-1-4-3-4 యాదవ/గొల్ల: గురుబాల ప్రబోధికలో గో...లానికి సంబంధించిన వివరణ:

గోపేగోపాల గోసంఖ్య గోధుగా భీరవల్లవాః
గాః పాతీతిగోపః గాః పాలయతీతి గోపాలః

పారక్షణే, పాలరక్షణే, అవులను రక్షించువాడు, గాస్సంచష్టే గోసంఖ్యః చక్షిఙ్ వ్యక్తాయాం వాచి. ఆవులను విచారించువాడు. గాః దోగ్గీతి గోధుక్. దుహ ప్రపూరణే ఆవులను బితుకువాడు అసమంతాత్ భియంరాతీతి అభీరః రా ఆదానే అంతట భయము గలవాడు. గాః అభితః ఈరయతీతి అభీరః ఈర ప్రేరణే అంతట నావుల దోలువాడు బత్ స్థైర్యం లునాతీతిలవః బదః స్థైర్య స్వలవో వల్లవః బదస్థైర్యే. లూఞ్ ఛేదనే. వబయోరభేదః. భయమునొంది మన స్థైర్యము వీడిన వాడు. గోమహిష్యాదికం వలమానాః సంవృణ్వంతో వాంతి గచ్ఛం తీతివల్లవాః వల్లసంవరణే వాగతి గంధనయోః గోమహిష్యాదులను జుట్టుకొని పోవువాడు తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలలో యాదవ కుల ప్రశంస చాలా చోట్ల కనిపిస్తుంది. వాటిని మూడు విధాలుగా వర్గీకరించవచ్చు.

1 యాదవ కుల శ్రేష్ఠత్వం చెప్పడం :

కులమున మొదలనే గొల్లవారము యీ 3-310
కైవల్య మొసగు ఘన విధికి మహా
విధిజడులకు యాదవ కులజుడు 11-3-105
గొల్లడాయ రాచ కొడుకు వీడంటా
తొల్లే మధురలో దూరిరి నిన్ను 29-547

గొల్లవారి మానసిక ప్రవృత్తుల్ని చెప్పడం :

వనము వెట్టినవాడు వాడకుండా నీరు వోసి
పెనవి కలుపు దీసి పెంచినయట్లు
పనివడి గొల్లవాడు పచ్చిక పట్టున బసుల
లీనియగ నిల్పి నిల్పి తానే మేపినట్లు 7-109
నరస మేక పిల్ల జంక బెట్టుక నూత
నరయు గొల్లని రీతి నజ్ఞాని నైతి 5-19

గొల్ల స్త్రీల సౌందర్యాన్ని, స్వభావాన్ని అన్నమయ్య కొన్ని కీర్తనలలో రకరకాలుగా వర్ణించాడు.

గొల్లెతలు వలచిరి కోరినట్టె సేసితివి
చెలునయ్య నీ చేసిన చేతలెల్లాను 29-489

మంకు గొల్లదాన నన్నా మన్నించి నన్ను గూడితి
పొంకపు శ్రీవేంకటేశ భోగివంటానుంటిని 26-593

గొల్లెతల కేలరా గోవ జవ్వాది నీకు
చెల్లుంగాక యెటు లెంజేసిన నన్నును 3-489

గబ్బిగొల్లెతల ముద్దు ఘన మాయనేడు
వుబ్బుచునే వెంతకై నూరకుండె బాలునికి 3-544

కానవే గొల్లెతా గబ్బి గొల్లెతా
మతకారి గొల్లెతా మంకులాడి గొల్లెతా
రతులకు మా యింటికి రారా గొల్లడా 25-13

బయలీదించేవె గొల్లపడుచా నీవె
బయలీదించేవు లోపలనె కన్నులను
పాలువోయవుగా గొల్లపడుచా యీ
పాలకుండలి లోలోపల నున్నవి 12-197

5-1-4-3-5 రెడ్డి/కాపు : నేడు ఆంధ్ర దేశంలో కులవాచకంగా ప్రయోగించబడుతున్న రెడ్డి పదం పుట్టు పూర్వోత్తరాలను తెలుసుకోవడానికి లభించే ఆధారాలు రెండు ప్రాచీనాంధ్ర శాసనాలు, ప్రాచీన సారస్వతం. ప్రాచీనాంధ్ర శాసనాలలో రట్టగుడి, రట్టోడి, రట్టడి, రడ్డి రెడి, రెడ్డి రూపాలలో ఉంది. ప్రాచీనాంధ్ర సారస్వతంలో రెడ్డి పదం రట్టడి, రడ్డు, రడ్డి, రెడ్డి రూపాలలో కనిపిస్తుంది. ఏడెనిమిది శతాబ్దాలలో ఆంధ్ర దేశంలో నివసించిన రట్టగుడ్లు లేక రట్టడులు, రట్టడ ములనే భూభాగాలకు అధికారులు ఈ రట్టగుడి శబ్దమే రెడ్డిగా రూపాంతరం చెందింది. నేడు రెడ్డి, కాపు సమానార్థాలు. కోస్తా ప్రాంతంలో మాత్రం రెడ్లు, కాపులు వేర్వేరు కులాలు. కాపు శబ్దానికి కావలి కాచువాడు, రక్షకుడని అర్థం రైతు వ్యవసాయకుడు అనే అర్థంలోకూడా వాడుతున్నారు. రెడ్లలో తెగలకు వడ్లలో తెగలకూ లెక్కలేదనె సామెత ఉంది, అయినా 'మున్నూట రెడ్లు' అనే మూకుమ్మడి లెక్క ఒకటుంది. ఆంధ్ర దేశాన్ని పరిపాలించిన వారిలో రెడ్డి

రాజులు ప్రసిద్ధులు. రాయలసీమలో ఈ కులం వారిదే పైచేయి. దేవుని పేరును తమ కులం పేరుతో జోడించుకొని వ్యవహరించడం నాటికి నేటికి అలవాటే. కానీ ఆ పేర్లతోనే స్వామిని సంబోధించడం అన్నమయ్య కీర్తనల్లోని ప్రత్యేకత.

తిమ్మరెడ్డి మాకు నిచ్చె దిష్టమైన పొలము
బొమ్మరెడ్డి కప్పగింపి పోదిసేసె పొలము    10-52

బొడ్డువెర్ల బొమ్మరెడ్డి పొలమెల్ల జీడవెట్టి
గడ్డనుండి పైరువిత్తి కాచుకుండగా    11-41

కావుటూరి మంగలోజు గడిమోది రాజుకాగా
కాపులెల్లా పనిమాని కందినయట్లు    11-2-31

ఈలాంటిదే ఒక అప్రసిద్ధ కవి పద్యం—

సీ॥
మలలపై పెద్ద హోబలము సింగారెడ్డి
మంగళగిరి కోట మలయరెడ్డి
పొలుపొందు మారకాపురము చెన్నారెడ్డి
రంజిల్లు నుదయాద్రి రామిరెడ్డి
వెలయు తిర్వాహూరు వీరరాఘవరెడ్డి
వన్నెవాసుల కంచి వరదరెడ్డి
నీటు కెక్కిన గండికోట మాధవరెడ్డి
తగు తాడిపర్తి చింతాలరెడ్డి
సేయు కాపుదనంబు చూచినను నీకు
గోర్కెపుట్టెనే తిరుమల కొండరెడ్డి
మగతనము మాని కాపైన నగవు గాదె
శత్రు సంహార వెంకటాచల విహార!    91

5-1-4-4 పంచములు : 'గురుబాల ప్రబోధిక'లో చండాలుని గురించి వివరణ:

'చణ్డాల ప్లవ మాతఙ్గదివా కీర్తి జనఙ్గమాః
నిషాద శ్వపచావన్తే వాసి చాణ్డాలపుల్కసాః'

చండతి కుప్యతీతి చండాలః — చడికోపే కోపగించుకొనువాడు పచతే ఉగ్ర కర్మణ ఇతి పుల్కసః పుక్ గతౌ — క్రూరకర్మ కొరకు పోవువాడు, మాతంగతి నగచ్ఛతి గ్రామమధ్యమితి మాతంగః తగిగతౌ — గ్రామ మధ్యమును పొందనివాడు, మతంగ సంతతి కాగా మాతంగులని పౌరాణికులు చెప్పుదురు. శ్వానమపి పచతీతి శ్వపచః

డుపచ్ఛ్. కుక్కను వండుకొనువాడు. అన్తే గ్రామ స్తే వసతీతి అంతేవాసీ. వనవాసే గ్రామము కడపట నుండువాడు. చండాల ఏవచాణ్డాలః చండాలుడే చండాలుడు. అన్నమయ్య కీర్తనల్లో ప్రస్తావింపబడిన మాల కులాన్ని రెండు విధాలుగా చెప్పవచ్చు. మొదటిది పురాణ కథలతో జోడించి చెప్పడం. రెండవది జాతి వాచకంగా చెప్పడం.

పురాణ కథలతో జోడించి చెప్పడం :

మచ్చరించి అల్లనాడు మాలవాడు కాలదన్ని
తెచ్చిన యప్పటి ధర్మదేవతవు 11-3-21
మాలవాని కష్టవిద్య మందవెట్టి బ్రహ్మవిద్య
పాలుసేసె విందుకంటె బ్రతుకున్నదా 11-2-44

జాతి వాచకంగా చెప్పడం :

మెండైన బ్రాహ్మణుడు మెట్టుభూమి యొకటే
చండాలు డుండేటి సరిభూమి యొకటే 7-151
అంగల చండాలత్వము గొనరో
గంపల నమ్మి గలియుగము 1-42
జాతి చండాలము దీరు జన్మాంతరములను
యేతుల గర్మ చండాల మెన్నడూ బోదు 8-130
మాలలీనము వంటిది మతి దగులు గామము
అలరి ముట్టు వంటిది అంటు గ్రోధము 2-211

5 - 2 వృత్తి వ్యవస్థ: వృత్తి అనే పదానికి నిఘంటువుల్లో జీవనోపాయం, బ్రతుకు, అసుధారణ, ఉచ్ఛ్వాసం, ఉజ్జీవనం, కాయకం, జీవనం, జీవం, జీవవృత్తి, ప్రవర్తనం, ప్రవృత్తి, వర్తనం అనే అర్థాలున్నాయి. మన దేశంలో గ్రామీణ ప్రజలకు జీవనాధారంగా ఉండే వృత్తులు అనేకం ఉన్నాయి. ఈ వృత్తులు మన దేశంలో అనేక శతాబ్దాలుగా పుట్టి పెరుగుతున్నాయి. ప్రజలలో చాలా మంది కుల వృత్తుల్నే ఆధారంగా చేసుకొని బ్రతుకుతున్నారు.

5-2-1 అన్నమయ్య సంకీర్తనలలో వృత్తి: అన్నమయ్య పాటలన్నీ స్థూలంగా స్తుత్యాత్మకాలు. అయితే వాటిలో వృత్త్యాత్మక సంకీర్తనలు కూడా ఉన్నాయి. అన్నమయ్య పండిత పామర వాగ్గేయకారుడు. కైగా భక్తి మత ప్రచారానికి

కంకణం కట్టుకొన్నాడు. ఆ కారణం వల్లనే తంబూరా చేతబట్టుకొని వాడవాడలా ఊరూర తిరుగుతూ వారిని ఆకర్షించేటట్లు, అనురక్తి పెంచేటట్లు విషయాన్ని విధానాన్ని మలచుకొని రచనలు చేశాడు. అందువల్ల అన్నమయ్య సంకీర్తనలలో వృత్త్యాత్మక సంకీర్తనలకెంతో ప్రాధాన్యం కనిపిస్తుంది వీటిలో ప్రధానంగా కర్షకం, వైద్యం, సేద్యం, నేత వృత్తులు చేరతాయి.

5-2-1-1 ప్రధాన వృత్తులు :

5-2-1-1-1 నేత వృత్తి : మనిషి జీవించడానికి కావలసిన అత్యవసరమైన వృత్తులలో వ్యవసాయం తర్వాత ప్రధానమైంది నేతవృత్తి. ఈ వృత్తికి ఈనాడే కాకుండా ఆనాడు కూడా కడప జిల్లాలోని పుల్లంపేట మొదలయిన మండలాలు ప్రసిద్ధం. అంతేగాకుండా సంచార భక్తుడయిన అన్నమయ్య వివిధ ప్రదేశాలలో నేతవృత్తిని పరిశీలించి ఉండవచ్చు. అందువల్ల భక్తిమత ప్రచారానికి నేత వృత్తిని ఆసరా చేసుకొన్నాడు.

వాడ వాడల వెంట వాడివో వాడివో
నీడ నుండి చీరలమ్మే నేత బేహారి

పంచభూతములనెడి పలువన్నె నూలు
చెంచలపు గంజివోసి చరి సేసి
కొంచెపు కండెల నూలి గుణముల నేసి
మంచి మంచి చీరలమ్మే మారు బేహారి

మట మాయముల దన మగువ పసిడి నీరు
చిటి పొటి యలుకల జిలికించగా
కుటిలంపు జేతలు కుచ్చులుగా గట్టి
పటవాళి చీరలమ్మే బలు బేహారి

మచ్చిక కర్మమనేటి మైల సంతలలోన
వెచ్చపు కర్మధనము వెలువ చేసి
పచ్చడాలుగా గట్టిబలు వేంకట పతి
ఇచ్చ కొలదుల నమ్మె ఇంటి బేహారి 5-178

వన్నెనలాలు, గంజి పోయడం, కొంచెపు కండెలు, పసిడినీరు, చిలికించడం, కుచ్చులుగా కట్టడం, మైల సంతలు, వెలువ చేయడం, పచ్చడాలు కట్టడం మొదలయినవి నేత వృత్తికి సంబంధించిన అంశాలు. అన్నమయ్య పంచభూతాలు

అన్నబడే పలువన్నె నూలు వంటి వాటితో ఆరోపణ చేసి పచ్చడాలమ్మే నేతబేహారిగా వేంకటేశ్వరుని వర్ణించాడు.

5-2-1-1-2 వైద్య వృత్తి : శరీరస్థ మర్మ ధర్మాల్ని[రోగాల] తెలిపే శాస్త్రం వైద్యశాస్త్రం. రోగాల్ని నివారించడానికి ఔషధాలు, అనుపానాలు, ఉపశాంతికర పదార్థాలు ఆయుర్వేద్యంలో చెప్పబడ్డాయి. ఆయుర్వేదంలో భస్మాలు, లేహ్యాలు, చూర్ణాలు, రసాయనాలు, కషాయాలనేవి రోగనివారక సులభములు. వేర్వేరు పదార్థాల్ని కలిపి నూరడం ద్వారా తయారుచేసేవి చూర్ణాలు. ఇది కారంగా వుంటుంది. పంచదార మొదలైన పాకంతో కలిపి చేసేవి లేహ్యాలు. వృక్షమూలాలు తీగెలు మొదలైన వాటిని నీటితో కలిపి మరగించి చేసేవి కషాయాలు అన్నమయ్య సంకీర్తనల్లో వైద్యశాస్త్ర విషయాలెన్నో ఉన్నాయి. వాటికి ప్రధానంగా నాలు కారణాలు ఊహించడానికి వీలుంది. మొదటిది అన్నమయ్యకు ఆయుర్వేదానికి సంబంధించిన పరిజ్ఞానం ఉండడం. రెండవది ప్రజలందరు గ్రాసవాసాల తర్వాత ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, లోకంలో ఎవరి మాటనైనా వినకపోవచ్చుకాని వైద్యుని సలహాలు పాటించడం నాటికి నేటికి సమానం. వైద్యంలో ప్రధానంగా రెండు అంశాలున్నాయి. మొదటిది వైద్యునిమీద నమ్మకం. లేకపోతే రోగం నయం కాదు. సరికదా ఇంకా కృంగిపోవడం సహజం. అందువల్ల అన్నమయ్య భవరోగ వైద్యుని గురించి విస్తరించి చెప్పాడు.

వేదవేద్యులు వెదకేటి మందు
ఆదినంత్యము లేని మందు 5-2

సకల జీవులకెల్లా సంజీవి యీ మందు
వెకలులై యిందరు సేవించరో యీ మందు 5-293

అన్నిటికి నిది పరమౌషధము
వెన్నుని నామమె విషతౌషధము
చిత్త శాంతికిని శ్రీపతి నామమె
హత్తిన నిజ దివ్యౌషధము
మొత్తపు బంధ విమోచనంబునకు
విత్తజ గురుడే సిద్ధౌషధము 11-1-63

వేద మంత్రముక నేల వేదు వెల్లంకులునేల
పుడమి ధరుడు మాకు భోవనౌషధము 5-286

నెలత జీవనానకు నీవే మందు
చెలి మోహపు విభుడ వేకొనవయ్యా     22-145

రెండవది వైద్యుడిచ్చే చూర్ణ కషాయాలకు సంబంధించింది. దీనినే ఆయుర్వేదంలో వస్తుగుణ ప్రదీపకం అంటారు. వైద్యుడిచ్చే మందుపట్ల నమ్మకం కలిగి ఉండడం. ఇందులో భాగంగా అన్నమయ్య రకరకాల మందుల్ని ప్రస్తావించాడు.

అడవి మందులు గషాయములు నెల్లవారు
కడగానక కొనగాను
లలిత రసములు దైనములు నెల్లవారు
కలవారము గొనకును     1-2

మూడవది విస్తరించి శ్రీహరి పాదతీర్థ మహిమను కీర్తించడం.

శ్రీహరి పాదతీర్థమే చెడని మందు
మోహపాశాల గోసి మోక్షమిచ్చే మందు
కారమై కటంగించని కడుజల్లని మందు
నూరని కావనియట్టి మన్నని మందు

[అ చరిత్ర, పీ పుట 35]

నాల్గవది మందుకు సంబంధించి లోకంలో వుండే కొన్ని ప్రగాఢ విశ్వాసాల్ని చెప్పడం.

పెళ్ళి[పెరటి?] చెట్టు మందు గాదు పెరిగి యెంత వుండినా
పల్లదాన నేనీకు బాతైతి నిప్పుడా     31-231
మనసులోని నెప్పికి మందులేదు     13-196

వైద్యుడు ఏ విధంగా అయితే పల్లెల్లో పట్టణాల్లో సందులలో గొందులలో, వీధులలో వాడలలో తిరుగుతూ మందులమ్మినట్లు, ఢండె చేతబట్టి ధర్మ ప్రచారం అన్నమయ్య చేశాడు.

కొనరో కొనరో మీరు కూరిమి మందు
వునికి మనికికెల్ల నొక్కటే మందు     5-140

ఇందులో భాగంగానే ఆ మందును కొన్నట్టి మహనీయుల పేర్లను మాటి మాటికి చెప్పి మనుషుల్ని తన వైపు తిప్పుకోవడాన్ని

ధ్రువుడు గొనిన మందు తొల్లియు బ్రహ్లాదుడు
చవిగా గొనిన మందు చల్లని మందు
భవరోగములు వీడి పొరగ బెద్దలు మున్ను
జవకట్టి కొనిన నిచ్చలమైన మందు 5-140

అన్నమయ్య స్పష్టం చేశాడు.

5-2-1-1-3 సేద్యం: 'ఖనత్యనేనతద్వోఢా స్యేదం హాలిక సైరికౌ' హాలేన ఖనతి, హలం వహతి, హల స్యాయం వా హాలికః సేరేణఖనతి సీరం వహతి, సీర స్యాయం వా సైరికః — హలమనినను, సీరమనినను నాగేలు. అహల సంబంధమైనవాడు కనుక హాలకుడు. సైరికుడును, కనుక ఈ రెండును నాగేలుచేత దున్నువానికిని నాగేలు మోయువానికిని, నాగేటి సంబంధమైన వానికిని పేర్లు, భారతదేశం ప్రధానంగా నాడూ నేడూ వ్యావసాయిక దేశం పైగా గ్రామ జీవనానికి ఆనాడు నేడూ ప్రాధాన్యం ఉంది. అన్నమయ్య హాలిక వృత్తిపై సంకీర్తనలు వ్రాయడానికి ప్రధానంగా మూడు కారణాలు. మొదటిది అన్ని వృత్తులు కృషక వృత్తిని ఆశ్రయించినవి కావడం, రెండవది అన్నమయ్య వంశీయులు వ్యవసాయ వృత్తి చేసేవారు కావడం కనుకనే అన్నమయ్య

'కాపులము మేము కర్తవు నీవు
దాపు దండై మమ్ము నిట్టే దయ జూడవయ' 7. 98

అన్నాడు.

రైతు జీవనానికి పాడిపంటలు ప్రధానాధారాలు. వాటిలో మొదటిదయిన 'పాడి'కి సంబంధించిన ప్రస్తావన సంకీర్తనలో చాలా చోట్ల కనిపిస్తుంది.

ఏవల నరుడు లేక యెద్దైతాదున్నా నా
నీవు సేయించకనే పుణ్యము సేసెనా 6-130

కొల్లయెద్దు లెప్పటివే గోనెలే కొత్తలైనట్టు
చల్లని నేనొకడనే జన్మములే వేరు 17-284

గోనెలె కొత్తలు కోడె లెప్పటికి
నానిన లోహమునయమయ్యీనా 10-60

పిసిమి బాపమనేటి బండెలు మేసితిని
కసరి దేహపు కట్టుగాడి నుంటిని
కొసరి కర్మపు మెడగుదియమోచితిని
పసురము వంటి వాడ భాలించవే 10-227

ఆవుల మందలోన ఆడుకొనే పుద్దులు
వేవేగ విట్టలుడ వినవయ్యా 26-133

అలాగే ఎద్దు ప్రస్తావన

పొలమెల్ల దిరిగిన బోడెద్దు
గరిమెలో[తో?] నెవ్వరికి దగ్గరి రాని యెద్దు
పురములు సాధించ బూనినప్పుడు భూమి
భరమెత్తి నిలిచిన బండెద్దు
పరివోని మందం పసుల బోదోలశ్రీ
వరుడై రోలగట్టు వడినెద్దు
గోవైన భూదేవి నూరిమి జేకొని
లావైన వృషభాచలపు టెద్దు
మోవగ వేదాలు మొల్లమై సిరితోడె
శ్రీ వెంకటాద్రి మించిన మాయటెద్దు 11-2-74

అని వేంకటేశ్వరుని వృషభాచలపు టెద్దుగా నిరూపించాడు అన్నమయ్య. సేద్యంలో రైతుకు పాడి తర్వాత ప్రధానమైంది పంట, పంటకు పొలం ఆధారం. అన్నమయ్య సంకీర్తనలలో పొలానికి సంబంధించిన ప్రస్తావన చాలా చోట్ల కనిపిస్తుంది.

నిండినట్టి మడుగుల నీరువంక పొలము
కొండలు మోచిన పెద్ద గొబ్బరపు బొలము
అండనే పొలము రాజులుండేటి పొలము 10-52
వెండివేసి లెల్లా సెల్లగిన్న పొలము

అని రకరకాల పొలాల పేర్లు చెప్పబడ్డాయి. అలాగే

నిమ్మపంట వేసినాడు నెట్టన కొంగుదాకె
యెమ్మెలు నేతులు జెల్లె నేలేయింక 26-264

పండిన పులకల పంట పాయపు గళల పచ్చి
మెండగు బాహులతలు మేరమీరెను 26-262

పన్ని తాముసే సే పైరు పంట కెదురు చూడరా
యెన్ని సేసిన నాయెడ కేమాయనీకు 26-303

వంటి అనేక రకాల పంటల పేర్లు కనబడతాయి. అన్నమయ్య వ్యవసాయంల పంట పెట్టడాన్ని ఒక కీర్తనలో చెప్పాడు.

పంటల భాగ్యలు పీరా బహు వ్యవసాయులు
అంటి ముట్టి యిట్లు గాపాడుదురు
పొత్తుల పాపమనేటి పోడు నరికివేసి
వి త్తమనియెడు చేను చేనుగా దున్ని
మ త్తిలి శాంతమనే మంచి వాన పదనున
విత్తుదురు హరిభ క్తి వివేకులు
కామక్రోధాదులనే కలుపు దవ్వివేసి
వేమరు వైరాగ్యమనే వెలుగు వెట్టి
దోమటి నాచార విధుల యెరువుల వేసి
వోము చున్నారు జ్ఞానపు పైరు ఉద్యోగ జనులు
యెందు చూచిన శ్రీ వేంకటేశుడున్నాడనియెడి
అందిన చేని పంటలను భవించి
సందడి తమపంటి శరణాగతులు దాము
గొందినిముడు కొందరు గురుకృపజనులు 9.70

పోడునరకడం, దున్నడం, పదునుకోసం ఎదురు చూడడం, వి త్తనాలు వేయడం, కలుపు తీయడం, ఎరువులు వేయడం, జాగ్ర త్తగా కాపాడడం, అందిన పంటను రైతు అనుభవించడం వంటివి అన్నమయ్య స్పష్టం చేశాడు. ఇలాంటి పంట రైతుకు ఫలించనప్పుడు అతడు నిర్వ ర్తించే కార్యక్రమాలు —

కాయముల కాణాచి కాపులము
చాయల మా సుఖము జయమేటిదమ్మా
పంచ మహాపాతకాల పైరు వి త్తి దేహాల
కంచపు గొలుచులుగా గాదెలెబోసి
చంచలాలు జవ్వనాలు చవులైన కూరలుగా
నించి భుజియించే మా నిజమేటిదయ్యా

ఉడివోని లంపటాన నూళ్ళు బల్లెలునెక్కి
యిడుమల మమతల నిండ్లు గట్టి
గొడవలానాసల[?] కూరిమి పంపదల
పొడ వైన మామతి పొందేటిదయ్యా

పనిలేని మదుతల్లి పాపములు బంధాలు
గొనకొని ధనములు గూడ పెట్టి

కనినేడు తిరువేంకటపతి కృపతోడ
తనియని మాతోడితడు వేటిదయ్యా 11-2-10

పైరు విత్తడం, ధాన్యాన్ని గాదెల్లో పోయడం, రుచికర వంటకాల్ని భుజించడం అయా పూర్లలో విహరించడం, ధనం కూడబెట్టడం అనేవి భగవంతుని కృపవల్ల పంట ఫలించినప్పుడు రైతు పొందే సుఖసంతోషాలు. అన్నమయ్య సంకీర్తనల్లో వ్యవసాయానికి సంబంధించిన పదాలు నారుపోయడం[28-294] కలుపుదీయడం [7-109]; కొటారు [29-318]; తూరుపెత్తు [29-63] వంటివి అనేకం కనిపిస్తాయి.

5-2-1-2 అప్రధాన వృత్తులు :

5-2-1-2-1 అడపంవారు : అడపం అంటే వక్కలాకులు ఉంచుకొనే సంచి. భరిణి, మంగలి పొది, అడపంవాడు అని అర్థం. అడపంవాడు అంటే రాజులకు తాంబూలం అందించే సేవకుడు. అడపది అంటే తాంబూలపు బరిణి పట్టుకొనే సేవకురాలు అడపకత్తె అంటే అడపం ఉంచుకొని వుండే స్త్రీ అనే అర్థాలున్నాయి. అన్నమయ్య కాలం నాడు తాంబూలానికి అమిత ప్రాధాన్యమున్నట్లు కీర్తనలవల్ల తెలుస్తుంది. రాజులకు తాంబూలం అందివ్వడానికి సేవకులు సేవకురాండ్రు ప్రత్యేకంగా వుండేవారు. తాంబూలం విలాస వస్తువుగా నాటికి నేటికీ ఉంది అన్నమయ్య అడపంవారి ప్రస్తావనను రెండు రకాలుగా చెప్పవచ్చు.

మొదటిది వృత్తి వాచకంగా చెప్పడం :

మతకపు వారమూ మరగు లిందులో నేల
అతివకు నీకు నేము అడపము వారము 26-533

రెండవది తాంబూలం సేవనం గురించి చెప్పడం :

తొడ చరిచి నన్నేల అడిగేవు విడెము
అడపము వనిత నీకందియ్యగా
కదు దమకము నాపై గలవాడ నైతేను
అడియాసల బెట్టి నన్నలయించవలెనా 31-85
అడపంబు సతి వీడెమవధరింపు మటంచు
అడరి కప్పురపు బలుకందీయగా 12-23

5-2-1-2-2 ఉప్పర/ఉప్పమ్మేవాడు: షడ్రసాలలో లవణం ఒకటి. రకరకాల ఆహార పదార్థాల్ని తయారు చేయడానికి ఉప్పు అవసరం, ప్రతి మానవుని

మనుగడకు ఆహారం అవసరం. ఆహార పదార్థాలలో ప్రధానమైనది ఉప్పు. ఈ ఉప్పును తయారుచేసేవాళ్ళను ఉప్పరవాళ్ళు అంటారు. రాయలసీమ ప్రాంతాల్లో ఉప్పును తయారుచేయరుగాని ఉప్పమ్మి జీవించేవారే ఎక్కువ. ఉప్పమ్మడంవల్లనే వీరికి ఉప్పరవాళ్ళనే పేరు వచ్చింది.

అన్నమయ్య సంకీర్తనలలో ఉప్పమ్మడం :

చేరి వుప్పమ్మేవాడు చిట్లు వేగనడట
వూరకే శ్రీవేంకటేశ వోపికతోడ 6-39

చేరి వుప్పమ్మేవాడు నొకదరి చేరిచి
కూడిన యర్థము గొచుకొనీనట

అనే పాదాలలో ఉప్పు అమ్మేవారు ఒకచోట వస్తువులను భద్రపరచి బండ్లమీదో లేదా జంతువులమీదో బస్తాలు వేయించుకొని వాడవాడలా తిరిగి అమ్మి బతకడం తెలుస్తున్నది.

5.2.1.2.3 ఊడిగం/వెట్టి/సాకిరి : పరిశీలించి చూస్తే పై మూడింటి అర్థాలు ఒకటే. ఊడిగం, పరిచర్య, దాస్యం, పరిచారకుడు, సేవకుడు అనే అర్థాలు చెప్పుకోవచ్చు.

అన్నమయ్య సంకీర్తనలలో ఊడిగం/వెట్టి/సాకిరి ; అన్నమయ్య సంకీర్తనలలో వీటి ప్రస్తావన చాలాచోట్ల కనబడుతుంది. ఊడిగం అనేది శృంగార సంకీర్తనలలోనే కనబడుతుంది. అలాగే వెట్టి అనేది అధ్యాత్మ కీర్తనలలోనే కనబడుతుంది. సాకిరి అనే పదం అధ్యాత్మ శృంగార సంకీర్తనలు రెండింటిలోను కనబడుతుంది.

ఊడిగం : పూని వూడిగేలవారు పొంచి వాకిట నుండిరి
మేనులు సోకిన రతి మీదనే మెరగము 15-278

ఊడిగపు వారినేల వొంటి వానులురేచేవు
తాదుపడి లోలోనే తమకించి రతికి 19-317

కూడిన కాగిటి కూటమే మెచ్చులుగాక
వూడగపు వారి మెచ్చులొద్దికయ్యీనా 26-422

ఈ విన్నపము మరవకింకానీవు
నీవూడిగపు దాన నీచిత్తమికెను 26-464

ఊడిగాలు చేయచూచి వొగి కొంకి జెలియ
వేడుకతో పోకముడు పీడీనంటాను 29-403

బట్టుచుగప్పక కాపు పూడిగపు వారెల్ల
అట్టి దేవునికి నందగాను 31-274

మేరమీరి లూడిగపు వారిమీద సిందగట్టి
గారవించి అతనినె గాగలించేవు 31-289

వెట్టి : చుట్టమైనవాడు తన చోటికి నమ్మికే గాక
వెట్టివాడు సతమౌనా వేగినంతను 2-395

ఒట్టిన మోపులు మోవనోవక వూరు విడిచి
వెట్టివాడు పారిపోగా వెదకినట్టు 11-2-31

సాకిరి : సాకిరి వయసు సంసారము గోరు
చకుచు వాయులు జీడిమాను గోరు 10-107

బలువుడ నందు మీద పనిగొన నోపుదువు
చలివాసి మమ్మేల సాకిరి వెట్టేవు 15-223

5-2-1-2-4 కమ్మరి/కంసాలి : కంసాలి అంటే బంగారు పనిచేసే ఒక తెగ, స్వర్ణగార జాతి, కమసాలి, కంసాలి, కంసాల అంటే బంగారు పనిచేసేవాడు, స్వర్ణకారుడు అని అర్థం. అన్నమయ్య ఒక వ్యక్తి మన స్తత్వాన్ని చెబుదూ—

ఇకలేక యెదరికి యినుమడిచే వారికి
తన తంగరమడువ గడవయ్యీనా 8-61

అంటే ఇనుమును కరగించివేసే వానికి బంగారం ఒక లెక్క అనె ఉద్దేశంతో చెప్పాడు.

5-2-1-2-5 కుమ్మరం : అనాగరిక జాతి నాగరిక జాతిగా స్థిరపడిన రోజుల్లో సమకూర్చుకొన్న వస్తు సంపదలలో కుండ ఒకటి కుండలు తయారుచేయడంవల్ల వీరిని కుమ్మర వారంటారు. చిన్నతనంలో పిల్లలు ఆడుకోవడానికి చేసే మట్టి బొమ్మలు, పెళ్ళిళ్ళలో అయిరేణి కుండలు మరణానంతరం అపరక్రియలు చేయడానికి కుండలే అవసరం ప్రత్యేకించి తిరుమలలో రోజూ ప్రసాదాలు కొత్త కుండల్ని వాడడం, ప్రసాదం 'ఓటు'లో ఇవ్వడం ఆనవాయితే, అన్నమయ్య కుండలు కుమ్మరికి సంబంధించిన విశేషాలు మూడు రకాలుగా చెప్పాడు. మొదటిది 'కురువరతినంబి' ప్రస్తావన—

కుమ్మర దాసుడైన కురువరతి నంబి
యిమ్మన్న వరములెల్లా యిచ్చినవాడు 5-93

ఇక రెండవది వేదాంతంలో కుండలకు సంబంధించిన ఉపమానాలెన్నో ఉన్నాయి, మట్టి ఒకటైన కుండలు వేరని, ఎంత జాగ్రత్తగా చూసినా పగిలి పోయేవని వివరించడం—

ఇమ్మయిన పాపటబు లెన్నివలసిన బ్రాణి
సమ్మతంబున జేయ జాలుగా కేమి
కుమ్మరికి నొకయేడు గుదియకొకనాడన్నను
నమ్మి తలచిన విష్ణు నామంబుచేత 1-64
కుమ్మరవాడు లేకే కుండ దాబుట్టునా
నెమ్మి నీవు పుట్టించకనే నేనే పుట్టితినా
వమ్ముల రాట్నము నిలువక గుండ్రలు నిల్చునా
నమ్మి నీయప్పణ లేక భవనములు మానునా 2-130

మూడవది అలంకారిక దృష్టితో కుమ్మరివారి ప్రస్తావన తీసుకురావడం వేళగానివేళ ఇల్లు చేరుకొన్న మగనిని తలుపులు తెరవకుండా నిలదీసి అడిగే స్త్రీ స్వభావాన్ని అన్నమయ్య వర్ణించాడు.

ధర జక్రివైతే గుమ్మర వాడవా కాదే
సిరుల భూమి ధరించిన వాడనే
శిరసున భూమి మోచే శేషుడవా కాదే
అరయ నిన్నియు నేలే హరినే నేను 27-487

ఇందులో కుమ్మర సారెకు, సుదర్శనచక్రానికి సామ్యం చెప్పాడు.

5-2.1.2-6 చల్లలమ్మడం : పట్టణ ప్రజలకు అవసరమైన పెరుగు పాలు మొదలగునవి పల్లెలనుండి సరఫరా జేసేవారు, నాటికి నేటికి కనబడుతూనే ఉన్నారు. ప్రజలతో ప్రతి ఇంటి వ్యవహారంతో సన్నిహిత సంబంధం ఉంటుంది. అందువల్లనే అన్నమయ్య చల్లలమ్మేవారిని (వారి అందచందాలను వారి పొందు కోసం ఎగబడే నారి ప్రవృత్తుల్ని చల్లలమ్మేవారి గడుసుతనాన్ని అన్నమయ్య స్పష్టంగా చెప్పడం

మూలమూల నమ్మేడు చల్ల ఇది
రేలు బగలు గొనరే చల్ల
వడచల్లు మేని జవ్వని వాకటి కడు
జడియించు జిలికిన చల్ల

తడబడు కమ్మని తావులది మీ
రెడయ కిపుడు గొనరే చల్ల 3-297

వాడలో జల్లలమ్మే వనిత సింతేశ్రుతి
గూడినే బాడేటి చల్లకోరో చల్లా 4-109

చల్లలమ్మే చోట్ల సరసపు పొందులూ
పిల్లగోవి రాగాల పెనుపొందులు 29-114

ఒల్లననగానే నన్ను నుద్దండపు దుటారాల
చల్లలమ్మగానే వగబాటేవుగాని
కల్లలాడ నేర నీతో కపటాలు నేరనే
గొల్లదాన గొల్లదాన గొలదాన జుమ్మీ 27-373

పసిచల్లమ్మే గొల్లపడుబా నీవె
పసివడి తిరిచేవు బడినాయక 12-197

5-2-1-2-7 చాకల వృత్తి: మానవుడు అనాగరిక జాతి నుండి నాగరికజాతిగా స్థిరపడిన రోజుల్లో సమకూర్చుకొన్న నిత్యావసర వస్తువుల్లో వస్త్రాలు ప్రధానమైనవి ప్రాచీన కాలంనుండి బట్టలు ఉతకడానికి ప్రత్యేకంగా ఒక వృత్తివాళ్ళు ఉన్నారు. వీరిని వృత్తిరీత్యా చాకలివాళ్ళు అంటారు. నిఘంటువుల్లో చాకల అనే మాటకు చాకి, బట్టలు ఉతికి జీవించే జాతి, చాకలత, చాకిత, రజకి, దూతికల్లో ఒకతి, చాకలది, చాకల స్త్రీ, చాకలి చాకి, చాకలవాడు, చాకలివాడు, రజకుడు అనే అర్థాలున్నాయి. వీరిని రజకులని కూడా అంటారు.

అన్నమయ్య సంకీర్తనలలో చాకలి: ఒకచోట వస్తువు వేసి మరచిపోయి మరొక చోట వెతికే ప్రయత్నం

"కోక చాకియింట వేసి కొక్కెరాల వెంటబోతే
అకడ పురుషార్థ మరదీనా జీవుడు" 8-175

పాదాలలో వర్ణించాడు. అట్లే చాకలివాడు ప్రవృత్తినిగూర్చి

పైకొని నేటిలువగ పలుకగ వచ్చేవు
చాకలవాడవు ముంచవద్దా నీవు[?] 27-20

పాదాలలో వర్ణించాడు.

5-2-1-2-8 తలారులు: ప్రాచీన కాలంలో గ్రామ స్థాయిలో వీరికి ప్రాధాన్యం ఉండేది. ప్రతి పల్లెకు ఒక తోటి తలార్లు అన్నేవాళ్ళుంటారు. దొంగతనాలు

మొదలయినవి నేరాలు జరుగకుండా రాత్రులందు వీధులలో తిరుగుతూ కావలికాచే వాళ్ళను 'తలారులు' అంటారు. నిఘంటువులలో తలారి అంటే తలవరి ఆరెకుడు, ఆరక్షకుడు, తలయారి, కావలి కాచేవాడు అనే అర్థాలు ఉన్నాయి. 'స్థలవారః తలారో తలారి' అని సంస్కృత వాక్యం. ముఖ్యంగా వీరి వృత్తి గ్రామరక్షణ. తాళ్ళపాక అన్నమయ్య వీరిని రెండు అధ్యాత్మ సంకీర్తనలలో ప్రస్తావించాడు.

'కాయమనే వూరికి గంతలు తొమ్మిదియాయ
పాయక తిరుగాడేరు పాపపు తలారులు' 1-487

తలవరులు ముగ్గురు తగువారులే బైయారు
సొలసి అనాజ్ఞకిందు జోటేదయ్య 9-175

5-2-1-2-9 దొమ్మరులు / దిమ్మరులు : వీరు ఆదిమవాసుల జాతివారు బందిపోటు, దొంగతనం, హత్య మొదలయిన నేరాలకు పేరు పొందినవారు. వీరు సంచార జీవనులు. అందుకే వీరిని దేశదిమ్మరులు అంటారు వీరు మైసూరు, ఉత్తర ఆర్కాడు, మధుర మొదలగు ఇతర ప్రాంతాలలోనే కాకుండా ఆంధ్ర దేశంలో కడప, నెల్లూరు జిల్లాలలో కనబడతారు. వీరు దొమ్మరి విద్యలు [తాడుపై నడవడం, మొగ్గలు వేయడం, గడపై తిరగడం] వంటివి ప్రదర్శించి జీవనం గడుపుకొంటారు కొంత మంది ఇట్టలల్లి, ఈత చాపలు నేసి జీవిస్తారు. అన్నమయ్య కీర్తనలలో వీరి ప్రసక్తి చాలా చోట్ల కనబడుతుంది అన్నమయ్య కాలం నాటికే వీరు దేశ దిమ్మరులుగా ఉంటూ, ఊరూరా దొమ్మరి విద్యలు ప్రదర్శిస్తూ ఉండినట్లు కనిపిస్తుంది

దిమ్మరివలె నిటులందిరుగదువే
చిమ్ముల వలపు నీపై జిలికించు కృష్ణుడు 3-339

దేవర తానైనతడు దిమ్మరి విద్యలతడు 14-13

దిమ్మర జన్మము లేదు తెగని కోరిక లేదు
పమ్మి నీపై బెట్టిన భారమేకాని 2-86

దిమ్మర మాటలనె యాపె దిక్కుల నీ సుద్ది వింటే
యెమ్మెల నెమిసేసునో యేలగము సుమ్మీ 31-13

5-2-1-2-10 దొంగతనం :

చోరై కాగారిక సేనదస్యు తస్కర మోషకాః
ప్రతిరోధి పరాస్కంది పాటచ్చర మలిమ్లుచాః

చోరయతీతి చోరః చుర స్తేయే — దొంగిలించువాడు చుర్యా చౌర్యం శీలమస్యేతి చౌరః – దొంగిలించుట స్వభావంగా కలవాడు. ఏక మనం బాధం ప్రయోజన మస్యేతి ఐకాగారికః – దొంగిలించుట కొరకు జనసమర్దంలేని ఇల్లు ప్రయోజనంగా కలవాడు స్తేనయతీతి స్తేనః స్తేన చౌర్యే-ముచ్చిలించేవాడు, దస్యత్యుపక్షిణోతి కదా చిదితిదస్యుః —ఒకానొకప్పుడు చెడిపోయేవాడు, తత్ చోరకర్మ కరోతీతి తస్కరః. డు కృఞ్ కరణే . దొంగతనం చేసేవాడు. ముష్ణాతీతి మోషకః ముష స్తేయే — దొంగిలించేవాడు ప్రతిరుణద్ధీతి ప్రతిరోధీ రుధిర్ ఆవరణే – అడ్డగించేవాడు. పరానాస్కంద యతీతి పరాస్కందీ. స్కందిర్గతి శోషణయోః–పరులను శోషింప చేసేవాడు. పాటయన్ విదళయన్ చరతీతి పాటచ్చరః – చరగతి భక్షణయోః పీడిస్తూ జరిగచేవాడు.

కళలో చౌర్యం అనేది ఒకటి నైపుణ్యంతో చౌర్యం చేయడం మృచ్ఛ కటికంలో ప్రస్తావించబడింది, ప్రజలకు ప్రాణ, మాన, ధన రక్షణలేని రోజులలో చోరులకు భయపడడం నాటికి నేటికి సమానం. భగవంతుని చౌర్యునిగా చిత్రీకరించడం భాగవతంలో కనబడుంది. ఈ ఛాయలతోనే అన్నమయ్య శ్రీకృష్ణుని లీలా విశేషాల్ని చెప్పాడు. శ్రీకృష్ణుని లీలా విశేషాలు—

వీడివో యిదె వింత దొంగ
వేడి పాలు వెన్న వెరజిన దొంగ
వెలయ నీట జొప్పు వేసేటి దొంగ
తలగాన నీకు దాగు దొంగ
తలకక నేల దవ్వేటి దొంగ
తెలిసి సందెకాడ దిరిగేటి దొంగ
అడుగు కింద లోకమడచేటి దొంగ
అదరి తల్లికి నైన నలుగు దొంగ
అడవిలో నెలకొని యున్న దొంగ
తొడరి నీలి కాసెతో నుండు దొంగ 1-322

ఈ సంకీర్తనలలో దశావతారాల వర్ణనలు కనిపిస్తాయి.

అటు దేవతలకెల్ల అమృతమిచ్చి నీవు
యిటు వెన్నదొంగలట కేమందుమ 2-31
అతడితడా వెన్నలంతట దొంగిలునాడు
యెతులకు మద్దులు రెండిల దోసినాడు 10-6

పెంట పెరుగుల దొంగ పెండ్లి కొడుకు భూమి
బెంటిపోతుల గూరిచె బెండ్లి కొడుకు 12-186

భంగపెట్టి గొల్లవారి పాలు వెన్నలు
దొంగిలించు కొరకే తోవలనెల్లా
వెంగిలించి చేతులెత్తి వెలగుచును వీడె
దొంగి దొంగి తిరిగేని తోలరమ్మా 12-257

దొంగిలి మా గుట్టులెల్లా దోవవేసి మరుబారి
భంగపెట్టితిరి గావో భామలారా 11-3-37

తాత్వికంగా దొంగతనాన్ని వివరించి చెప్పడం:-

తొలుత పంచేద్రియపు దొంగలవద్ద నున్నాడ
వెలయ నీ సొమ్మనుచు విడిపించు కొనవే 2-5

అంగడి నెవ్వరు నంటకురో యీ
దొంగల గూడిన ద్రోహులను 1-241

ఎందరొకో రాజుల చోరుల హింసలకు లోనయినవారు 2-138

ఏడమట్టాలేడ బంధులేడ పొందులెవ్వరూ
తోడైనవారు గారు దొంగలుగారు 11-3-22

తన కాలంనాటి రకరకాల దొంగతనాల్ని చెప్పడం:-

తోటకూర దొంగలాల కొయ్యలులాల
కాటకపు మీ మోహమున నమ్మవెట్టవచ్చును 11-3-53

నెరులు దొంగిలించినట్టి నీలవేణి యొకతె పెద్ద
తురుము దురిమి చల్ల కడవతో విలాసనుమరగా 12-241

5-2 1-2-11 పూత, పూస, బొమ్మల పని: తాళ్ళపాక అన్నమయ్య కాలం నాటి వివిధ వృత్తుల్ని ప్రస్తావించాడు సాధారణంగా మానవుడు చేసే వృత్తుల్నే కాకుండా హస్తకళా విశేషాలకు కూడ తన సంకీర్తనలలో స్థానం కల్పించాడు అన్నమయ్య ఏ చిన్న విషయాన్ని వదలలేదు. ప్రతి చిన్న వృత్తిని సూక్ష్మంగా పరిశీలించాడు అనడానికి—

పూతపనిని గూర్చి 'చెంబు మీదికనకపు బూత' [7-1] అని,
పూసపనిని గూర్చి 'లక్క పూసకపురులు' [7-34] అని,

ప్రస్తావించాడు. అదే మోస్తరుగా బొమ్మల వృత్తికి సంబంధించిన ప్రసక్తి. వాటిలో రాతి బొమ్మ, మాని బొమ్మ, తోలు బొమ్మ [5-189] మొదలుగునవి.

5-2-1-2-12 బొమ్మలాట; మానవుడెరిగిన మొట్టమొదటి రూపకం బొమ్మలాట ఇది అతి ప్రాచీన కళా రూపం. సామాన్య మానవుని సహజమైన కథా శ్రవణత్వమే క్రమంగా గాన రూపం కథా కాలక్షేపాలకు, బొమ్మలాటలకు, నాటకాలకు దారి తీసింది. క్రీ. పూ. 3వ శతాబ్దంలోనే తోలు బొమ్మలాట ప్రచారంలో ఉన్నట్లు కనబడుతుంది. పూర్వం వినోదంతోబాటు విజ్ఞానాన్ని, వార్తాపత్రికలు ఆకాశవాణి లేని రోజుల్లో వార్తా ప్రసారాన్ని ప్రజలకు అందించిన బొమ్మలాట మానవుని ఆది వినోదం, పండిత పామర జనరంజకమై అరుబయట చీర మరుగున ప్రదర్శింపబడే ఈ తోలు బొమ్మల కళ తెలుగువారి ప్రాచీన కళాఖండాలలో మొదటిదిగా ప్రసిద్ధికెక్కింది. బొమ్మలాడిస్తూ ప్రజానీకానికి పరమార్థం బోధించేవారు బొమ్మలాట వారు.

బొమ్మలాటను వేదాంతంలో జోడించి చెప్పడం :

ఆటవారి గూడి తౌరా
ఆటవారి గూడి అన్నిచోట్ల బొమ్మ
లాటలాడించ నధికుండ వైతివి

గురుతరమగు పెద్ద కొట్టాము లోపల
తిరుమైన పెనుమాయ తెరగట్టి
అరయ నజ్ఞానము లవి యడ్డముగా జేసి
పరగ సుజ్ఞాన దీపములు ముట్టించి

తోలుబొమ్మలు దొరకొని గడియించి
గాలిచేత వాని గదలించి
తూలేటి రసములు తొమ్మిది గడియించి
నాలుగు ముఖముల పలువున నాడించ

నిన్నే మెత్తురు గాని నీకేమి నీలేదు
మన్నించు దాతలు మరిలేరు
యెన్నగ దిరు వేంకటేశ్వర నీదాసు
లున్నతులై నిన్ను నుబ్బించి పొగడగ 1-163

బొమ్మలాటలు ఆడే విధానం, విశాల ప్రదేశంలో తెరగట్టడం, దీపములు పెట్టడం, తోలుబొమ్మల్ని గాలిచేత కదిలించడంవంటి విధానాల్ని చెప్పాడు, ఈ బొమ్మలాట చూచి ఆనందించేవారేకాని వారికి దానం చేసేవారు లేరని అన్నమయ్య వేదాంత ధోరణి వ్యక్తం చేశాడు. ఈ బొమ్మలాటవారు ఊరూర తిరిగే సంచారులు అని అన్నమయ్య—

పోరా పోరా యమ్మలాల బొమ్మలాట వారము
యీ రసాన మమ్ము నిట్టే యేమి సేసేరు
ఊరు లేని పొలమేర వాడలు మోచుకొని నేము
తేర దేహ మెక్కుకొని తిరిగేము
వారు వీరనుచు వట్టి వావులు సేసుకలేని
పేరు వెట్టుకొని లోలో బిరువీకులయ్యేము 11-3-7

స్పష్టం చేశాడు. అలాగే అన్నమయ్య బొమ్మలాట ప్రసక్తిని చాలాచోట్ల ప్రస్తావించాడు

తోలుబొమ్మలము నీవే తొడరి యాడింతు గాక
యీతల నుండిన నేము యేమి సేతురయ్యా 31-253
బొమ్మలాట నిజమంటా బూచిబూచి మెచ్చినట్టు
తెమ్మనగా శివమాడి తాదేవరైనట్టు 2-37
ఆడే బొమ్మలవారు ఆడించే సూత్రము నీవు
యేదో ఇన్నాళ్ళు నేను ఇదెట్లనైతిని 26-392

5-2-1-2-13 మంగలి: ఇది ప్రాచీన కాలంనుండి ఉండిన వృత్తి. వీరినే నాయీ బ్రాహ్మణులని అంటారు.

కాపుటూరి మంగలోజు గడిమీది రాజుకాగా
కాపులెల్లా పని మాని కందినయట్లు' 11-2-31

5-2-1-2-14 మేదర వృత్తి: మేదర అంటే వెదురు చాపలు మొదలగునవి అల్లి జీవించే జాతి. మేదరవాడు, మేదరిది అని అర్థాలు. మేదరి (మేదర + ఇ) మేదరివాడు, కటకారుడు అనే అర్థాలున్నాయి వీరినే వేదుకలు అని అంటారు ఎరుకలలో ఎరుక చెప్పడం, బుట్టలల్లడం. ఆయుర్వేద మందులు అమ్మడంవంటి వివిధ వృత్తులున్నాయి. ఈ మేదర వృత్తివారుకూడా ఎరుకలే. అన్నమయ్య సంకీర్తనల్లో—

మేదరింటి లంజవోయి మేదినీశు దగులగ
గోరికలకు విటులెల్ల గల్గిన యట్టు 11-2-31

మేదరవాళ్ళ ప్రసక్తి కనిపిస్తుంది. మేదరలు, దొమ్మర జాతి స్త్రీలలో విశృంఖలత్వం ఉండడం, రసికులు వారి వెంట బడడం అన్నమయ్య కాలంనాడే వుండేదనడానికి పై వాక్యాలు సాక్ష్యాలు.

5-2-1-2-15 విప్రవినోది: 'విప్రవినోది' అనే మాటకు విప్ర గృహాలలో వినోదం కలిగించేవాడు లేదా విప్రులలో వినోదం కలిగించే ప్రవృత్తి కలిగిన వాడని చెప్పడానికి వీలుంది. ప్రాచీన కాలంలో మంత్రి సైన్యాధిపత్యంలాగే సభలో వినోదం కలిగించేవారు కూడా తరతరాలుగా రాజును ఆశ్రయిస్తూ బ్రతుకుతూ ఉన్నందువల్ల వీరు ఒక ప్రత్యేక కులంగా పేర్కొనబడ్డారు. ఏమయినా వినోదం కలిగిస్తూ అందరిని సంతోష పెట్టడం వీరి వంతయింది సదాశివరాయల కాలం నాటి క్రీ. శ. 1547 సంవత్సరం శాసనంలో మొట్టమొదటి 'విప్రవినోది అనే మాట కనిపిస్తుంది, విప్రవినోది వల్లభయ్య క్రీ. శ. 1500 విప్రవినోది మల్లి క్రీ. శ. 1552, విప్రవినోది పెంకేశవయ్య క్రీ. శ 1552 పేర్లు అనాటి శాసనాలలో ఉన్నాయి ఇవేగాక క్రీ. శ. 1554, 1555, 1556, 1558, 1559 కాలంనాటి శాసనాలలోను విప్రవినోది అనే మాట విరివిగా వాడడం జరిగింది రాజులు విప్రవినోదుల్ని బాగా సత్కరించే వారనడానికి ఇవన్నీ సాక్ష్యాలు. సదాశివరాయలకు పూర్వుడైన అన్నమయ్య

'అంచెల విప్రవినోదియై తిరిగేటివాడు' 30-112

అని విప్రవినోదుల్ని ప్రస్తావించాడు,

5-2-1-2-16 వేశ్యావృత్తి: సాధారణంగా ధర్మం లేక ఆచార నియతికి విరుద్ధంగా చరించడం వ్యభిచారం లేక వేశ్యావృత్తి అవుతుంది మనుషుల అజ్ఞానానికి మూర్ఖత్వానికి నిదర్శనంగా మతం పేరుతో దేవుళ్ళ కొరకు సృష్టింపబడిన దేవదాసీ వ్యవస్థ వేశ్యావృత్తి ఇది భారత దేశంలో శాశ్వతమైన ప్రాతిపదికగా నిలిచింది. స్త్రీని భగవంతునికి సమర్పించి భోగ భాగ్యాలను మోక్ష ప్రాప్తిని పొందవచ్చుననే నమ్మకం భారత దేశంలో క్రీ పూ. 3వ శతాబ్దంలో బలంగా ఉండేది దేవుళ్ళకు, దేవతలకు అంకితం చేయబడిన కన్నెపిల్లలు దైవసేవలో మునిగి తేలుతూ దేవదాసీలనే పేరుతో పిలువబడినారు. కాలక్రమంలో వీరే వేశ్యలుగా భ్రష్టులైనారు మానవుడు తనకు తగని పొందు కోసం ఆలోచించడం, పరితపించడం ఒనో వ్యభిచారం. అలా కాకుండా ఒకరికి ఇష్టమున్నా లేకపోయినా తన కోరిక తీర్చు

కోవడమే పరమావధిగా, ఏకైక లక్ష్యంగా భావిస్తూ, నీతినియమాలు లేకుండా వ్యభిచరించడం కాయిక వ్యభిచారం. మానసికోద్వేగానికి అతీతంగా స్త్రీలు ధనార్జన కోసం చేసే వృత్తిని పడుపు వృత్తి లేక వేశ్యావృత్తి అంటారు. తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనల్లో వేశ్యల ప్రసక్తి చాలాచోట్ల కనిపిస్తుంది. వాటిని మూడు రకాలుగా వర్గీకరించవచ్చు మొదటిది తన కాలంనాటి సామాజిక స్థితిని వ్యక్తం వేయడం.

మేదరింటి లంజవోయి మేదవీథ దగులగ
గోదిలికు విటులెల్ల గుల్లినయట్టు 11-2-31

రెండవది ఆనాటి సమాజంలోని ప్రజల మనః ప్రవృత్తిని చెప్పడం,

చేసుకొన్న యిల్లాలు చేరువనే వుండగాను
వేసరక వెలయాలి వెతకినట్లు
బడిదప్పి తిరిగేటి పడుచుల తమవారు
తడయక తెచ్చుక ఆదరించినట్లు 6-5
ఇంతజేసేసెబో దైవ మింతలోననే అయ్యో
సంతపాక లంజ దెచ్చి సన్యాసి జేసె 5-185
ఎంత సేసెబో దైవ మింతలోన నయ్యో
సంతపాక లంజ వలె చల్లు జూపులేటికి 4-30

మూడవది కేవలం మానవులకే కాకుండా దేవతలకు కూడా సాని సహవాసం వున్నట్టు చెప్పడం,

కొండవంటి దొరవని కుంచనీకు వేయగాన
న్నండ గూచుండు మనుచు నానవెట్టేవూ
దండితోడ నూడిగపు దాననయ్యే నంటేనేల
చండిపోరి నీదేవుల సాది జేసేవయ్యా 17-504

మనో వ్యభిచారాన్ని చెప్పడం—

'చక్కగా మనో వ్యభిచారంబున
జలయించుంగాక' 2-190

ఇలాంటి వేశ్యావృత్తి తమిళ వాఙ్మయంలో 'ఉలా' ప్రక్రియల్లో కనబడుతుంది దాక్షిణాత్య ఆంధ్ర వాఙ్మయాల్లో ఇలాంటి 'ఉలా' ప్రక్రియలు ఉన్నాయి.

సంఖ్యాసూచిక

1 మన ఆలయముల చరిత్ర—అనుబంధం - పుట 40

## 6. సాంస్కృతిక వ్యవస్థ

మానవ జాతికి 'సంస్కృతి' అనేది ఒక ఉన్నత లక్ష్య స్థానం. సంస్కృతి అంటే ఒక జాతి అభిమార్గంలో నడిచిన రీతి. ఒక వ్యక్తి అభివృద్ధికి చేసే ప్రయత్నాన్ని సంస్కారం అనవచ్చు. జాతులుగాని, సంఘాలుగాని, భౌతికంగా, మానసికంగా ఉచ్ఛదశ పొందడానికి చేసే నిరంతర యత్నమే 'సంస్కృతి' అని చెప్పవచ్చు. సంస్కృతి ఉభయాత్మకంగా ఉంటుంది, సౌజన్యం, దాక్షిణ్యం, నిస్వార్థం మొదలైనవి సంస్కృతి అనిపించుకొంటే దౌర్జన్యం, నిర్దాక్షిణ్యం స్వార్థం అనేవి 'సంస్కృతి' అనబడతాయి. సంస్కృతికి పర్యాయ పదంగా కొందరు నాగరికత అనే పదం వాడుతున్నారు. నగరంలో నివసించేవారు నాగరికులు. వారి వేష భాషలు నాగరికత అనబడతాయి. పల్లెటూళ్ళలో ఉండేవారి కట్టుబొట్టులు, మాటలతీరు కొంచెం మోటుగా అసంస్కృతంగా ఉంటాయి. వీటిని అసంస్కృతం అనడంకంటే కల్లకపటాలు లేని మానసిక స్థితిగా చెప్పవచ్చు. వారి చేతలు వాటు మరుగులు లేకుండా ప్రకృతికి మిక్కిలి దగ్గరగా ఉంటాయి

అన్నమయ్య సంకీర్తనలలో వ్యక్తమయ్యే సంస్కృతిని రెండు రకాలుగా వర్గీకరింపవచ్చు మొదటిది జీవన సంస్కృతి, రెండవది కళా సంస్కృతి

6 - 1 జీవన సంస్కృతి: మనిషి బతకడానికి నిలదొక్కుకోడానికి సాధారణ సభ్య వ్యక్తిగా చెలామణీ కావడానికి అవసరమైన హంగులన్నీ జీవన సంస్కృతిలో చేరతాయి. ఈ దృష్టితో పరిశీలించగా ఈ విభాగంలో గృహోపకరణాలు, వివాహ వ్యవస్థ, కుటుంబ వ్యవస్థ, వంటకాలు, పండుగలు, పబ్బాలు, ఆహారాలు, నమ్మకాలు చేరతాయి.

6-1-1 గృహోపకరణాలు : అటవీకుడైన మానవుడు వ్యవసాయం నేర్చుకొన్న తర్వాత స్థిర ప్రాంత జీవియైనాడు. స్థిర జీవి కావడంవల్ల వ్యవసాయం సాఫీగా జరగడానికి ఇల్లు అవసరం అయింది, అపైె ఇంటికి కావలసిన హంగుల్ని సమకూర్చడం అనివార్యమైంది. అన్నమయ్య సంకీర్తనలలో గృహోపకరణాల ప్రస్తావన విరివిగా ఉంది. ఈ గృహోపకరణాలను రెండు రకాలుగా ప్రస్తావించ

వస్తు— 1 గృహం లోపలి మండువాలలో కనిపించేవి, 2 కలవార ఇండ్లలో కనిపించే విలాస వస్తువులు.

1 గృహం లోపల మండలవాలలో కనిపించేవి :

అటక
అతల నటక ముందినట్టి వీడి వెయ్యంటదు
జాతి దేహము మోచిన సహజమింతే 7-54

ఉట్లు :
ఉట్లమీదట నున్న పాలు వెన్న
చట్ల తోడనే సాధించీ 29-331
ఉట్టులపై తేనెలు వుడివాని మాటలు
యిట్టే యేమడిగేవు ఇదిగో మా సుద్దులు 29-32
ఉట్లమీదటి సుద్దులో హెరాయిన్ని యాసారాలు
చెట్లు బాములలోని చేతల మావి 3-67

కంచం ;
గుత్తముగా నెల్లవారు గుడిచేటి కంచము
ఎత్తుకలో బెట్టుకొనె నెవ్వడె దొంగ 12-154
పొంచిన నీ మన్ననకు పొగడు చుండుదుగాక
కంచములో నమృతము కడకు బోదోతునా 27-52
మంచమెక్కకు మంటిగా మాటలు చెప్పదుగాని
కంచము పొత్తు మనకు గద్దా బేధము 26-222

కడవ :
దొంతుల కడవలోన దొరలి దాచిన పెద్ద
పొంత కూటికుండ గొంట బోయెనెవ్వడో 12-154
పాల కడవలను బానల వెన్నలును 4-114

కాగు :
కమ్మని నేతులను గడ్డల జున్నులను
కమ్మి పెద్ద కాగులతో కాగంగాను 4-114

కూటి కుండ
దొంతుల కడవలోన దొరలి దాచిన పెద్ద
పొంత కూటికుండ గొంట బోయె నెవ్వడో 12-154

గంప :
గంపెడుముక దినగా నొక పరిగింజ
తెంపున గలసితే తెలియ నెట్టువచ్చు 7-260
కాకి జున్ను జున్నులంటా గంపెడేసి తినిపించి
వాకొలిపి బాలులెల్ల వాపోవగా 6-167

| | | |
|---|---|---|
| | వలపు గంపల బెట్టి వడిదెల కె తవయ్య<br>యిలనిట్టె యాసోదము యింకా నెంత గలదో | 28-477 |
| గడ్డపార : | గడ్డపార మింగితే నాకలి దీరీనా యీ<br>వొడ్డిన భవము దన్ను వొడకమ్మగాక | 5-119 |
| గొడ్డలి: | ముంచి ముంచి నీటిలోన మూలదాన బెట్టుకొన్నా<br>మించిన గొడ్డలి నేడు మెత్తనయ్యీనా | 5-190 |
| గొడుగు : | చల్లలమ్మే వారితోడ జాణతనాలా<br>చెల్లబోకుండ గొడుగు చేసి యెత్తెనీవు | 26-140 |
| చాప : | కూపెట్టు చదువుల కొనల చేరిటివాడు<br>పూప కొడుకు గని బూములేలేటివాడు<br>సాప నీటికింద సతినంక బెట్టుక<br>తీపుల తిరుమల దేవ రైనాడే | 30-13 |
| | కడలేని నిట్టూర్పు గాలి విసరిగాను<br>జడియు కోరికలనే చాపలెత్తి | 9-99 |
| | చాప కింది వెల్లువాయ జాలదా సరసము | 26-113 |
| చెంబు : | కుమ్మరావమున చెంబుకోరి వెదకనేల<br>నమ్మిన శ్రీపతి గొల్చి బ్రదుకరో ప్రజలు | 10-135 |
| దొంతి : | దొంతుల కడవలోన దొరలి దాచిన పెద్ద<br>పొంత కూటి కుండ గొంట బోయె నెవ్వడో | 12-154 |
| | దొంతి బెట్టిన కుండలు తొడరి జన్మములు | 6-133 |
| | దొంతి విషయములాల దొరలాల | 7-113 |
| | దొంతినున్న వలపులు దోమటి దొడుకు కొంటా | 26-351 |
| పీట : | పెక్కు కానికెలొసగి పీటపై గూచుండబెట్టి<br>గక్కన నీమనసెల్ల గరపించెను | 29-109 |
| | కాగిటనే పీట వెట్టి కుడురతుల వేడుక<br>బాగుచు బెండుడీ వడతి | 29-295 |
| | అనలెప్పి పెట్టుకొన్నానవి నేడు నిజమా<br>పిలిచి వానికె పీటపెట్టినప్పటికిని | 3-406 |

దివ్వె : ఎలమి నీరొకల కెదురులు చూడగాను<br>
వెలయగ దివ్వెలేకే వెలుగనిపించెను 29-127

దీపం : తెలియనట్టి చూపు దీపాలు గలుగగ<br>
కలికి తురుము చీకటి నెరసె 27-462

ఉన్నతి దీపము వట్టి వొగి నూతబడనేల<br>
పన్ని నీ దాస్యము గల్గ బహుకర్మమేల 9-124

దీపము పట్టుక నూతబడిన మత్తుని వలె 8-85

నూలుపోగు : నూటికొక్క నూలిపోగని<br>
కూటువలై కైకొనుటిక గాక 26-226

బండి : చించుక మిన్నుల బారే చింకలను బండిగట్టి<br>
మంచుకొనే మన్ననవి వసమయ్యీనా 5-119

బాన : ఆరగించి యట సగబాళ్ళు<br>
పారవేసిన బానలివిగో 12-226

పన్నారు దొంతులెక్కి బానల పెరుగునేయి 30-267

బిందె : పెక్కువగా నుట్లలో బిందెల నించిన నవే<br>
చొక్క యశోద బిడ్డకు జాటేరు నుండి 5-159

బుడిగి : పొడవాటి వుట్లెక్కి బుడుగుల తోడి వెన్న<br>
తొడికి వెట్టీ దన తోడివారికి 30-267

ముంత : ఏటి బ్రదుకు యేటి బ్రదుకు<br>
ముంత నీళ్ళనే మునిగేటి బ్రతుకు 10-25

ముంతలోని నీటి మునిగి లేచుట<br>
వుట్టిపై బేరలాట మూర బెత్తుల కూడు 2-115

మూకుడు : ఏమైననాడే వారి నేమందును<br>
మేము చూచితే చెరువు ముయ్య మూకుడున్నదా 25-275

రోకలి : కలికి దుర్మోహపు రోకలి వేసి<br>
తలచి తనువులను దంచీ మాయ 5-72

రోకలివంటివాడ రోటిలోన పోట్లకు<br>
యేకటి నన్నొటువలె నేలితివి దైవమా 10-23

రోకటి కైదవవాడు రోలగట్టు వడ్డవాడు
ఆకటికి పాలువెన్న లారగించేవాడు 4-154

రోలు : రోకటి కైదవవాడు రోలగట్టువాడు 4-154

కలవారి ఇంఢ్లలో కనిపించే వస్తువులు :

అద్దం : సుదతి యద్దము జూచి చుక్కబొట్టు వెట్టుకోగా
వుదుటున నిప్పుడే వొడివట్టేవు 28-168

వదనము తాజూడ వసము గాకుంటే నద్దము
యిదె చూచు కొమ్మనటే యిట్టెనన్ను గూడెను 27-217

అంగన నీమోము అద్దము విభునికి
కంగుదేరి మేల్కను వేళ 30-218

అలరు పానుపు : అలసితి నంటా నలరు బానుపుమీద
పులకల మేనితో బొరలేడీని 12-117

ఉయ్యాల : పెనుగొన్న హారములు బెరసి వుయ్యాల లూగ
మునుకొని పలుమారు మొక్కి నీకు జెలియ 28-212

ఉయ్యాల మంచము మీద వొరసే నీనాయకుని
కొయ్యరతుల కాగిటి గూట బెట్టరాదా 27-144

చప్పర మంచం చెప్పరాని విన్నియను వి త్తగించి చూతుగాని
చప్పర మంచములోని చక్కని కోమలిని 12-16

తూగుటుయ్యాల : బయ్యనె బంగారు తూగుటుయ్యాల మంచము
పయ్యెద చెరగు జార బవ్వళించి 12-68

తూగు మంచం : వుయ్యని నీమేని తావిపువ్వల చప్పరము
తొయ్యలి నీ కొగిలిది తూగు మంచము 12-206

దోమతెర : తుదపిందె డిగినట్టు దోమతెర మరగున
నిదురవో తా బొంకేవు నేరుపరివయ్యా 29-130

జడికొని దోమతెర చాటున గూడి మాకు
నడియాలూలు చూపేవు అంతలో నీవు 26-235

దోమతెర మంచం: దోమతెర మంచముపై తురుము వీడగను
తామసించి లేవదిదె తలనొప్పినసుచు 12-41

దొమ్మి గూడితిరిత్తి దోమతెర మంచములో
అమ్ముడు జీతములాయ నంపరాదామమ్మ 30-105

మగువ నా దోమతెర మంచములో నున్నది
నగనేల అప్పుడుగా నన్ను మెచ్చేది 27-45

నిలువుటద్దం : నిలువుటద్దములో నీనీడ నీవు చూచుకోగా
కలికి కాగిటబట్టి కద్దాలేదో 27-39

నెలత చెక్కులె నాకు నిలువుటద్దములు
అలరుల తావి పూర్పులాల పట్టాలు 26-7

పట్టెమంచం : ఎట్టు బొంకెదవె చెలి యిందాక బంగారు
పట్టెమంచము మీద బవళించి నీవు 12-184

పచ్చడం : సారె నీమాటలు విని సంతోసాన నవ్వితేను
గారవించి పచ్చడము గప్పి కూడేవు 30-264

పరగనాతనికి నీ పచ్చడము గప్పేవు
పొరుగున నెన్నటి పొందులే నీకు 30-382

పైకొని తెరవేయవే పచ్చడము గప్పవేనీ
నీకు నాతనికి నివే నెపములుగావా 28-198

పరుపు : పరపుపై బవళించి పచ్చిగానే నిన్నుగూడి
సరుస మోములు చూచి సారెకు నవ్వి 28-88

పరపుపై బవళించి బాసలెల్లా జేసేవు
అరసే నింకొక్క మాటు అవునాయిది 27-175

పానుపు : పరిపరి విధముల బానుపుపై బొరలగా
శిరసు తురుము వీడి బెదరగాను 30-19

కూడే పానుపుపైని సిగ్గులు జాఱును 30-239

మంచం : మంచము మీదికి దీసి మన్నించితి వన్నిటాను
అంచెనాట దానిగోడు ఆలించితిగా 22-17

మంతనాన తలపోసీ మంచము మీద 29-93

పానుపు : బాగుగ నిద్రించేవాడు పైనేల వొరగేనే
వేగమే పానుపుమీద విహరించు గాక 26-25

రవ్వ సేయా బనిలేదు రాజసాలు బనిలేదు
పవ్వళించి వానుపుపై బలుకని మీదను 26 69
అడగి వనమురెచె నప్పుడే నీమాటలు
పడతి పానుపు చేరె పరవశమునను 26 74

రత్నాల పెట్టె: రమ్మనవమ్మ విభుని రత్నాల పెట్టె
విమ్ముకొన గోళ్ళనారీ శిరోమణి 29-71
చంగన దాబవ్వళించే శయ్యపై బొరలితే
రంగుగా గళలు దాకె రతినది వాలదా 30-207

శయ్య: చంగన దా బవ్వళించే శయ్యపై బొరలితే
రంగుగా గళలు దాకె రతినది వాలదా 30-207

ఈ విధంగా తాళ్ళపాక అన్నమయ్య మన నిత్య జీవితంలో కనబడే వివిధ గృహోపకరణాల్ని తన కీర్తనలలో ప్రస్తావించాడు.

6-1-2 వివాహ వ్యవస్థ: సామాజిక జీవనంలో వివాహానికి చాలా ప్రాధన్యం ఉంది. ఒక సామాజిక వ్యవస్థగా వేలకొలది సంవత్సరాలనుండి పరంపరగా వచ్చిన వివాహం, సంస్కృతి యొక్క స్వరూపాన్ని తెలుసుకోవడానికి చాలా ఉపయోగ పడుతుంది. ప్రాచీన భారతీయ దృక్పథంలో వివాహం కూడ ఒక సంస్కారం. వివాహం వైయక్తిక సామాజిక సంబంధాల మధ్య కొ. డీ లా టిది ఇది రెండు వర్గాల మధ్య సంబంధాన్ని పెంపొందిస్తుంది. శారీరక సంబంధాన్ని మరి ఒక సామాజిక సంబంధంగా వివాహం నిర్వహించే పాత్ర పరిశీలనార్హం. అధర్వణ వేదం, ఐతరేయ, ధర్మసూత్రాలు, స్మృతులు మొదలగు వాటిలో దాంపత్య ధర్మం సూత్రీకరించబడింది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లోని ప్రజల వివాహ విధులు అశ్వలాయన గృహ్య సూత్రాల్లో వర్ణించబడ్డాయి భారతీయ వివాహం సుఖ దుఃఖాల్లో అద్వైత భావంతో ఉండే దాంపత్యాన్ని ఆదర్శంగా తీసుకొని రూపు దిద్దుకొన్నది.

మానవుడు పుట్టుక చేతనే ఋణపడి ఉన్నాడు ప్రతి వ్యక్తి ఋణత్రయం తీర్చాలని పెద్దలు అంటారు. ఋణత్రయం అంటే దేవఋణం పితృఋణం, ఋషి ఋణం. ఇందులో పితృఋణం అంటే జీవరాసుల ఆధానం. అంకురం, ప్రజననం, అనే విశ్వకర్మలోని భాగాలు యెడ మానవుడు తన బాధ్యతను సక్రమంగా నెరవేర్చడం. ఋణం తాను సంతానవంతుడైతే తీరుతుంది, ప్రజాయై గృహమేధి

నామ్ అని రఘువంశం. అందువల్ల సమాజంలో వివాహానికి అత్యధిక ప్రాధాన్యం ఉంది. అన్నమయ్య సంకీర్తనల్లో వివాహ విధులు రెండు రకాలుగా వర్గీకరింపవచ్చు మొదటిది స్వామి వారికి జరిగే కళ్యాణోత్సవాల వర్ణన రూపంలో ఉండడం. రెండవది శృంగార సంకీర్తనలలో నాయికా నాయిక ప్రసంగాలలో భంగ్యంతరంగా గోచరించే వివాహ విధులు. అయినా అన్నమయ్యకు సమస్తం వేంకటేశ్వర స్వరూపమే కనుక ఈ తేడాలలో సూక్ష్మంగా పరిశీలించవలసిన అవసరం లేదు. అన్నమయ్య ప్రధానంగా దాక్షిణాత్య కర్ణాటాంధ్ర వివాహ పద్ధతులు, వారిచ్చే దేశీయాచారాల ప్రాధాన్యం సంకీర్తనలలో స్పష్టం చేశాడు.

బొమ్మల పెళ్ళి: సామాన్య మానవ జీవితంలో చిన్నపిల్లలు బొమ్మలు పెళ్ళిళ్ళు చేయడం సహజం. ఈ బొమ్మల పెళ్ళి ఆడేవారికి ఆనందం, చూచేవారికి ముచ్చట. ఈ ఆటలు ముగ్ధత్వానికి ప్రతీకలు. అన్నమయ్య తన సంకీర్తనలలో ఈ బొమ్మల పెళ్ళిళ్ళను పేర్కొన్నాడు.

పెంచియిద్దరము బొమ్మ పెండ్లిండ్లు సేతమంటే
కొంచి నాతో తానేల సిగ్గు వడీనే 18-243

పిన్న దాననై బొమ్మ పెండ్లి నేజేయగాను
నన్ను జూచి నీవునాడే నవ్వితివి గదరా 26-45

మేలుకట్లు: నిఘంటువులలో మేలుకట్టు అంటే చాందినీ. వితానం, ఉల్లెడ అనే అర్థాలున్నాయి. కానీ గ్రామ ప్రాంతాలలో ఇప్పటికి స్వామి వారిని ఊరేగించే వాహనానికి పై భాగంలో చేసే అలంకరణను మేలుకట్టు అంటారు. అన్నమయ్య సంకీర్తనలలో ఈ మేలుకట్ల ప్రస్తావన —

మెరసి పెండ్లికి వలె మేలుకట్లు గట్టించి
పరిగొన ముత్యాలపేట పట్టు వెట్టెను 18-406

మేనరికము: ఈ మేనరికాన్ని ఔత్తరాహులు అప్రశస్తంగా భావిస్తారు. కాని దాక్షిణాత్యులలో ఈ విధానం అర్షసమ్మతం. తెలుగు వారికి చాలా ప్రియమైనది. మేనరికం. మేనరికాన్ని అన్నమయ్య చాలా కీర్తనలలో వర్ణించాడు.

మేనవాడవటు గాన వెండగట్టు కొనిపించె
తానె అలుమేలు మంగ తమకమేల 13-202

నారాయణుడు భవివరుడు దాగాగానే
మేరబాండవు లెచ్చిరి మేనవావిని 8-258

మేటి నన్ను మెచ్చబోయి మేనవావి చుట్టుకొంటే
మేలువెట్టీ దమకము యేమీ సేతురా 17-455

పాలవెల్లి బుట్టె నాకె పాలవెల్లి యిల్లునీకు
మేలు మేలు యిద్దరికి మేనవావి 26-201

మరదలు: మరదలితో సరసమాడడం సహజం. ఈ సరసం అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో మరదలిని సంబోధించడం కనబడుతుంది.

మక్కువతో నీ మేన మరదలిదివో వచ్చె
చక్కగా బాధాల్లికై పైజాచవయ్యా 28-539

మరిగె మరదలపై మనసు పెట్టుకుండగ
గరిమనే బైకొంటే కనుపచ్చీనా 29-308

అగపడి సరసము లాడితే సమ్మతించీని
గతిననీ మేనమరదలు గాబోలు 28-520

బెరసి మేనమామ బిడ్డకునై పోయి
నిత్తపు బీరాలు నెరపుచు 1-111

కట్నాలు – ఓలి: శుల్కం రెండు రకాలు. కన్యాశుల్కం. వరశుల్కం. వరునికి అమ్మాయి దిస్తూ ఇచ్చేధనం వరశుల్కం. అలాగే కన్యకోసం తాను డబ్బు అప్ప జెప్పడం కన్యాశుల్కం సమాజంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉన్న రోజుల్లో కన్యా శుల్కం పురుషుల సంఖ్య తక్కువగా ఉన్న రోజుల్లో వరశుల్కం ఏర్పడిందని సామాన్య అభిప్రాయం, భాగవతంలో శౌర్యమే ఉంకువ చేసి అని పోతన రుక్మిణీ కల్యాణంలో ప్రస్తావించాడు.

అట్టివారిండ్లకు నరుసు కన్నియలకు
కట్నంబు లిచ్చుచు గారవించు

అని యయాతి చరిత్ర చారుడు స్పష్టం చేశాడు అన్నమయ్య సంకీర్తనలలో కట్నాలు – ఓలి ప్రసక్తి చాలా చోట్ల కనిపిస్తుంది,

పక్కన దనతొడల బానుపు వరవి నీకు
గక్కన మోహాలనే గట్నాలిచ్చి 17-4

ఓలివెట్టి అంతలోనె వుంగరము చెట్టినారు
నీలవర్ణ పోబనము నేడే సుండీ 18-61

ఓలివెట్టి నన్నుగూడి వొద్దికై శ్రీ వేంకటేశ
యీ లీల దన్ను నీలగా నింపులు నెరపేసి 28-499

వర వధూలంకరణ: వివాహంలో వరుణ్ణి, వధువును అలంకరించడం సంప్రదాయం 'వరాయ విష్ణురూపాయ' అని ప్రసిద్ధి వరుడెలాంటి వాడయినా విష్ణు స్వరూపుడని, అమ్మాయి లక్ష్మీ స్వరూపురాలని, జరుగునది లక్ష్మీనారాయణ కల్యాణమని భావించడం సంప్రదాయం. అన్నమయ్య వరాలంకరణ, వధూలంకరణలను ప్రస్తావించాడు.

పెండ్లి కొడుకు: పెట్టని కోటిందరికి బెండ్లికొడుకు బొమ్మ
బెట్టి నసురలకెల్ల బెండ్లికొడుకు
పెల్లగించి భూమెత్తే బెండ్లికొడుకు వాడె
పిల్లగోవిరాగాల పెండ్లికొడుకు
పిల్లయిన యీవుల పెండ్లికొడుకు వాడె
పిల్లదీపు పెన్నుద్ది పెండ్లికొడుకు 12-186

పెండ్లి కూతురు. పిడికిటి తలబాల పెండ్లి కూతురు కొంత
పెడమరలి నవ్వీనె పెండ్లి కూతురు

పేరుకల జవరాలె పెండ్లి కూతురు పెద్ద
పేరుల ముత్యాలమేడ పెండ్లి కూతురు

పేరంటాండ్ల నడిమి పెండ్లికూతురు విభు
బేరుకుచ్చ సిగ్గువడీ బెండ్లికూతురు 12-185

చుక్కబొట్టు పెట్టుకొని సూసరము గట్టుకొని
నిక్కినిక్కి చూచీ నావె నీదిక్కు
పిక్కటిల్ల నీకు నెపె పెండ్లికూతురాయనో 24-53

పెండ్లి పీట: శుభపీఠే ప్రాఙ్ముఖో ఉపవిశేత్ అని శాస్త్రం శుభమైన పీటలలో వధూవరులు తూర్పుగా తిరిగి కూర్చుండవలెనని పై వాక్యార్థం. అన్నమయ్య సంకీర్తనలలో పెళ్ళిపీట ప్రస్తావన ఉంది.

సుంకుల బెండ్లిపీట గూచుండ బెట్టరో 20-365

ఒనరి పెండ్లి పీటపై నంద గూచుండ వచ్చేవు
ఇదివో నీ జాణతనమేమి చెప్పేదే 30-250

ముగ్గులు : శుభాన్ని సూచించే వాటిలో ముగ్గులకు, తోరణాలకు ప్రాధాన్యం. ముగ్గులలో ఆధ్యాత్మిక రహస్యం ఉంది కళాసంపద ఉంది తిరుమలలో ఉత్సవాలకు తగినట్లు రకరకాల ముగ్గులు వేస్తారు అన్నమయ్య సంకీర్తనలలో ముగ్గులు ప్రస్తావన చాలా చోట్ల కనిపిస్తుంది.

ముచ్చటలే నగవుల ముంగిట ముగ్గులు వెట్టి
నిచ్చ కల్యాణములాడీనే నెలత 12-188

మొలక చెమటలనె ముత్యపు ముగ్గులు
అలరిచె మదనుండదె చెలిమేన 4-71

పిక్కటిల్లు నవ్వులనే పెట్టె ముగ్గులు
యెక్కడ వరాకు నీకు యీకె జాడరాదా 18-484

అయిరేణి మానవ జీవితంలో మట్టికి, మట్టి కుండలకు ప్రాధాన్యం ఉంది. మంటికి, చెడుకు మట్టి పాత్రలే వాడతారు వివాహాలలో యజ్ఞయాగాదులలో మట్టి పాత్రలకే ప్రాధాన్యం. వివాహంలో రంగవల్లికలు తీర్చిన కుండలను వాడడం, పూజించడం సంప్రదాయం, బ్రాహ్మణాదులలో నాగవల్లి నాడు వీటికి ప్రాధాన్యం. ఇందులో ఆధ్యాత్మిక రహస్యం ఉంది.

తెరచు సూసకపు ముత్యపు దలబాలతో
నెరుల తురుము నంచీనే నెలత

బచ్చెనల మెఱుగు గుబ్బల అయిరాణి దెచ్చి
కుచ్చు బులకల బూజకుండలాయను

దిచ్చరి మరుని దెచ్చి తెరమరగెడ లించి
హెచ్చిన పెండ్లి కూతురే నెలత 12-89

పొంచి నాచేతికి పెద్దపూజ కుండలిమ్మంటేను
వంచసతో సిట్టి యీల వంచీనే శరసు 18-243

తెరమరుగులు : వధూవరులు మంగళ స్నానం చేయడం, అలంకరణం, అయిన తరువాత వధువు గౌరీపూజ, వరుడు విఘ్నేశ్వర పూజ చేయడం ఆచారం. ఇలా చేయడంవల్ల వధూవరులకు మాంగల్యాభివృద్ధి కలుగుతుంది, తరువాత వధూవరులను తెరకు రెండు వైపుల కూర్చోబెట్టడం, శుభ ముహూర్తంలో తెర తొలగించడం, వధూవరులు నేత్ర దర్శనం చేయడం ఇందులో విశేషం.

డిందు పడ నిద్దరికి తెరపట్టినారు
అందియ్యరో తలబాలు కాయి త్తము నుండీ 18-61
పెలుచ సిగ్గులేమీకు పెండ్లి తెర 26-412

ఇంకా తెర ప్రస్తావన కొన్ని సంకీర్తనలలో కనబడుతుంది [1].

మంగళాష్టకాలు: నూతన వ వరులకు మంగళం కలగాలని చదివే ఎనిమిది శ్లోకాలకు మంగళాష్టకాలని పేరు. ఇందులో లక్ష్మీనారాయణులు, పార్వతీ పరమేశ్వరులు, వాణీపద్మభవులు, కొత్తగా వివాహం చేసుకొన్న ఈ దంపతులకు ఆయురారోగ్య భోగభాగ్యాలను ఇచ్చి కాపాడాలనే శుభాకాంక్ష కనబడుతుంది. ప్రత్యేకంగా సీతారాములుగాని. రుక్మిణీ కృష్ణులుగాని లేక దశావతార మూర్తులుగాని ఈ వధూవరులను అనుగ్రహించాలని కోరే మంగళ శ్లోకాలుకూడా ఈ సందర్భంలో చదవడం సంప్రదాయం.

గక్కున మంగళాష్టకములు చదువరో 20-365
మునులు మంగళాష్టకములు చదువుచుండగ 20-110
పలుకుల సరసాలు బలు మంగళాష్టకాలు 20-439

శుభ ముహూర్తం: పళ్ళెంలో తెల్లని బియ్యం తెచ్చి వాటితో శచీదేవిని పూజించడం స్వస్త్యాకారంగా లిఖింపబడ్డ తెల్లని వస్త్రాన్ని తెరపట్టడం, జీలకర్ర బెల్లం వధూ వరులకివ్వడం, వారిరువురు తూర్పుముఖంగా కూర్చోవడం. ఇష్టదేవతా ధ్యానం చేస్తుండగా మంగళవాద్యాలు మ్రోగుచుండగా సుముహూర్త కాలం వచ్చేవరకు బ్రాహ్మణులు సూర్యాసూక్తమును పఠించడం ఈ ముహూర్త కాలంలోని కార్య కలాపాలు. అన్నమయ్య సంకీర్తనలలో శుభ ముహూర్త ప్రసక్తి చాలా చోట్ల కనబడుతుంది.

మంచి ముహూర్తమున శ్రీమంతులిద్దరు
చంచుల బూపు దండలు చాతుకొనేరదివో 20-110
విత్తజు తల్లికి వేగ సింగారించెరె మీరు
తత్తిరించేరిదె ముహూర్తపు వేళ 26-182
మోసపోక యిట్టె ముహూర్తమడగరో 20-365

మంగళ సూత్రం: సకల మంగళాలకు ఆలవాలమైన సూత్రం మంగళ సూత్రం. బంగారుతో వాళ్ళవాళ్ళ వంశాచారాలకు తగినట్లు తయారుచేసిన మాంగల్యాలను పసుపు త్రాటితో వేసి వాటిలో మంగళదేవత, లక్ష్మీదేవిని ఆవాహనచేసి పూజిస్తాడు

వరుడు. కల్యాణవేదికపైనున్న బ్రాహ్మణులు. పెద్దలు, ముత్తయిదువలు దాన్ని మంచి హృదయంతో ముట్టుకుంటారు వధువు మెడలో అసూత్రాన్ని రెండు ముళ్ళు గట్టిగా, ఒక ముడి వదులుగా మొత్తం మూడు ముళ్ళు వేస్తాడు వరుడు అప్పుడీ మంత్రం చెబుతారు—

'మాంగల్యం తంతునానేన మమ జీవన హేతువా
కంఠేబధ్నామి శు॰ గే త్వం జీవ శరదాం శతమ్'

వివాహిత అయిన భారతీయ స్త్రీకి మంగళ సూత్రం ప్రాణాలకంటే ముఖ్యమైంది. పరమ పవిత్రమైన పరిణయ బంధానికి చిహ్నం ఈ సూత్రం. తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలలో మంగళసూత్ర ప్రస్తావన ఉంది, అన్నమయ్య దేశీయమైన 'తాళి' అనే మాటను వాడాడు. అరవంలో 'తాళ్' అంటే బీగం. బీగం వేసిన ఇల్లు ఎలా భద్రమో తాళి వేయడంవల్ల స్త్రీకి భద్రం, వివాహిత స్త్రీమీద అత్యాచారం పనికిరాదనే వ్యవహారం స్మరింపదగ్గది.

| | |
|---|---|
| కన్నుల నీ మొక్కులకు కరుణారసానాకు<br>కన్నెనయ్యే నీకు తాళి గట్టిగాక | 14-202 |
| నేరుపరి వన్నిటాను నీకు గట్టితేనే తాళి<br>చేరి మాటాడకున్న జెచ్చెర దిట్టినా | 14-235 |
| సిరుల గట్టిన తాళి శ్రీధర భావమాయ<br>వరుస వలపు భక్తవత్సల మాయ | 26-191 |

తలంబ్రాలు/సేసలు/అక్షతలు : వధూవరులు ఒకరి తలపై మరొకరు పసుపులో తడిపిన అక్షతలను దోసిళ్లతో పోసుకోవడాన్ని తలంబ్రాలు పోసుకోవడం అంటారు దీన్నే అక్షతారోపణమని పిలుస్తారు ఇదిచూడడానికి చాలా వేడుకగా కనబడుతుంది పెండ్లికి వచ్చిన బంధుమిత్రులంతా వివాహంలో ఏ ఘట్టాన్ని చూసినా చూడక పోయినా దీన్ని మాత్రం చూడకుండా ఉండరు.

| | |
|---|---|
| పందిలి లోపల తలబాలు నేడు | 8-194 |
| అడరిన తలబాలందెనిదె | 28-96 |
| మేటి తలంబ్రాలు మీలోమించు నవ్వులు | 3-105 |

ఇంకా తలంబ్రాలు ప్రస్తావన కొన్ని కీర్తనల్లో కనబడుతుంది 2,

| | | |
|---|---|---|
| సేసలు : | చెంగట లేతనవ్వులు సేసపాల వంటివి | 7-58 |
| | చిక్కని నీ నవ్వులె సేసపాలు | 17-40 |

మొలక నగవుల నీ ముత్యపు సేసలు చల్లి
తొలగని పెండ్లి దొరకెగా నీకు 12-120
కలువల సేసలు కలికికి నీకును
సొలవక చూచేటి చూపులివి
విలుకుల మెల్లల సేసలు మీలో
నలుగడ ముసిముసి నవ్వులివి
తామర సేసలు తలకొనె మీకును
మోము మోమొరయ ముద్దులివి
సేమంతి సేసలు చెలియకు నీకును
చెమరి గోళ్ళ చెనకు లివి 30-129

ఇంకా ఈ సేసల ప్రస్తావన కొన్ని కీర్తనలలో కనిపిస్తుంది [3].

చూచిన చూపులు నీకు చుట్టపు సమ్మంధాలు
తావిన గంధాక్షతలు తలపోతలు 17-40
కందువ కాగిటిరతి గంధాక్షతలు మీకు
విందుల సరసములు వీడు దోడులు 27-417
సుదతి నీకు నెసగే సోబన పంక్షతలు
అదన నీవు మాజేత నందుకొంటివి 14-19

కంకణాలు : కంకణాలు కట్టడాన్నే రక్షాబంధనమంటారు, భౌతికమైన ఉపద్రవాల నుండి రక్షణ కోసం, పురుడు, మైల మొదలగునవి సోకకుండా ఉండటం కోసం కార్యనిర్వహణ దీక్షకోసం కంకణాన్ని కడతారు. వరుడికి కుడిచేతికి, వధువుకు ఎడమ చేతికి కంకణం కట్టాలి, జరుగబోయే పాణిగ్రహణానికి ఇది అంగం. వివాహంలో మంగళప్రదమైన ఈ కంకణం వధూవరుల రక్షణ కోసం ఉద్దేశింపబడుతున్నది ఈ కంకణాన్ని నాలుగోరోజు రాత్రి తిరిగి విప్పేయాలి. అన్నమయ్య సంకీర్తనల్లో కంకణ ధారణ ప్రస్తావన చాలా చోట్ల కనబడుతుంది,

కంకణ దారములను కట్టరో యిద్దరికిని 20-365
అక్కర జేవట్టే వేమే అతని ముంజేతి వే
పెక్కు కంకణ దారాలు పెట్టెడుండగాను 30-138
తగవు లేమిటికి తరణుల గూడ పెట్టి
మొగి కంకణ దారము ముంచి కట్టేయందుకు 27-32

ఇవే కాకుండా కంకణాల ప్రస్తావన కొన్ని కీర్తనల్లో కనబడుతుంది,

బ్రహ్మముడి లేక కొంగుముడి: వధువు చీర అంచును వరుని ఉత్తరీయం అంచును కలిపి ముడి వేయడాన్నే బ్రహ్మముడి అంటారు. తెలుగువాళ్ళు దీన్నే కొంగుముడి అంటారు. క్రింది మంత్రం చెబుతూ పురోహితుడు ఇద్దరి కొంగులు ముడివేస్తాడు.

'ధ్రువం తే రాజా వరుణో ధ్రువం దేవో బృహస్పతిః
ధ్రువంత ఇంద్రశ్చాగ్ని రాష్ట్రం ధారయతాం ధ్రువమ్'

దాంపత్య సామ్రాజ్యాన్ని అనుభవించే మీకు రాజైన వరుణుడు, దేవుడు, బృహస్పతి, ఇంద్రుడు, అగ్ని నిశ్చలత్వాన్ని కలుగ జేయాలి అని పై మంత్రార్థం. అన్నమయ్య సంకీర్తనల్లో ఈ బ్రహ్మముడి ప్రస్తావన చాలా చోట్ల కనిపిస్తుంది.

ఒక్కటైరి కొంగుముళ్ళు వొనరగ వేయరో 20-365

గొరబైన వలపుల కొంగులు ముళ్ళు వేసితి
విరవాయ వేడుకలు ఇద్దరికినయ్యా 27-40

కొమ్మా నీవు గూర్చుండగా కొంగులు ముళ్ళువేసి
నెమ్మది నీకె చెయివట్టి నిన్నుం దీసిని 3-139

కొంగుకు లేని మనసుల కొంగుముళ్ళు వేసెను 20-457

కొంత కొంత లేత సిగ్గు కొంగులు వేసిన ముడి 15-199

కొంగుముళ్ళు వేసిన తరువాత వరుడు తన కుడిచేతితో వధువు కుడిచేతిని పట్టుకొని అగ్నిహోత్రుని దగ్గరకు తీసికొని వచ్చి నమస్కరిస్తారు.

పాణిగ్రహణం: కొందరు పాణిగ్రహణమే వివాహంలో ముఖ్యమైనదని చెబుతారు. అందుకే వివాహానికి పాణిగ్రహణం పర్యాయపదమయింది. ఇంతకు పూర్వం వరుడు వధువు చేతిని పట్టుకొని అగ్నిహోత్రుని దగ్గరకు ఆమెను తీసుకొని వెళతాడు. కాని ఇప్పుడు వధువు వరుని హస్తాన్ని పట్టుకొని జీవితాంతం అతన్ని అనుసరించి సంతానాన్ని సౌభాగ్యాన్ని పొంది తన స్త్రీత్వాన్ని సార్థకం చేసుకుంటుంది. ఇక్కడొక విశేషం ఉంది. మొదట ఆడపిల్ల పుట్టాలనే కోరిక ఉంటే వరుని చూపుడువేలుగాని లేక మొత్తం నాలుగువేళ్ళుగాని వధువు పట్టుకోవాలి. మొదట మగపిల్లవాడు కావాలంటే వరుడే బొటనవేలు మాత్రమే పట్టుకోవాలి. తాళ్ళపాక అన్నమయ్య పాణిగ్రహణాన్ని తన సంకీర్తనలలో ప్రస్తావించాడు.

గరిమెల బాణిగ్రహణము సేసిన
సిరుల చెలులకల సేనంటే 11-19

శోభనం  అన్నమయ్య సంకీర్తనల్లో శోభన ప్రస్తావన చాలా చోట్ల కనిపిస్తుంది.

తొడమీద గూచున్నది తొయ్యలి యిందిరాదేవి
బడిజెలులు సోబాన బాడేరు  11-1-194

నెల మూడు శోభనాలు నీకునతనికి దగు
కలకాలమును నిచ్చ కల్యాణమమ్మా  13-280

పట్టరాని కోరికకు పచ్చిమాటే శోభనము
చిట్టకపు చేతలకు చిరునవ్వే లాభము  13-350

సుదతుల కితనికి సోబన వేళ
వుదుటున జెలుజెల్ల నూడిగాలు శాయరే  19-100

సొరిది బేరటాండ్లు సోబాన బాడగాను
హరియు సిరియు బెండ్లియాడేరదే  20-110

ఇంతి జవ్వన రాజమేలుదువు రావయ్యా
పంతముతో నీకు సోబన కాలమబ్బెను  22-577

6-1-3 కుటుంబ వ్యవస్థ : సమాజంలో కుటుంబం కీలకమయినది. సామాజిక శాస్త్రాల ప్రకారం ఇది ప్రపథమ ప్రాథమిక సమూహం దాని పరిమాణం చిన్నది. నిశ్చలమైనది' రక్త సంబంధం, శారీరక సంబంధం అన్యోన్యాశ్రమమం నిరంతర సంబంధాలు, సమనోద్దేశాలు మొదలయినవి కుటుంబ జీవన ఉప లక్షణాలు వ్యక్తి మొదట కుటుంబానికి చెందినవాడు. అది అతని వ్యక్తిత్వాన్ని తీర్చి దిద్దే చిన్న సంస్థ. అనాది నుండి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలోను, వారిని సామాజీకరించడంలోను, కుటుంబం ప్రముఖ పాత్ర వహిస్తూ వచ్చింది. ఈ కుటుంబంలో సరిగా సామాజీకరణ పొందినవాడే సమాజంలో ఇతర సామాజిక సంస్థల్లో తన విధుల్ని సరిగా నిర్వహించగలడు సంప్రదాయంతో బాటు సంస్కృతిని కూడ చవి చూసేది కుటుంబమే పద సాహిత్యంలో ఎక్కడా వర్ణించని పద్ధతిలో అన్నమయ్య సంకీర్తనలలో సామాన్య కుటుంబ చిత్రణ కనిపిస్తుంది, అన్నమయ్య కుటుంబాన్ని లాక్షికంగా చిత్రించడంకన్నా సాంసారిక చిత్రణకే ప్రాధాన్యం ఇచ్చాడు,

మగవాడు – మగువ : ప్రకృతి పురుషుల సంయోగమే సృష్టి. ప్రకృతిని స్త్రీగా భావించడం భారతీయ సంప్రదాయం, మానవ జీవితంలో 'మగవాడు-మగువ'లకు ప్రాధాన్యం ఉంది. 'స్త్రీ పుంస యోగోద్భవామ్' అని నన్నయ భారతాది ప్రార్థనలో విశదీకరించాడు. శారీరకంగా మానసికంగా మగవాడు దృఢమయినవాడు. మగువ

శారీరకంగా మానసికంగా అబల, అందువల్ల స్త్రీలపై అత్యాచారాలు జరగడం, మగవాడు మోసగించడం, స్త్రీలు ప్రలోభ పడడం వంటివి అనాదిగా జరుగుతున్న సంఘటనలే. అయితే సాంసారిక ఔన్నత్యానికి, మత విశ్వాసాలకు స్త్రీలే పట్టు గొమ్మలు కావడం కూడ ఒక విశేషం అన్నమయ్య ఈ మగువ లక్షణాల్ని చాలా చోట్ల స్పష్టం చేశాడు సామాజిక వ్యవస్థలో అనాదిగా పురుషునిదే పైచేయి. ఒకే పనిని ఇద్దరూ చేసినా ఆ పరిణామం వారిపై ఒకే విధంగా ఉండదు. స్త్రీలు చేసే పనులు ఒక కోణం నుండి, పురుషులు చేసే పని మరో కోణం నుండి చూచే అలవాటు లోకంలో సహజంగా కనబడుతుంది. ఈ సాంఘిక న్యాయాల్ని కూడా అన్నమయ్య తన కీర్తనలో విశదీకరించాడు. అన్నమయ్య ఆకారం బట్టి పురుషుడయినా మనసా అతడు స్త్రీజన పక్షపాతి. పైగా మధుర భక్తి సిద్ధాంతం ప్రకారం భగవంతుడొకడే పురుషుడు. జీవరాసులు స్త్రీలు. ఈ రెండు కారణాలవల్ల అన్నమయ్య తన సంకీర్తనలలో 'మగ' జాతిపై అనేక విసురులు విసిరాడు. మచ్చునకు —

నీవు మగవాడవు నీవెట్టుండినా జెల్లు 19-51
ఎనలేక యిటువంటి యెమ్మెకాడవు 19-51

మగవాడెంత చక్కని మగువ గలిగినను
మిగుల వేరొకతెతో మేలమాడును
తొగరుందామెరలలో తుమ్మెదవంటివాడు
వెగటున నీవేల వెంగము లాడేవే 2-96

మగవాడు మాయకాడు ఈ
జగడంపు జనవులు సతము తానాయమ్మ 4-54
సతి లేని వానికి జరిగినదేయాలు 6-63

పై పాదాలలో అన్నమయ్య మగవాని యుక్తులు, కుయుక్తులు. జిత్తులమారితనాన్ని స్పష్టం చేశాడు. మగువను గురించి అన్నమయ్య చక్కని అభిప్రాయాన్ని స్పష్టం చేశాడు. లోకంలోని మగువ ఏ విధంగా ఉండాలి అనేటువంటి విషయాలు వివరించాడు. వారి మానసిక ప్రవృత్తుల్ని కూడ చెప్పాడు. స్త్రీల నడవడి ఎలా ఉండాలో చెబుతూ అన్నమయ్య—

పతితోడ సతికి పంతంలాడం దగదు
మితిమీరి గర్వమున మించంగ దగదు

తతితోడం గాతరించి తప్పులు వేయం దగదు
చతురత సారెసారె సాధించం దగదు
సలిగల దంటాను సభలో నవ్వం దగదు
ఎలమింజెనకి మలయించ దగదు
చలములంగా వరించి చండి పోరం దచదు
సొలసి యానలు పెట్టించు కొనంగ దగదు 2-200

అలాగే ఆడువారి కోప స్వభావం గురించి అన్నమయ్య —

ఆడువారు కడుం గోపులవుట నీవెరగవా
నేడు గొత్తలుగా భూమి నేర్చుక వచ్చేరా
వలచిన యాడువారు వాదులుటకు ఎచ్చేన
చలము సాధించు వాడు జాణండావాడు
కొలయ నీకొకతోడ కమ్మిటి ప్రియుండా వాడు
పిలిచి మాటాడకున్న ప్రియుండా వాడు 2-605

స్త్రీని ఉన్నత శిఖరాల మీద బెట్టే లక్షణాల్ని అన్నమయ్య

నీవెరగవా యిది నెరజాణవు
వోచరిలో మమ్మేల వారసేవు నీవు
ఆడుదానికి సిగ్గులే అందపు సింగారాలు
నీటుతోడ నుండే గుట్టుండు సొమ్ము
కూటమిలో నొడికము గురియైన సంపద
గాటమైన వినయము ఘనరాజ్య పదవి 19-308

ఇలాగే

చేరినే వేడుక లెల్లా జెల్లేగాని
తారుకారలయ్యీ యేకతానకు రారాదా
అచ్చలాన నీవు నన్నడిగేవు మాటలెల్లా
రచ్చలోన జెప్పదురా రామల సుద్ది
కచ్చువెట్టి మోహమంత గలవాడ వైతేను
తచ్చి నీవు లేచి యేకతానకు రారాదా 21-3

ఈ విధంగా అన్నమయ్య మగవాడు మగువల మానసిక ప్రవృత్తులు ప్రవర్తనా రీతుల్ని స్పష్టం చేశాడు.

భార్య భర్త: భారతదేశ సమాజంలో కుటుంబ వ్యవస్థకు స్త్రీ మూల స్తంభం, సంసార శకటానికి స్త్రీ పురుషులు రెండు చక్రాలు. సంసారంలో స్త్రీకే ప్రాధాన్యం, "ఇల్లు చూచి ఇల్లాలును చూడు" అని సామెత ఇల్లాలు తెలివిగలదయితే ఆ ఇల్లు ఆదర్శప్రాయంగా, తీర్చిదిద్దే మాతృమూర్తిగా, ఇంటి అధికారాన్ని చేపట్టిన అత్తగా, చెల్లిగా, అక్కగా. ఆడపడుచు, వదిన, మరదలు, తోడికోడలు వంటి బంధు వర్గానికి చెందుతు కుటుంబ జీవనంలో స్త్రీ అనేక విధాల సమున్నత స్థానం అలంకరించుకొంది. అలాంటి స్త్రీకి కొన్ని ప్రత్యేక బాధ్యతలు కూడా ఉన్నాయి. నేర్పరియైన భార్య మగనితో ఎలా ప్రవర్తిచాలో అన్నమయ్య

మగవాడది యెరిగి మగువల నేలవలె
నిగిడి ఓరమణుడ నీ చిత్తమికను
వినయమే చూపును విభుడెంత జరపినా
చనవున గర్వించదు జాణైనది

పెనుగులాడదు ఎంత బెట్టి సరసమాడినా
మనసురా మెలగును మర్మమెరిగినది
మచ్చికలే నెరపును మగడెంత పరాకైన
కొర్చి నేరాలెంచదు గుణియైనదు

రచ్చలో జెప్పుకొనదు రతికెంత పిలిచినా
విచ్చనవిడి భోగించు వెరవరియైనది
గక్కన గాగిట నించు కాంతుడెంత బిగిసినా
వుక్కుమీరి యలుగదు వొద్దికైనది

ఇక్కడ శ్రీ వేంకటేశ యేలితివి నన్ను నేడు
ఇక్కువలు గరగించు యితవరి యైనది 13-3ి4

లోకంలో ఉత్తమ భార్యకు ఉండవలసిన సతీ ధర్మాలను అన్నమయ్య

నీయిచ్చ మేలగేనంటా నిలుచున్న దూకే
చాయల నీమోమో భావించకువయ్యా యాపెను

కూరిమి గలుగు కాంత కోపగించదు
ఓరుపుతో గుట్టు సేసుకుండుగాని
ఈ రీతి వోజలదే మాయిగురు బోడి
సారె నలుకలు గడించకు వయ్యా యాపెకు

[illegible]
[illegible]
[illegible]
[illegible] 13.257

[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible] 29.30

[illegible]
[illegible] 31.204

[illegible]
[illegible] 31.161

[illegible]
[illegible] 12.3

[illegible]
[illegible] 17.286

[illegible]
[illegible] 29.90

[illegible]
[illegible] 26.334

[illegible]
[illegible] 20.333

[illegible]
[illegible] 2.352

[illegible]
[illegible] 2.190

[illegible]
[illegible] 12.2

సపత్నీత్వం : ధర్మార్థ కామాలను సాధించడాని కోసం పురుషుడు స్త్రీతో సంసార జీవితం గడపడం అనాది సంప్రదాయం. కాని పురుషునికి ఎందరు సతులుండాలో అనడం గురించి అభిప్రాయ భేదాలున్నాయి. దేవతలలో చాల మందికి దేవేరులు ఉన్నారు. కాని శ్రీరామచంద్రుడు 'ఏకపత్నీత్వం' సాగించాడు అంటే సమాజంలో ఆకాలం దాకా ఉన్న వ్యవస్థకు భిన్నంగా ఆదర్శ జీవితం గడిపాడని భావం. ఒక పురుషుడు పెక్కు స్త్రీలను వివాహ మాడడం అనేది రాసిక్యానికి అలనా పాలనా చూసుకోగల అజ్ఞతకు నిదర్శనాలు. భారత దేశంలో మొన్న మొన్నటి వరకు ఒక పురుషుడు ఒకరికంటె ఎక్కువ మందిని వివాహమాడడం తప్పుకాదు. అన్నమయ్య సంకీర్తనలలో తన చుట్టూ ఉన్న సమాజంలోని 'సపత్నిత్వాన్ని' స్పష్టం చేశాడు. భర్త అనురాగం, ప్రేమ తనకు మాత్రమే దక్కాలని ప్రతి భార్య కోరుకొంటుంది భర్త ఇంకొకర్ని పెండ్లాడి సవతిని తేవడం అనేది ఏ ఇల్లాలు సహించదు అందుకే లోకంలో సవతులకు కయ్యాలు జరుగుతుంటాయి అన్నమయ్య కీర్తనల్లో ఈ సవతిపోరుకు సంబంధించిన కీర్తనలు చాలా ఉన్నాయి స్త్రీకి సహజమైన ఈ సపత్నీ మాత్సర్యాన్ని అన్నమయ్య కన్నులకు కట్టినట్లు వర్ణించాడు.

ఇప్పుడె సవతి తన మేరుపడె నాకు నేడు
తప్పులేదు ఇక నన్ను దడవక పోవే
అతడె నామీద బత్తి అవునట యిక నీవు
ఈ తల వెంగెములాడి యేమి సేసేవే
కాతరాన మా గుట్టు కడు బయట వేసితి
బీది వాసె నిక నీవు బీరము లాడకువే
ఊరకే మాయింట నాతడున్నాడంటా నాడేవు
సారెకు నీవిక మరి సాధించేదేమే
యీరీతి మా చలివాపి యింత రట్టు సేసితివి
తేరె వినులన్నియును తెగనాడే బదవే 17-353

సవతుల సంవాదాన్ని అన్నమయ్య కీర్తనలో చెప్పాడు. ఇందులో సవతులిద్దరు తమ భర్తపై తనకే అధికారం ఉందని ఒకరినొకరు వాదించుకొంటారు.

నేరుచుకొంటివే మేలునేడే యింతిని
మేరమీరి సేసినదే మేలు బంతిగాదా
నేనాతనితో నవ్వితే నీవేమననేవే వోసి
కానీవే అన్నియు నిక గనుకొనేవు

దానికేమి మాటలేల దగ్గరి రావే వోసి
మైగము సున్నసౌనటే మాపు దాకాను
కాంతునికి నే మొక్కితే కాదనేవటే వోసి
యింత బలవంతురాల వెందు వొయ్యేవే
వంతమువన్నియు నేరుపరవేలేవే వోసి
యెంత తొండమున్నా దోమ యేనుగవునటే 13-191

స్త్రీ తమ భర్తకు మిగిలిన భార్యల కంటె తనపైనే ఎక్కువ అనురాగము ఉండాలని కోరుకోవడం సహజం. సవతులందరిలో తనతో సరసమాడితే అదే పది వేలని ఆమె భావిస్తుంది. అంతేగాకుండా సవతులందరిలో తనకది ప్రత్యేక గౌరవం. అని భావించడం కూడా సహజం. ఈ విషయాన్ని అన్నమయ్య క్రింది కీర్తనలో స్పష్టం చేశాడు.

అంగనలము గనక ఆసపడక మానము
సంగతెరిగి మన్నించ జాణడవు గావా
నిండు గొలువులో నాతో నీవు నవ్వినది నాకు
కొండంత పెద్దరికము కోటి కొండలు
అండనే బంగాలిచ్చి ఆదరించితే గనక
వెండియు నందుపై మరి వేలువున్నదా
సవతులలో నాతో సరసమాడితే నది
జవళి జరపట్టము సామ్రాజ్యము
తివిరి యందు మీదట తేజము చేసితేగన
యివల నాపదవికి యింతంతన నున్నదా 21-286

ఇంకా ఈ సవతి మాత్సర్యాన్ని అన్నమయ్య అనేక కీర్తనల్లో స్పష్టం చేశాడు.

సతులమైనా నేమి సమ్మతించితిమి నేము
జవళి సరసములు సరివెంత వేడుకో 31-122
సవతుల మింటే పరుసల నుంటిమి
దవనపువాట్లు తానెరుగు 31-221
మనలో నిక సవతి మచ్చరాలు మానుదమే
వొనర బాసలు సేసుకుందుదమే 31-429
ఉన్నతి సవతి కాంతలొకరొకరి గంటేను
సన్నల నుప్పతిలతురు సాధింతురు 29-104

సవతి పోరుల కోప జాలనయ్యా
జవళితో నీకు మొక్కే సమ్మతించవయ్యా 26-238
సవతైనా నాపె మేలు సరినీకంటె 26-326
సవతి మచ్చరాన నేసడి బెట్టినందు కెల్లా
రవళి నీయింటికే రప్పించుకోవే. 26-39
సవతినంటా నాతో సణుగులు చల్లిచల్లి
తివురుచు వచ్చి యేల తేదీ శేవే 18-422
వేలివుంగర మిచ్చెను విభుడు నీకిప్పుడిట్టి
యేలవమ్మ సవతుల నిందరినిక 31-321
ఇల్లురికి వత్తురా యెవ్వరైన సవతులు
మెల్లమెల్లన నీవు మేకులేల వేసేవే 13-431
సవతులిందరును మివగాసనే వుండగాను
పవళించే వతని పానుపు మీద 25-40
పాటకపు సవతులు నయగారాలు సేసినా
యీటెల పోట్లేకాక యింత కోపేనా 17-213

అత్త – కోడలు : ఉమ్మడి కుటుంబంలో ఆలనా పాలనా చూడడంలో ఇంటి యజమానికి ఎంతటి బాధ్యత ఉంటుందో ఇంటి లోపలి వ్యవహారాల్ని చూడడంలో అజమాయిషీ తనం చేయడంలో అత్తగారిదే పైచేయి. అట్టి అత్తగారు తాను ఒకప్పుడు కోడలనడాన్ని మరచిపోయి కోడలిని ఆరడి పట్టడం ఆనాటి నుండి పరంపరగా వినవలసిన కథలు జానపద సాహిత్యంలో అత్తకోడళ్ళ పాటలు, కథలు విరివిగా కనిపిస్తాయి. జానపదత్వాన్ని పుక్కళించుకొన్న అన్నమయ్య ఈ విషయాన్ని సంకీర్తనల్లో స్పష్టం చేశాడు. చదువుల తల్లి సరస్వతికి సిరులతల్లి లక్ష్మికి జరిగిన కయ్యాన్ని అన్నమయ్య క్రింది కీర్తనలో ఉల్లేఖించాడు.

అత్తయింటి కోడల నన్నమ్మ మీద నేరా నీ
తొత్తు దిట్టినట్టె తిట దొరకొంటివి 12-3
రావే కోడల రట్టడి కోడల
పోవే పోవే అత్తయ్యా పొందులు నీతో జాలును
రంకెలు వేయుచు రాజులెదుట నీవు
కొంకు గొసరు లేసి కోడల

పంకజముఖి నీవు పలు దొడ్డవారిండ్ల
అంకెల దిరిగేవు అత్తయ్యా
ఈడాడ నలుగురు నేగురు మొగలతో
కూడి సిగ్గులేని కోడల
వాడకు బదుగురి వలపించుకొని నీవు
అడాడ దిరిగేవు అత్తయ్యా 12-313
అత్తనంటా బిలిచేవు అక్కడనిక్కడ నీకు
అత్తలెవ్వరోయి వూరబొత్తులల్లుడా 12-323

బావమరదులు/వదినె/మరిది : అన్నమయ్య సంకీర్తనల్లో బావమరదులు, వదినె మరిదిలకు సంబంధించిన ప్రస్తావన కనబడుతుంది.

అంగడి బెట్టేవు మమ్ము నౌవోయి బావ నీ
ఇంగితములెల్లా గంటి మింకాను బావా 22-305
బావు బావు జాణ గదే బావగారు
కోపగింపీ నోనంటే గోల బావగారు 17-355
ఏలేమేలే మరదలా బాలు జాలు చాలును
చాలునీ నీతోడి సరసంబు బావ 12-163
అందిందె నన్ను నదలించి వేసేవు
మందమేలవు మరదలా 12-163
బావ మరదల మంటా పట్టపగలేడనైన
యేవూరి వావులు చెప్పేవేమీ నీవు 22-140
వదినంటా బిలిచేవూ వద్దు సుమ్మీ యెవ్వరోయి
వదినెలు వాడవారి మరిది 12-323

తల్లిదండ్రులు – బిడ్డ : లోకంలో మాతృప్రేమ అత్యంత ఉత్కృష్టమయింది. తనయుడు తప్పు చేసినా తల్లి మనస్సుకు అది తప్పు అనిపించదు. తప్పు చేసిన కుమారుని చేష్టలు ఆ తల్లి హృదయానికి క్షంతవ్యాలై తోచడం అత్యంత సహజం. కుమారుని తప్పులను పరులు ఎత్తి చూపడం ఆమె సహించదు. తన బిడ్డ చేసిన పని మంచిదే అంటూ తప్పంతా అతనిపై కోపగించినవారిదే అని నిశితంగా విమర్శించడం ఆమెకు సహజ లక్షణం. అవ్యాజమయినట్టి ఇలాంటి మాతృ ప్రేమను అన్నమయ్య—

కానరటె పెంచరటె కటకటా బిడ్డలను
నేను మీవలెనే కంటి నెయ్యమైన బిడ్డను
బయటం బారవేసిన పాలు వెన్నలును
చెయి వెట్టకుందురా చిన్న బిడ్డలు
మీ యిండ్లు జతనలు మీరు వేసుకొనక
పాయక దూరేరేల వ్రతిలేని బిడ్డను
మూసిన కాగుల నెయ్యి ముంగిట పెరుగులు
ఆసపడకుందురా ఆడే బిడ్డలు
దొసరించి మోసపోక ఉండలేక మీరు
సేపిరింతేసి దూరు చెప్పరాని బిడ్డను 2-321

అని స్పష్టం చేశాడు ఇలాగే అన్నమయ్య తల్లిదండ్రులకు సంబంధించిన ప్రస్తావన అనేక సంకీర్తనల్లో స్పష్టం చేశాడు.

కోపగించి చంకబిడ్డ గోరి తల్లడించితేను
పైపైనే పడుగాక పాసిపొయ్యీ నా 2-400
తల్లికోపించి మొత్తిన తనయుడు తల్లికొంగే
యెల్లగాబట్టి పెనగి యేడిచినట్టు 2-455
కన్న తండ్రి బాలుని జంకంబెట్టి దించితేను
కొన్నేసి విలుచు ముద్దు గునిసినట్టు 2-455
కన్నతల్లి బిడ్డలకు కాచుక వెన్నయు బాలు
నన్నము నిడి రక్షించినటు వలెను 2-343
అలుబిడ్డలు గనియటుదన మగనికి
సీలాన సమర్పణ సేయవలెనటవయ్యా 2-444
సతులై సుతులై చలమై కులమై
పతివైతివి వో బంధమా 1-238
పెనగి తల్లికడ బిడ్డలు భువిలో
యెనగొని యెక్కడి కేగుదురయ్య 1-435
ఏమినననకురే యెప్పుడు మీరు
గామిడియై కాలి పన్ను పగదరీని బిడ్డడు 12-218
తల్లికిలేని ముద్దు దాదికి గలదా 8-167

తోడబుట్టినవారు : అన్నలు, తమ్ముళ్ళు, అక్కలు, చెల్లెళ్ళు, తోడబుట్టినవారుగా పరిగణిస్తాం. పితృసమోజ్యేష్ఠః అని లోకోక్తి. పెద్ద కొడుకు తండ్రితో సమానుడు అని అభిప్రాయం. అన్నీ సవ్యంగా సాగినప్పుడు ఈ విధానం మంచిదే. కాని ఆస్తి కోసం, అధికారం కోసం, పెత్తనం చలాయించినపుడు ఒకరివల్ల మరొకరికి అనర్థం జరిగినప్పుడు ఈ సిద్ధాంతం వికటకం కావడం తప్పనిసరి. అన్నమయ్య బాల్యంలో తిరుమలకు ఒంటరిగా ప్రయాణం కావడానికి కూడా అన్నావదినెల కసరు విసరులే కారణాలు. అన్నమయ్య ఈ తోడబుట్టినవారి స్వభావాన్ని బాలా చోట్ల స్పష్టం చేశాడు.

అంతహితులా తనకు నన్నలు దమ్ములును
వంతు వానికి బెనగువారే కాక  అ. చ. పీఠిక పుట 2, 3.

అన్నలంటా దమ్ములంటా అండ్లంటా బిడ్డలంటా
వన్నెల నప్పుల గొన్నవారు పోసీరు  1-224

అక్కచెల్లెండ్లమిద్దరమైతే నైతిమి గాక
చక్కగా జాణ తనాలు సరి చూచవచ్చునా  31-138

రావే అక్కచెల్లెండ్లము రవ్వమైతిమి వోసి
నీవు నీరడవితేను నేడు రెండౌనటలే  13-191

తోడబుట్టినవాని మమత తొడగి కొన్నాళ్ళకు
వాడికె పుత్రులమీదవలె నుండదు
వేడుక వారెవ్వరో వీరెవ్వరో కాని
కూడవెట్టీ వీరికే కొట్లాడీ వారికే  2-92

చుట్టాలు/బంధువులు: మానవుడు సంఘజీవి. సంఘంలో వ్యక్తి ఒక యంత్రంలోని మరవంటివాడు. ఆ వ్యక్తులు రెండు రకాలు. చుట్టరికం కారణంగా ఒకరికొకరు దగ్గరయినవారు, రెండవవారు కారణ బంధువులు. అన్నమయ్య రక్తసంబంధీకుల గురించి బాలా చెప్పాడు తాను వాగ్గేయకారుడు కావడంవల్ల, తన జీవితంలో కొన్ని సంఘటనలు స్వయంగా అనుభవించాడు వాటిని విరక్తికరంగా తిరస్కరించాడు.

అన్నలంటా దమ్ములంటా అండ్లంటా బిడ్డలంటా
వన్నెల నప్పులు గొన్నవారువో వీరు
తెగనీక అప్పులెల్లా దీసితీసి వారు
తగిలిన బెట్టలేక దాగిదాగి

వెగటున బారిపోగా వెంట వెంట పెక్కు
వగల నవ్వులు గొన్నవారువో వీరు 1-224

చుట్టంబులా తనకు సుతులు గాంతలు జెలులు
పట్టి యాసల బెట్టువారే కాక
తగు బంధులా తనకు దల్లులను తండ్రులును
వగల బెట్టుచు దిరుగువార్లే కాక
అంత హితులా తనకు నన్నలును దమ్ములును
వంతువానికి బెనగువారే కాక 1-179

పొట్టపోరుగు చుట్టాలు భోజన సహాయులే 2-306

కలిగిననాడే చుట్టరికంబుల తిరుగులవి 8-68

పలు చుట్టరికంబులు బట్టబయలు తగుళ్ళు
చెలగు నాచార్య సేవ జీవన్ముక్తి 2-185

సంతల చుట్టరికాల జడిసితి నిక గావు
అంతరాత్మ నాపాలి ఆది మూలమా 2-66

కులమున చుట్టాలు కోటానుకోట్లు 2-99

చుట్టరికము సేసితే నూడు వట్టేవా
గుట్టుతో మాటాడితేను రట్టు సేసేవే 31-442

నడుమ చుట్టరికాలు నడిపే దాను 31-2

జంట చుట్టమైనవాడు సారెనేచ నేటికే 31-3

మాటలైనా నాడరాదా మనసిచ్చి
చోటిచ్చి పిలువరాదా చుట్టమైన వాడవు 31-25

గట్టిగా నీకాయము నా కౌగిట నున్నదే కాని
చుట్టరికములెల్లా జుట్టుకొన్నది 31-163

నీతోడి చుట్టరికాలు నిజమాయను
యేతుల నీ జాణతనాలివి నిజమాయను 17-67

మొదల చుట్టరికము మొగమాడకుండరాదు
కదిసి కొనగా కదన నేల 22-64

అంతటా చుట్టరిక మమరి వుండగాను
వంతములు నెరపగ బాడిగాదు 22-66

6-1-4 వంటకాలు: గాలి, నీరు, వెలుతురు మొదలగునవి అందరికి సమానం కాని మానవుడు అరగించే ఆహార పదార్థాల పట్ల తేడా ఉంది. అది ప్రాంతంబట్టి, వ్యక్తులబట్టి అయా ఋతువులనుబట్టి మారుతూ ఉంటుంది. తాము అరగించే వాటిని భగవంతునికి అర్పించి సేవించడం వైదిక సంప్రదాయం. దేవాలయాల్లో నైవేద్యం అన్నది ఒక ప్రక్రియ. ఈ నైవేద్యం అనేక రకాలు కావచ్చు. కాని కొన్నింటికి ప్రఖ్యాతి ఏర్పడుతూ ఉంటుంది. ఉదాహరణకు కంచి వరదరాజస్వామికి ఇడ్డెలు, నరసింహస్వామికి పానకం, హనుమంతునికి వడపప్పు లాంటివి ప్రీతికరమైన వస్తువులుగా ప్రఖ్యాతి. తిరుమల శ్రీవేంకటేశ్వరుడు అనాది దైవం. ఈ ప్రాంతాన్ని పాలించిన రాజులు ఈ స్వామిని భక్తితో సేవించిన భక్తజనం వివిధ నైవేద్యాలను ప్రవేశ పెట్టారు. ప్రధానంగా దద్యోధనం లాంటివి దక్షిణాది దేశంలో మాత్రం కనిపించేవి. స్వామి నైవేద్యాలలో ప్రధానంగా కర్ణాటాంధ్ర వంటకాలు చోటు చేసుకొన్నాయి. వీటి స్వరూపం ఏ శతాబ్దంలో నుండి దేవాలయ నైవేద్యంగా స్థిరపడిందో ప్రత్యేకించి పరిశీలించవలసిన అంశం. అన్నమయ్య సంకీర్తనల్లో కనిపించే వంటకాలు ఏ ఇతర సాహిత్యంలోను కనిపించవు. ఈ వంటకాలు చాలా వరకు నైవేద్యానికి సంబంధించినవి. కొన్ని జానపద ఫక్కిలో శృంగారం సంకీర్తనల్లో వ్యక్తమైనాయి. వాటిని క్రమంగా క్రింది విధంగా పరిశీలించవచ్చు.

| | | |
|---|---|---|
| అంబలి : | పొంకపు జాపు లంబళ్ళు వారి సవ్వల పచ్చళ్ళు<br>అంకెలాయ నేడిట్టె ఆరగించవయ్యా | 14-166 |
| అక్కాళ పాశాలు | అక్కాళ పాశాలు నప్పాలు వడలు<br>పెక్కైన సయిదంపు పేణులును | 5-22 |
| అటుకులు : | చక్కిలాలు నడుకులు సనిగె పప్పులును<br>వెక్కిన మెత్తని తూట చెరకులును | 5-159 |
| | అడుకులు చక్కిలాలు అపవాలు నురుగులు<br>వడపప్పు మొదలుగా వాముల కొలదులు | 6-27 |
| అట్లు : | అట్లు బండ్లు నట్టి చక్కిలాలు<br>చుట్టు నెక్కడ చూచినాను | 14-51 |
| | కొట్లు గొట్టుచు గోపాళులు దాను<br>అట్లు తోడనే యారగించీని | 29-331 |

అప్పాలు : పదివేల పళ్యాల పళ్ళి భోగము నీ
వదన నారగింతు వప్పాలతో 12-197

అక్కాళ పాశాలు నప్పాలు వడలు
పెక్కైన నయిదంపు పేణులును 5-22

అన్నం : కొండల పొడవు కోరి దివ్యాన్నాలు
వెండియు మెచ్చవే వెంకటస్వామీ 5-22

ఆరని రాజాన్నాలు అందుపై వడ్డించగాను
బోరన చుక్కలు రాసి పోసినట్లుండెను 9-10

తిరువారాధన వేళ తిరువంది కాపువేళ
అరిది యప్పాలు నన్నాలారగించు నీవేళ 30-11

ఇడ్లీ : మేరు మందరాలు వలె మెరయు నిడ్డెనలు
సూరియ చంద్రుల వంటి చుట్టు బళ్ళెలు 9-10

ఊరగాయ : కడు మధురమైన మాగడ పెరుగులను నుంచి
అడియాల వూరగాయల రుచులతో 5-80

కందికుడుము: కన్న వోటనే నీకు కందికుడుము
విన్నపమిదె యింటికి విచ్చేయవయ్య 30-335

కజ్జాయము : విన్నవైన తరితీపు విందుల కజ్జాయముతో
కన్నెలెల్ల నీ నవ్వుల కప్పురాలతోను 30-145

సరసములాడుకొంటూ చవి చెప్పీ నాతడు
సరికజ్జాయపు మోవి సందిగాన 26-205

కారాలు : పనిలేని నేరాలు పలుకుల కారాలు
అనకుమన్నా విడువ వంతకంతకు 26-246

జంకెనల కారాలు చవుల పాకములు
లంకెల నిందులు వెట్టీ లలన నీకు 14-166

కుడుములు : దప్పి దేరంగ సైదపు గుడుములును వడలు
బప్పాలును బన్నీటి పాకములు 12-14

కూర : కప్పిన కుచగిరులు కానరాగా మూసుకొంటూ
నప్పటి దవ్వుల కూరలందీ జెలి 26-21

వారము సేసేమనుచు వడినింట వారమెల్లా
కూరలు పాశాలు దొంతి గూడ బెట్టితే 2-165

పండిన పంటలు వంటి పచ్చళ్ళు కూరలును
వండి యలమేలుమంగ వడ్డించగాను 9-10

మీరిన కేళంగు మిరియపు దాలింపు
గూరలు కమ్మని కూరలును 1-22

చక్కిలాలు : అడుగులు చక్కిలాలు ఆనవాలు నురుగులు
వడపప్పు మొదలుగా వాముల కొందులు 6-26

చక్కిలాలు మురుగులు జలజల రాలగాను
వుక్కుమీరి కొట్టీ గృష్ణుడుట్లెల్లాను 28-240

చక్కిలాల వుట్టి సరుగున గొట్టి
నిక్కినిక్కి కొట్టి నేతి వుట్టి 27-137

చక్కెర : చక్కెర వంటి మాటలు సారెసారె వాడగాను
ఇక్కులకు దీపెక్క నీ విభుకి 26-419

సవతి పోరతనిపై జల్లితే సెరగగాక
చవిగొంటే వలపులే చక్కెరగాదా 27-147

చద్ది : వద్దు సన్ను జెనకకూర వాడేటికి
చద్ది వేడికి సొంపు జంకెనలు మేలు 30-83

తెలతెలవారగానే తెలువ మొగము చూచి
వలపు చద్ది గట్టుక వచ్చితివి 30-592

కొద్దిమీర మోము చూచి సక్కిళ్ళతో నోరూరీని
చద్దికి వేడికి మోవి చవి చూపగదవే 28-265

వారపప్పు : వారపట్టి కొట్టె వంచి పెరుగు వుట్టి
వారపప్పు వుట్టి జారగొట్టె 27-137

నారికడపు వక్కలు నానిన సీనగలు
వారపప్పు దేనెలు చకెరలును 5-159

జున్ను : చొక్కమైన కొప్పెర జున్నులు జున్నులును
చిక్కిన విడుతురా చిన్న బిడ్డలు 12-196

తిన దిన దీపులాయ తెరవ నీమోవి జున్ను
పొనగి శ్రీ వేంకటేశ పొందులెన్న వేడి 26-99

నగుతా శ్రీ వేంకటేశ నన్ను గూడితివిప్పుడు
చిగురు తంబేటి జున్ను చేరినట్టే ఆయను 26-561

దధ్యన్నము : ఉప్పపడమౌని తకవువిదయు దానీవేళ
అప్పుడు దధ్యన్నము లారగించునీవేళ 30-119

దద్ధ్యాన్నం : కలవంటకములు పులగములు దద్ధ్యాన్నములు
పలుదెరగులైన అప్పముల ముంగములు 5-80

నానబియ్యం : పేరిన నేతులు నానబియ్యాలు నుట్లనవె
చేరి యశోద బిడ్డకు జెప్పేరు నుండి 5-159

నురుగులు ; చక్కిలాలు నురుగులు జలజల రాలగాను
వుక్కుమీరి కొట్టీ గృష్ణుడుట్లెల్లాను 28-240

అడుకులు చక్కిలాలు అనవాలు నురుగులు
వడపప్పు మొదలుగా వాములకొలాదులు 10.27

అట్టువపై చక్కిలాలు అట్లును నురుగులు
కట్టిపెట్టి దాచినారిక్కడ కృష్ణుడా 26-161

పచ్చళ్ళు : కూరలు కమ్మని కూరలును
సారంపు బచ్చళ్ళు చవులుగనిట్టి 1-22

పొంకపు జూపులంబళ్ళు పోరినవ్వుల పచ్చళ్ళు
అంకెలాయ నేడిట్టే ఆరగించవయ్యా 14-166

పన్నీటి పానకం : దప్పిదేరంగ సైదవు గుడుకులును వడలు
బప్పులును పన్నీటి పానకములు 12-14

పాకములు: జంకెనల కారాలు చవుల పాకములు 14-166

పాకము దప్పిన బనికి రావికను
దీకొని రమణుడ తెలుపగవలెనా 26-37

పానకము : తడయక అధరామృత పానకము నేడు
యెడనెడ మారుకు మారిచ్చితివి నీవు 24-109

పాలకూళ్ళు: కాలు దొక్కినట్టి నీ కామినుల కెల్లాను
పాలకూళ్ళాయెను నీ పచ్చి నవ్వులు 27-340

పొత్తుల మోవి తేనెలే బువ్వపు బాలకూళ్ళు
బత్తితోడి నవ్వులే కప్పురపు బాగాలు 24-217

పాలపొంగలి : పాలసిగ్గుల పాల పొంగలిగా బెట్టి 28-320

పాలు ; పూసిన కస్తూరి పూత పొంచినయట్టి నడురేయి
వోసరించి మాయధర ముట్టిపై పాలు 27-181

పమ్మి వారితో నవ్వులు పాలు బెరుగువుట్లు
తమ్మిచూపులేరేతిరి తలచుకోవయ్యా 27-100

పాలించి శ్రీవేంకటేశ పకపక నవ్వేవు
పాలవంటి వయసు నీ పాలికట్టె దక్కెనా 26-54

సోనగా శ్రీవేంకటేశ చొక్కించితివి రతుల
కానరాగానే పాలు నీరూ గలిపేవుగా 26-215

పులగం : కలవంటకములు పులగములు దుగ్ధాన్నములు
పలుదెరగులైన అప్పముల ముగ్గములు 5-80

పెరుగు : పిండివంటలును బెరుగులు పాలు
మెండైన పాశాలు మెచ్చి మెచ్చి 1-22

పేరబెట్టితే వలపు పెరుగు వంటిదె పో
కేరకాచబోతే విరిగిపోవుగాని 14-59

కారేటి జున్నులు గడ్డ పెరుగులు
వారలు వట్టేటి వైపులును 14-51

చిక్కెగదె మావాడే చేరి పెరుగు దొంగ
పొక్కాలదేమోసి బొంకు గొల్లెత 30-165

పొంగలి : పులక బియ్యాల బొంగలి వెట్టి
చలి వలపుల చన్నులను 14-10

బువ్వ : అలమేల్మంగతో బువ్వమారగించే నిన్ను జూచి
మెలుపున బొగడుచు మెచ్చెనొక్కతె 29-366

సక్కటి విడెముల బువ్వములు చేకొనె
మిక్కిలి గాగిటి నిన్ను మెప్పించెను 28-365

కందువ నీ మోవి నాకై బువ్వములాయ
విందువలె చెక్కునొక్క చేరెయేల 26-435

బూరెలు : నూనె బూరెలును నురుగులు వడలును
పానకములు బహు ఫలములును 17-132

బెల్లము : పెక్కువగు సైదంపు పిండివంటలు మీద
పిక్కటిలు మెరుగు బొడి బెల్లములును 5-80

రాజాన్నం : సూరియ చంద్రుల వంటి చుట్టుబళ్ళెలు
ఆరని రాజాన్నాలు అందుపై వడ్డించగాను 9-10

రొట్టె : ఏదాయనేమి రొట్టె కింతారేవేకాదా
దాదాత మోవెబని తానేనేగానా 30-132

వడపప్పు : అడుకులు చక్కిలాలు అనవాలు నురుగులు
వడపప్పు మొదలుగా వాములకొలదులు 10-27

ఈ విధంగా అన్నమయ్య వివిధ రకాల వంటకాల్ని తన కీర్తనలలో ప్రస్తావించాడు

6 - 1 - 5 పండుగలు పబ్బాలు : తెలుగు ప్రజలు సంవత్సరం పొడుగునా పండుగలు, పబ్బాలు, నోములు, వ్రతాలు చేసుకుంటుంటారు. ఇవన్నీ తెలుగు ప్రజల జీవన విధానంలో ముఖ్యమైన భాగంగా ఉన్నాయి. ఈ పండుగలు పెక్కు విధాలు కొన్ని పురాణేతిహాస సంబంధమైనవి, కొన్ని ఋతుపరమైనట్టివి మరి కొన్ని మత ప్రమేయమైనవి పండుగల్లో కొన్నింటిని అందరూ జరుపుకొంటారు కొన్ని వర్గాలవారు మాత్రమే జరుపుకొనే పండుగలు కొన్ని. స్త్రీలకు మాత్రమే సంబంధించిన పండుగలు మరికొన్ని ఉన్నాయి.

పండుగలు కుటుంబంలోని కష్టాలను మరపించి నూతనోత్సాహాన్ని కలుగ జేస్తాయి. ఇవి శుభ సూచకాలు. బంధుమిత్రులు ఆనందంతో పరస్పరం కలుసు కునేందుకు అవకాశం కలుగచేస్తాయి అధ్యాత్మిక చింతనను, సోదర ప్రజలపట్ల సౌహార్ద భావాన్ని ఇవి పెంపొందిస్తాయి. పూర్వ కాలంలో వేడుకలు వినోదాలు ఎలా ఉండెనో, పండుగ పబ్బాలలో ప్రజలు ఎలా కాలం గడిపేవారో తెలుసు కొనేందుకు ఆధారాల్లేవు. అయితే ప్రాచీన ప్రబంధాలను బట్టి కొంత తెలియడానికి వీలుంది. ప్రాచీన కాలంలో వసంతోత్సవం, శరదుత్సవాలు గొప్ప వేడుక దినాలు. వసంతోత్సవానికి కొండవీటి రెడ్డిరాజుల కాలం నుండి దానికి అందం అపూర్వ

శోభ వచ్చింది. పండుగలు, పర్వాలు మానవ జాతి జీవనంలో తొణికిసలాడే చైతన్య విలాసాలు. అవి నూతనోత్సాహ దీపికలు. ప్రకృతి పరిణామ సూచికలు. అవి మన జాతి బ్రతుకునకు పట్టుకొమ్మలు. ఒక్క మాటలో చెప్పాలంటే అవి మన సంస్కృతీ సర్వస్వాలు, సంప్రదాయ పోషకాలు. హిందువులు పండుగలను అనేక వర్గాలుగా విభజింపవచ్చు వాటిలో లోక హితార్థం అవతరించే పుణ్య పురుషుల జన్మోత్సవాలు, జరుపుకునే వేడుకలు ఒక వర్గం దానినే నిత్య వ్యవహారంలో జయంతులంటారు భాద్రపద మాసంలో కృష్ణ పక్షంలో వచ్చే అష్టమి రోహిణి నక్షత్రయుక్తం. అయితే 'జయంతి అని నిత్య వ్యవహారం. జయంతి అనేది జ్యోతిశ్శాస్త్ర పరిభాష క్రమంగా ఇదే ప్రతి మహా పురుషుని జన్మ దినానికి వ్యవహృతమయింది శ్రీకృష్ణాష్టమి. హనుమజ్జయంతి, దత్తాత్రేయ, కూర్మ నృసింహ, వామన, పరశురామ బుద్ధ జయంతులు, శ్రీరామనవమి ఈ వర్గంలో చేరతాయి. ఈ జయంతుత్సవాలలో శ్రీకృష్ణాష్టమి, శ్రీరామనవమి రెండు భారతీయులకు ముఖ్యంగా ఆంధ్రులకు ముఖ్యమైనవి.

అన్నమయ్య సంకీర్తనలలో పండుగలు: అన్నమయ్య పర్వదినాల్లో దేవాలయాల్లో జరిగే ప్రత్యేక ఉత్సవాలను కూడా దృష్టిలో పెట్టుకొని పండుగలు, పర్వాలు పేర్కొన్నారు.

ఉగాది : తెలుగువారి పండుగల్లో ఉగాదికి ప్రథమ స్థానం ఉంది చైత్ర శుద్ధ పాడ్యమి మనకు సంవత్సరాది తెలుగు నెలలలో చైత్రం మొదటి నెల. ఏ పౌర్ణమి నాడు 'చిత్ర నక్షత్రం' వస్తుందో ఆ నెల చైత్రం. ఈ పండుగనాడు మామిడి తోరణాలతో ఇంటి గుమ్మాలు అలంకరిస్తారు. కుటుంబంలో వారంతా సంతోషంగా ఈ పండుగ జరుపుకొంటారు ఉగాది పచ్చడి ఆరగించడం సంప్రదాయం, ఉగాదినాడే వసంత నవరాత్రులు ప్రారంభమవుతాయి.

అన్నమయ్య సంకీర్తనలలో ఉగాది :

కన్నుల పండుగ సేసె కలికి మేడపై నుండి
నిన్ను దప్పకిట్టె చూచి నిన్నమీపె
వున్నతి నిమిషముగాది పండుగ సేసె
తన్ను దానె తనలోని తమకానను 17-184

కన్నులనే దీపానళి కడు జన్నుల యుగాది
యెన్నికలు నీకు జేసెయియ్య కానవయ్యా 27-188

వలపుల మొక్కు దీపావళి కానికె
కలయిక మాటలు పుగాది కానికె 29-450

దీపావళి : ఇది ఆంధ్ర దేశంలోను, దక్షిణ భారత దేశంలోను మూడునాళ్ళ పండుగ. ఆశ్వయుజ బహుళ చతుర్దశి, అమావాస్య, కార్తీక శుద్ధ పాడ్యమి ఈ మూడునాళ్ళను కలిసి సమగ్రంగా ఏర్పడింది దీపావళి పండుగ. ఈ మూడు దినాలలో మెదటిది నరక చతుర్దశి, రెండవది దీపావళి అమావాస్య, మూడవది బలి పాడ్యమి. ఇదే ఉత్తర భారత దేశంలో అయిదు రోజుల పండుగ ఆశ్వయుజ బహుళ త్రయోదశి, చతుర్దశి, అమావాస్య, కార్తీక శుద్ధ పాడ్యమి, విదియ అని అయిదు రోజుల పండుగ.

అన్నమయ్య సంకీర్తనలలో దీపావళి :

వెపుల బండుగ సేసె చెలి నీ సుద్దులు పని
నపకపు వేడుక నిన్నటి మాపె
తివిరి వేగుదాకా దీపావళి పండుగ సేసె
జవకట్టి నిను బాసి జాగరాలను 17-184
కన్ను ననే దీపావళి కడు జన్నుల యుగాది
యెన్నికలు నీకు జేసెయియ్య కానవయ్యా 27-188
వలపుల మొక్కు దీపావళి కానికె
కలయిక మాటలు పుగాది కానికె 29-450

శ్రీకృష్ణ జయంతి / శ్రావణ బహుళాష్టమి : రామ, కృష్ణావతారాలు మహావిష్ణువు సంపూర్ణావతారములు. కృష్ణావతారం దశావతారాలలో ఎనిమిదవది శ్రీకృష్ణుడు లోకోత్తర సుందర మూర్తిగా మహాబల పరాక్రమశాలిగా, రాజనీతి నిపుణుడుగా, తత్త్వవేత్తగా వర్ణింపబడినాడు. ఈ మహామహుని జన్మదినోత్సవం శ్రావణ బహుళ అష్టమి. అష్టమినాడు రోహిణి నక్షత్రంలో రాత్రి జన్మించినాడు. అందుచేత అష్టమి నాడు పగలంతా ఉపవాసం చేసి సాయంకాలం కృష్ణ విగ్రహం ఊరేగించడం, పూజించడం జన సూచకంగా ఉయ్యాలలు కట్టి ఆడించడంవంటివి జరుపుతున్నారు కృష్ణాష్టమిని గురించి వ్రత గ్రంథాలలో విపులంగా వర్ణింపబడింది.

"తథా భాద్రపదేమాసే కృష్ణాష్టమ్యాం కతౌ యుగే
అష్టావింశతియే జాతః కృష్ణో సౌ దేవకీ సుతః"

శ్రీకృష్ణ జయంతినాడుపవసించి పూజించిన వారికి సకల పాపాలు తొలగునని

పురాణాలు ఘోషిస్తున్నాయి. ధర్మార్థకామమోక్ష ప్రాప్తియు, మహాజయం కలుగుతాయని స్కందపురాణం చెబుతుంది.

అన్నమయ్య సంకీర్తనలతో కృష్ణ జయంతి :

భూమిలోన గొల్లెత్తలాయలు ఉత్సవమిదివో
నేమపు కృష్ణ జయంతి నేడేయమ్మా 8-17

శ్రావణ బహుళాష్టమి :

శ్రావణే బహులే పక్షే కృష్ణ జన్మాష్టమీ వ్రతం
నకరోతి నరో యస్తు భవతి క్రూర రాక్షసః

కృష్ణాష్టమినాడు చంద్రునికి అర్ఘ్యమివ్వవలెనని, బంగారుతోగాని, వెండితోగాని, ద్వాదశాంగుల విస్తారమగు చంద్ర బింబం సిద్ధపరచి వెండి, బంగారు పాత్రలలో దానినుంచి, పూజించి అర్ఘ్యమివ్వాలి. అలా చేయడంవల్ల సర్వకామములు ఫలిస్తాయని నమ్మకం.

అదికాలమ్మున గృష్ణుడవతరించిన యట్టి
అదట శ్రావణ బహుళాష్టమాయను 8-161

వసుదేవుడెత్తెను శ్రావణ బహుళాష్టమిని
వసగా దొట్లెనూచి పొడగలిగె 10-27

శ్రావణ బహుళాష్టమి జయంతి నేడు
సేవించరో నరులాలా శ్రీకృష్ణుడితడు 10-139

శ్రావణ బహుళాష్టమి నవరేత్రి కాడను
శ్రీవిభుడుదయించెనె జెలులార వినరె 10-287

శ్రీజయంతి: వీర వైష్ణవులకు ప్రత్యేక పండుగలనేవిలేవు. కాని శ్రీజయంతిలాంటివి మాత్రం ఉన్నాయి.

శిష్ట రక్షణమును దుష్ట నిగ్రహమును
సృష్టించె నొక్క వేళనే శ్రీజయంతినాడు
హరికృష్ణావతార మందిన యంతలోనే
పరము మునులకెల్ల భయముడిగెను
తెరలి దైత్యులగుండె దిగులు చొచ్చె నత్తరి
సిరుల మించినయట్టి శ్రీజయంతినాడు 8-258

నేడు కృష్ణుడు జనించె నేడే శ్రీజయంతి 7-244
దేవకి కొడుకు గన్న దినమిది శ్రీజయంతి
భావించ మన కన్నుల పండుగలాయ 10-27

నారసింహ జయంతి : ఈ జయంతి వైశాఖ శుద్ధ చతుర్దశినాడు జరుపబడుతుంది. చతుర్దశినాడు సాయంకాలం నృసింహమూర్తి హిరణ్యకశిపు వధార్థం అతని ఆస్థాన మంటపంలో స్తంభంలో ఆవిర్భవించాడని పురాణాలు చెబుతున్నాయి.

"వైశాఖ శుక్ల పక్షేతు చతుర్దశ్యాం సమాచరేత్
మజ్జన్మ సంభవం పుణ్యం వ్రతం పాపప్రణాశనం"

ఈ వ్రతం శ్రీవైష్ణవులకు ముఖ్యం. వైశాఖ శుద్ధ త్రయోదశినాటి రాత్రియందు ఉపవసించి, చతుర్దశినాడునూ, ఉపవసించి, ప్రదోష కాలంలో నృసింహ విగ్రహాన్ని పూజించాలి స్తంభంలో అవతరించడంవల్ల భవంతి స్తంభాలకు తిరుమణి, తిరుచూర్ణాలు పెట్టి పూజించడం సంప్రదాయం.

నరులారా నేడు వో నారసింహ జయంతి
సురలకు నానందమై శుభము లొసగెను 11-1-14

విజయదశమి : శరన్నవరాత్రుల తర్వాత దశమినాటి రోజు చేసే పర్వోత్సవం విజయదశమి. విజయదశమినాటి రోజు ఆయా మతస్థులు తమతమ విశ్వాసాలకు అనుగుణంగా బేతాళ పూజ, ఆయుధపూజ, అపరాజిత దేవి పూజలు చేస్తారు. దీనినే దసరా, దశరా అని వ్యవహరిస్తారు. శమీపూజ, సీమోల్లంఘనం, ఈ పండుగనాడు ముఖ్యం ఉత్తర దేశంలో రావణ, కుంభకర్ణుల బుట్టబొమ్మల్ని కాల్చి ఆనందిస్తారు దీన్నే రామలీల అంటారు పూర్వం సంస్థానాల్లో ముఖ్యంగా మైసూరులో జరుగుతున్న దసరా వేడుకలు, దర్బారులు అందరికి తెలిసినవే.
అన్నమయ్య సంకీర్తనల్లో విజయదశమి :

విజయపుటమ్ము వేసె వేంకటేశుడు
విజయుని సఖుడు యీ వేదమూరితి
భజన నిందిరిగూడి పంతమున నమ్ము వేసె
విజయదశమిని శ్రీవేంకటేశుడు
సుజనుల దేవతల సొరిదినిందరిగాచు
విజయము చేకొనె విష్ణుదేవుడు 9-183

పెను పండుగ : అన్నమయ్య 'పెను పండుగలు సేసి' అనడంబట్టి తెలుగువారికి

పెను పండుగ అంటే సంక్రాంతి అని అర్థం. ఈ పండుగ మార్గశిర పుష్య మాసాల్లో వస్తుంది. ఈ సంక్రాంతి పండుగ మూడు రోజుల పండుగ. భోగి, సంక్రాంతి, కనుమ అని మూడు రోజులు ప్రజలు మహోత్సాహంతో జరుపు కొంటారు. తాళ్ళపాక అన్నమయ్య ఈ సంక్రాంతి పండుగను పెను పండుగగా పేర్కొన్నాడు.

పెనుబండుగలు సేసి పిలిపించె నిన్నుమాపె
పెనగి జిత్తపు చింత పెను లంపటముల 17-184

లక్ష్మీదేవి పండుగ: దీనినే వరలక్ష్మీ వ్రతం అనికూడా అంటారు. ఈ వ్రతం శ్రావణ పౌర్ణమికి వెనుకటి శుక్రవారం చేస్తారు. ఆ శుక్రవారం అనుకూలంగా లేకపోతే శ్రావణ మాసంలో ఏ శుక్రవారం అయినా చేయవచ్చు ఈ వ్రతం ముఖ్యంగా సత్సంతాన ప్రాప్తికి, దీర్ఘ సౌమాంగల్యానికి చేస్తారు. తాళ్ళపాక అన్నమయ్య ఈ వరలక్ష్మీ వ్రతాన్నే 'లక్ష్మీదేవి పండుగ'గా పేర్కొన్నాడు.

నిచ్చ పండుగలు సేసె నీతోడి మాటలనె
నెచ్చలి యల్లంత నుండి నిన్నుమాపె
పచ్చిగా లక్ష్మీదేవి పండుగలు సేసెనిదె
యిచ్చకుడ శ్రీవేంకటేశ నిన్ను గూడెను 17-184

నోములు: కొంతమంది ప్రజలకు తమ ప్రయత్నాలకు మించిన అతీతమయిన ఒక శక్తి ఉందని భావిస్తారు ఆ నెపంతోనే వారు నోములు, వ్రతాలు, పండుగలు జరుపుకొంటారు అన్నమయ్య తన కాలంనాటి స్త్రీలు నోచుకొనే నోముల్ని క్రింది కీర్తనలో పేర్కొన్నాడు.

భామ నోచిన నోము ఫలము సఫలముగాను
కామతాపంబునకు కాండవము నోమె
కొమ్మ చలిమందులకు గొంతి దామెర నోమె
కమ్మదావులకు మును గౌరి నోమె
నెమ్మదిని కన్నీట నిండు గొలకులు నోమె
ముమ్మడించిన వగల ముచ్చింత నోమె
చెదరు గందంబులకు చిట్టిబొట్లు నోమె
కదియు పులకలకు మొలకల నోము నోమె
ముదిత మాటాడకిదె మోనదాగెలు నోమె

పొదలు చెమటలకు నిముపుల నోము నోమె
నెలత మొగమునకు వెన్నెల మించులకు నోమె
వెలయు గాంతికి వీధి వెలుగు దా నోమె
ఎలమితో దిరు వేంకటేశు కౌగిట గూడి
లలితాంగి నిచ్చ కల్యాణంబు నోమే 12-127

ఎంత నోము నోచెనో యీచనవగొండలు నేడు
వంతుల నీకర పల్లవములు మించె 30-535

**6 - 1 - 6 విశ్వాసాలు - ఆచారాలు:**

విశ్వాసాలు: మానవునికి సమాజంనుండి లభించే సాంస్కృతిక అంశాల్లో విశ్వాసం ఒకటి. ఆదిమ మానవ కాలంనుండి ఆధునిక కాలందాకా ఈ నమ్మకాలు జీవనంలో అనివార్యమైన అంశాలు. వైయక్తిక భయంనుండి పుట్టిన ఈ విశ్వాసాలు సమాజం అందించిన కానుకలే. కొన్ని విశ్వాసాలలో వైజ్ఞానిక సత్యం ఉంటుంది. సామాన్య మానవులలో చెలామణిలో ఉన్న కొన్ని నమ్మకాలు భయంనుండి ఏర్పడినవే పురాణం, ఐతిహ్యం, ఇతిహాసం మొదలైనవి విశ్వాసాలకు కారణాలు. సామాన్యంగా విశ్వాసంలో భావన, క్రియ అనే రెండు అంశాలున్నాయి. పిల్లిని చూచినపుడు శంకించడం భావన అయితే, బయటకు పోకుండా వినుదిరగడం క్రియ. భాష పుట్టినప్పటినుండి విశ్వాసాలు ఒకరినుండి ఇంకొకరికి ప్రసారమయ్యాయి. ఈ నాగరిక ప్రపంచంలో కూడ నమ్మకాలకు కొరత లేదు. ముహూర్తం, శకునం, భవిష్యం, దయ్యం, భూతాలు మొదలగు వాటికి సంబంధించిన నమ్మకాలు ఇంకా సాగుతూనే ఉన్నాయి. యజ్ఞయాగాదులు, జాతర, వ్రతం మొదలగునవి ధార్మికమైన నమ్మకాలకు కారణాలు.

నమ్మకాలను వైజ్ఞానికాలు, అవైజ్ఞానికాలు అని కొందరు విమర్శించారు. గృహవైద్యానికి సంబంధించిన విశ్వాసాలు వైజ్ఞానిక విశ్వాసాల కోవకు చెందుతాయి. లోక పరిశీలనంనుండి పుట్టిన వాతావరణానికి సంబంధించిన పశుపక్ష్యాదులకు చెందిన నమ్మకాలు ఈ కోవకు చెందుతాయి. దయ్యం, భూతం, ప్రాణిబలి, పూనకం మొదలయినవి ఆచారాలు బలమైన నమ్మకాల నుంచే పుట్టాయి. తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలలో అనేక విశ్వాసాలు కనిపిస్తాయి అన్నమయ్య సంకీర్తనలలో విశ్వాసం అనే మాట చాలాచోట్ల కనిపిస్తుంది. విశ్వాసమంటే నమ్మకం

కాలము కడమ లేదు కర్మము కడమ లేదు
కేలి విశ్వాసము గలిగిన పాటి 27-90

ఉన్నవి వేద శాస్త్రాలు వున్నది విశ్వాసము
వున్నవాడాచార్యుడు వుపదేశించ 2-188

నిన్ను నమ్మి విశ్వాసము నీపై నిలుపుకొని
వున్నవాడ నిక వేరే ఉపాయమేమిటికి 2-202

వేడుకతో నాచార్య విశ్వాసము గలిగి
జాడల శరణాగతి సాధనముతో 2-233

అనే మాటల్లో భగవద్విశ్వాసం ఆచార విశ్వాసం మొదలయినవి ప్రస్తావించబడ్డాయి. కొన్నిచోట్ల విశ్వాసం అనే మాట లేకున్నా విశ్వాసాభిప్రాయాన్నే తెలియజేస్తాయి.

అమరిన భోగ మోక్షాలడిగిన వారికిచ్చే
సముడు శ్రీవేంకటాద్రి సర్వేశుడే సుండీ 27-96

ఇన్నిటికి బ్రేరకుడు యీశ్వరుడింతే
వన్ని యీతని దెలిసి బ్రదుకుటే జ్ఞానము 2-288

నొసటి వ్రాతను నమ్మడం: వ్రాతలు అనేక రకాలు. కాగితపు వ్రాత, తాళపత్ర వ్రాత, తామ్రపత్ర వ్రాత, శిలలపై వ్రాత మొదలగునవి వ్రాతలన్నీ మానవుడు వ్రాసేవి. అయితే నొసటి వ్రాత అనేది బ్రహ్మదేవుడు వ్రాస్తాడని, ఆ వ్రాత ప్రకారం మానవ జీవితం సాగుతుందని ప్రజల నమ్మకం. ఆధ్యాత్మిక విశ్వాసం ఉన్నవారికి ఈ వ్రాతపట్ల నమ్మకం ఎక్కువ. అన్నమయ్య సంకీర్తనలలో నొసటి వ్రాతను చాలాచోట్ల స్పష్టం చేశాడు

నుదుట వ్రాసిన వ్రాలు నూరేండ్ల పత్రము
హొదలు నా కర్మమే పూటకాపు 1-469

తక్కినది ధర్మము తప్పునిది భాగ్యము
లెక్కించి నుదుటి వ్రాలె లిఖితములు 7-259

నొసల వ్రాయించినవి నోమించు గాక త
డొసగిన శ్రీవేంకటేశ్వరుడు 5-320

తుడువడా కవట దైత్యుల నొసలి వ్రాలు 1-126

ఎవ్వరికైనను యీ వ్రాత నను
నువ్వులు సేసెబో నా వ్రాత

తొలి జన్మంబున దోషకారియై
వలుగడ దిబ్బేను నా వ్రాత 1-233

వారి వారి భాగ్యములు వ్రాసివున్నవి నొసళ్ళ
ధరలో నేది మేలో తెలిసికోరా 7-36

**భూత విశ్వాసం :** నొసటి వ్రాత ప్రకారం జీవించాల్సిన వ్యక్తి ఆత్మ హత్య కారణంవల్లనో లేదా ఇతర ప్రమాదం వల్లనో అసువులు కోల్పోతే ఆ జీవి కాలం తీరేదాకా భూమిలో భూత ప్రేత పిశాచంగా జీవిస్తాడని ప్రజల నమ్మకం. అన్నమయ్య సంకీర్తల్లో ఈ భూతాల ప్రస్తావన చాలా చోట్ల కనిపిస్తుంది.

పుడమి నిందరి బట్టి భూతము కడు
బొడవైన నల్లని భూతము
కనిసి వోడ మింగెడి భూతము
పునుక వీపు పెద్ద భూతము
కనలి కవియు చీకటి బూతము
పొనుగు సోమపు మ్రోము భూతము
చేటకాళ్ళ మించిన భూతము
పోటు దార్ల పెద్ద భూతము
గాటపు జడల బింకపుభూతము
జూటరి నల్లముసుగు భూతము
కెలసి చిత్తలే తిరిగేటి భూతము
పొలుపు దాంట్ల పెద్ద భూతము
బలుపు వేంకటగిరి పయి బూతము
పులుగుమీది మహా బూతము 1-109

అనే కీర్తనలో బూతంయొక్క ఆకారం చెప్పడమే కాకుండా దశావతారాల్ని కూడా కవి వర్ణించాడు.

బూతమై యడవిలో బొక్కుచు దానుడకయీ
బూతు జన్మమేల మోచె బుట్టిన ప్రాణి 1-299

అనడంలో 'నికృష్ట జన్మ' వ్యక్తం.

**బాలరక్షకు సంబంధించిన విశ్వాసం:** మునిమాపువేళ పిల్లల్ని వీధులలో తిప్పడం మొదలయినవి అరిష్టమనే భావనను అన్నమయ్య శ్రీకృష్ణ సంకీర్తనలలో వ్యక్తం

సొరెకు నంటకురే జడనందురు
ధీరుడాతడున్నతపు దేహియట
బాయిట బెట్టకురే పక్షులు పారెడి పొద్దు
వోయమ్మ బాలులకు నొప్పగందురు
మాయపు బలుగొగటి మచ్చిక నీ బాలుని
చేయిచ్చి యెక్కించుకొన జేరెనట
పంచల దీప్పకురే పాములు వెళ్ళేటి పొద్దు
కొంచెపు బాలుల బైకొను నందురు
మించిన పాముకటి మెరసి యీ బాలుని
దించక పాముకటి మెరసి యీ బాలుని
దించక యెక్కించుకొన దీరిగెనట
అలమి పట్టకురే అంట గాకుండెడివారు
తొలరమ్మ బాలులకు దోసమందురు
కలికి యీ తిరువేంకట పతి గదిసిన
వెలగి వేగమే చీర చిక్కినట 12-247

ఇప్పటికి కాస్త ప్రాచీన విశ్వాసాలకు ప్రాధాన్యమిచ్చేవారు మునిమాపటివేళ
్ళ తిప్పరు. అంటయినవారు పిల్లల్ని తాకడానికి ససేమిరా సమ్మతించరు కూడా

ాలు / ఒట్లు

మ్రొక్కుల్లో మంత్రాలో నీకు మరి పంపుచేసుకొనె
సందడి నీ పెండ్లాడిన సగినాలు మంచివే 31-64

పొట్టిద్దిచ్చిన సగినాలు పనికివచ్చెనో అయ్య
గొటాన మూగిడి ఇంతి గంటివయ్యా 29-223

ఒట్టు వెట్టు కొంటినంటా వూరకే మాటాడవు
పట్టినదే వ్రతమా పడతులకు 27-206

ఒట్టు వెట్టేవారి నోరసేదేమో 19-369

ఒట్టినా నాలుకపై వుంటే చాలు
ఒట్టుకొని నామీద నీవు వోల వేసేవు 2-30

ారం : ఆచరింపబడేది ఆచారం. ఇది వయసునుబట్టి, కులంబట్టి, సామాజిక

దేశాన్నిబట్టి వ్యవస్థనుబట్టి మారుతూ ఉంటుంది. పెద్దలకు సంబంధించిన ఆచారాలు పసిపిల్లలకు తెలియవు. ఆరోగ్యవంతునికి సంబంధించిన ఆచారాలు రోగికి తెలియవు. బ్రాహ్మణాది వర్ణాలకు సంబంధించినవి ఇతర కులాలకు లేవు. దాక్షిణాత్యులకు సంబంధించిన ఆచారాలు ఔత్తరాహులకు లేవు. ఆచారం అనే పదం భిన్నార్థాలలో ఉపయోగించబడుతుంది. సమాజంలోని సదస్యులు అందరూ ఆచరించే పనుల్ని ఆచారాలంటారు. ఆచారం, అనాచారం, సదాచారం, డంభాచారం, మూఢాచారం మొదలైనవిపదాలు భిన్నభిన్న సందర్భాలలో ఉపయోగింపబడుతున్నాయి. జనాలు సమూహికంగా అనుసరించే సంప్రదాయం కూడలినే ఆచారం అంటున్నారు. వ్రతం పండుగ, జాతర, ఉత్సవం మొదలయినవి ఆచరణలన్నీ ఆచరణలోకి వస్తాయి. గృహ వైద్యం కూడ సామాజిక ఆచారాలలో ఒకటి. ఇందులో విశ్వాసం ముఖ్యం. జనన మరణ సమయాలలో ఆచరించే వైవిధ్య ఆచారాలవల్ల సంస్కృతి వైవిధ్యం అర్థమవుతుంది. ఆచారం అనే మాట స్పష్టమైన ఆలోచనా విధానం. ఆచరణను తెలియజేస్తుంది. మానవ నిత్య జీవితంలో అలవాటుగా చేసే పనులు, ఆ పనులలో అంతర్లీనమయిన నియమాలు, తరతరాలుగా ఆచరించడంవల్ల భావితరాలకందజేసే సాంస్కృతిక రీతులు, అందలి విశిష్టాలు, ప్రత్యేకతలు ఆచారాల కిందికి వస్తాయి. శ్రుతులు, స్మృతులు ప్రమాణమవడంవల్ల అవే ఆచారాలకు మూలమయ్యాయి.

సహజాచారములెల్లా సర్వేశ్వరుని యాజ్ఞే
ఊహించి నమ్మకుండుటదియే పాషండము 1-431

సతత దయాచార సంపన్నుడై మరికదా
అతిశయ వైష్ణవాన కరుహుడౌట 1-423

పడిగాలు పడియున్న ప్రాణాచారముల
పడతుల నధముల బాలించితి 1-280

మహిలోన జననాలు మరణాలు మాయయైతే
విహితాచారాలు సేయ విధిలేదు 2-120

ఆ రీతి బ్రాహ్మణుడ వనుచేనాన్ని దేహము
కోరి యాచారమునకు గొలువదు 2-255

నారాయణుడ నీవు నడిపినదే తగవు
ఆరూఢి నీవోనన్నదే ఆచారము 2-316

ప్రపన్నులకు నిది పరమాచారము
విపరీతాచారము విడువగ వలయు

భగవదపచారము భాగవతాపచారము
దగులక దేవతాంతరము మాని
నగధరు శరణము నమ్మి యాచార్యుని
బగివాయనిదే పరమ వైష్ణవము 2-317

అనలోక కొన్ని మిథ్యాచారములు కొన్ని
వాసులోక కొన్ని గర్వములు గొన్ని 2-407

విసిగి యాచారంబు విడిచి వేసరితి
పసచెడి ప్రియములు పలికి వేసరితి 1-246

సతత దురాచార జడ్డునకు బుణ్య సం
గతి దలపోసిన గలిగీనా 1-347

వట్టియాచారాల బోగా వడినాకు సిగ్గువచ్చె
యెట్టయిన నీకు జెల్లు నేలయ్య 31-240

మతాచారం : ఆయా మతస్థులు తమ మతాన్నిబట్టి కొన్ని ఆచారాలు పాటిస్తార పట్టువర్ధనం నెత్తిన పెట్టుకోవడం, జీవులు జంగమే లింగమని, పుట్టడమంటె భస్మమని పూసలకు చూపడం మరికొందరు ఇదేది లేవని వితండవాదం చేయడం మరికొందరు దిగంబరత్వానికి ప్రాధాన్యం ఇవ్వడం మొదలయినవన్నీ ఆయ మతాచారాలు [4].

వ్రతాలు స్మార్తులకు మాధ్వులకు ఉన్నాయి. అయితే వైష్ణవులకు లేవ వారికి జయంతులు మాత్రమే ఉన్నాయి. ఆ జయంతులనే వారు పాటిస్తారు. అంద ఉదాహరణకు — శ్రీకృష్ణ జయంతి, నారసింహ జయంతి అలాగే పూజలలో పాటించే 16 సేవలు అన్ని మతాలకు సంబంధించినవే.

షోడశ కళానిధికి షోడశోపచారములు
జాడతోడ నిచ్చలును సమర్పయామి 1-134

ప్రతిలేని పూజ దలపగ కోటి మణుగులై
అతివ పరవశము బ్రహ్మానందమాయ
మానినీమణి మనసు మంచి యాసనమాయె
నానంద బాష్పజల మర్ఘ్యాదులాయె
మీనాక్షి కనుదోయి మించు దీపములాయ
నానన సుధారసం బభిషేకమాయె

మగువ చిరునవ్వుతే మంచి క్రొవ్విరులాయ
తగుమేని తావి చందన మలదు టాయ
నిగనిగని తనుకాంతి నీరాజనంబాయ
జగడంపుటలుకలుపచారంబులాయ
ననుపైన పొందులే నైవేద్య తతులాయ
తనివోని వేడుకలు తాంబూలమాయ
వనిత తిరువేంకటేశ్వరుని కౌగిట జేయు
వినయ వివరంబులవిరి మొక్కులాయ

ఇవేకాక జాతక కర్మ చేయడం, పుత్రోత్సవాన్ని పాటించడం, పుణ్యాహవాచనం, నామకరణం మొదలగునవి చిన్న పిల్లలకు చేసే ఆచార కర్మలు.

అదె చంద్రోదయమాయ హరి అవతారమందె
మొదలు జాతక కర్మములు సేయరో
అదన పుత్రోత్సవమట పుణ్యాహము చేసి
కదిసి యట్టె నామకరణము సేయరో 9-172

నిమ్మపండులందుకోవడం స్నేహానికి సంకేతం అని అన్నమయ్య—

సమ్మతించిన నగను సందడి మాటాడరాదు
నిమ్మపండు కొంటేనీవే వేవేనమ్మ 14-135

**6 – 2 కళా సంస్కృతి :** కళ మానవుని ప్రధాన విజ్ఞాన కాంక్షల ప్రతిఫలం. జీవితం పరిపూర్ణం కావడం, జీవిత గూఢార్థాలు విస్తరించడం, కళ పరమావధి అవుతుంది. ఉపయోగపడేది ఏ విద్య అయినా కళే హేమచంద్రుడు 'కళ' అంటే శిల్పం, విజ్ఞానం అనే అర్థాలు చెప్పాడు అమర కోశంలో 'కళ' అంటే విద్య [5]. కళలు 64 అని ప్రసిద్ధి. వీటిలో కవిత్వం, సంగీతం మొదలయినవి లలితకళలు. ఇతరములయినవి ప్రయోజన కళలు. ఏది ఏమయినా సౌందర్యం, ప్రయోజనం అనేవి కళాధర్మాలుగా నిరూపించవచ్చు. తాళ్ళపాక అన్నమయ్య కళ శబ్దాన్ని వివిధ రకాల అర్థాలలో ప్రయోగించారు.

కూడె గదయ్య గళలు కోన తిరు వెంగళప్ప 31-327
జీవకళ నంటినట్టి చిక్కు విదిలించుకొంటే
దేవుడు తన వేడిక్కి తిరమాట 2-506
కమ్మకొన్న నీ మోము కళలు దేవారగాను 31-69

చెక్కుల కళలు మించె చేతుల జెమట నిండె 31-286
కందువ నీ కాగిటికి గళకాంతులకును 31-376
చెక్కుల గళలు నిండె సిగ్గులు నవ్వులు దేరె 31-380

మోవుల గళలు నిండె సురతము పంటవండె
వోపిక నిన్నాపె నోరూరించెనయ్య 29-222

చుక్కలి మరుకళలు మెరుగూ
యిక్కువలు జూపె జెలికదిగాదా వలపూ 29-223

కళాపరిణతి రూపాలైన వాస్తు సంస్కృతి, అలంకరణాలు-ఆభరణాలు, సంగీత నాట్య విశేషాల ప్రస్తావన అన్నమయ్య సంకీర్తనలలో విరివిగా కనిపిస్తుంది

5-2-1 వాస్తు సంస్కృతి: 'వాస్తు' అనే శబ్ద 'వస' 'నివాసం' అనే ధాతువునుండి పుట్టింది. శిల్ప శాస్త్రంలో వాస్తువు విస్తృతార్థంలో వాడబడింది.

"నగరాదిక వాస్తుంచ వక్ష్యేరాజ్యాధి వృద్ధయే"
—అగ్నిపురాణం

"ఆవాస వాస నవేశ్మ దౌపురే గ్రామే వణిక్పథే
ప్రాసాదారామ దుర్గేషు దేవాలయ మఠేషుచ"
—గరుడ పురాణం

"గ్రామం క్షేత్రమారామ స్సేతు బంధ స్తటాక మాధా
రో వాస్తుః —కౌటిల్య అర్థశాస్త్రం 6

"వసన్తి అత్రప్రాణినః ఇతి వాస్తు" అనే వ్యుత్పత్తినిబట్టి మనుష్యులు నివసించే గృహ, భవన ప్రాసాదుల్ని, వాస్తు శబ్దంచే చెప్పదగ్గవి. గృహం కట్టడానికి ఎన్నుకోబడిన భూమిని కూడ వాస్తువంటారు. వాస్తు శాస్త్రం అంటే గృహ, గ్రామ, నగర, దేవాలయ, ప్రాసాద, దుర్గ, ఆరామతటాక, సేతుబంధనం మొదలయిన నిర్మాణ లక్షణాల్ని తెలిపే శాస్త్రం వాస్తుకళే కళలన్నిటికి మాతృక. అందుకే "ఆర్కిటెక్చర్ ఈజ్ ది మదర్ ఆఫ్ ఆల్ ఆర్ట్స్" అంటారు. అన్నమయ్య సంకీర్తనలలో వాస్తు శాస్త్రానికి సంబంధించిన కొన్ని విశేషాలు కనిపిస్తున్నాయి. వాటిని మూడు రకాలుగా వర్గీకరించవచ్చు.

ఇల్లు వాకిలికి సంబధించినవి,
రాచనగరుకు సంబధించినవి,

గుడికి సంబంధించినవి

ఇల్లు – వాకిలి : నిలువ నీడ ఇచ్చేది ఇల్లు ఆ ఇల్లు ఆర్థిక స్తోమతనుబట్టి అనేక హంగుల్ని తొడుక్కుంటుంది. అన్నమయ్య సంకీర్తనలలో 'ఇంటి' ప్రస్తావన ఎన్నో సంకీర్తనలలో కనిపిస్తుంది.

ఇల్లు :

చదివించి కూడువెట్టి జొరకుండ నిల్లుగట్టి 1-192

ఢిల విరిగి నదియెంత విచారించనిది యెంత
యిల్లు ముంగిలొక్కరిది యెరవు వొక్కరిది 6-92

ఇంటగెలిచి కానీవు యిక రచ్చ గెలిచేది
వెంటనే అనతీరాదా వినవలె నేను 14-4

ఇంటిలోన గొక్కుదెచ్చి యిరవు బెట్టుకంటే 5-301

పన్నిన పగల వెలుపటి వారికంటెను
ఎన్నరాని పగగదా యింటిలోని పోరు 12-198

ఇంటికి రాకుమని నేనంటినట చూడవే 12-38

ఇంటిలోననె వుండి హితవరులై యుండు 12-42

ఇంచు కొంత పనికైన నిల్లు బొరనీక నిమ్న
లంచములడుగను నేలకిమ్మనా 12-43

మాయింటికి రా వోయి మాధవా
మాయలెల్ల గంటిమిదె మాధవా 2-245

చెంది గృహారామ క్షేత్రములు మరిగి
పొందగు సంసార నిప్పుడు మరిగి 10-153

ఇవే కాకుండా ఆనాటి ఇంటి నిర్మాణానికి సంబంధించిన గడప, వాకిలి, తలుపు మొదలయిన వాటిని అన్నమయ్య సంకీర్తనలలో వివరించాడు.

గడప :

చక్కగా గడప మీద సంధ్యా కాలమున 10-285

వాకిలి :

మీరు మన్నించిన వారు మీవాకిలి గావకేడో
వారి వాకిలి గావగా వద్దన రాదా 8-191

వాకిట నందరుండగా వడిగా లోనికి నేగి 31-175

కట్టరో కలువడాలు గక్కన వాకిళ్లను 31-432

వాకిటికి వచ్చినాడు వనిత నీ రమణుడు 26-410

గక్కన వాకిట నేల కాచుకుండేవే 27-59
వలవని వనితల వాకిలి దొక్కినాడు 26-41

వన్నెమాటల వాకిటి తంగెటి
జున్నుకు వడగాలి సోకినది 12-353

నడబడి పరులిండ్ల వాకిలి గాచే నేను
వడి నాలో హరియున్న వాకిలి గాచేను 7-206

బుద్ధులు చెప్పగ వచ్చి పూచిన వాకిళ్ళు దాటి 28-75

వేగాకుండా అన్నమయ్య మొగసాల వాకిలి, తల వాకిలి, కడ వాకిలిని కూడ
ర్ణించాడు.

ుగసాల వాకిలి : మొర వెట్టెదము మీకు మొగసాల వాకిటను
మరుగు చొచ్చితి మీకు మము గావరో 1-508

ల వాకిలి : తెలిగన్నుల చూపు దీని చేతలనె పో
తలవాకిటికి దెచ్చె తరుణి ప్రాణములు 4-133

డవాకిలి : కాంతుని బిలువ నంపి కడవాకిటనే వుండి
యింతి యెదురు చూచేని యింకా రాడా 26-203

తలుపు: లకిమమ్మ కేమైనా లంచము లిమ్మనరో
శుకవాణి తలుపు మూసుక తియ్యదు 12-8

పిలిచి యిందాకా నీతో బెనగె శ్రీ వేంకటేశ
తలుపు మూసుక రతి దనియించరాదా 28-523

చేగడియ; చేగడియ దీసి వొచ్చి శ్రీ వేంకటేశు గూడె
వేగరించె మా వదినె వెలుపల నున్నది 17-476

బొడ్డాయి : గడప దగ్గర ఉంచిన రాయి బొడ్డాయి. ఈ రాయిని తొక్కి లోనికి
అడుగు పెట్టడం సంప్రదాయం.

పంతమెల్లా నాదెకాక భావించి చూచితేను
యింతులకు మొక్కేనీకు మెమ్మె వున్నదా
తటి శ్రీ వేంకటేశ ఇట్టి నన్ను గూడితివి
ంతలనే శిరసిచి బొడ్డాయి గాదా 31-451

గోడ : గోడ గడుగ వచ్చినా కొసరగ నికనేల
కూడిన తన సతుల గుంపులలోని దానను 13-226

గోడ గడగబోతే గొనదాకా రొంపే
ఆడుకోట తర్కవాదాలటువంటివె
ఓడ విడిచి వదర వూరకేల పట్టేవు
గోడ గడుగ నడుసే కురిసే నో మనసా 8-196

రాచనగరుకు సంబంధించినవి :

దుర్గం : ఎగువనొక దుర్గము నెక్కుక యేలేనాడు
పగవారి జైకొనక బలువయ్యీని 1-504

బలు దుర్గము వానికి భయమేమిటా లేమ
కలిమి గలవానికి కడమ లేదు 2-237

కోట : పదిలము కోట పగవారు
అదన గాచుకొందురారుగురు 1-61

పంతమే పెట్టని కోట పడతుల కెల్లాను
వంతుకు నేల తీసేవు వారి యిండ్లకు 27-93

కొసరుల గుచముల గోటలు వెట్టి
మిసమిస మెరగుల మెలుతాకతె 30-68

బిగిసి యాపె నీకు బెట్టని కోట 27-389

ఉండి నుండీ గాని వొరయకురే
కొండలైన గోట్లవును గుట్టుగలతే 27-463

ఇవేకాకుండా అన్నమయ్య ఆ కాలంనాటి వివిధ రకాల కోటల్ని ప్రస్తావించాడు కొత్తళాలకోట, దొడ్డతోటకోట, వంకదారకోట, దంతపు తలుపుకోట, దంతెనాల కోట, దండు విడిసినకోట, నలువైనకోట, నవరణకోట [2-84] వంటి రకరకాల కోటల్ని అన్నమయ్య ప్రస్తావించాడు అలాగే కోటలు కొల్లగొట్టడాన్ని—

కుటిల దానవులు గొట్టుడు కోటలు
తటుకున దాటుడు ధణం ధణం
పటుగతి నార్చుచు పట్టుడు లగ్గలు
పెటులు చూడుదదె పెటపెట పెటల్ 11-1-222

అని కూడా ప్రస్తావించాడు.

వీధులు : వీధులు నాగరికతాన్ని సూచిస్తాయని ఈనాటి మాట. పట్టణాలలో వ్యాపారానికి, సందడికి వీధులు పేరుమోసినాయి. అన్నమయ్య సంకీర్తనలలో వీధుల ప్రస్తావన చాలా చోట్ల కనబడుతుంది.

ఊళ్ళ వీధుల వుట్లు కృష్ణుడు
తాళ్ళు దెగిపడ దన్నుచును 12-57

వెడలె వెడలె నదె వీధుల వీధుల
తొడికి దైత్యులను దుంచగను 7-281

వీదుల వీదుల వెసదురగముపై
భేదల బల్లెము బిరబిర దిప్పుచు 2-93

వీథుల వీథుల నెల్ల వీడె కృష్ణుడు
అదిగోని మెరసీని అల్లవాడె కృష్ణుడు 28-240

వీదివీది వాడెవాడె వీడెవీడె చెలగీని 8-274

గరుడ వాహనుడు కనక రథముపై
యిరవుగ వీథుల నేగీని 10-26

కదిలె బండికండ్లు ఘనమైన మ్రోతతోడ
వెదచల్లు గొంతులతో వీధుల వీధులను 10-178

బడిబడి గర్మముల పౌజులు దీర్చరో
వెడమాయ పట్టణపు వీధుల నేగీని 9-97

సూర్యవీధి : సూర్యవీధి అంటే తూర్పున ఉండే వీధి. తూర్పు పడమరలుగా పాగే వీధులను కూడా కొందరంటారు.

అల సూర్యవీధి నేగి నాదిత్యుని తేరిమీద
కలికి కమలానందకరుడుగాన 1-424

సోమవీధి : సోమవీధి అంటే ఉత్తరం ఉండే వీధి. ఉత్తర దక్షిణాలకు సాగే వీధులు సోమవీధులు

చక్కసోమవీధినేగె జందురుని తేరుమీద
యెక్కువైన కువలయ హితుడుగాన 1-424

పారి గంటలు : పహారా గంటలే పారిగంటలు. రాత్రిపూట గస్తీ తిరిగేవారు తాము వచ్చినట్టు గంటలు మ్రోగించడం అలవాటు.

ముదిత జఘనము మీది మొలనూలి గంటలివి
కదలు రవ మెట్లుండె గంటిరే చెలులు
మదనుడుండెడి హేమమందిరము దిరిగిరా
గదిసి మ్రోసెడి పారి ఘంటలో కాని 12-259

జాలి: జాలవారు అంటే కాపలా కాసేవాళ్ళని అర్థం. రాజప్రాసాదాల్లో రాత్రులందు తలారులు, కావలికాండ్రు, వెండి బెత్తాలవాళ్ళు రకరకాల బహ్వాళ్ళు చేస్తూ, చేతుల్లో దివిటీలు పట్టుకొని గస్తీ తిరుగుతారు. అప్పుడు వాళ్ళు ఒకరికొకరు జాలోజాలి అని హెచ్చరించుకొంటూ కర్తవ్యాన్ని నిర్వహించడం వ్యక్తమవుతుంది. అన్నమయ్య కాలం నాటికే రాచనగరులకు గట్టి భద్రతలుండేని.

లెండో లేండో మాటాలించరో మీరు
కొండల రాయనినే పేర్కొన్న దిదెజాలి
మితి మీరె జీకట్లు మేటి తలవరులాల
జతనము జతనము జాలో జాలి
యితవరులాల వాయించే వాద్యాల కంటె
నతి ఘోషముల తోడ ననరో జాలి
గాములు వారెది పొద్దు కావలి కాండ్లాల
జాము జాము దిరగరో జాలో జాలి
దీమసపు పారివార దివెపంజులు చేబట్టి
యేమరక మీలో మీరు యియ్యరో జాలి 10-166

వాడలు : వేడుక వసంతము వేళనిచే
వాడల వాడల వెంట వనితలాడేరు 25-349

వాడల వాడల వెంట వాడివో వాడివో
నీడనుండి చీరలమ్మే నేత బేహారి 1-275

గోడ చాట్లతోడ కొన చీకటి తోడ
వాడల నెలయించు నారేగాక 12-158

మేడలు : మిగుల నున్నతములగు మేడలును మాడుగులు
మితిలేని దివ్యతపసులున్న గృహములును 1-227

మేడలెక్కి నిన్ను జూచి
కూడేననే యాసతోడ 13-223

అలరుల మేడలోన అలమేలు మంగ నీ
యలయిక దీర ప్రేమ వలర జేసి 12-189

మెలుపున నేను మేడమీద యీ
చిలుక బేరుకొని పిలువగను 12-283

గగన బుణ్య లోకాలు నీదరి మేడలు
మొగినీచుట్టు మాకులు మునలోయమ్మా 2-426

బంగారుమేడ : బంగారు మేడలోన పరమాత్ముడు వాడే
సింగారాలు మీద మీద సేయరే వెలులు 29-330

బంగారు మేడలలోన బన్నీట మజ్జనమాడి 8-125

ఏడు నిలువుల పైడిమేడ మీదనుండి నిన్ను
జూడవేడ్కైన మించు జూపులాడి 12-63

అదివో కోనేటిలోన నదివో సర్వ తీర్థములు
అదివో పైడి మేడల హరినగరు 2-111

అంతఃపురం/రాణివాసం :

అక్కడ నిద్దురలనే అంతఃపురాల కేగి
వుక్కున భోగాన నాత్మ వున్నపుడు 2-124

కొవిదుల మనుదొరలకుల రాణివాసములు 5-163

గుడికి సంబంధించినవి :

గుడి : రెట్టనసీవు నన్నాడే నిందలెల్లా దప్పదని
చుట్టి మరుగుడి వాసిచొచ్చి వెళ్ళేనా 13-181

గుడి కొంచెమయినా గుడిలోని మహిమ దొడ్డదే 7-223

దేవాలయాలు నానాదేశములెల్లా జొచ్చి
దేవగా నెట్లుండిరో దేవతలు 11-133

శిఖరం : తనువే గుడియట తలయే శిఖరమట
పెను హృదయమే హరిపీఠమట
కనుగొన చూపులే ఘన దీపములట
తనలోపలి అంతర్యామికిని 2-82

మండపం/గోపురం :

సింగారపు మండపాల సింహాల మునిమంద
లంగపు తెల్ల గోపురమందె మిన్నంద 11-1-80

**తిరువీధులు :** దేవాలయం చుట్టూ ఉన్న వీధులు తిరువీధులు. 'తిరు' అంటే 'శ్రీ' అని అర్థం. పవిత్రము, లక్ష్మీవంతము అని విశేషార్థములు.

తిరువీధుల మెరసీ దేవదేవుడు
గరిమల మించిన సింగారముల తోడను 13-192
తిరువీధులేగేని తిరుతేరు
తిరువు గొన్నట్లాను తిరుతేరు 11-1-24
తిరువీధులేగీని దేవతలు జయవెట్ట
హరివాడె పెండ్లికొడుకై ప్రతాపమున 8-122

6 – 2 – 2 ఆభరణాలు – అలంకారాలు : భూషణం స్యాదలం క్రియా, భూషాభూషణం, అలరకణ మలంక్రియా అలంకరించుట భూషణం

అలంకారస్త్వాభరణం, పరిష్కారో విభూషణం, అలంక్రియతే అనేన అలంకారః. దీనిచేత అలంకరింపబడును. ఆ సమంతాత్ భ్రియతే ఆభరణం భృఞ్ భరణే అంతట భరింపబడునది పరిష్క్రియతే అనేన పరిష్కారః. డుకృఞ్ కరణే దీనిచేత అలంకరింపబడును వేశేషణ భూష్యతే అనేనేతి విభూషణం భూష అలంకారే దీనిచేత నలంకరింపబడును. అని గురుబాల ప్రబోధి. 'అలంకార ప్రియో విష్ణుః' అని హిందువులు విశ్వసిస్తారు అలంకరణ మానవుని స్వభావం కూడ. తానువయోగించే వస్తుసామగ్రి మనసుకు నచ్చేలా చేసుకోవడం మానవునికి సహజమయిన పని. ఇదే అలంకరణ అలంకరణ మానవుని హృదయాన్ని రంజింప జేయడమే కాకుండా ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. ఆభరణం వ్యక్తిది అయితే అలంకరణ వ్యక్తిదీ, వస్తువుదీ కూడా కావచ్చు. తాళ్ళపాక అన్నమయ్య కాలంనాటి వివిధ రకాల ఆభరణాల్ని, అలంకరణలను ప్రస్తావించాడు అన్నమయ్య తన సంకీర్తనల్లో ఆభరణాలు, సొమ్ములు అనే మాటను చాలా చోట్ల ప్రస్తావించాడు.

నానాభరణాలు వెట్టి నమ్మిన దాసులకెల్లా 10-146
నానాభూషణము లున్నతి తోడ నిడుకొని
పూనికతో వహ్లాదుని బుజ్జగించి 11-1-197

సందడి సొమ్ములతోడి సొకారమిదెవీడె
యిందరు వర్ణించరే యీ రూపము 11-1-91
తట్టుపుణుగునించక దండి సొమ్ములెల్లా బెట్టి 8-125
పుట్టు తిరి పేన కేలే భూషణములు 26-135

అందెలు : మేట వెట్టి పతితోడ మాటలాడి వేగిరాన
గాటపుటందెల తన కరముల బెట్టీనే 26-121
చేరి యందెల మోతతో వెన్న కేశవా 8-178
విందుల పాటల శిరి పొల యాటల
అందెల మోతల నాడెనదె 12-24

ఉంగరం : పాటియైన వుంగరాల పాదవు వేళ్ళ బెట్టి 26-121
వెడవుంగరాల చేయి వేసేవు మామీద 26-146
ఊరక నేనుండితేను వుంగరాన నెచ్చరించి 26-220
చేతి నీ వుంగరమును శిరసున నెత్తుకొనె
యేతలపులెట్లానో ఇదిగో మాట 25-496
వేలనున్న వుంగరము వేడుకలు రేచగాను
కేలెత్తి నీకు మొక్కి గెలని సన్నలను 30-221
ఉంగరము నీదివేల నుండగా జూచే గనక
కుంగదు తమకమెంత కొచ్చి యెచ్చరించినా 30-285

కంచుటుంగరాలు :

ఓసి కొల్లు గట్టి కంచుటుంగరాల చేయి
తీసేవు నీచెల్లి తోడు తియ్యకురా నన్నును 12-103

మాణికపుటుంగరం :

మాణికపుటుంగరాల మగువ దావాయించేటి
వీణలోనే చల్లదవ విరహ మెల్లను 12-279

ముద్దుటుంగరం :

ముచ్చటకు జెలినంపి ముద్దుటుంగరము నిచ్చి
వచ్చి మా యింటికి నేగి వరుస దానె 28-534

సంగుటుంగరం :

మోహపు సంకుటుంగరముల వెలిగోరనా 12-277

ఒడ్డాణం : బంగారు నొడ్డాణము పట్టి నీ వెడయించబోతే
అంగమున నీరెంటిమంగ వించెను 3-117

కంకణాలు : గరిమె గేయూర కంకణ హస్తముల సుతులు
మురియుచును నిన్ను గరముల జూపగా 12-156

కంఠమాల ఎక్కువై తడబడిన ఇంతి కంఠమాలికలు
చిక్కులు దీసికొంటను చిత్తగించేవు 27-303
వెట్టినది నాయకుని బిరుదు పెను బెండెంబు
కట్టినది యతని మెడ కంటమాల
కలగంటి వాడెవాడె ఘనమైన ముత్యాల
కంట మాలలవే పదకములునవె 5-75

కిరీటం : పీతాంబరము మీద పెద్ద కిరీటము మీద 8-150
ఘంటి పొడవైనట్టి మించు గిరీటం బదై
జంటల వెలుగు శంఖ చక్రాలనె 5-75

కుండలాలు : కనక కుండలాలతో కౌపీనము తోడ
జనియించినాడు యీ హనుమంతుడు 6-207

కుప్పెలు : కుప్పెల వంటి చన్నులు గుచ్చి నిన్నిట్టెత్తేను
అప్పుడే గాగలించనైతి ననేవు 27-262
మూసినది తురుము చెమరు కంపునే
వేసినది వెండి కుప్పె వెంట్రుక దండ 12-103

గజ్జెలు : ఏదెస కానిక దెచ్చియిచ్చిరి నీకెవ్వరో
పాదపు గజ్జెలు మ్రోయ పండరంగిరాయ 12-218
మొల చిరుఘంటల మువ్వలు గజ్జలు
ఘలఘల మనగా గదలగను 12-302

గాజులు : గాటపు చెమట తోడ గాజులు గల్లనగాను 18-379
కంకణాల గాజుల చేయి ఘనుని సందిట జిక్కె
అంకపు సాముల చేయి ఆకె సంది జిక్కెను 26-309

చంద్రకళ : కాంతుల నీమోము చంద్రకళలు దేరగా జూచి
వింతలెల్లా గంటినంటా వెరగైతిరా 26-265

చంద్రవంక: కూటమి నామనసుకు గురుతా నీ కొనగోరు
కోటి చంద్రవంకలకు గురుతింతే కాక 26-268
జక్కన నీచన్నులిట్టే నరి నీ పయ్యద నవె
పెక్కు చంద్రవంకలైతే బెదరీ జుమ్మీ 26-84
మొనలు జూపితి నామోహములు రేగె గాక
కొన చంద్రవంకలకే గుంపించేరా 26-548

చెవి పోగులు : చేరి విన్నవించితేను చెవిపోగుల వంటిది
నీరతికి వద్దంటే నీడ వంటిది 26-353

పగడాలు : పగడము వండెనో పైమోవి పండెనో
అగపడి యీ కాంత అధరమున 26-291
పగడాలు వాతెరం బాయక కురియంగ 3-276
రతికేలి రుక్మిణికి రంగుమోవి పగడము 9-288

పచ్చలు : పడతి నీమేను బచ్చలు కురియంగ 3-276
బడతి నీ పుట్టాన బచ్చలు గురియంగా
వడసీని నీమేన వజ్రాలు 12-208

మట్టెలు: వేళ్ళ మట్టెలు వాగీ నెనమోవి దేనెబిందీ
కొల్లలుగా నిన్ను రతి గొసర గాను 18-344
కొమ్మ మట్టెల దునుకుల నడపుల
ధిమ్మి ధిమ్మి ధిమ్మనుచు 12-246
పాటియైన వుంగరాలు పాదపు వేళ్ళ బెట్ట
యీటుగా మట్టెలు వేళ్ళ నిదియేల పెట్టీనే 26-121
పగటు గుబ్బలురాయ పసిడి మట్టెలు మ్రోయ
నగవు వెన్నెల గాయ నడచేవు 12-201

మాణిక్యాలు : మాటాడకు మనవే మాణిక్యాల మోవిరాలీ 28-79
మగువ మాటాడితేను మాణికాలు నిండుకొనీ

పగడాలు పెదవుల బిబ్బి దేరేని 29-30

మగువ నీ విభుని ప్రేమపుం గూటమి గన్నుల
మగుడం గురిసెనింక మాణిక్యాలు 3-276

ముత్యాలు: ముత్తెపు సరముల వేగువ మురియుచు వెచ్చరి వై నీ
వొత్తిలి నిట్టూర్పులతో నొయ్యన పలికెదవే 12-163

చిక్కువడ్డ ముత్యములు చేతుల బట్టితి నింతే
అక్కర నివేటివని యెడుగ జుమ్మీ 27-494

పడతి విరహ వేళ పానుపుపై దెగిరాలే
పడి ముత్యపు సరులే వడగండ్లు 26-101

కొప్పుగేదగులు మాకు నవమలికలు
గొప్ప ముత్యాలివి మాకు గురిగింజలు 12-121

ముత్యాల కుచ్చులు:

మొల్లమైన కుందనపు ముత్యాల కుచ్చులదర
గల్లనుచు గంకణాగదలే మాయమ్మకు 12-73

ముత్యాల హారాలు :

అచ్చపు గుచ్చు ముత్యాల హారములు
పచ్చల చంద్రాభరణములు 12-303

బలువైన ముత్యాల పదకాల హారాలు
వెలుగొందీనదె చూడవే మాయాతడు 12 89

జందెపు ముత్యపు సరుల హారముల
చందన గంధికి బాగుభళా 12-107

రత్నాలు : హితవైన తిరువేంకటేశు కౌగిట మోహ
రతులంగ బొడమె నవరత్నాలు 3-276

వజ్రాల కమ్మలు ; పుక్కటి విడెముతోడ బోలుంగొప్పవెదజార
వొక్కింత వజ్రాలకమ్మలోగింగవల 3-523

వజ్రాలు : పడతి నీపుట్టాన బచ్చలు గురియగా
వడనేని నేమేన వజ్రాలు 12-208

[illegible]
[illegible] 9.233

[illegible] : [illegible]
[illegible] 9.223

[illegible] : [illegible]
[illegible] 26.121
[illegible] 11.1.170

[illegible] :

[illegible] : [illegible]
[illegible] 26-67
[illegible]
[illegible] 17-253
[illegible] 4-123

[illegible] : [illegible]
[illegible] 30-590

[illegible] : [illegible]
[illegible] 4-108
[illegible] 30-109
[illegible]
[illegible] 26-230

[illegible] : [illegible]
[illegible] 30-86

[illegible] : [illegible]
[illegible] 30-593
[illegible]
[illegible] 30-174

[illegible] :
[illegible]

దట్టమై యమరె నిదె తనువెల్లాను
చుట్టు నెమలిపించము జుంగుల నల్లనికాంతి
అట్టె అంగముల నెల్లు నలమెనోకాని 29-148
నెలతల కనుదిష్టి నెమలి మంగు లై యుంటే
వలబెట్టి చలపట్టు వద్దనవే 15-97

పందిలి : పక్కము వెదుళ్ళ పందిలే చక్కన గాక
యెక్కువ తక్కువలు మీకేడ సున్నవే 20-579

పచ్చతోరణం/తోరణం :

పచ్చదోరణము బలుకు లింటికిని
పచ్చిముత్యాలనే కట్టె బాసికము 12-189
తోరణములే దోవెల్లా
మూరట బారట మునివినలతల 11-3-53

పట్టుపుట్టం: బంగరు చెరగుల పట్టు పుట్టముల
కొంగులు దూలగ నోలాల 12-353

మాణిక్య తోరణాలు:

కాంతులు మించిన మాణికపు దోరణముకింద
అంతట గప్పురము బాతుకదే దేవుడు 8-125

పూలదండలు : కతికారివాడవు కాంతుల పుష్పదండలు
ఇత వై మెడ వేసుక యెల యిలచేవు 27-320
ముంగిట శ్రీవేంకటేశ మోహనపు కూటమి
సంగతి పూవు దండల జాడలాయను 26-325

పీతాంబరం: రంగుమీర పీతాంబరము మొలగట్టుకొని
చెంగలించేహరి నీకు మంగళం 26-189
నిరతి హేమ వర్ణాకె నీవు పీతాంబరుడవు
సరవి నిద్దరి కొక్క జాతియ్యము 26-201

మకరికా పత్రరేఖలు :

అముకొనిన యధరామృత వేళల
మోమున మోమున యొక్కిళ్ళో

కాముకుల మకరికా పత్రమ్ముల
వీమక[మల] దొంతచెక్కుళ్ళో 12-31

ముగ్గులు : చెల్లబికనేల సిగ్గులూ నేడు
మొల్లపులకలే ముగ్గులూ 30-16
పిక్కటిల్లు నవ్వులనే పెట్టె ముగ్గులు
యెక్కడవరాకు నీకు యీకె జాడరాదా 18-484

శిరసు పాగా : పెంకెపు శిరసు పాగ పెండ్లికొడుకు గుం
పించిన కోపగింపి పెండ్లి కొడుకు 12-186

సవరం : సవరమేటికినే జడియు నీ నెరులకు
సవరము నీ కొప్పుసరి వచ్చీనా 12-2
సన్నపు మణుల కుప్పె సవరము కొప్పు నా
కన్నులు దాకగ నాపై గడు నీగేవు 12-277

6-2-3 సంగీతం : 'సమ్యక్ గీతం సంగీతం'. బాగుగా పాడబడేది సంగీతమని కొందరి అభిప్రాయం. భగవంతుడు సంగీత ప్రియుడు. శ్రీ వేంకటేశ్వరుడు కాంచన బ్రహ్మ, ఉడిపి శ్రీకృష్ణుడు అన్నబ్రహ్మ, రంగపురందర విఠలుడు నాద బ్రహ్మ. అంచేత విఠలుని ఆరాధించిన వారంతా సంగీతానికి ప్రాధాన్యమిచ్చారు. అన్నమయ్య భగవంతుని సంగీత స్వరూపునిగా స్పష్టం చేశాడు.

సామ సంగీతరాయ సర్వమోహన రాయ
ధామ వైకుంఠరాయ దైత్య విభాళరాయ 7-225
నాదప్రియ సకల లోకపతి 2-92
నాద బ్రహ్మపు నడుమితడు 11-2-23

భారతీయ సంగీతం మార్గ, దేశీయమని రెండు రకాలు. మార్గ సంగీతం లక్షణ బద్ధమయినది పండిత రంజకమయింది వైవిధ్య పూరితమయింది. అన్నమయ్య కాలంనాడు సంగీత, సాహిత్యాలకు సమాన ప్రాధాన్యం ఉండేది కాని రానురాను మానవ ప్రపంచంలో సాహిత్యానికి ప్రాధాన్యం తగ్గి సంగీతానికి విలువ పెరిగింది అన్నమయ్య సంకీర్తనల్లో మార్గదేశి సంగీతాల సమ్మేళనం ఉంది. సాధారణంగా పల్లవి మూడు చరణాలు ఉండడం, అన్నమయ్య సంకీర్తనల స్వరూపంగా చెప్పవచ్చు ఇది కన్నడ హరిదాసుల దేవర నామాలలో కూడా

కనిపిస్తుంది. అన్నమయ్య సంకీర్తనల్లో మేలుకొలుపు, పాటలు, సువ్విపాటలు, అల్లోనేరేళ్ళు, గొబ్బి పాటలు, జాజర పాటలు, సోది పాటలు, తాత్త్విక గేయాలు, తందాన పాటలు, దశావతార కీర్తనలు, ఏల పాటలు, కోలాట పాటలు, చందమామ పాటలు. శోభన పాటలు, హారతి పాటలు, నివాళి పాటలు, ధవళ గీతాలు, ఉయ్యాల పాటలు, లాలి పాటలు, జోల పాటలు, మంగళ గీతాలు వంటి దేశీయ రీతులు కనిపిస్తాయి [7]

అన్నమయ్య తన శృంగార అధ్యాత్మ సంకీర్తనలలో లభించినంతవరకు 96 రకాల రాగాల్ని ప్రయోగించాడు. అబాలి, అమర సింధు, ఆందోళ. అరిబి, ఆహిరి, ఆహిరినాట, కన్నడగౌళ. కన్నడ బంగాళం, కాంబోది, కుంతల, వరాళి. కురంజి, కేదార గౌళ, కొండ మలహరి, కోకిల పంచమం, కౌశి / కైశి గంభీరనాట, గుండ్ల క్రియ, గుజ్జరి, గుమ్మ కాంబోది, గౌళ, ఘంటారవళ, చాయ, చాయానాట, చెంచుమలహరి, జాళ, తెలుగు కాంబోది. తోండి/తోడి, ధన్నాసి, ద్రావిడభైరవి, దేవ క్రియ, దేవ గాంధారి, దేశాక్షి, దేశి, దేసాళం, నట్టనారాయణి, నాగ గాంధారి, నాగవరాళి, నాట, నాదరామ క్రియ, నారణి, నారణి దేశాక్షి, నారాయణ దేశాక్షి, నారాయణి, నీలాంబరి, పడవంజరం. ప్రతాపనాట, పాడి, పిసాళం, పూర్వగౌళ, పూరిబి, బలహంస, భంగాళం, భల్లాటి, భూపాళం, భౌళి, బౌళిరామక్రియ, భైరవి, మంగళ కౌశిక, మధ్యమావతి, మనోహరి, మలహరి, మాళవి, మాళవి గౌళ, మాళవిశ్రీ, ముఖారి, ముఖారి పంతు, మేఘరంజి, మేచబౌళి, రామక్రియ, రాయ గౌళ, రీతిగౌళ, రేవగుప్తి, లలిత, వరాళి, వసంతము, వసంతవరాళి, వేళావళి, శంకరాభరణం, శ్రీరాగం, శుద్దదేశి శుద్ధరామక్రియ శుద్ధ వసంతం శోకవరాళి సామంతం సామరాగం సామవరాళి సావేరి సాళంగ నాట సింధురామక్రియ సౌరాష్ట్రం సౌరాష్ట్రగుజ్జరి హిందోళం హిందోళ వసంతం హిజిజి రాగాలు, వీటిలో చాలా రాగాలకు నెడు ప్రాధాన్యం లేదు [8].

వాయిద్యాలు : అన్నమయ్య సంకీర్తనలలో వాద్య శబ్దం మరి వివిధ రకాల వాద్యాల ప్రస్తావన కనబడుతుంది.

సంగీత తాళ వాద్య చతురతలు మెరయ
సంగడి దేలేటి మాకు సాసముఖా 7-237

ధరపై బహ్మాది దేవతలెల్లాను వచ్చిరదె
వరుసతో వాయిద్యాలు వాయించరో 31-432

లలనా కావా లంఘిత వాద్యం
తిలకయతి తదా తేదామాని 12-114

వాయిద్యాలలో కిన్నెర గంట తాళాలు తుత్తురు కొమ్ము దివ్యదుందుభులు దేవ దుందుభులు పిల్ల గ్రోవి భేరులు మేళం వీణ మొదలయినవి ముఖ్యమైనవి

కిన్నెర: కిన్నెర మీటులు మీటి కెలసి వలపు చాటీ
యెన్నేసి నేరుచుకొన్న దీపెను మెచ్చవయ్యా 2-176

కిన్నెర మీటితివి కిమ్ముల జొక్కితి నేను
వన్నెయింకానేల నీవు పైకొని పిలిచేవు 26-70

నెలత మంచముపై కిన్నెర వాయించి వాయించి
తలకొని నీపురాగా దలవంచెను 26-95

గక్కన కిన్నెర కాయ గూండ్ల
దొక్క పట్టి తంత్రులు మీటీని 30-63

కిన్నెర కాయలు గిలిగించితే నేమున్నది 27-55

గంట : గరుడధ్వజమదే ఘంటారావములవే 8-164

మొలచిరుఘంటలు మువ్వలు గజ్జలు
ఘలఘలమనగా గదలగను 12-303

తాళాలు ; సన్నలందాళాలు వాయించ జేయంగ మెచ్చవా 3-129

తాళమెత్తి పాటపాడి తనలోనే నవ్వీని
అలరి విభునివద్ద నలమేలు మంగ 30-63

తుత్తురు కొమ్ము :

హొంకపు తుత్తురుకొమ్ము హొలుపైన నీ సొమ్ము
వెంకట నగము చాయ విట్టలరాయ 12-96

దివ్య దుందుభులు :

తెమలుచు మ్రోసెను దివ్య దుందుభులు
గమనించరో దివగల దేవతలు 28-96

దేవతలు సేవించగా దివ్య దుందుభులు మ్రోయ
శ్రీవల్లభుని భావము చెలువెల్ల జూడరే 29-376

దేవ దుందుభులు : దేవ దుందుభులు మ్రోసె దిక్కులెల్లా జల్లనాయ
శ్రీ వేంకటేశుడితడే చిత్తగించీని 26-558

దేవ దుందుభులు నలుదిక్కులందు
తావులనే వేవేలు ధ్వనులియ్యగాను 30-30

పిల్లగ్రోవి : పిల్లగ్రోవి రవములు వెరయించగానేవడే
గొల్లెతల మట్టెలకు గుండెమతి
పల్లవపు పదముల పాటలు పాడుచు 30-114
ఒల్లనే మగల వద్ద నున్న గొల్లెతలను
పిల్లగోవి సన్నలనే పిలిచేవు 26-67
యమునలో పిల్లగోవి యరనే రాగాలు విని
గమిగట్టి వచ్చి నిన్ను గూడితిమి 26-484

భేరులు: తాలించి భేరులు మ్రోసె గరుడ ధ్వజంబెక్కె
దేవతలు రారో దేవుని పెండ్లికిని 8-194

వీణ : మచ్చిక నీవు సేసితే మాటలాడ నేరుచు
ఇచ్చగించితే వీణ వాయించ నేరుచు 29-303

శంఖం : మోనపు శ్రీవేంకటేశ మోవి గంటేలా నే
బూని శంఖమూదగానే పొరయెత్తేనే 27-488

6-2-4 నాటకం: మానవులు తమకు కష్టం కలిగినపుడు దాన్ని తొలగించుకోవడానికి చేసే ప్రయత్నంలోని క్రియావిశేషాలు, ఆ కష్టం తొలగినపుడు చేసుకొనే ఉత్సవాలలోని పరిభ్రమణాలే నాట్యానికి తొలి రూపం. అలాగే తమకు కలిగిన ఆనందంగాని దుఃఖంగాని వ్యక్తం చేసేటప్పుడు వెలువడే వాక్య సముదాయం బహుశః తాళ లయలకు ఒదిగి వెలువడడం సహజం. అలా గేయ రూపంలో వెలువడే వాక్య సముదాయమే కవిత్వానికి మూలరూపం. చిన్న పిల్లలకు కోరిన వస్తువు లభిస్తే ఆనందంతో కూనిరాగాలు తీయడం జిలిబిలి పలుకులతో అందంగా చిందులు తొక్కేటప్పుడు చేసే ప్రయత్నాలు నాట్య సంగీత కవిత్వాలకు బీజ రూపాలు. సంస్కృత వాఙ్మయంలో నాటక సాహిత్యానికి ఉన్న విలువ అతి కేవలం కాని తెలుగులో నాటక వికాసం అన్నమయ్య కాలంలోనే ప్రారంభమయింది. పూర్వ కాలంలో తెలుగులో నాటకాలు రచింపబడకున్నా నాటక ప్రశంస మాత్రమే కనబడుతుంది. ఆదికవి నన్నయ్య "ఉదాత్త రసాన్విత కావ్య నాటక క్రమములు పెక్కు చూచితి" అని పాల్కురికి సోమన క్రమమొందగ బహు నాటకములాడువారు ఖండితగీతి నాటకంబులాడుచును అని తిక్కన భారతంలో నాట్యశాల నాట్య

మందిరము నృత్యశాల అని నాటక ప్రసంగాలు విరివిగా వాడారు[9]. అన్నమయ్య సంకీర్తనల్లో నృత్య నాటక వింద పదప్రయోగం చాలా చోట్ల కనిపిస్తుంది.

నృత్యం :

అలరులు గురియగ నాడెనదే
అలకల గులుకుల నలమేల్ మంగ
అరవిరి సొబగుల నతివలు మెచ్చగ
అరతెర మరగున నాడెనదే
వరుసగ పూర్వపు వాళపు తిరుపుల
హరి గరగింపుము సలమేల్ మంగ 12-24

నాట్యం :

కాళింగు పడిగెలపై కడు నాట్యమాడితివి
కేలి యమునలో రాసక్రీడలాడితి[వి?] 8-179

నాటకపు వేంకటేశ నన్ను గూడితివి యిట్టె 12-285

నాటకములివి గొన్ని నడపీగాక
కూటమి గపటమట కోరిక చనౌనా 28-15

నడపే వేటికి నాటకము
అడం నిజముగా నానతి యీవే 9-140

నానాటి బదుకు నాటకము
కానక కన్నది కైవల్యము 9-287

నటన దినదినము నాటకమై యుండగాను
నటవట నాటకాలు సారె జూచేము 10-190

నాటకపు గనకము నమ్మినట్టి బ్రదుకు 10-204

గాటపు శ్రీవేంకటేశుగని కొలిచిన జాలు
నాటకపు మతములు నవ్వులలోనివే 10-235

నాటకమంతా నవ్వులకే
పూటకు బూటకు బొల్లయిపోవు 11-1-44

మేటి వెంకటేశు బాసి మీదమీద జవ్వులంటా
నాటకపు తెరవుల నడిసేము 11-3-28

సంసారపు నాటకసాలలో ప్రతిమనైతి
కంసారి శ్రీ వేంకటపతి మాయలోన 2-6

నాటకపు తొంటివారు నడిపిన మార్గమని
యీటుకు జేసెగాక యిందేమి గలదు 2-74

నాటక మాపులు వాడంగ నాటక
శాలలోన నీను జవరాలు
వాలగ మురియుచు సరగున జివ్వున
కాల జిమ్మెదవు కలిగితి విపుడు 3-392

నాటకాలు బూటకాలు నాతోనే వలెనా
నాటుకొడ నీ సుద్దులు నేనెరగనా 29-275

లు : ఎందరి వలపించెనో యింటనింట
విందులు పాటలు వింట సిరులు చేకొంట 4-26

విందులు పాటల శిరి పొలయాటల
అందెల మోతల నాడెనదే 12-24

సాళువ నరసింహరాయల కాలంలో తాళ్ళపాక వారి పదాలు రాజ సభకు ధించిన నాట్యాగారాల్లో పాడి ఆడబడుతుండేవి ఆలయాలలో ఉత్సవ యాలలో దేవుని ఊరేగింపుకు ముందు తిరువీధి సానులు నాట్యమాడి గానం గారు. అంతేకాకుండా నరసింహరాయనికి రాజధాని నగరంలో ప్రత్యేకంగా శాల ఉండేది కృష్ణరాయుల కాలంలో కూడ విజయనగరంలో నృత్య శాలలు నృత్యానికి, నాటక ప్రదర్శనాలకు వేర్వేరుగా ఉండేవి. తాళ్ళపాక మయ్య సంకీర్తనలలో 'తెరనాటకము' అ ప్రసక్తి కూడ కనబడుతుంది.

ఒకటి తరవాత వేరొకటి [illegible]
చక్క దెరనాటకము సంగతి ఫలసారము 8-111

నగర కాలంలో తెరనాటకము లాడటానికి ప్రత్యేకంగా నాటకశాలలుండేవి.

వాలు మాపులు వాడంగ నాటక
శాలలోన నిను జివరాలు
వాలగ మురియుచు సరగున జివ్వున
కాల జిమ్మెదవు కలిగితివిపుడు 3-392

తాళ్ళపాక అన్నమయ్య నాటి నాట్యభంగిమల్ని ప్రదర్శించాడు. అన్నమయ్య గానాలను కూడ రచించాడని డా॥ అబ్బూరి రామకృష్ణరావుగారు భావించారు. ల యొక్క నిర్మాణ వైఖరినిబట్టి వాక్య విన్యాసంబట్టి డా॥ అబ్బూరి కృష్ణరావుగారు అన్నమయ్య ఆరు యక్షగానాలు వ్రాసినట్లు చెప్పారు కానీ పాక వంశస్థులెవ్వరూ ఈ విషయాన్ని స్పష్టంగా ప్రస్తావించలేదు. ఈ వాదం

డి తామోదం పొందవలసి ఉంది.

- 3 పరిశిష్టం :

3 - 1 ఆటలు : మనిషికి ఆహారం మాత్రం చాలదు. ఆహారంతో బాటు దం కూడా ముఖ్యం. ఆ వినోదాలలో ఆటలు ప్రముఖ స్థానం వహిస్తాయి. మయ్య సంకీర్తనలలో అచ్చన గండ్లాట, ఇసుక గూళ్ళు, ఉద్దగచ్చకాయలాట, టు, కోలాటం, గడాట, గజ్జన గూళ్ళు, గునిసి ఆటలు, చక్రపు బిళ్ళ, చదరంగం, త్రన గోవి, జూదం, దాగిలి ముచ్చులాట, పందేలు, పగడసాలాడు, పిల్లదీపు, పుట్టచెండ్లు బిళ్ళగోట్లాట, బొమ్మరిండ్లాట వామన గుంటలాట శిరిసాల ఆట భాలాట సముద్ర బిళ్ళ ఆట సిరిసింగన వత్తి ఆట మొదలయిన ఆటల్ని స్తావించాడు అన్నమయ్య సంకీర్తనలలో 'ఆట' అనే మాట ప్రస్తావన చాలా ష్ట ఉంది.

| | | |
|---|---|---|
| | అడినదె యాటా ఆకెజక్క జూదరాదా | |
| | వీడుదోడు వయసులు వేడుకోట్లో | 13-328 |
| | ఎవ్వరివాడో యెరుగరాదు | |
| | అవ్వడివ్వలి జీవుడాటలో వతిమే | 5-296 |
| చ్చనగండ్లాట: | అదిడి గుచగిరులు అచ్చనగండ్లాడ | |
| | వొరపాయ నిదివో నీకున వేమి నేల | 29-573 |
| సుక గూళ్ళాట : | బాలలు యిసుక గుళ్ళు వసగట్టు కాడివట్టు | 2-37 |
| ద్దగచ్చకాయలాట ; | | |
| | ఉదుటున బారిపారి వుద్దగచ్చకాయలాడీ | |
| | ముదము దొలకగాను ముద్దుకృష్ణుడు | 10-172 |
| | గచ్చకాయలాడే నిన్ను గాగలించుకొని పట్టి | |
| | కొచ్చి కొచ్చి చన్నులనే కూరాడిరి | 27-231 |
| గాటు : | అక్కరతో వంతలోనే యాసల మాటలాడుకొంటా | |
| | ఇక్కడ మీరెందాకా నేలాటలాడేరు. | 29-36 |
| లాటం : | కాంతలు వలయపు కంకణరవములు | |
| | సంతంత గోలాటమాడగను | 25-343 |

కేలుగేలు జట్టుపట్టి కెందామర మోములెత్తి
కోలగోల దాకజేసి గుంపునాయక
వాలుకొని యిద్దరేసి జంటలై సతులు గూడి
వోలివెరొకతె కోలతొట్టుతా నాడేరు 25-349

గడాట : గడాటాడె వానిగంటె కన్నవారికి వేడుక
అడుగడుగ ప్రయాస మటువానికి 2-294

గుజ్జనగూళ్ళు : పొలసి గుజ్జనగూళ్ళు బువ్వాలాడే నన్ను జూచి
నలువంక నాడు నీవు నవ్వితివిగదా 26-45
గాదిలి గుజ్జ గూళ్ళు కమ్మని బువ్వాలు నేడు 26-343

గునిసి అట: మున్ను యశోద వద్దను ముద్దుగుని పాడితిని
పన్ని రేపల్లె వీధుల బారాడితివి 8-179

చక్రపు బిల్లాట: అరసినాపే సందిది ఆడె చక్రపు బిల్లాట
సరుసంబట్టనిమ్మని పన్నమా వీడు 3-114

చదరంగం: చదరంగమాడగా జంటగా జిగురంటించి
కదిసి తెరలోనికిం బదమని 3-139
చనవున నిటువలె చదరంగమాడితేనే
తనువు మీది మదన తాపమెల్లా నారెను 27-294

చిమ్మనగోవి : చెలిగోరివెనుకులే చిమ్మనగోవి చిమ్ములు
కులుకు నవ్వులే తలకొన్న తెప్పలు 27-96

జూదం: పన్ని జూదాలాడేవాపె పందేలు వేసెనాపె
చన్నులంటి నా పయ్యెద జారనేల తీసేవు 28-177
తగిలి జూజమాడుతా తలవంచుకుండగాను
నగవంటానేల వోరీ నాతో నేడు 26-20

దాగిలి ముచ్చులాట :
తక్కక ఆకె మేడలో దాగిలి ముచ్చులాడగా 27-516
తగుని బొంకునితో దాగిలిముచ్చులాడితి [నీ] 8-179

పందేలు : తనివోని చూపులను తగులువిరులు వేసి
యెనసి పందేలాడేది యెందాకనే 27-104

పందేలు వేసి నీతో బలుమారు జూజమాడి
దిందుపడి నుంగరము దీసుకొన్నది 27-45

పగడసాలాడు: పగడసాలాడ నొకపడతి గాచుకున్నది
నగుతా నొకతె నిన్నునాట జూచీని 31-453
పంతపు బందేలకు పగడసాలాడితివో
సంత జాణ తనములు సతులెల్లా నాడిరో 29-261

బిల్లదీపు ఆట : పిన్నవై గోపాలులతో బిల్లదీపులాడితివి
యెన్నిక మాడుపూరిలో నిట్లాడేవా 8-179

పుట్టచెండ్లు : కెల్లురేగి వీధులను గేరి పుట్టచెండులాడీ
బల్లిదుడు గదవమ్మ బాలకృష్ణుడు 10-172
సమ్మతించి యిరువంక చన్నుల కొంతు సారె
జిమ్ము పయ్యెదలో బుట్టచెండ్లాడీని 14-149

బిల్లగోట్లాట ; గల్లుగల్లుమనగాను గజ్జెలు నందెలు తోడ
బిల్లగోట్లాడీని పిన్ని కృష్ణుడు 10-172
చల్లరి తనాన నీపై జూపులు చిమ్ముకొంటా
బిల్లగోట్లాడీ నీ ప్రియురాలు 29-31

బొమ్మరిండ్లాట: మరగిన సంసారము బొమ్మరిండ్ల యాటలివి
నిరతి మాయ జ్ఞానము నీకే నవ్వులయ్యా 5-270

వామనగుంటలాట/వానగుంటలు :
వానగుంటలాడి వొక వనిత నీచేయి పట్టి[ట్టి]
అనపెట్టి వేలొకతె ఆ చేయి బట్టి 27-45

శిరిపొలాట : చిందుల పాటల శిరి పొలయాటల
అందెల మోతల నాడెనదీ 12-24

సముద్ర బిల్లలాట: తమితోడ గోపాలులు తాను గూడి ముంగిటను
సముద్ర బిల్లలాడీ సాదుకృష్ణుడు 10-172

సిరిసింగనవత్తి : చెమటలు గారగ సిరిసింగన వత్తియాడే
గుమితాన వీడేయమ్మా గోపాలకృష్ణుడు 10-172

6 - 3 - 2 ఆయుధాలు : యుద్ధసమయంలో శరీరానికి ధరించి యుద్ధం చేసే వాటిని ఆయుధాలంటారు. తుపాకులు, కత్తులు, కఠారులు, బాకులు ఈటెలు, బల్లేలు, గొడ్డళ్ళు, గదలు మొదలయినవి. ఫిరంగులు ఆయుధాలు కావు. ఇవి యుద్ధ పరికరాలు. దేవతలకు త్రిశూలం, యమపాశం, ముద్గలం, తోమం, చక్రం, గద, అంకుశం మొదలయినవి భారతదేశంలో ఆయుధాలుగా చెప్పబడినాయి. కాలం మారడంవల్ల ఆయుదాలు వాటి రూపురేఖలు కూడా మారినాయి ఈ ఆయుధాలు అస్త్రాలు, శస్త్రాలు అని రెండు రకాలు. యంత్రంవల్ల ప్రయోగించేవి అస్త్రాలు. అమంత్రంవల్ల ప్రయోగించేవి. లోహాములతో తయారుచేసినవి శస్త్రాలు అస్త్రాలకు విష్ణుచక్రం, వారుణాస్త్రం ఉదాహరణలుగా చెప్పవచ్చు శస్త్రాలుగా ఖడ్గం, శూలం, చక్రం, దండ, శంఖం, త్రిశూలం, పాశం మొదలైనవి చెప్పవచ్చు. అన్నమయ్య సంకీర్తనలలో వివిధ రకాల ఆయుధాల ప్రస్తావన కనబడుతుంది.

| | | |
|---|---|---|
| ఆయుధశాల : | మమరుని ఆయుధశాల మగువ కొప్పు<br>తొరలించి సిరులెల్లా దురిమెగాన | 29-196 |
| ఆయుధాలు: | అతిరయమైనట్టి అచ్యుతుని ఆయుధాలే<br>హితవుగా మమ్మునిట్టే యేలుగాక | 6-101 |
| | వేవేలు చేతులను వెసనాయుధాలు పట్టి<br>చేవమీరి ప్రతాపాన సిరుల మించి | 11-171 |
| | కరములు వేయికరములను భయం<br>కర నఖాయుధములు కడలేసనే | 7-145 |
| | పట్టిన అయుధముల బలు చక్రమా | 8-282 |
| అంపపొది : | జడల సొల్లెము సుట్టి సరిపీకవిల్లు పట్టి<br>వెడదవా తంపపొది వీపునగట్టి | 26-230 |
| దివ్యాయుధాలు : | | |
| అక్షయ బాణాలు: | అలరిన చూపులే అక్షయ బాణములు<br>యెలమి మరుని జయించవచ్చునిపుడు | 29-375 |
| ఇంద్ర ధనుస్సు : | ఇద్దరి కాగిటిలంకె యింద్ర ధనువులు మించె | 26-101 |
| కఠారు : | ముంచి శ్రీ వేంకటేశుడు మొలగట్టిన కఠారు<br>అంచెల మాకెల్లరకై అమరుగాక | 6-101 |

| | | |
|---|---|---|
| చక్రం : | నమో నమో దానవ వినాశన చక్రమా<br>సమర విజయమైన సర్వేశ చక్రమా | 8-282 |
| | అదె శిరశ్చక్రము లేనట్టి దేవర లేదు<br>యిదె హరి ముద్రాంకిత మిందె తెలియరో | 2-485 |
| | అంబరీషు చేకొన్న ఆపదలన్నియు బాపి<br>వెంబడి గాచీని వెను చక్రము | 9-145 |
| చక్రాయుధం : | ఎలమి జక్రాయుధుడ నిద్దరికి దగును | 26-201 |
| | వెమ్మి జక్రాయుధుడవు నీవు గలవటు గాన<br>పమ్మి మాకు నెన్నడును భయమే లేదు | 2-365 |
| ఛత్ర చామరాలు: | తగు ఛత్రచామరాల తాంబూలముల తోడ<br>పగటుతో నీరీతి పదిపూజలందుకొని | 30-209 |
| పంచాస్త్రాలు: | కంచు మించుగా కక్కున దోలితి<br>పంచాస్త్ర గరుడ పాదెచ్చరికె | 11-2-30 |
| | పంచబాణములు నేడు పడతిపైవేసే గాన<br>పంచమహాపాతకుడు భావజుడేపో | 30-33 |
| మదనాస్త్రం : | కోరి మదనాస్త్రాలు కొనగోరిలోన జొచ్చె<br>యీరీతి నివ్వెరగు తేలే నీకు | 26-260 |
| వజ్రాయుధం : | రాజు సేసిన యాజ్ఞ రాజుకంటే నెక్కుడా<br>వోజతో వజ్రాయుధానకోపు నాపర్వతాలు | 6-72 |
| శంఖచక్రాలు : | చెక్కిటి చెయ్యే చెలికి శేషపరియంక మాయ<br>జక్కన చన్నులు శంఖ చక్రములాయ | 26-191 |
| | శంఖుచక్రముల వాడు చల్లుచున్నాడు వలపు<br>కొంకక శ్రీ వెంకటాద్రి గోవిందరాజు | 27-47 |
| | సతతము హరి చేతి శంఖచక్రములే<br>గతియై మాపాల నుండి కాచుగాక | 6-101 |
| సాధారణ ఆయుధాలు : | | |
| కత్తి: | సిరుల రుక్మాంగదు చేతిగత్తె ధార దాలి<br>వరుస ధర్మాంగదుపై వనమాలాయ | 6-85 |

జీడిపంటి గింజవంటి చెంగి యుండె నీ గుణము
కోడె మారుని కత్తికి గురిసేసేనా 25-427

వాడి చిల్లకత్తి వల చేతంబరిజించి
పోలిమి బాలడ సంకు పొంచి నాడించి 3-171

గదయు శంఖంబు జక్రము ధనుః ఖడ్గములు
పదివెలు సూర్యబింబము లైన వపుడు 12-209

తూపులు : సౌన బట్టిన తూపులు చక్కని చూపులు మంచి
వేసలి కమ్మని తావులానిన తుమ్మెదలు 4-93

బల్లెం : వీధుల వీధుల వెసదురగముపై
భేదిల బల్లెము బిరబిర దిప్పుచు 6-93

బాణం : అప్పుడు నిక్కి చూచిన ఆసగలదు గనక
కప్పిన మరుబాణముల గాలి బో నైతి 3-217

తావుల నీబావనీవే తప్పితేనే బాలుగాక
పూవు బాణముల సంట పొల్లునో 30-38

కలువ కన్నుల జూచె ఘనుడాతడనె నాకు
అలరు బాణము లైతే నతడేమి సేసునే 26-272

సంకె దీరితే మరుని శరములెల్లా విరులే
యింక నైనా మామాట లియ్యకొనరే 27-22

పనిముట్లు :

గడ్డపార : గడ్డపార మింగితే నాకలి దీరేనా 5-119

గొడ్డలి : నేనే యెంతైనాను నిన్ను విడువలే గాక
నాన బెట్టితే గొడ్డలి నానబొయ్యీనా 27-382

రానీవె యెందుకేమిరతి గరగించుదాను 14-596

మించిన గొడ్డలి నేడు మెత్తనయ్యీనా 5-190

ముంచి ముంచి నీటిలోన మూల నానబెట్టుకొన్నా
మించిన గొడ్డలి నేడు మెత్తనయ్యీనా 5-190

6-3-3 ధనమానం – కొలమానం : అన్నమయ్య ధనమానానికి సంబంధించి కాసు, తోలు బిళ్ళలు, బారువడ్డి, మాడలు, మూలధనం, రూకలు, సొర్ణాటంకాలను ప్రస్తావించాడు.

ధనం : ఈతని మూలమె పో యిలుగల ధనములు
యీతడు మాకు గలడు యెంతలేదు ధనము 7-223

నారదాదులు పొగడే నాలుక పయి ధనము
సారపు వేదములలో చాటే ధనము 8-27

కాసు : కాసు సేసుక పోయె కలి కాలము 11-2-77

తోలు బిళ్ళలు: తోలు బిళ్ళమాడకంటె దొడ్డనేసె 11-2-44

బారువడ్డి : ముందటి జన్మములెల్లా ముంచె బారువడ్డి
యెందు బొచ్చినాను బోనియ్య దీరుణము 1-469

మాడలు : రూకలై మాడలై రవ్వలై తిరిగిని
దాకొని వున్నచోట దాసుండ దదివో 1-458

మూలధనం : మంకుతేని నేర్పరికి మానమే మూలధనము
యింక శ్రీ వేంకటేశ నన్నేలితివి మేలయ్యా 26-443

రూకలు : రూకలై మాడలై రవ్వలై తిరిగిని

సొర్ణాటంకాలు : ఎన్నిగ సొర్ణాటంక మింతటాను జల్లినట్లు 2-170

కొలమానం : అన్నమయ్య తన సంకీర్తన రాశిలో అంకెలంకెలు, అంగుళం, కాగుడు, కోటి / కోటానుకోట్లు, గంపెడు, వన్నుల బంటి, చాటెడు, బారెడు, నవ, నాలుగు, నూరు, పది, పుక్కిటి బంటి, బారెడు, మూరెడు, మొలబంటి, రెండు లక్షలు, వీసెడు, వేలు, సందెడు వంటి కొలమానాల్ని ప్రయోగించాడు.

అంకెలంకెలు : అమరె శ్రీ వేంకటేశ అంకెలునులంకెలును
జమళి నీపై వేసెను సటలు సేసేరను 26-374

అంగుళం : లచ్చన పదారంగుళాల ప్రాణమింతే
కుచ్చ కాలపు దినాలు గొలచీని 7-193

కాగుడు : కురిసి నాచన్నులు కాగెడేసి గాబెరిగ
యిదివో తనభారము యెంతో కాని 17-117

**కోటి/కోటానుకోట్లు :**

కూటమి నా మనసుకు గురుతా నీకొనగోరు
కోటి చందవంకలకు గురుతింతేకాక 26-268

నిండునా పాయము నేడు నాచేతిది
గుండెలో నీయాసలైతే కోటానుకోట్లు 26-530

**గంపడు :**

కన్నుచూపు మెరుగుల గంప గమ్మ నన్ను నిట్టె
యెన్నికె గంపంత కొప్పు ఇది చాలదా 26-276

ఈ నెపాన శ్రీ వేంకటేశుడిట్టె నన్ను గూడె
కానికగా బూజ గొంటే గంపెడేసి సతులు 26-232

**చన్నుల బంటె :**

కన్నుల నీచూపు కరగి గుండెలు మోచి
చన్నుల బంటె [టా?] యరా సరివలపు 14-190

**చాటడు :**

చూడగానే నాకన్నులు సొరిది జేరడేసాయ
యీాడ దనచక్కదన మెంతో కాని 6-167

**నవ :**

చిత్తగించి నవనారసింహమ్ములై వుంటివాడ
మొత్తము నా నవరసముల దేలరాదా 27-472

**నాలుగు :**

చిరుతనై నాలుగునాళ్ళు చేసియున్నవేళ జూచి
మొరగుల పనులెల్లా మొగచాట్లాయగా 26-147

**మూరు :**

తెక్కుల దిట్ట నాచేత దిట్టించుకో జెల్లదా
వొక్కట నూరు దిట్లకోరిచిన నీకు 26-269

నుదుట వ్రాసిన వ్రాలు నూరేండ్ల పత్రము 1-469

**పది :**

పట్టితే పదిరూపులై పాయడు నావొద్దదాగు
యెట్టు వున్నమేలు ఇకనెప్పుడైనారానీవే 26-82

పసిడి బద్దలవారు పదికోట్లు గొలువ 1-255

పుక్కటి బంటె మక్కువ నీతో నేను మాటలాడి నంతలోనే
పుక్కటి బంటె[టా?] యరా పూచిన పలపు 14-19

**బారెడు :**

పైకొనగ నాతురుము బారెడేసి కొనసాగె
యీా కొలది తన నేర్పు లుటు సేసెను 17-117

| | | |
|---|---|---|
| మూరెడు : | సమ్మతించ జేసి నిన్ను సారెసారె గాగిలించె<br>కమ్మిక మూరెడు గొప్ప కలికి | 18-78 |
| మొలబంటె: | కలిసి నీవద్ద నేను గట్టి పీటపై గూచుండి<br>మొలబంటె యాయరా యిమ్ముల వలపు | 14-190 |
| రెండు : | వంతులకు చెనగేవు వాదులకు వచ్చేవు<br>యింతలో రెండూ నైతే యేడ చొచ్చేనే | 26-271 |
| లక్షలు : | తనివోని యాగ తంత్రములు లక్షల సంఖ్య<br>అనఘుడై చేసిన యట మీద | 1-144 |
| వీసెడు : | ఆసలకు జోటు గద్దు అంతరంగాన నెంతైనా<br>వీసమంతా జోటులేదు విరతికిని | 5-292 |
| వేలు : | శ్రీవేంకటేశుడు గూడె సిగ్గులు పైపైనేలే<br>వేవేలు విధాల జెల్లు వెదుకలెల్లా | 26-578 |
| | పన్నిన పదారు వేల పంతాలకు లోనై<br>ఇన్నిటా నెట్ల ధరించితి వయ్యా | 27-354 |
| సందెడు : | పట్టేవు నాకుచములు పయ్యెద నేగప్పగాను<br>జట్టి గొన్న మొక్కులకు సందెడాయ వలపు | 14-237 |

**6 - 3 - 4 సంతలు :** నిత్యావసర వస్తువులు ప్రజలందరికి అందుబాటులో ఉండడానికి జన సమూహం ఏర్పరుచుకొన్న వాణిజ్య కేంద్రాలు సంతలు. పట్టణాలు పెరిగాక రాకపోకల సాధనాలు విస్తరించడంవల్ల సంతలు క్రమంగా తగ్గిపోయాయి. అయినా నేటికి కొన్ని పల్లెటూళ్ళలో సంతలు నామ మాత్రంగా జరుగుతూనే వున్నాయి. దూర ప్రాంతాలవారు కలుసుకోవడానికి, వస్తువులు అమ్మకానికి, కొనుగోలుకు వినోదాలకు సంతలు ఇప్పటికీ కేంద్రాలే. రాయలసీమలో సంతలు చాలా ఎక్కువ. అన్నమయ్య సంతల నేరిట జరిగే రకరకాల వ్యాపారాలు కీర్తనల్లో ప్రస్తావించాడు.

| | |
|---|---|
| అంతరాత్ముడు శ్రీ వెంకటాద్రీశు గొలువకిటు<br>సంత కూటముల యలజడికి లోనైతి | 1-179 |
| సంత కూటములే చవులయిన బ్రతుకు<br>దొంతి భయములతోడి బ్రదుకు | 1-348 |

అంతరు కూలినయట్టి అధములాల
పొంత సంతకూటము పొరిమాపుగాదా 2-17

సంతతి బొబ్బితిగాని సరకు గొనలైతి
యంతట శ్రీహరి నీవే యిటు దయ జూడవే 2-27

మతి జొక్కితిమి దాస్య మహిమచేత
మతి గంటిమి వారి సంగతి కూటములవల్ల 10-243

గొడవ కూటమి నిన్ను గూడిన మైమరపు 12-150

ఇంతులు పెద్దరమును యిరు వంకలా నుండగా
సంతకూటమాయను చక్కని నీమేను 13-104

సంతల చుట్టరికాల జడిసితి నిక గావు
అంతరాత్మ నాపాలి ఆదిమూలమా 2-66

ఇంతటో పనియని తెరగని చేతలెల్లా
సంత కూటముల యీ సంసారానకా 11-1-49

ఇంతసేసినా దైవమెంతలోననే అయ్యో
సంతపాక లంజదెబ్బ నవ్వాసి జేసె 5-185

సరిసంసారము సంతల కూటమి
సొలిది విచారము చూపెదిది 11-1-21

అంతా నింయ గమ్మవిరులంగళ్ళలో నుండగాను
సంతవారలూరకే వాసన గొందురు 11-1-185

సొరిది సంతలలో నీ సుద్దులెల్లా వినివిని
విసరములెల్ల బాపే విభుడెవ్వడో 11-2-57

చెంత దగులక పొరలగ బొరలగ
సంత కూటములే సరసములాయ 11-2-59

సంత కూటములే చవులయిన బ్రతుకు
దొంతి భయముల తోడి బ్రదుకు 11-3-136

అంతరాత్ముడు వెంకటాద్రీశు గొలువ కిటు
సంత కూటముల యలజడికి లోనైతి 5-121

వచ్చీదేరీ మెచ్చువారీపైకొన్న నాకూటములు
ఇచ్చల శ్రీవేంకటేశుడేలె జెలియా 29-51

కడు ప్రేమలయాపె గాగిలించకుండేవా
వుడివోని కూటములు కూరకుండేవా 29-102

సంతకూటముల జాణకాడవు
మగతనపు రతుల మానటీడవు 25-12

అని అన్నమయ్య రకరకాల సంతల్ని ప్రస్తావించాడు విస్తృతమయిన, అసంఖ్యాకమయిన అన్నమయ్య సంకీర్తనలన్నీ లభ్యమయిననాడు 15వ శతాబంనాటి తెలుగు మత. రాజకీయ, సాంఘిక పరిస్థితుల్ని నిర్ధారించడానికి వీలుంది. తాళ్ళపాక సాహిత్యంతో ఆనాటి హరిదాస సాహిత్యాన్ని కూడ తులనాత్మకంగా పరిశీలించి ఆనాటి కర్ణాటాంధ్ర ప్రాంత పరిస్థితిని అవగతం చేసుకోవడానికి వీలవుతుంది. 'తళుకుటద్దంబు కాదె సత్కవుల మనసు'.

సంఖ్యాసూచికలు

1 17-326, 11-1-179, 11-3-52, 9-134, 17-353, 8-119, 7-101. 8-8, 8-69, 5-311, 13-71. 14-135, 15-10, 19-133, 19-423.
2 12-189, 15-129, 27-40. 27-415, 26-182, 25-411, 22-439, 12-89.
3 29-183, 26-52, 26-69, 26-331, 26-343, 26-349, 26-355, 26-435, 26-568, 27-353, 27-417.
4 7-36, 2-62.
5 భారతీయ కళ, పుట–1.
6 సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశం, సంపుటం - 8, పుట - 131.
7 అన్నమయ్య సంకీర్తనల్లో జానపదగేయ ఫణితులు, పుట - 16
8 అన్నమయ్య సంకీర్తనల్లో జానపదగేయ ఫణితులు, పుట - 455
9 సాహిత్య దర్శనం, పుట - 23.

# ఉపకరించిన రచనలు


తెలుగు :

అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి
రామసుబ్బశర్మ, గౌరిపెద్ది
[పరిష్కర్తలు] : శృంగార సంకీర్తనలు, అన్నమాచార్య విరచితములు, సంపుటం 19, 20, 1965. సంపుటం 22 – 1975 తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రచురణ తిరుపతి.

అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి
శ్రీనివాసాచార్యులు, ఉదయగిరి
[పరిష్కర్తలు] : అధ్యాత్మ సంకీర్తనలు, అన్నమాచార్య విరచితములు, సంపుటం 7 – 1981 సంపుటం 8 – 1952, తి. తి. దే. ప్రచురణ, తిరుపతి.

అనంతకృష్ణశర్మ, రాళ్ళపల్లి
[పరిష్కర్త] : అధ్యాత్మ సంకీర్తనలు, అన్నమాచార్య విరచితములు, సంపుటం 9, 10 1952, సంపుటం 11 - 1955. తి. తి. దే. ప్రచురణ, తిరుపతి.

: శృంగార సంకీర్తనలు, అన్నమాచార్య విరచితములు, సంపుటం 13-1960, సంపుటం 14-1961, తి. తి. దే. ప్రచురణ, తిరుపతి

ఆనందమూర్తి, వేటూరి : తాళ్ళపాక కవుల కృతులు - వివిధ సాహితీ ప్రక్రియలు, ప్రభాకర ప్రచురణలు, హైదరాబాదు, 1974

: తొలి సంకీర్తన కవులు. ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమి కళాభవన్, హైదరాబాదు, 1975.

ఆనంరమూర్తి, వేటూరి : తాళ్ళపాక కవుల పదకవితలు, భాషా ప్రయోగ విశేషాలు, ప్రభాకర ప్రచురణలు, హైదరాబాదు, 1976.

: వైష్ణవాంధ్ర వాఙ్మయం శ్రీనివాసం, 6/2, ఆర్. టి. విజయనగర కాలనీ, హైదరాబాదు 1986.

ఆరుద్ర : సమగ్ర ఆంధ్ర సాహిత్యం, 7వ సంపుటం, యం. శేషాచలం అండ్ కో. మద్రాసు, 1965

: సమగ్ర ఆంధ్ర సాహిత్యం, 11వ సంపుటం, వెల్డన్ ప్రెస్, మద్రాసు, 1967

ఉమాదేవి. జి. : తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనల్లో కవిసమయాలు శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సమర్పించిన లఘు సిద్ధాంత వ్యాసం. అముద్రితం, 1986. తిరుపతి

కృష్ణమాచార్య, ఎక్కిరాల : కళ్యాణ సంస్కృతి, తి. తి. దే. ప్రచురణ తిరుపతి, 1980

కృష్ణమూర్తి. సి రాయలసీమలోని ముఖ్య దేవాలయాలు, 58, గోవిందరాజనగర్, తిరుపతి 1982

కృష్ణారావు, వై. వి. బలరామమూర్తి ఏటుకూరి[సంపాదకులు] : ఆంధ్రప్రదేశ్ దర్శిని విశాలాంధ్ర పబ్లిసింగ్ హౌస్, చంద్రం బిల్డింగ్స్, విజయవాడ, 1976.

గంగప్ప ఎస్ : అన్నమాచార్యుల సంకీర్తనలు - రాయలసీమ మాండలిక పద ప్రయోగం, భారతి, మాసపత్రిక, డిసెంబరు 1982.

: తెలుగు వాగ్గేయకారులు, యువభారతి, 5 కింగ్స్ వే, సికింద్రాబాదు. 1983.

: తెలుగులో పదకవిత, శశీ ప్రచురణలు, సి-73, శ్రీనివాసనగర్, గుంటూరు, 1983

గోపీకృష్ణ : శ్రీనివాస మంగాపురం మరియు మన ఆలయముల చరిత్ర, తి. తి. దే. ప్రచురణ. 1980, తిరుపతి.

గోవిందరాజు. సి
శివప్ప. డి : కళ్ళలో కదిలే కడప రాయడు, సప్తగిరి, మాసపత్రిక, తి. తి, దే. ఫిబ్రవరి, 1966

గోవిందరాజు. సి : అన్నమయ్య కీర్తించిన కదిరి నృసింహ స్వామి, ఆంధ్రప్రభ దినపత్రిక, ఆదివారం అనుబంధం, 6 – 7 – 1986

గోవిందరాజు. సి : తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలలో ఉత్సవ విశేషాలు, శ్రీనివాస ప్రచురణలు రామసముద్రం, 1987

గోవిందస్వామి నాయుడు. ఎం : అనంతపురం జిల్లా గ్రామ నామాలు– భాషా సామాజిక పరిశీలన, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సమర్పించిన సిద్ధాంత వ్యాసం, అముద్రితం, 1983

చిన్నన్న, తాళ్ళపాక : అన్నమాచార్య చరిత్రము, తి. తి. దే ప్రచురణ, తిరుపతి

చెంగారెడ్డి. డి : చిత్తూరు జిల్లా స్థల పురాణాలు– సంస్కృతి, ప్రియదర్శిని పబ్లికేషన్స్ తిరుపతి, 1985

జగన్నాథరావు బి డి
[పరిష్కర్త] : శృంగార సంకీర్తనలు, అన్నమాచార్య విరచితములు, సంపుటం 18, తి. తి. దే. ప్రచురణ, 1964, తిరుపతి

జోగారావు. యస్వీ : ఆంధ్ర యక్షగాన వాఙ్మయ చరిత్ర ఆంధ్ర విశ్వకళా పరిషత్, వాల్తేరు, 1961

తిరువేంగడసూరి, జి : తిరుమల తిరుపతి క్షేత్ర మాహాత్మ్యము, జి. టి. సూరి, శ్రీకాళహస్తి, 1982.

సరసయ్య, యస్. వి. : ఆంధ్రదర్శిని, విశాలాంధ్ర ప్రచురణాలయం, బకింగ్‌హాం పేట పోస్టు విజయవాడ, 1954.

నరసింహాచార్యులు, చేట్లూరు : ఖాద్రి స్థల పురాణం, కదిరి, అనంతపురం జిల్లా, 1934

నరసింహారెడ్డి, పాపిరెడ్డి : ప్రాచీన తెలుగు కావ్యాల్లో తెలుగునాడు శ్రీనివాస మురళీ పబ్లికేషన్స్, తిరుపతి, 1984.

నాగభూషణం, రాంపల్లి : తిరుపతి క్షేత్ర సాహిత్య సమీక్ష, పవన్‌కుమార్ ప్రచురణలు, తిరుపతి, 1983.

నారాయణాచార్యులు, పుట్టపర్తి : వాగ్గేయకార పదకృతి సాహిత్యం, ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ కళాభవన్, హైదరాబాదు, 1975.

ప్రతాపరెడ్డి, సురవరం : హిందువుల పండుగలు, బాలసరస్వతి బుక్ డిపో, కర్నూలు, 1953.

ప్రభాకరశాస్త్రి, వేటూరి [పరిష్కర్త] : శృంగార సంకీర్తనలు, అన్నమాచార్య విరచితములు, సంపుటం 4, తి. తి. దే. ప్రచురణ, 1947, తిరుపతి.

ప్రభాకరశాస్త్రి, వేటూరి : అన్నమాచార్య చరిత్రము, తి. తి. దే. ప్రచురణ, తిరుపతి, 1949.

బాలసుబ్రహ్మణ్యం, జూలకంటి : అన్నమయ్య పదకవితల్లో రామకథ, 6-2-96, ఎ. టి. నగర్, తిరుపతి, 1981.

మహాదేవశాస్త్రి, కోట . హిందూదేశ పుణ్యక్షేత్రాలు, 2వ లైన్, క్రాస్‌రోడ్డు, బ్రాడీపేట, గుంటూరు, 1951.

మోహన్, జి. యస్. : ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన దేవాలయాలు శ్రీనివాస పబ్లికేషన్స్, మలయనూరు, [వయా] కల్యాణదుర్గం, అనంతపురం జిల్లా, 1985.

మోహన్, మేడసాని : అన్నమయ్య పదాలు భక్తిరస సోపానాలు ఆంధ్రజ్యోతి, దినపత్రిక, 1-4-1987

రంగనాథాచార్యులు, కె. కె. [సంపాదకుడు] : తెలుగులో తొలి సమాజ కవులు, ఆంధ్ర సారస్వత పరిషత్తు, తిలక్‌రోడ్డు, హైదరాబాదు.

రంగనాథాచార్యులు, డి. వి. : తిరుపతి చరిత్రము, అనువాద గ్రంథము, తి. తి. దే. ప్రచురణ, 1978, తిరుపతి.

రఘునాథాచార్యులు, ఎస్. బి. : సప్తపది, తి. తి. దే. ప్రచురణ, 1986, తిరుపతి.

రఘుమారెడ్డి, యెల్లండ : పల్లెపదాలలో ప్రజా జీవనము, గురుకుల విద్యాపీఠం, యెల్లండ, కలువకుర్తి తా॥ మహబూబ్‌నగర్ జిల్లా, 1979.

రజనీకాంతారావు, బాలాంత్రపు : ఆంధ్ర వాగ్గేయ చరిత్రము, విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ, 1958. అన్నమయ్య అధ్యాత్మికత, ఆంధ్రప్రభ, దినపత్రిక, 16 – 6 – 1985.

రామచంద్ర, తిరుమల : తెలుగు పండుగలు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు, 1975.

రామరాజు, బీరుదురాజు : తెలుగు జానపద గేయ సాహిత్యము, జానపద విజ్ఞాన ప్రచురణలు, హైదరాబాదు, 1978.

రామసుబ్బశర్మ, గౌరిపెద్ది : అన్నమాచార్య సారస్వత కళారాధనము, సప్తగిరి మాసపత్రిక, అక్టోబరు, 1975.

| | | |
|---|---|---|
| రామసుబ్బశర్మ, గౌరిపెద్ది [పరిష్కర్త] | : | శృంగార సంకీర్తనలు, అన్నమాచార్య విరచితములు, సం. 12, 1976. సం. 24. 1977. సం. 25, 1977. సం. 26, 27 1979. సం. 28, 29. 1980. సం. 31, 1984, టి.టి డి. ప్రచురణ తిరుపతి. |
| రామసుబ్బశర్మ, గౌరిపెద్ది [పరిష్కర్త] | : | తాళ్ళపాక అన్నమాచార్య జీవితచరిత్రం, తాళ్ళపాక చిన తిరువెంగళనాథ విరచితము టి టి డి. ప్రచురణ 1978 తిరుపతి. |
| రామసుబ్బశర్మ గౌరిపెద్ది | : | అధ్యాత్మ సంకీర్తనలు అన్నమాచార్య విరచితములు సంపుటం 1 1980 సంపుటం 2 1981 టి.టి.డి. ప్రచురణ తిరుపతి. |
| రామలక్ష్మి ఆరుద్ర | : | తాళ్ళపాకవారి పలుకుబళ్ళు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి హైదరాబాదు 1971. |
| లక్ష్మీరంజనం ఖండవల్లి బాలేందుశేఖరం ఖండవల్లి | : | ఆంధ్రుల చరిత్ర–సంస్కృతి బాలసరస్వతి బుక్ డిపో కర్నూలు 1951. |
| లింగమూర్తి కపిలవాయి | | సాలగ్రామ చరిత్రమ్ 1534 వాణీ సదనం నాగర్ కర్నూలు 1984. |
| లీలావతి పొన్నా | : | అన్నమయ్య సంకీర్తనల్లో జానపద గేయ ఫణితులు పొన్నా పబ్లికేషన్స్ పానకం చంద్రగిరి తాలూకా చిత్తూరు జిల్లా 1986. |
| వాణి కేసర్ల | : | తాళ్ళపాక అన్నమాచార్యుల పద కవితల్లోని అలంకారాలు పరిశీలన |

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సమర్పించిన సిద్ధాంత వ్యాసం అముద్రితం 1982.

విజయ రాఘవాచార్యులు వి, ఆదినారాయణుడు జి [పరిష్కర్తలు] : అధ్యాత్మ సంకీర్తనలు అన్నమాచార్య విరచితములు సంపుటం-2 మహంతు దేవస్థాన ప్రచురణ మద్రాసు 1936

విజయరాఘవాచార్యులు వి [పరిష్కర్త] : శృంగార సంకీర్తనలు అన్నమాచార్య విరచితములు సంపుటం-3 టి టి డి. ప్రచురణ 1937 తిరుపతి.

విద్యావతి ఎ : తాళ్ళపాక కవుల సాహిత్య సేవ ఎ. లక్ష్మణస్వామి జిల్లా కోర్టు దగ్గర ఈడేపల్లి మచిలీపట్టణం 1979.

విశ్వనాథరెడ్డి కేతు : కడప ఊర్ల పేర్లు నవ్యపరిశోధక ప్రచురణలు తిరుపతి 1976.

వెంకటరమణ ఆదిభట్ల : మన వాగ్గేయకారులు సప్తగిరి మాసపత్రిక నవంబరు 1986.

వెంకటశేషయ్య పెనుమూరు : తాళ్ళపాక కవులు బాలాజీ ప్రెస్ చిత్తూరు 1979.

వెంకట సుబ్రహ్మణ్యం యం : అన్నమాచార్య నాట్య సంకీర్తనలు భారతి మాసపత్రిక మే 1983.

వేంకటరంగయ్య మామిడిపూడి [సంపాదకుడు] : సంగ్రహ ఆంధ్ర విజ్ఞాన కోశము 8వ సంపుటం సంగ్రహ ఆంధ్ర విజ్ఞాన కోశ సమితి హైదరాబాదు 1971

వేంకటరామిరెడ్డి బత్తుల : రాయలసీమ పుణ్యక్షేత్రాలు అనంత సాహితీ పబ్లికేషన్స్ గుత్తి అనంతపురం జిల్లా 1986.

శ్రీనివాసాచార్యులు ఉదయగిరి [పరిష్కర్త] : అధ్యాత్మ సంకీర్తనలు అన్నమాచార్య విరచితము సంపుటం-6 టి. టి. డి. ప్రచురణ 1951 తిరుపతి.

శ్రీనివాసాచార్యులు, ఉదయగిరి [పరిష్కర్త] : శృంగార సంకీర్తనలు అన్నమాచార్య విరచితములు సంపుటం-15, 1961 సంపుటం-17, 1963 టి. టి. డి. ప్రచురణ తిరుపతి.

శ్రీనివాసులుశెట్టి, కామిశెట్టి [సంపాదకుడు] : తాళ్ళపాక అన్నమయ్య పాటలు, టి. టి. డి. ప్రచురణ, 1976, తిరుపతి

శ్రీనివాసులుశెట్టి, కామిశెట్టి : తాళ్ళపాక అన్నమాచార్యుల జయంతి ఉత్సవ సంచిక, టి టి. డి ప్రచురణ, 1978, తిరుపతి.

శివప్ప, దాశెట్టి : రాయలసీమలో చెన్నకేశవస్వామి ఆలయములు, విమల ప్రచురణలు, రామాకులపల్లి, 1989.

సంగమేశం, మట్నూరి : అన్నమాచార్య సాహితీ కౌముది, టి టి. డి. ప్రచురణ, 1981, తిరుపతి.

సంగమేశం, ముట్నూరి : అన్నమయ్య, యువభారతి, 5 కింగ్స్ వే, సికిందరాబాదు, 1983.

సర్వోత్తమరావు, కె : అన్నమయ్య—శ్రీపాదరాయలు, అన్నమయ్య – పురందరదాసు, పారిజాత ప్రచురణలు, 6-7-554, శ్రీపురం కాలనీ, తిరుపతి, 1982.

సర్వోత్తమరావు, కె : అన్నమయ్య-త్యాగయ్య, పారిజాత ప్రచురణలు, శ్రీపురం కాలనీ, తిరుపతి. 1983.

సర్వోత్తమరావు కె : రామదాసు—త్యాగయ్య, పారిజాత ప్రచురణలు. 6-7-554, శ్రీపురం కాలనీ, తిరుపతి, 1984.

సర్వోత్తమరావు, కె : అన్నమయ్య హనుమత్సంకీర్తనలు,

పారిజాత ప్రచురణలు, 6-7-554, శ్రీపురం కాలనీ, తిరుపతి, 1983.

" : అన్నమయ్య ఆవేదన, సప్తగిరి, మాసపత్రిక, జూలై. 1985

" : సంకీర్తనలో సామాన్య మానవుడు 579వ అన్నమయ్య జయంతి ఉత్సవ సంచిక, అభినయ ఆర్ట్స్ అకాడమి, ప్రచురణ, 1987, మే. విశాఖపట్టణం.

సుందరమ్, ఆర్వీయస్ : జానపద సాహిత్య స్వరూపం జానపద విజ్ఞాన సమితి, బెంగుళూరు, 1976.

సుగుణ, యన్ : అన్నమాచార్యుల సంకీర్తనలు – స్త్రీ సంబంధి పాటలు, గగన్‌మహల్ కాలనీ, 1-2-310/1, హైదరాబాదు, 1986

సుధాకరరెడ్డి, తిరుమూరు : కృషీవలుడు అన్నమయ్య సప్తగిరి, మాసపత్రిక, మే 1986.

సోమశేఖరశర్మ, మల్లంపల్లి : తెలుగు విజ్ఞాన సర్వస్వము సం. 3 తెలుగు భాషా సమితి విశ్వవిద్యాలయ భవనములు మద్రాసు 1959.

హనుమచ్ఛాస్త్రి జానమద్ది : దేవుని కడప శ్రీ వేంకటేశ్వర ఆలయ ప్రచురణ దేవుని కడప, కడప జిల్లా 1978.

హనుమచ్ఛాస్త్రి జానమద్ది : కడప సంస్కృతి – దర్శనీయ స్థలాలు 1-508 గాంధీనగర్ కడప 1981.

హిందీ :

సంగమేశం ముట్నూరి : అన్నమయ్య ఔర్ సూర్‌దాస్ టి. టి. డి. ప్రచురణ తిరుపతి 1976.

క న్న డ ం :


అక్కమహాదేవి : అన్నమయ్య మత్తు పురందరదాసు కీర్తనగలళ్ సాంస్కృతిక అధ్యయనగళు మైసూరు విశ్వవిద్యాలయానికి సమర్పించిన పిహెచ్. డి సిద్ధాంత వ్యాసం అముద్రితం 1986

చిదానందమూర్తి ఎం : వచన సాహిత్య సామాన్యనిగె సాహిత్య చరిత్రె 5న సంపుట బెంగుళూరు విశ్వవిద్యాలయ ప్రచురణ 1975.

శ్రీనివాసరావు కొరటి : వ్యాస రాయరు ఆనంద నిలయ ప్రకాశన బెంగుళూరు-16.


ఆ ం గ్ల ము :


Chandrasekhar, A : Census of India, 1961, Vol. II Andhra Pradesh Fairs and Festivals, Part VII B(7) Nellore District, Part VII B(9) Cuddapah District, 1965, Part VII B(11), Kurnool District 1963.

Edgar Thurston : Castes and Tribes ot Southern India Cosmo Publications Delhi, 110006, 1975.

Narasimha Reddy D : A Study of some minor Temple Festivals Padma Sri Publications, Tirupethi, 1983.

Nilakanta Sastri, K. A. : A History of South India, Oxford University Press Delhi, Bombay, Calcutta, 1976.

Parabrahma Sastry, P. V. : Inscriptions of Andhra Pradesh Cuddapah District, Part II Govt. of Andhra Pradesh Hvderabad, 1978.

Rajagopal, M. V. : Kurnool District Gazetteer Govt. Publications Bureau Hyderabad, 1974.

Ramesan, N : The Tirumala Temple Tirumala Tirupathi Devastanams Tirupati, 1980.

Rangaswamy Iyyangar, V : Alamelamangapuram T. T. D. Publications Tirupathi, 1980

Sivasankaranarayana, Bh : Anantapur District Gazetteer The Govt Publications Buereau Hyderabad, 1970.

Subramanya Sastry, Sadhu : Report on the Inscriptions of the Devasthanams Tirupati Sri Mahanta's Press 21 Anderson Street Madras 1930.

" T. T. D. Inscriptions, Vol I 1931, Vol. II, 1933 Sri Mahanta's Press 21 Anderson Street Madras.

Venkataramana Reddv, P : Annamayya's Concept of Avatara Sapthagiri, Monthly, TTD Publication, Tirupati, Sep. '84.

Vijayakumar, S : Culture of Sacred Town Study of Tirumala Tirupathi, S. V. University Ph. D Thesis, 1984.

Vijaya Raghavacharya, V : TTD Inscriptions Vol. No III 1935, Vol.-IV, 1936, Vol V, 1937, Vol. VI. Part-I 1937, Sri Mahanta's Devasthanams Press, 21 Anderson Street, Madras.

Sarvottama Rao, K : Vaisnavism of Annamacharya Sapthagiri, Monthly Edition, TTD Tirupati, October, 1984,

Sivasankaranarayana, Bh : Cuddapah District Gaztteer The Govr Publications Bureau, Hyderabad, 1967.

# అనుబంధం

ఆలయ విశేషాలందించిన అర్చకులు, ఇతరుల పేర్లు :—

అనంతపురం జిల్లా :

| | | |
|---|---|---|
| కదిరి 'నృసింహుడు' | — | శ్రీ తిరుమల శ్రీనివాసాచార్యులు |
| గుత్తి రఘురాముడు | — | శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యశాస్త్రి |

కడప జిల్లా :

| | | |
|---|---|---|
| ఒంటిమిట్ట 'కోదండరాముడు' | — | శ్రీ సారంగపాణి |
| కోన 'చెన్నకేశవుడు' | — | శ్రీ కె. వీరరాఘవయ్య |
| గండికోట 'చెన్నకేశవుడు' | — | శ్రీ పూల గుర్రప్ప |
| గాలివీడు 'వేంకటేశ్వరుడు' | — | శ్రీ పి. శ్రీనివాసులు |
| చింతకుంట 'చెన్నకేశవుడు' | — | శ్రీ ఆర్. లక్ష్మీపతి |
| జల్లావాండ్లపల్లి 'నృసింహుడు' | — | శ్రీ కె. ప్రభాకరరావు |
| దేవుని కడప 'ప్రసన్న వేంకటేశ్వరుడు' | — | శ్రీ యం. అప్పలాచార్యులు |
| నల్లబల్లి 'చెన్నకేశవుడు' | — | శ్రీ జి. బాలసుబ్బారెడ్డి |
| నందలూరు 'సౌమ్యనాథుడు' | — | శ్రీ కె. సుబ్బరాయుడు |
| పాలగిరి 'చెన్నకేశవుడు' | — | శ్రీ రామకృష్ణశర్మ |
| పులివెందల 'రంగనాయకులస్వామి' | — | శ్రీ రంగనాథాచార్యులు |
| పెద్దచెప్పలి 'చెన్నకేశవుడు' | — | శ్రీ ఉమ్మడి సుబ్రహ్మణ్య శాస్త్రి |
| పెద్దముడియం 'నృసింహుడు' | — | శ్రీ సాగి రామయ్య |
| ప్రొద్దుటూరు 'చెన్నకేశవుడు' | — | శ్రీ కందనూరు శేషాచార్యులు |
| పోట్లదుర్తి 'చెన్నకేశవుడు' | — | శ్రీ మద్దులపల్లి వెంకటరమణయ్య |
| మాచనూరు 'చెన్నకేశవుడు' | — | శ్రీ పూజారి రామచంద్రయ్య |
| మాడుపూరు 'చెన్నకేశవుడు' | — | శ్రీ యన్. వెంకటేష్ |
| వత్తలూరు 'చెన్నకేశవుడు' | — | శ్రీ చక్కిలాల ప్రభాకరరావు |
| వేయినూతులకోన 'నరసింహుడు' | — | శ్రీ గోటూరు లక్ష్మీనరసయ్య |
| సంబటూరు 'చెన్నకేశవుడు' | — | శ్రీ మీగడ నరసింహారెడ్డి |

కర్నూలు జిల్లా :—

| | | |
|---|---|---|
| అహోబలం 'నృసింహుడు' | — | మఠాధికారి |

బాగలమట్టి 'చెన్నకేశవుడు' — వి. శ్రీనివాసయ్య
వెలికోడు 'చెన్నకేశవుడు' — శ్రీ కె. యం. శ్రీహరి

చిత్తూరు జిల్లా :

తిరుపతి 'గోవిందరాజు' — వి. పి. శ్రీనివాసమూర్తి దీక్షితులు
తిరుపతి 'హనుమంతుడు' — శ్రీ ఎ. రమణయ్య దీక్షితులు
తిరుమల 'వేంకటేశ్వరుడు' — శ్రీ ఎ. వి. రమణ దీక్షితులు
దేవుల్చెరువు 'వేంకటేశ్వరుడు' — శ్రీ ఎన్. నరసింహులు
మంగాపురం 'హనుమంతుడు' — ఆలయ అధికారులు
వాయల్పాడు 'శ్రీరామచంద్రుడు' — సాలగ్రామ తిరునారాయణాచార్యులు

నెల్లూరు జిల్లా :

ఉదయగిరి 'శ్రీకృష్ణుడు' — శ్రీ ఆర్. వి. దాసు
నెల్లూరు 'వెంకటేశ్వరుడు' — శ్రీ వై. శ్రీపతిరెడ్డి

ప్రాచీన కర్ణాటాంధ్ర ప్రాంతాలు :-

మతంగాద్రి 'పెద్ద హనుమంతుడు' — శ్రీ పి. నాగేశ్వరరావు
మతంగాద్రి 'వేంకటేశ్వరుడు' — శ్రీ పి. నాగేశ్వరరావు

---

గమనిక :— ముద్రణలో పేజీ నెంబర్లు వేయడంలో పొరబాటు జరిగింది. 7 బదులు 75 అని ముద్రింపబడింది అక్కడ నుండి నెంబరు కంటిను విషయ క్రమం మాత్రం సరిగానే ఉంది. గమనించగలరని మనవి.

55385